
# సాయి గురుకులము
## షిరిడి




ఆంగ్లమూలం
**విన్ని చిట్లూరి**

తెలుగు అనువాదం
**ఆకుల కృష్ణ**
**డాక్టర్ ఓరుగంటి ప్రసాద్**



**సాయి గురుకులము**
**షిరిడి**

| | | |
|---|---|---|
| హక్కులు | : | రచయితవి |
| ప్రచురణ | : | సెప్టెంబర్ 2022 |
| ప్రతులు | : | 500 |
| వెల | : | 200/- |
| వెబ్‌సైట్ | : | www. sairam mandir.com |
| ప్రచురణ మరియు ప్రతులకు | : | డాక్టర్ ఓరుగంటి ప్రసాద్<br>ఛైర్మన్, శ్రీ షిర్డిసాయిబాబా మందిరము<br>రోడ్ నెం:4, లక్ష్మీనగర్, సైదాబాద్,<br>హైదరాబాద్. 500 059<br>సెల్: 80192 62315 |
| డి.టి.పి. | : | శ్రీమతి పి. ప్రవీణ<br>7842912234 |
| కవర్ డిజైన్ | : | తణుకు నరేష్‌బాబు<br>87903 61239 |
| ముద్రణ | : | ఆదిత్య బైండింగ్ వర్క్స్, కాకినాడ,<br>ఆంధ్రప్రదేశ్, సెల్ : 98480 77634 |

D.T.P. Done by Shirdi Sai Job Works, P.Praveena, Ph:7842912234, 9154603678.
Final Book page setting by...Pavan, Ph : 8499015255, Kakinada



23456789

# కృతజ్ఞతలు

* తెలుగులోకి అనువదించడానికి అనుమతినిచ్చిన శ్రీ విన్ని చిట్లూరి గారికి.

* శ్రీ సాయి జ్ఞాన యజ్ఞము వారికి

* నా శ్రీమతి అనంతలక్ష్మీ సత్యవతికి..

* "ఆదిత్య బైండింగ్ వర్క్స్" అధినేత సోదరసమానులైన శ్రీ చంద్రశేఖర్ గారికి..

* డి.టి.పి. చేసిన శ్రీమతి ప్రత్తి ప్రవీణకు...

* షిర్డిసాయి బాబామందిర్ ట్రస్ట్ మెంబర్లకు, ముఖ్యముగా

## నా కృతజ్ఞతలు..

ఇట్లు
సాయి పాదరేణువు
డా॥ ఓరుగంటి ప్రసాద్,
హైదరాబాద్



**విషయసూచిక** **పేజి నెం**


| | |
|---|---|
| ముందుమాట | – 8 |
| ఓం శ్రీసాయిరాం | – 9 |
| ఉపోద్ఘాతము | – 11 |
| బాబాగారి అసమానమైన గురుకులం | – 20 |
| **అధ్యాయం–1** | |
| గురుపాదుకాస్థానం(గురుస్థాన్) | – 25 |
| శివలింగం | – 33 |
| బాబా పాదుకలు | – 33 |
| పాదుకల స్థాపన | – 35 |
| నందా దీపాలు/అఖండ దీపాలు/జ్ఞాన దీపాలు | – 36 |
| **అధ్యాయం–2** | |
| మసీదు లేక ద్వారకామాయి | – 38 |
| ఈ మసీదు ఎలా కనిపిస్తుంది | – 39 |
| మసీదు జీర్ణోధ్ధరణ | – 40 |
| 1920లో ద్వారకామాయి | – 41 |
| సభా మంటపం(1911) | – 43 |
| ఘంట/ గంట | – 44 |
| ద్వారకామాయి జెండాలు | – 45 |
| పతాక / జెండా విశిష్టత | – 45 |
| చిన్నపాటి ఎరుపు స్తంభం | – 46 |
| స్తంభం ముందు మూడు మెట్లు/సోపానాలు | – 46 |
| ద్వారకామాయి మూడు మెట్ల విశిష్టత | – 46 |
| తీరు/రథం గది ముందు పాదుకలు | – 47 |
| పొయ్యి | – 48 |
| పొయ్యికుండే అర్థం | – 49 |

రథం గది – 50
ధునిమాయి – 50
ధునిమాయి ముందు చిన్నపాటి వెండి పాదుకలు – 53
ధునిమాయి ముందు బాబా కూర్చున్న భంగిమకు అర్ధం – 53
భిక్షపాత్ర – 54
నీటిపాత్ర – 55
అద్భుతమైన బలము – 58
ఇంటిలో కప్పుకున్న కొక్కీలు – 60
గూడు లేక అల్లా లభ్యమయ్యే చోటు – 61
అఖండ దీపాలు/జ్యోతులు – 62
మర లేక తిరుగలి – 62
గోధుమ బస్తా – 64
తిరుగలి లేక చేతి మర విశిష్టత – 65
భవబంధాల సంకెళ్ళ నుండి ఎలా విముక్తి పొందాలి – 65
బాబా గారి ఆసనం – 71
ఊదీస్టాండు – 72
బాబావారి స్నానపు బండ – 77
వేదిక ప్రక్కనున్న మూడుమెట్లు/ సోపానాలు – 77
అగర్‌బత్తి స్టాండుతో ఒటా/వేదిక – 78
పల్లకి గది – 78
కూర్మం/తాబేలు – 81
తులసి వివాహపౌరాణిక గాధ – 84
శ్యామ్‌కరణ్ విగ్రహము – 85
బాబా ఆసీనుడయ్యే బండ/ అరుగు – 86
రాతిపై బాబాగారి పెద్ద చిత్రపటం – 86
పులి వ్యాఘ్రపు విగ్రహము – 87




**అధ్యాయము -3**


చావడి – 92
ఉత్తర కుడ్యంపై బాబాగారి పెద్ద చిత్తరువు – 95
వెండి సింహాసనంపై బాబాగారి చిన్న చిత్తరువు – 96
చెక్క మంచం 2 చక్రాల కుర్చీ – 98
దీపం పెట్టే గాజుపాత్ర – 98


**అధ్యాయము -4**


లెండీబాగ్ – 99
లెండీబాగ్ ప్రాముఖ్యత – 102
పూలతోట – 103
వేపచెట్లు – 103
వేపచెట్టునే ఎందుకు ఎంచకోవాలి – 104
నందా దీపం – 105
నందా దీపం ముఖ్యార్ధం – 106
అశ్వత్థ వృక్షం/రావివృక్షం – 106
బాబాగారి నుయ్యి/బావి – 107
దత్తాత్రేయ మందిరం – 108
అమిదాస్ భవాని మెహతా సమాధి – 109
శ్యామ్ కరణ్ సమాధి – 113


**అధ్యాయము -5**


షిరిడీలోని మూడు వాడలు
సాఠెవాడ – 116
దీక్షిత్‌వాడ – 118


**అధ్యాయము -6**


లెండీబాగ్ దారిలో వున్న సమాధులు – 122
హజి అబ్దుల్ బాబా – 122
భావూ మహరాజ్‌కు. భార్ సమాధి – 123

అతని దైనందని కార్యక్రమము – 124
నానావళీ సమాధి – 126
వి.పి. అయ్యర్ సమాధి – 127
తాత్యాకోట్‌పాటిల్ సమాధి – 128
లెండీ మార్గం – 129
భిక్షామార్గం – 130
భిక్షా స్వీకరణ విశిష్టత – 132
**అధ్యాయము –7**
బాబా భిక్ష గైకొనే ఐదు ఇళ్ళు – 133
**అధ్యాయము –8**
షిరిడీలోని ఆలయాలు – 140
**అధ్యాయము –9**
అబ్దుల్ కుటీరం – 148
**అధ్యాయము –10**
షిరిడీలో జరిపే పండుగలు – 149
**అధ్యాయము –11**
శ్రీ చే సమాధి మందిర్ లేక దగ్గి వాడ అలియాస్ బుట్టివాడ – 163
స్నానపు బండ విశిష్టత – 193
**అధ్యాయము –12**
బాబా గారు బిక్షకు వెళ్ళుట – 197
**అధ్యాయము –13**
అదృశ్య రూపంలో ఉన్న బాబా – 197
**అధ్యాయము –14**
సభా మంటపంలో ఒటా/అరుగు/బండపై బాబా ఆసీనుడగుట – 198
ముక్తాయింపు – 199
చివరిగా – 200



# ముందుమాట

సాయిబాబా, మహల్సాపతి, మరి ఇతర భక్తులతో షిరిడీ భవిష్యత్తును గురించి సంభాషించిరి. ఆయన యిలా పలికిరి. “పెద్ద భవనము లేవదీయుదురు మరియు గొప్పగ సంతలు జరుగును. మరియు ఉన్నత పదది అధికారులు యిచ్చటికి వచ్చెదరు. నా బ్రాహ్మణులు యిచ్చట కూడెదరు.” సాయిబాబా పలుకులు రూఢియైనవి. చిన్న కుగ్రామమగు “శీలధి” ఈ రోజు గొప్ప పవిత్ర క్షేత్రముగ రూపు దిద్దుకొనినది. శిరిడీ మరియు పవిత్ర స్థలములు 1920, 1980 సంవత్సరములో ఎలా వుండెను మరియు ఎప్పటి స్థితిని గురించి మీకు తెలుపుటకు ప్రయత్నించియున్నాను.

ప్రతి యొక్క స్థలమునకు ఆధ్యాత్మిక ముఖ్యత్వము గలదు. ప్రతి భక్తుడు తనకు కావలసిన వాటిని అందు నుంచి పొందుచున్నాడు. ఒక భక్తులు పవిత్ర క్షేత్రమునకు ఒక ఉద్దేశముతో వెళ్ళును. ఆ కోరిక నెరవేరుటకు. తన ప్రశ్నకు జవాబుతో మరలి వచ్చును సాయిబాబా జీవితముకుండి నేర్చుకొనుటకు వచ్చువారలకు, ప్రతి స్థలము నందు జవాబు లభించును. అదేమియను మనకు తెలియదు. కాని వారు, వారి జీవితములో అతి ముఖ్యమైన వ్యక్తికి దగ్గర వున్నారు.

సాధారణ ప్రాథమిక విద్యను కూడా నేర్వని ప్రతిభక్తుడు తన అన్వేషణకు జవాబు కనుగొనును. అతను తృప్తి చెందిన వ్యక్తిగా వెళ్లిపోవును. ప్రతి భక్తుడు తనకు యిష్టమైన పవిత్ర స్థలమును యెన్నుకొనును. వ్యక్తిగత అనుభవమును పొందును.

భక్తులు ఈ స్థలములను గురించి అనేక ప్రశ్నలు అడిగెదరు. నేను ఈ స్థలముల యొక్క ముఖ్యత్వమును వివరించుటకు ప్రయత్నించియున్నాను.

–విన్ని చిట్లూరి

## ఓం శ్రీ సాయిరాం

ఒక యువ ఫకీరు, తెల్లని వస్త్రము ధరించి, ఆ వివాహ బృందముతో కలిసి చిన్న గ్రామమగు శిరిడీకి ఆగమనముతో ఈ పుస్తకము ప్రారంభమగుచున్నది. ఫకీరు శిరిడీలోనే ఆగి, యచటనే స్థిరముగా నిలిచెను. అతని దైవీకశక్తులను మెల్లమెల్లగ, చుట్టూర వున్న లౌకికులు గుర్తించిరి. శిధిలమైన మశీదు మాయి, వెలిగింప బడిన వెచ్చని ధునితో మరియు ఎప్పుడు వెలుగుతూవుండు, దీపములతో ( ప్రమిదలతో) ద్వారకా మాయిగ మార్పు చెందెను. తీవ్ర నాస్తికులు, మరియు భక్తులు ఒకటిగ శిందీలో గుమిగూడిరి. గురుకుల పతియగు సాయిబాబా అందరిని తమ గురుకులములో కూడదీసిరి. ఈ పుస్తకము, వివిధములైన, ముఖ్యమైన, సాయిబాబా లీలలను సవిస్తరముగ వివరించుచున్నది మరియు వాటి అర్ధములకు స్పష్టమైన రీతిలో ఉదహరించుచున్నది. సాయిబాబా వుపయోగించిన వివిధ వస్తువులను మరియు ఆయన వెళ్లిన వివిధ ప్రాంతములను వివరించునపుడు, రచయిత, అపురూపమైన పరిచయమును మరియు రమారమి వ్యక్తిగత స్పర్శను, ఈ పుస్తకమునకు కలిగించుచున్నారు. ఈ పుస్తకము, దాదాపు ఆపజాలని ప్రేరణతో, శిరిడి పాలు పంచుకొని మరియు చదువరులు ప్రయోజనము పొందవలెనను ఉద్దేశ్యముతో వెలువడినది. సాయిబాబా ఉపయోగించిన వస్తువులు శిరిడీ సంస్థానము వారి వద్ద గలవు. వాటిని చదువరులు చూచి ముఖ్యత్వమును గుర్తించగలరు.



విన్ని చిట్లూరి అరవంకాదు(నీలగిరి) లో జన్మించి మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో విద్యను గడించిరి. ఢిల్లీలో వున్న సరెన్ హాస్పిటల్‌లో శిశు వైద్యమును గూర్చి పై చదువులు చదివిరి. తరువాత ఆమె అమెరికాకు పయనించిరి. అచ్చట వైద్యశాస్త్ర పరీక్షలో ఉత్తీర్ణులైరి. అమెరికన్ అకాడమి శిశు చికిత్స నిపుణురాలు అను బిరుదును పొందిరి.

అమెరికాలో నివసించునపుడు తన కుటుంబములో గల కర్మ బంధములను గురించి చింతించనారంభించిరి. ఆమె తండ్రి బాబాకు పూజించుచుండిరి. కావున ఈమె కూడా చిరుప్రాయము నుండి సాయిబాబాను సేవించుచుండిరి. బాబాను అరుబది సంవత్సరములు సేవించిరి. ఈమె బాబాతో మంచి స్నేహితుడుయను బాంధవ్యము కలిగియుండిరి. ఎందులకనగా ఈమె ఏమి చేసినను బాబా అనురాగము చూపుచుండిరి.

ఈమె వైద్య వృత్తి నుంచి 50వ సం॥న విరమించి, 1994వ సం॥న శిరిడీలోని స్థిరనివాసమేర్పరుచుకొనిరి. సాయిబాబాను గురించి తెలుసుకొనుటకు ఎక్కువగా ప్రయత్నించుచుండిరి. సాయిబాబాను గురించి యెంతయెక్కువగ తెలుసుకొనినను, యింకను తాను అజ్ఞానిగనే వుండుటను గ్రహించిరి. ఆహా, అతి గూఢమైన భగవంతుడు సాయిబాబాను గురించి కొంచెము తెలుసుకొనవలెనను, ఆమె ఎక్కువ జన్మలు పొందవలెను. కాని ఆమె అన్వేషణకు యింకను సాగుచునేయున్నది.

# ఉపోద్ఘాతము

బాబా అవతరించే నాటికి షిలాది అహ్మద్‌నగర్ జిల్లా కోపర్‌గావన్ తాలూకాలో ఒక చిన్న మారుమూల గ్రామం 1960వరకు ఈ జిల్లా ఉమ్మడి బొంబాయి పరిగణెలో ఉండేది. (ఇప్పుడు మహారాష్ట్ర అని పిలుస్తున్నారు) జనాభా గణాంకాల ప్రకారం మధ్యతరగతి కుటుంబీకులతో 3.3 చ॥ మైళ్ళ విస్తీర్ణంలో వున్న ఆ చిన్న గ్రామం నేడు విస్తృతంగా వ్యాపించింది.

1883నాటికి కోపర్‌గావన్ తాలుకాలోని గ్రామాలు అని అహ్మద్‌నగర్ జిల్లాను గురించి 1884 బొంబాయి గెజటీర్ (రాజు పత్రం)లో పేర్కొన్నారు. ఈ గ్రామాన్ని "తరాఫ్ కోర్హ్లా లె 30 గ్రామాల" సముదాయంలో చేర్చి షిరిడీ అని వ్రాయటం జరిగింది. కోపర్‌గావన్ తాలూకాలో మలేగావన్‌కు వెళ్ళుటకు ఒకే రోడ్డు వుందని గెజిటీర్ చెపుతోంది. "అష్టగావన్ గ్రామానికి దగ్గరలో అహ్మద్‌నగర్ నుండి 45వ మైలు వద్ద కోపర్‌గావన్ విభాగంలో ఈరోడ్డు ప్రవేశిస్తుంది. షిరిడి 53వ మైలు వద్ద వుంది. గోదావరి నదిని త్రాడు కట్టిన బోటు ద్వారా దాటవచ్చు.

50వ దశకంలో గోదావరిపై గల వంతెన తగ్గులో వున్నందున తరచునీటిలో మునిగి వుండేది. ఆ తరువాత ఒక పెద్ద వంతెనను నిర్మించారు. అచట గోదావరి వేగంగా ప్రవహించటం వల్ల అవతల తీరానికి భక్తును ఒక బోటు ద్వారా దాటించేవారు. అక్కడ నుంచి టాంగాలో ప్రయాణించవలసి వచ్చేది. నీమ్‌గావన్‌కు దూరంగా సమాధి మందిరంపై రెపరెపలాడే జెండాను చూడటం ఉద్రేకంగా వుండేది. ఇప్పుడు ఎన్నో భవతులు వెలసినందున ఆ సుందర దృశ్యం కనిపించదు. ఈ మధ్యనే నీమ్‌గావన్ దగ్గర ఒక రైల్వేస్టేషన్‌న్ను నిర్మించారు.



1910లో షిరిడీని ప్రప్రథమంగా దర్శించిన వారు మామ్‌లేదర్ బి.ఎ. దేవ్‌గారు. అతడు 1932లో "సాయిలీల మ్యాగజైన్"లో తన అభిప్రాయాలను నమోదు చేశాడు. షిరిడీని పూర్వం "షిలాది" లేక "శైలాది" అని పిలిచేవారని పేర్కొన్నారు. ఆ కాలంలో ఆ గ్రామం చాలా చిన్నది. 400 ఇళ్ళు మాత్రమే ఉండేవి. కొన్ని పెద్ద ఇండ్లు, మరికొన్ని చిన్న మట్టి గుడిసెలు. ఆ గ్రామంలో రెండు బావులు, రెండు పాఠశాలలు వుండేవి. ఒక పాఠశాల మరాఠి మాధ్యమంలో 7వ తరగతి వరకు వుండేది. మరొకటి మరాఠీ మిషన్ పాఠశాల.

గ్రామంలో రెండు ఆకు తోటలు, రెండు ఫలవృక్షాల తోటలు, ఒక పూలతోట, ఒకటి చక్కెర మిల్లు, ఒకటి పిండిమిషన్, ఒకటి నీటి యంత్రం వుండేవి. యాత్రీకులు ఉండటానికి ఒక ధర్మశాల, దీనితోపాటు 9 దేవాలయాలు రెండు మసీదులు ఉండేవి. మొత్తం గ్రామ జనాభా 2586. పది శాతం ముస్లిములు, మిగతి వారంతా హిందువులు. హిందువులలో బ్రాహ్మణులు, మర్వాడీలు, మరాఠిలు, ధన్‌గార్లు (గొల్లలు), మాలీలు (పండ్లు, కూరగాయలు పెంచేవారు) కంసాలులు, సోనార్లు. సుతార్లు (వడ్రంగులు), లోహార్లు (కమ్మరులు), కుంభార్లు (కుమ్మరులు) పరీట్స్ (దోభీలు), మహర్లు, మాంగ్స్, చామరులు (చర్మకారులు), కూలీలు, భిల్లులు(ఎమ్మజాతులు), గురకలు, వాదర్లు అనే జాతుల వారున్నారు. విస్తృతంగా సంకర జాతుల వారున్నారు. షిరిడి చిన్న మారుమూల గ్రామమైనప్పటికీ సస్యశ్యామలమైన (ధనవంతమైన) గ్రామం. గ్రామ జనాభాలో అంతా కార్మిక వర్గానికి చెందినవారు. షిరిడి స్వయం సమృద్ధి గల గ్రామం.

20వ దశకం నుండి 70వ దశకం వరకు షిరిడిలోను, చుట్టుప్రక్కల గోశాలలు వుండేవి. పెక్కు పొరుగు గ్రామాలు, సినార్ నాసిక్ వరకు గల గ్రామాల వారు షిరిడి క్షేత్రానికి గోదానం చేసేవారు. ఆ గ్రామాల వారు ఒక ఆవును తెచ్చి షిర్డిలో వదులి వెళ్ళేవారు. అందువల్ల పెక్కు గోశాలలుండేవి. కాకడా హారతి తర్వాత ప్రసాదంగా చక్కెర కలిపిన వెన్నను (హింగనిని) బాబాకు సమర్పించడం ఆసక్తిదాయకమైనవి విషయం.

పురాణాల్లో ఒక ఆసక్తిదాయకమైన కథ వుంది. గౌతమ మహర్షి శివుని ఝూటాఝూటం నుండి గంగానదిని తెచ్చాడు. ఒకసారి శివుడు తన ఝుటాఝూటాన్ని విదిలించి నేలకేసి కొట్టాడు. ఆ స్థలంలో గోదావరి లేక గోదామాయి త్రయంబకేశ్వర్ దగ్గర బ్రహ్మగిరి పర్వతంపై పుట్టింది. 'గోదావరి'అనే పదాన్ని విశ్లేషిస్తే వచ్చే అర్థమిది. 'గో' అనగా భూమి, 'ద' అనగా దేవారా (ప్రసాదించునది). 'వరి' అనగా శ్రేష్ఠమైనది. గదావరి అనగా శ్రేష్ఠమైన భూమిని ప్రసాదించునది అని అర్థం. గోదావరి తీరాలలో పెక్కురు సన్యాసులు వెలిశారు. కాని షిరిడీలో 'పరబ్రహ్మమే' వెలసి సందుగొందులలో నడయాడి నేలను పవిత్రమొనర్చాడు. గోదావరి తీరానికి దక్షిణంగా దాదాపు 8 మైళ్ళ దూరంలో షిరిడీ అలరారుతోంది.

**షిలాధి**

'షిలాధి' అను శీర్షికగల తన పుస్తకంలో డా॥కేశవ్ బి.గవాంకర్ షిలాధి అన్న పదానికి చాలా సంక్షిప్తంగా అర్థాన్ని వివరించారు.

షిలాది అన్న పదంలో రెండు పదాలున్నాయి. 'షిలా' అనగా పర్వతము. 'ధి' అనగా బుద్ధి. బుద్ధి అంటే తెలివి లేక వివేకం అని అర్థం. షిలాధి అర్థమేమనగా పర్వతమెంత ప్రశాంతంగా వుంటుందో అంత బుద్ధి వివేకం గల గ్రామమని అర్థం. చపలబత్తునకు శాంతి ప్రశాంతుల నొసంగు గ్రామం షిలాధి.

–డా॥కేశవ్ బి.గవాంకర్ వ్రాసిన 'షిలాధి' నుండి గ్రహించినది.

**ఆధ్యాత్మిక విద్యకు పుట్టినిల్లు షిలాధి**

పవిత్ర గ్రంథాలలో ఆరితేరినటువంటి భక్తులను సద్గురువు (బాబా) షిరిడీకి తన అసమానరీతిలో ఆకర్షించుచుండెను. మోక్షమనే అంతిమగమ్యాన్ని చేరుటకు దోహదపడే సద్గురువు కోసం ఆ భక్తులు అన్వేషించెడివారు. వారిలో కొందరు చందోర్కర్, దీక్షిత్, శ్యామా, దభోల్కర్, దాసగణు అనువారు. వారంతా గురుభక్తిలో నిండామునిగిన వారు. ఆధ్యాత్మికమార్గంలో పురోగతి చెందాలని ఆతృతగా వుండేవారు. బాబా కను సన్నలలో ఆధ్యాత్మిక విద్యకు పుట్టినిల్లు అయిన షిలాధి వుండేది/ఆధ్యాత్మిక విద్యా పీఠమైన షిలాధి బాబా కనుసన్నులలో వుండేది.



వివిధ దశలలో జ్ఞానమార్జించు భక్తులున్నందువల్ల షిరిడీ గురుకులం అయింది. ప్రతి భక్తుడు తన యోగ్యతను బట్టి ఆధ్యాత్మికాభివృద్ధిలో ఒక దశకు చేరుకొనుటకు తరగతి గదులలాంటి విభిన్న శిక్షణాలయాలు తరగతులుండేవి. అచట భక్తుడు విద్య నభ్యసించి లబ్ధిపొందేవారు. ఈ విద్యాభ్యాసము సహజరీతిలో జరిగేది.

1. క్రొత్తగా గురుకులంలో చేరిన వారికి 'అంతఃబాహ్యశుద్ధి' పాఠ్యప్రణాళికగా వుండేది. అనగా బాహ్య శారీరక శుద్ధి, చిత్తశుద్ధి అలవరచుకునేవారు. ఆ తరువాత స్నానసంధ్యను ఆచరించేవారు. స్నానం తరువాత సంధ్యావందనం చేసేవారు. భక్తితో నవ విధభక్తిమార్గాలైన నామస్మరణం, భజన, పూజ, అర్చన చేసేవారు. వీటిని గురించి శ్రీసాయి సచ్చరిత్ర 21వ అధ్యాయంలో వివరించబడింది. వారికి తరగతి గదియే గురు స్థానము.
2. మధ్యస్థజ్ఞానమున్న భక్తులు 'అంతఃబాహ్యశుద్ధి'ని పాటించేవారు. వర్ణాశ్రమ ధర్మాచరణ (జీవిత దశను బట్టి పాటించివలసిన ధర్మం). నియం (వేదాలలో, మనుస్మృతిలో పేర్కొన్న సిద్ధాంతాలను బట్టి జీవితాన్ని గడపటం) చాంద్రాయణ వ్రతం. (చంద్రుని వృద్ధి క్షీణతలను బట్టి ఉపవాసం పాటించటం)ఈ భక్తులకు తరగతి గదియే గురుస్థానంగా వుండేది.
3. అత్యున్నత జ్ఞానం గల భక్తులు. వీరు భగవద్గీత, బ్రహ్మసూత్రాలు, ఉపనిషత్తులు, వేదాంత గ్రంథాలు, మత గ్రంథాలు చదివి ధ్యానించి చిత్తశుద్ధిని అలవరచుకునేవారు. తరగతి గదియే వారికి చావడి.
4. ప్రజ్ఞ గలవారు, జ్ఞానార్జనలో అత్యున్నత దశను చేరుకున్న వారు. ఈ భక్తులు ధౌతి, నేతి, బస్తి, నౌలి, కపాలభాతి లాంటి యోగాలను ఆచరించెడివారు. వీరు కఠినమైన యోగం, తపస్సునాచరించి ఖండ, హఠయోగంలో ప్రావీణ్యులైవుండేవారు. వీరికి తరగతి గది లెండీబాగ్.
5. అత్యంత ప్రతిభావంతులు, వీరంతా ప్రసన్నత, ప్రశాంతత కలసి వుండేవారు. వీరు ఆత్మజ్ఞానం సాధించి వైరాగ్యంలోను, సచ్చిదానంద స్థితిలో మునిగివుండేవారు. వీరు అనంతమైన గురుకృపను పొంది సుఖశాంతులతో సహజ సమాధిస్థితిలో వుండేవారు. వీరి తరగతి గది ద్వారకామాయి.

ఈ గురుకులంలో ఉపాధ్యాయలుండేవారు. భక్తుల ఆధ్యాత్మికాభివృద్ధికి దోహదం చేసేవారు వారి పాత్ర చేసే సేవ ఈ క్రింద ఇవ్వటం జరిగింది.

**1. నానా సాహెబ్ చందోర్కర్:**

ఏ భక్తునికి ఏ సమాచారం అందించాలో బాబా చెప్పకనే నానాకు ముందు చూపుండుండేది. నానా తనంత తానుగా బాబా లీలలను, ఉపదేశాలను ఎంతో ఉత్సాహంతో తన మిత్రులకు, పరిచయస్థులకు చెప్పేవాడు. రేయింబవళ్ళు తన ఆలోచనలలో సద్గురువే వుండేవాడు. అందువల్ల అతని సంభాషణ బాబావైపుకే త్రిప్పేవాడు.

అంతేకాదు బాబా ఉపయోగించే కొన్ని పదాల గూడార్ధాన్ని, నీతి కథల గూడార్థాన్ని వివరించి చెప్పేవాడు. చాలామంది పండితులకు బాబా లీలను గురించి చెప్పేవాడు. వీరిని బాబా పాదాల చెంతకు చేర్చటంలో బాధ్యత వహించేవారు.

**2. మాధవరావ్‌దేశ్ పాండే (శ్యామా):**

శ్యామా వచ్చిన భక్తున్ని బాబాకు పరిచయంచేసి అతడు ఏ ఉద్దేశ్యంతో వచ్చాడో చెప్పేవాడు. బాబా భక్తుని క్షేమసమాచారాలు అదించి అతని మనుసులో ఉండే కోరికను నిగూఢ బాషలో గాని లేక కథల రూపములోగాని తెలియపరచేవాడు. బాబా మాటలలోని అర్ధాన్ని చెప్పిన కథ అర్ధాన్ని భక్తునికి శ్యామా వివరించి చెప్పేవాడు. శ్యామా ఇచ్చిన వివరణతో భక్తులు తృప్తి పడేవాడు. వారి మనసులు శాంతి ప్రశాంతులతో నిండేవి. బాబా సైగలను, మార్మిక పదాలు, కథల అర్ధాన్ని శ్యామా చక్కగా అవగాహన చేసుకునేవాడు. అందువల్ల వాటి గూడార్థాన్ని వివరించగలిగేవాడు. తరచుగా బాబా ఒక భక్తున్ని చూసి కొనసాగే సంభాషణతో సంబంధం లేకుండా ఏదో చెప్పేవాడు. అయితే బాబా చెప్పినదాన్ని వివరించగల వివేకం శ్యామాకుండేది.



బాబా తరుచుగా శ్యామాతో "శ్యామా అతనికి ఏదో ఒకటి చెప్పు" అనేవాడు. ఆ భక్తుడికి సరైన సమాధానం దొరికే ఒక లీలను గురించి చెప్పేవాడు. ఇతర సందర్భాలలో బాబా శ్యామాతో ముచ్చటించమని భక్తునికి చెప్పి పంపేవాడు. బాబా దంబోల్కర్ శ్యామా దగ్గరకు పంపటం, శ్యామా అతడికి రాధాభాయిదేశ్‌ముఖ్ కథ చెప్పటం లాంటి ఉదాహరణలు సాయి సచ్ఛరిత్ర 18వ అధ్యాయంలో ఇవ్వబడ్డాయి. ఆ లీలను వినటంతో దంబోల్కర్ తెలుసుకున్నాడు.

భక్తులు తమ పిల్లల వివాహాలలో, ఉపనయనాలలో బాబాను ఆహ్వానించెడివారు. మీతో శ్యామను తీసికెళ్ళండి" అని బాబా చెప్పేవారు. శ్యామా వారి వేడుకలకు వెళ్ళేవారు. ఎటువంటి ఇబ్బంది లేకుండా విజయవంతంగా తిరిగి వచ్చేవాడు. నిజం చెప్పాలంటే బాబా తనకు బదులుగా శ్యామాను పంపేవాడు. భక్తుల ఇళ్ళలో కొద్ది రోజులు వుండమని చెప్పేవాడు. దీనివల్ల ఆ కుటుంబానికి సుఖశాంతులు చేకూరేవి. బాబా మహాసమాధి చెందిన తర్వాత భక్తులు శ్యామాను తమ వేడుకలలో పాల్గొనేందుకు తమ ఇళ్ళకు రమ్మని అర్జించెడివారు.

చాలామంది భక్తులు శ్యామా దగ్గరకొచ్చి బాబాకు సంబంధించిన అర్ధంకాని తమ స్వప్న దర్శనాలను వివరించేవారు. భక్తులు తృప్తి పడేవరకూ శ్యామా వాటిని అవగతం చేసుకొని వివరించి చెప్పేవాడు.

సంతోషంగా శ్యామా చేసే మరొక సేవ భక్తులను తన ఇంటికి తీసికెళ్ళటం, బాబా సూచనలననుసరించి వారికి సకల సౌకర్యాలు కల్పించటం, అప్పుడు వారికి బాబా లీలను, బాబా బ్రహ్మజ్ఞానాన్ని గురించి చెప్పటం 'సగుణ భక్తిపై తగు సూచనలను అందించెడివాడు.

**3. అన్నా సాహెబ్ దభోల్కర్**

13వ శతాబ్ధంలో మహారాష్ట్రలో దేవగిరి యాదవవంశం పరిఢవిల్లింది. సాహసవంతుడైన యాదవరాజు రామరాజుగారి మంత్రి పేరొందిన హేమాద్రిపంత్. ఇతడు ప్రతిభావంతుడు, గుణవంతుడు, అత్యున్నత విద్యావంతుడు, మహాగణిత శాస్త్రజ్ఞుడు, మంచి గణకాధికారి. పెక్కు గ్రంధ రచయిత/బహుళ గ్రంథ రచయిత. వాటిలో కొన్నింటిని వేదాంత సూచక గ్రంథాలుగా వాడుతున్నారు.

దభోల్కర్ గారి షిరిడి ప్రథమ దర్శనంలోనే బాబా అతడిని హేమాద్‌పంత్ అని పిలిచాడు. (హేమాద్రిపంత్ మరోరూపం). బాబా దర్బారులో ఇతడు మొదటి గణకాధికారి (ఇరిడి సాయి బాబా సంస్థాన్) 'శ్రీసాయి సచ్చరిత్ర' రచయిత కూడా. ఈ గ్రంథం ఆధ్యాత్మిక జ్ఞానంతోనిండిన అతని 'చతుర్వర్గ చింతామణి'తో సమానమైనది. ఇందు భక్తి, జ్ఞాన, వైరాగ్య, యోగమనే ఆణిముత్యాలు పొదగబడి వున్నవి.

"శ్రీ సాయి సచ్చరిత్ర" చదివిన భక్తులందరు అందులో ప్రతి అక్షరాన్ని పొల్లుపోకుండా పాటించేదానికి ప్రయత్నిస్తారు. దానివల్ల వారు సులభంగా భవ సాగరాన్ని దాటగలరు. ఏదైనా చదవ తగిన, అధ్యయనం చేయగల గ్రంథం ఉందంటే అది శ్రీసాయి సచ్చరిత్రయే.

## 4. దాసగణు మహరాజ్

దాసగణు 'భక్తలీలామృతం' 'సంత్ లీలామృతం' అనే గ్రంథాలను రచించాడు. ఇవి మహారాష్ట్రలోని గొప్ప సాధువుల జీవిత చరిత్రలను గురించి వివరిస్తాయి. వీటిని వ్రాయటానికి బాబా అనుమతి కోరగానే బాబాగారు వెంటనే సమ్మతించారు. ఈ గ్రంథాలు సరళమైన మరాఠీ వ్యవహార భాషలో రచింపబడినవి. అందువల్ల పిల్లలు, పెద్దలు సులభంగా చదివి అర్థం చేసుకోగలరు. పాఠకులు తమ దైనందిన జీవితాలలో ఈ జ్ఞానాన్ని వినియోగించుకునేవారు. మరాఠీ చదవగలిగినవారు ఎంతో లబ్ధి పొందారు.

దాసగణు 'ఈశావాస్య భావార్ధ బోధిని' అనే గ్రంథాన్ని కూడా రచించాడు. దీనిని వ్రాసేటప్పుడు అతనికి ఎన్నో సంశయాలు ఉత్పన్నమయ్యాయి. బాబా దగ్గరకొచ్చి తన సంశయాలను విన్నవించుకునేవారు. బాబా అతడిని 'వైవ్‌పార్లే' కెళ్ళి దీక్షిత్ ఇంట్లో ఉండమనేవారు. అచట అతని దాది ఇతడి సంశయాలను, నివృత్తి చేసేది. 'ఈశావాస్య ఉపనిషత్' చాలా చిన్న గ్రంథం అయినా ఈ గ్రంథం ఎంతో ప్రాముఖ్యతను, అర్థాన్ని తెలియజేస్తుంది.



శ్రీసాయి సచ్చరిత్ర 20వ అధ్యాయం దాసగణు దీనిని సరళమైన మరాఠీ భాషలో రచించాడు. సంస్కృతం అర్థం చేసుకోలేనివారు దీనిని చదివి లబ్ధి పొందవచ్చు.

ఇతడు పోలీసు శాఖలో పని చేశాడు. అతి సులువుగా కవిత్వాన్ని చెప్పగల కవి. ఇతడికి 'లవణ', 'తమాషా' అంటే చాలా ఇష్టం. స్త్రీ వేషం ధరించి నాట్య మాడేవారు. గానం చేసేవాడు. ఇతడు గొప్పకవి అవుతాడని ఇతని ప్రతిభాపాటవాల ద్వారా బాబా తెలుసుకొని ఉద్యోగాన్ని వదులుకోమని ఇతడిని బలవంతం చేసేవాడు. ఆ తరువాత బాబా ఇతడి ప్రజ్ఞా పాటవాలను భజనలు, కీర్తనలు వైపుకు మళ్ళించాడు. ఆ తరువాత ఇతడు 'సంత్‌కవి దాస్‌గణు మహరాజ్‌గా పేరొందాడు. ఇదే పేరుతోనే వీధిలో వారందరూ పిలిచెడివారు.

మొదట దాసగణు ఆడంబరమైన దుస్తులు ధరించి భజనలు, కీర్తనలు పాడుకుంటూ బయలుదేరేవాడు. అందమైన అంగర్ఖఉపర్గలు ధరించి వెళ్ళేవాడు. ఆ ఆడంబర దుస్తులను బాబా చూసి వాటిని తనముందే తీసేయమని అడిగి నారదముని వేషధారణలో వుండమన్నాడు. ఈ సంప్రదాయంలో కీర్తాంకరులు బాహ్యావేషధారణల బరువును మోయకూడదని. నారదుని వలె ఛాతీపై ఉత్తరీయం లేకుండా, మెడలో పూల మాల ధరించి చేతిలో బరుతలు ధరించాలి. దాసగణు బాబా పేరును వ్యాపింపచేయడమే కాకుండా భగవంతుని నిజతత్వాన్ని, శక్తిని, గొప్ప సాధువుల లీలను కూడా చెప్పాడు.

## 5 కాకాసాహెబ్ దీక్షిత్

కాకా బాబాకు నిజమైన భక్తుడు. శిష్యుడు. బాబా మాటలను తూచా తప్పకుండా పాటించేవాడు. ఉదయాన్నే నిద్రలేచి దైనందిన కర్మకాండను, పూజలను ముగించేవాడు. అందువల్ల చదవటానికి, చదివింది అర్థం చేసుకోవడటానికి 'పోథ్'లను వివరించటానికి చాలినంత సమయం ఉండేది. బాబా సలహా ప్రకారం ప్రతిరోజు 'పోథ్'లను చదివి. అధ్యయనం చేసేవాడు. దీక్షిత్ శ్లోకాల అర్థాన్ని సరళమైన భాషలో వివరించేవాడు. ఆ రోజు చెప్పిన శ్లోకాన్ని బట్టి బాబా మాటలను, వాటి అర్థాలను బాబా చెప్ప దలచుకున్నదానిని చక్కగా వివరించేవాడు.

దక్షిణమిషతో బాబా భక్తున్ని ఇతని దగ్గరికి పంపేవారు. మిగతా సమయాలలో బాబా 'వెళ్ళివాడాలో కూర్చో'లేక 'వెళ్ళి దక్షిణ తీసుకురా' అని చెప్పేవాడు. బాబా అలాగే పైకానికి కొ ప్రత్యేక అర్ధముండేది.

దీక్షిత్ మనసులో సద్గురువు తప్ప మరో ఆలోచన వుండేదికాదు. ఇతడు షిరిడీకి వచ్చినప్పటి నుండి చూపిన బాబా లీలలను, అనుభవాలను గురించి చెప్పేవాడు. నీతి, నిజాయితీలతో జీవించమనే సూత్రాలను గురించి తత్త్వజ్ఞానాన్ని గురించి చెప్పేవాడు. బాబా బోధనలను చెప్పటమేగాకుండా వాటిని శిరసావహించి, పాటించి, వాటితోనే జీవితాన్ని గడిపేవాడు. అలా ఉదాహరణలతో బోధించేవాడు.

బాబా మాట అతడికి ఒక శాసనం. తూచా తప్పకుండా శిరసావహించేవాడు. దీనికి తగినట్లుగా 'మేకను చంపుట' శీర్షిక క్రింద శ్రీసాయి సచ్చరిత్రలో 23వ అధ్యాయంలో ఒక ఉదాహరణ ఇవ్వబడింది. బవి 180-181లో అతడు "గురువు మాట ముందు, నియమనిబంధనలు, నిషేధాలు, వర్తించవు. గురువు అప్పగించిన విధిపైనే శిష్యుని మనసు కేంద్రీకరింపబడాలి" అని చెప్పేవాడు.

"నీ ఆజ్ఞకు మేము బానిసలం. ఏది సరైంది. ఏదికాదు' అని ప్రశ్నించేవారంకాము. అవసరమైతే మా ప్రాణాలైనా ఇస్తాము. అయితే గురువు మాటనే శిరసావహిస్తాము." అని ఓవి 181లో చెప్పబడింది. ఈ మాటలు దీక్షిత్ ఎంతటి నిజ శిష్యుడో చెపుతున్నాయి.

వేదజ్ఞానమే బ్రహ్మజ్ఞానం. ఉపనిషత్తులను, గీతను, జ్ఞానేశ్వరిని ప్రతిరోజు చదవమని పెక్కు భక్తులకు బాబా చెప్పేవాడు. సభా మంటపంలో ఎంతోమంది భక్తులు కూర్చొని చదివేవారు. సాయంకాలం సాఠేవాడా, దీక్షిత్ వాడాలో జోగ్, దీక్షిత్‌లు నిర్వహించే ఏకనాథుని భాగవత తరగతులు జరిగేవి.



## బాబాగారి అసమానమైన గురుకులం

మిగతా/ఇతర పాఠశాలలు, కళాశాలలకున్నటువంటి కాలక్రమ పట్టిక (టైమ్ టేబుల్) బాబాగారి గురుకులానికి లేదు. జ్ఞానపిపాసగలవారెవరైనా తక్షణమే ఆ జ్ఞానాన్ని పొందవచ్చు. ఇచట ప్రవేశ పరీక్షలు, ఫీజులు, విరామాలు, సెలవులు లేవు. ఆధ్యాత్మికాభి వృద్ధిలో భక్తుడు ఒక అడుగుముందుకేయటానికి బాబానే ప్రత్యక్షంగా దోహదంచేసేవాడు. అంగవైకల్యం గల చాలామంది విద్యార్థులకు పాఠశాలలో ప్రవేశము తిరస్కరింపబడేది. కాని బాబాగారి గురుకులంలో ఇటువంటి ఆటంకము లేదు. కాకా దీక్షిత్ కుంటుకుంటూ వచ్చేవాడు. అతడే గురుకులంలో ప్రధానోపాధ్యాయుడు.

ఒక భక్తుడు బాబా ముందు కూర్చున్నప్పుడు బాబా వాడిని నిశితంగా చూసేవాడు. ఒక చూపులోనే భక్తుని శరీరతత్త్వమేమిటో గ్రహించేవాడు. ఆ భక్తుని ఆధ్యాత్మికాభివృద్ధి సాయిని, పురోగతికి అతనికుండే ఆతురతను, అతడు సంధించే ప్రశ్నలకు కారణాన్ని తెలుసుకునేవాడు. వీటన్నింటిని మనసులో వుంచుకుని ఆ భక్తునికి సమాధానమిచ్చేవాడు. భక్తుల వయసుతో నిమిత్తం లేకుండా. యువకులకు, వృద్ధులకు, బలవంతులకు, బలహీనులకు, అంగవైకల్యమున్నవారికి, దరికి బాబా స్వయానా బోధించేవాడు. వాస్తవం చెప్పాలంటే జ్ఞానపిపాసగల ప్రతి ఒక్కరికి ఈ గురుకులం స్వాగతం పలికేది.

కాలగతిలో ఎంతోమంది భక్తులు షిరిడీ చేరుకున్నారు. వచ్చిన వారందరికి 'కాంచన' 'కామిని' అనే రెండు కఠిన పరీక్షలు పెట్టేవాడు. ఒకటి 'దక్షిణ' రూపంలో ఉండేది. అప్పుడప్పుడువారు తెచ్చుకున్న మొత్తం ధనాన్ని బాబా తీసుకునేవాడు. వారికి పదింతల ధనాన్ని బహుమతిగా ఇచ్చేవాడు. వచ్చిన భక్తులను రాధాకృష్ణమాయి గృహానికి వెళ్ళమనటం మరోపరీక్ష. కాంచనం, కామినీలపై ఎంత ప్రేమ వుందో ఈ రెండు పరీక్షలు తెలియజేసేవి.

తన సంభాషణలలో బాబా డబ్బును ప్రోగు చేసుకోవటం గురించి చెప్పేవాడు. డబ్బును నీతి నిజాయితీలతో సంపాదించాలి. దుర్వ్యయము చేయకూడదు. సమయ సందర్భాలను బట్టి వివేకంతో వినియోగించాలి. జీవితాన్ని బరువుగా భావించకూడదు. బంధుమిత్రులతో ఆనందంగా గడపాలి." అని చెప్పేవాడు.

ప్రతి ఒకరు తమ గురువుకు, మాతాపితలకు, తమ గ్రామానికి, మాతృభూమికి సేవ చేయాలి. ఆ సేవ వల్ల వారికి భక్తి, జ్ఞానవైరాగ్యం, ఆత్మజ్ఞానం అలవడతాయి.

బాబాగారి విద్యాపీఠం అసమానమైనది. ప్రపంచంలోని విశ్వవిద్యాలయాలలో అధ్యాపకుడు, విద్యార్థి మేల్కొన్నప్పుడు మాత్రమే విద్య, జ్ఞానం అందించటం జరుగుతుంది. విద్యార్థి మేల్కొన్నప్పుడు గాని, నిద్రించినప్పుడు గాని, జ్ఞానాన్ని మార్గదర్శనాన్ని బాబా అందించేవారు. భక్తుడు సమాధిస్థితిలో వున్నప్పుడు బాబా వారికి సాక్షాత్కార మొనసి, సంశయాలను నివృత్తి చేసి, ప్రశ్నలకు సమాధానమిచ్చేవారు. అప్పుడప్పుడు బాబా కునుకుపాట్లు పడుతున్నట్లు కనిపించేవారు. కాని ఆ సమయంలో బాబా సమాధి స్థితిలో లేక ఆనంధావస్థలో వుండేవాడు. గతంలోను, వర్తమానంలోను మేల్కొనే వుండేవాడు. తాను కళ్ళు తెరచుకొని కూడా నిద్రిస్తానని అప్పుడప్పుడు మహల్సాపతితో బాబా చెప్పేవాడు.

చదవటం, వ్రాయటం ద్వారా విద్యను అందించేవారు. భక్తుని సంక్షేమానికి, వ్యవహారానికి జ్ఞానేంద్రియాలను, కర్మేంద్రియాలను వినియోగించుకొనునట్లు బాబా తర్ఫీదునిచ్చేవాడు. తన సంభాషణ భక్తునికి బాధ కలిగించిన వారితో హాస్య మాడేవాడు. భక్తులతో వ్యక్తిగత సంబంధాన్ని నెరిపేవాడు. వారికి గూఢార్థముండే అడ్డపేర్లు పెట్టేవాడు. వారి ప్రశ్నలకు సమాధానమిస్తూ వారి సంశయాలను వివిధ పద్ధతులలో నివృత్తి చేసేవాడు. మధురంగా మాట్లాడేవాడు. భక్తుల జీవితాలపై మంబ ప్రభావం చూపునట్లు తన లీలలను, చమత్కారాలను గావించేవాడు. వారిని భక్తి మార్గంలోకి మళ్ళించేవాడు.



అప్పుడప్పుడు బిగ్గరగా అరచేవాడు. దుర్భాషలాడేవాడు. జ్ఞానేశ్వరిని చదవమని దియోను ఎలా మందలించినది శ్రీసాయి సచ్చరిత్ర 41వ అధ్యాయంలో ఉదాహరణగా ఇవ్వబడింది. కొన్ని సందర్భాలలో వారిని సటకాతో లేక చిన్నచిన్న ఇటుక ముక్కలతో కొట్టేవాడు. వారి తల పట్టుకొని స్తంభానికేసి బాదేవాడు. ఒకసారి వారి తలను పైకెత్తి గిరగిరా త్రిప్పేవాడు. ఈ చికిత్స తర్వాత ఆధ్యాత్మికాభివృద్ధిలో ఒకటి రెండు అడుగులు ముందుకెళ్ళేవారు. తల్లతాచేలువలె వారిని నిరంతరం సంరక్షిస్తూ వుండేవాడు.

షిరిడి, షిరిడి సాయి బాబా సంస్థాన్ ప్రధాన విద్యాపీఠంగా వుండేది. దీని అనుబంధ సంస్థలెన్నో ప్రపంచమంతటా విస్తరించి ఉన్నాయి. భక్తులు ఇతర చోట్ల తమ పేర్లను నమోదు చేసుకున్నా షిర్డీకొచ్చి అన్ని విద్యా పీఠాలను సందర్శించేంత వరకు తృప్తి పడేవారు కారు. అయితే ఒక షరతు వుండేది. వారికి బాబా అనుమతి లభించకున్న షిర్డీని దర్శించలేకపోయేవారు.

ఈ గ్రామ సత్సంబంధాల వల్ల పైన పేర్కొన్న గుణాల వల్ల ఎంతో మంది సాధువులు ఇక్కడికొచ్చి వుండిపోయారు. కాలగతిలో షిలాధి షిరిడి అయింది.

చాంద్‌భాయి వివాహ సభ్యులతో బాబా షిరిడి వచ్చినప్పుడు, దేవిదాస్ మహరాజ్ అను సాధువు షిరిడీలో వుండేవాడు. తరువాత జానకి దాస్‌గోసాని గంగాగిర్ వచ్చారు. శ్రీసాయి సచ్చరిత్ర 5వ అధ్యాయం బాబా ద్వారకామాయిలో నివాసమేర్పరచుకున్న తర్వాత ఎందరో సాధువులు, దైవజ్ఞులు బాబా దర్శనానికి వచ్చేవారు.

### శిలాధి సింహద్వారం

దక్షిణముఖి మారుతీ మందిరం నుండి ద్వారకామాయి వైపుకు వెళితే ఒక ఇటుక అడ్డంగా వుంచబడి వుంటుంది. టైల్సు (పెంకులు) తళ వరసకు పైన ఆ ఇటుకను అమర్చారు. శిలాధి సింహద్వారానికి ఇది ఒక గుర్తు. వివాహము లాంటి శుభ సందర్భాలలో పెళ్ళికుమారుడు ఇటుకపై కొబ్బరికాయకొట్టి శిలాధిలోనికి అడుగిడుతాడు. 'పోలా' పండుగ రోజున కాడికి కట్టిన ఎద్దులను ఇక్కడి వరకు తెచ్చి వాటిని ఇష్టానుసారం ఇంటికెళ్ళునట్లు స్వేచ్ఛగా వదిలి వెళ్ళేవారు. గ్రామంలోని ఎవరైనా చనిపోతే కట్టెను ఈ సింహద్వారం వరకు తెచ్చి గౌరవార్థం నేలపై కొద్ది నిమిషాలుంచి అక్కడ నుంచి శ్మశానికి తీసికెళ్ళేవారు.

### శిలాధికి గల నాలుగు సరిహద్దులు

'శివ' అన్నది షిలాది గ్రామానికి ఒక సరిహద్దు ఉత్తరవు సరిహద్దు నగర్ మన్మాడ్ జాతీయ రహదారికి ఉత్తరాన పోలీసుస్టేషన్ దగ్గర వుండేది. దీనికి వ్యతిరేక దిశలో లక్ష్మినగర్ శ్మశాన స్థలముండేది. దక్షిణపు సరిహద్దు అదే జాతీయ రహదారికి వ్యతిరేక దిశలో వుండేది. దీనిని షిరిడి సకోం / సరిహద్దు అని పిలిచేవారు. ఇదిమాసోబా గుడి వద్ద వుండేది. పడమట సరిహద్దు లూట్ వస్తి దగ్గర గల పింపల్ వారి రోడ్డు పై వుండేది. తూర్పు సరిహద్దు మానోబా గుడి వద్ద గల కంకూరి రోడ్డు పై వుండేది.

### శిలాధిలో బావులు:

ప్రజలు పెక్కు బావుల నుండి నీరు తెచ్చుకునేవారు. 'పారన్‌జేన్‌బాగ్'లో ఒక పెద్ద బావి వుండేది. ఇది 'శని మందిరం' ముందు ఉండేది. శ్మశాన భూమిలో మరొక బావి వుండేది. మ్యూజియమ్ (దీక్షిత్‌వాడ హాలు)కు, స్నానాలగదులు, మరుగుదొడ్డుకు మధ్యగల ఖాళీ ప్రదేశంలో మృత శరీరాలను దహనం చేసేవారు. స్నానాల గదులు, మరుగుదొడ్ల ప్రస్తుతపు




'పరయన్‌కక్ష' వెనుక వ్యందేవి. ఇది శ్మశాన భూమి కాబట్టి ఒక బావి వుండేది. ఈ బావి నీటిని కేవలం దహన క్రియలకు మాత్రమే వాడేవారు. దీక్షిత్ వాడ హాలుకు ప్రక్కన ఒక బావి వుండేది. ప్రస్తుతపు సమాధి మందిర పునః నిర్మాణానికి ప్రక్కన మరొక బావివుండేది.

విద్యుత్ వుండేదికాదు. కిరోసిన్ లాంతర్లు, పెట్రోమాక్స్ లాంతర్లను వెలుగు కోసం ఉపయోగించేవారు.

ఫోటోగ్రాఫ్ విభాగంలో షిరిడి పాత చిత్ర పటం (1875) ఇవ్వబడింది. అప్పుడు షిలాధి ఎంత చిన్నగ్రామమో ఈ పటం తెలియజేస్తుంది. ఇది భూ కొలమానపటం దీని ధర్మాలను 'ఘూట్' అని పిలుస్తారు. షిరిడి గ్రామానికి ఇచ్చిన సర్వే నంబరు 92. ఈ పటం షిరిడి ఆకారాన్ని తెలియజేస్తుంది. 1947 జూలై 22వ తారీఖును బేరా గ్రామాన్ని అధికారికంగా షిరిడీలో చేర్చారు. దురదృష్టవశాత్తు ఈ పటాన్ని 'స్కాన్' చేయనందున ఈ గ్రంథంలో లేదు.

షిరిడి సాయిబాబా సంస్థానంలోని పవిత్ర పూజా స్థానాలను ఈపటం చూపించటం జరిగింది.

### మ్యాపు



# అధ్యాయం-1

# గురుపాదుకాస్థానం (గురుస్థాన్)

16 సంవత్సరాల పిన్న వయస్సులోనే బాబా తన భక్తుల కోసం షిరిడీలో అవతరించాడు. ఒక వేపచెట్టు క్రింద బ్రహ్మానంద స్థితిలో పరిసరాలను మైమరచి కూర్చొన్నాడు. ఒక్కచూపులోనే ఇతడు బ్రహ్మజ్ఞాని అని ఎవరైనా చెప్పగలరు. మాయను పూర్తిగా త్యజించినవాడు. మోక్షం అతని పాదాల చెంత పరివేష్టితమయింది. తేజోవంతమైన అతని రూపం అతని దివ్యత్వాన్ని తెలియజేస్తోంది. ఆ పిల్ల వాడి కఠినమైన/ కఠోరమైన తపస్సును గాంచి గ్రామస్థులు దిగ్భ్రాంతి చెందారు. ఆకలి దప్పులు తెలియవతనికి పగటి వేడిమి, రాత్రి చల్ల అతనికి అతీతం.

చోప్‌దార్ తల్లి ప్రేమతో అతడిని సమీపించేది. "వేప చెట్టు క్రింద గాఢమైన ధ్యానంలో అందమైన పిల్లవాడొకడు కూర్చున్నాడు." అనేది. పనిపాటలకెళ్ళే గ్రామస్థులు ఈ పిల్లవాడిని భక్తి ప్రపత్తులతో గాంచేవారు. పగలు ఎవరి సాహచర్యం కోరుకునేవాడు కాదు. రాత్రి ఎవరికి, దేనికి భయపడేవాడుకాదు. ఎక్కడి నుంచి వచ్చాడా అని తలచేవారు.

**శ్రీసాయి సచ్చరిత్ర అధ్యాయం4**

బాబా తన నీడన కూర్చొనుటకు కాచుకొని వుందా అన్నట్లు ఆ వేపచెట్టు వుండేది. "బాబా దయామృతాన్ని వర్షించటంలో 'కల్పవృక్షాన్ని' మించిపోయింది ఈ వేపచెట్టు" అని ఉపాసనీ చెప్పేవాడు. ఈ చెట్టు ఆకులు తిని భక్తులెంతో మంది తమ బాధలను నివారించుకున్నారు. చాలామంది భక్తులు తమ కర్మ సమస్యల నివృత్తికి ఆధ్యాత్మిక జ్ఞానోదయానికి, తమ కోరికల సాఫల్యతకు గురుస్థానానికి ప్రదక్షిణగావించేవారు.



2007 ఏప్రిల్‌లో 'ఈ వేప చెట్టు ఎండిపోయింది. దీన్ని చిగురింప చేయటానికి షిరిడి బాబా సంస్థాన్ వారు ఉద్యానవనశాఖ వారిని రప్పించారు. వారు గురుస్థాన్ తొలగించి చెట్టు వ్రేళ్ళకు తగినంత ప్రాణవాయువు, పోషకాలు, నీరు అందించగలిగారు. గురుపూర్ణిమ సమీపిస్తుండటంతో ప్రస్తుత గురుస్థాన్‌ను నిర్మించారు. ఈ పదం పునరావృతం గాకుండా 'ఉత్థాపక్ విధి' అన్న పదాన్ని ఇటు నుండి వాడటం జరిగింది.

వేపచెట్టు ప్రాముఖ్యతను గురించి లెండీభాగ్‌లోని వేపచెట్ల క్రింద ఇవ్వబడింది. ఈ విషయం పునరావృతంగాకుండనట్లు జాగరూకత వహించారు.

భగవాన్ శ్రీకృష్ణ షిరిడీకి సాయిబాబా సగుణరూపంలో ఏతెంచాడు. అందువల్ల మనోహరమైన, అందమైన, ప్రశాంతమైన బృందావనం ఇచట ఏర్పడటం సహజమే కదా. బాబా ఎప్పుడు రహతాకి వెళ్ళినా బంతి, వివిధ రకాల మల్లెపూల మొక్కలను తెచ్చేవాడు. వీటిని వేపచెట్టు చుట్టూ చవిటి నేలను త్రవ్వి నాటేవాడు. ప్రతిరోజు వామన్ తాత్యా అను భక్తుడు రెండు మట్టి పాత్రలను సరఫరా చేసేవాడు. వీటితో బాబా ఆ మొక్కలకు నీరందించి ప్రాణం పోసేవాడు. మూడు సంవత్సరాలు రాతి బావి నుండి నీరు తోడి భుజాలపై పాత్రలు పెట్టుకొని వచ్చి మొక్కలకు నీరందించాడు. అందువల్ల నేడు సమాధి మందిరం ఉన్న చోట సువాసనాభరితమైన పూదోట వెలసింది.

**గగన్ గిరి మహరాజ్ షిరిడీలో నామ సప్తాహం చేయుట**

గంగాగిరి మహరాజ్ కాపూస్ వీడగావన్ గ్రామం నుండి ఏతెంచాడు. ఇతడు ఊరూరు తిరుగుతూ నామసప్తాహం ఆచరించేవాడు. సప్తాహం తర్వాత అన్నదాన సంతర్పణ చేసేవాడు. ఒకసారి షిరిడీకి వచ్చి నామసప్తాహం, అన్నదాన సంతర్పణ గావించాడు. ఆ సందర్భన రోజున

బాబా రెండు చేతులతో రెండు నీటి పాత్రలు తెచ్చి మొక్కలకు నీరిందించటం చూశాడు. బాబా ప్రక్కన మహల్సాపతి నిలబడి కొంతమంది గ్రామస్థులతో మాట్లాడుతుండటం చూశాడు. గంగాగిరి వారి వద్ద కెళ్ళి ఎవరీ మహరాజ్ అని అడిగాడు. సాయిమహరాజ్ అని మహల్సాపతి అతనికి తెలియజేశాడు. బాబాను మెచ్చుకుంటూ 'అతడు ఒక వజ్రం. రాళ్ళకుప్పలలో పడివున్న సాధారణమైన రాయి అనుకుంటే అతని దివ్యత్వాన్ని గుర్తించని వారు కాదు' అని అన్నాడు.

అప్పుడే బాబా ద్వారకామాయికెళ్ళి పాత్రలను క్రింద పెట్టాడు. గంగాగిరి మహరాజ్ బాబాను అనుసరించాడు. బాబా వెంటనే పాత్రలను క్రిందపెట్టి తన చేతిలోకి ఒక చిన్నరాయి తీసుకున్నాడు. ఆ రాతిని గంగాగిరి మహరాజ్ పైకి విసురుతాడేమో ననిపించింది. అయితే గంగాగిరి మహరాజ్ చిరునవ్వుతో అలాగే నిలబడ్డాడు. "ఈ దారి గుండావెళ్ళి ఆ సింహద్వారం నుండి రా" అని బాబా దారి చూపించాడు. బాబా ఆజ్ఞాపించినట్లే గంగాగిరి మహరాజ్ చేశాడు. అప్పుడు బాబా అతన్ని స్వాగతిస్తూ "గంగాదేవ్ మహరాజ్. రమ్మ" అన్నాడు. తరువాత బాబా, మహల్సాపతి, గంగాగిరి మహరాజ్ ముప్వురు కూర్చొని ద్వారకామాయిలో చిలుంను పీల్చారు.

(Shiladhi Written by Dr. Keshar B Gavankar)

**బాబా దర్శనం కోసం ఆనంద్‌నాథ్ మహరాజ్ షిరిడీకి వచ్చుట**

అక్కల్‌కోట్ స్వామి సమర్థగారి శిష్యుడు ఆనంద్‌నాథ్ మహరాజ్ అతని ఆశ్రమం. యేలా (yeola) దగ్గర వుంది.

ఇతని దర్శనం కోసం నంద్రం మార్వాడి. దగ్ధుభాయ్ గాయక్, శ్యామా, తాత్సాకోటే పాటల్ యోలాను సందర్శించారు. స్వామి దర్శనం తర్వాత ఎద్దుల బండిలో కూర్చొని షిరిడీకి రావాలనుకున్నారు. అకస్మాత్తుగా ఆనందనాథ్ మహరాజ్ ఎద్దులబండి దగ్గరకొచ్చి అందులో కూర్చున్నారు. అందరు షిరిడీకి వచ్చారు. బాబాను చూస్తూనే అతడు "ఈ మహరాజ్ ఒక విలువైన వజ్రం. ఇతని ఆధ్యాత్మికతను, దివ్యత్వాన్ని తెలుసుకోండి" అని అన్నాడు. బాబా దర్శనం తర్వాత తన ఆశ్రమానికి తిరిగి వచ్చాడు.



చాంద్‌భాయ్ వివాహ సిబ్బందితో పాటు బాబా షిరిడీకొచ్చినప్పుడు దేవిదాస్ అప్పటికే అక్కడున్నాడు. దేవిదాస్ ఒక గోసాయి లంగోటి తప్ప దుస్తులు ధరించేవాడు కాదు. ఒక దిగంబరి. అతడి వయస్సు 10 సంవత్సరాలైనప్పటికి ఆధ్యాత్మికంగా, జ్ఞానపరంగా ఉన్నత స్థాయిలో వుండేవాడు. తాత్యా, కాశీరామ్ లాంటి షిరిడీ నివాసులు అతడికి శిష్యులైనారు.

అతడు మారుతి మందిరంలో వుండేవాడు. బాబా అప్పుడప్పుడు వెళ్ళి మాట్లాడుతుండేవాడు. ఈ యోగి బాలకుడు. మత వివాదంలో జావర్ ఆలేని ఓడించి షిరిడీ నుండి వెళ్ళగొట్టాడు.

శ్రీ సాయి సచ్చరిత్ర అధ్యాయం 5

గోసావిమహౌన్ భావి తెగ నుండి వచ్చిన సన్యాసి జానకి దాస్. బాబా అప్పుడప్పుడు అతని దగ్గరకెళ్ళి అతనితో ముచ్చటించేవాడు. ఇతర సమయాలలో జానకిదాస్ బాబా దగ్గరకొచ్చి ముచ్చటించేవాడు.

బాబా ఎక్కువకాలం నిశ్శబ్దాన్ని పాటించేవాడు. వ్యర్థ ప్రసంగంతో కాలం గడపటం బాబాకిష్టం లేదు.

**వేపచెట్టు దగ్గర నేలమాళిగ**

గ్రామస్థులు ఆ పిల్లవాడిని గురించి తెలుసుకోవాలనే ఆపేక్షను నియంత్రించుకో లేకపోయారు. ఒకరోజు గ్రామస్థుల బృందం ఆ పిల్లవాడి దగ్గరికెళ్ళి "మహరాజ్ మీరెవరు? ఎక్కడి నుండి వచ్చారు?" అని అడిగారు. అయితే బాబా సమాధానం ఇవ్వకుండా మౌనంగానే వున్నాడు. అప్పుడు ఆ బృందం ఖండోబా మందిరానికెళ్ళి సమాధానం కోసం ప్రాధేయతతో ప్రార్థించారు. అప్పుడు ఒక వింత సంఘటన జరిగింది. ఆ బృందంలో కొంతమందికి ఖండోబా ఆత్మ ఆవహించింది. మిగతావారు ఆ పిల్లవాడిని గురించి ఆ ఆత్మను అడిగారు. భగవాన్ ఖండోబా వారిని ఒక పార/గునపం తెమ్మని చెప్పి ఒక చోట తవ్వమన్నారు. అప్పుడు ఖండోబా ఆత్మ " ఈ పిల్లవాడు ఇచ్చట 12 సంవత్సరములు తపస్సుచేశాడు." అని చెప్పింది.

శ్రీ సాయి సచ్చరిత్ర అధ్యాయం 4. డాక్టర్ కేశవ్ బి.గవాంకర్ 'షిలాధి' అనే తన పుస్తకంలో పూర్తి వివరాలతో విభిన్నమైన విషయాన్ని అందజేశాడు. ఆ విషయమే ఇది. ఆ సమయంలో బాబా కొద్ది రోజులు వేపచెట్టు క్రింద రోజులు మసీదులోను వుండేవాడు. గ్రామస్థులు ఆ చోటు గురించి తెలుసుకోవాలని ఆదుర్దాగా వుండేవారు. 'ఒకరోజు గ్రామస్థులు మర్యాదగా "ఎవరా బాలుడు. ఎందుకు వేపచెట్టు క్రింద కూర్చున్నారు." అని అడిగారు. వారి ప్రశ్నలకు బాబా సమాధానం చెప్పలేదు. చివరకు భగవాన్ ఖండోబా సహాయాన్ని ఆశ్రయించారు. వారు ఒక బృందంగా ఖండోబా ఆలయానికెళ్ళారు. అచ్చట 12 అడుగుల లోతులో ఒకవేలమాళిగ వుందని తెలుసుకున్నారు. అది బాబా కూర్చున్న చోటు క్రిందనే వుందన్నారు. (ఫోటో12)

అప్పటికే షిరిడీలో సాధే వాడ వుండేది. దీనికి తూర్పున ప్రవేశ మార్గం, పడమట నిర్గమనమార్గం వుండేది. కొన్నిమెట్లు ప్రవేశ మార్గం వరకు ఉండేవి. ఆ మెట్లను ఆనుకొని వుండే ప్రాంతంలో త్రవ్వి నేల మాళిగను కనుగొన్నాడు. అప్పుడు బాబా "ఇది నా సద్గురువు మహరాజ్ వున్న భూమి" అని సమాధానమిచ్చాడు. దీన్ని నిరూపించేందుకు వేపచెట్టు కొమ్మపై తన కుడిచేతి నుంచాడు. తూర్పుకు ముఖమై వున్న ఆ కొమ్మకున్న చేదు నీటి నుంచి కనుమరుగవుతుంది. ఇది సత్యం" అని చెప్పాడు. ఆ కొమ్మకు కుడివైపు గల ఆకులు చేదుగా లేకుండటం జరిగింది. గ్రామస్థులు త్రవ్విన ప్రాంతాన్ని తిరిగి కప్పేశారు. ఇంతకుముందున్నట్లే మట్టితో నింపారు. అప్పుడు బాబా "ఎవరైతే ఇచట గురు, శుక్రవారాలలో ఆవుపేడ ద్రావకాన్ని చల్లి ఒక వొత్తు వెలిగిస్తారో వారు ఎంతో లబ్ధి పొందుతారు." అన్నాడు.



## గురుస్థాన్ లేక గురుపాదుకాస్థాన్

1920లో వేపచెట్టు ప్రక్కనే పడమటి అభిముఖంగా గురుస్థాన్ అనే ఒక చిన్న ఆలయం ఉండేది. అశ్విన్ శుద్ధ 10, షేక్ 1863లో అనగా 30.09.1941లో ఒక అందమైన ఆలయం పునర్మితమైంది. పడమటి ముఖం గల ఆలయం ఒక అడుగు ఎత్తుగల ఒక చిన్న తిన్నెపై వుండేది. ఈ ఆలయంపై ఉచ్చెత్తు నెమలి చిత్రాలు, పుష్ప చిత్రాలను మంచిమంచి రంగులలో అందంగా తీర్చిదిద్దారు. ఆలయ శిఖరంపై ఒక చిన్న కలశం వుంది.

1974లో ఈ చిన్న గుడిని ఒక పెద్ద ఆలయంలో వుంచారు. ఈ గుడికి కుడి ప్రక్క బాబా విగ్రహాన్ని వుంచారు. ఎడమ ప్రక్క వేపచెట్టు వుండేది. వేపచెట్టు ముందు ఒక పీఠంపై చలువరాతి పాదుకలను ఉంచారు.

### బాబా విగ్రహము

బాబా రాతిపై ఆశీనుడై వున్న భూమిలో దాదాపు 3 అడుగుల ఎత్తు ఆ చలువ రాతి విగ్రహం వుండేది. 1974వ సంవత్సరం గురుపూర్ణిమ రోజున సకలోపచారాలతో విగ్రహ ప్రతిష్ఠగావింపబడింది. యశ్వంత్‌రావ్.ది.దేవ్ అను ముంబాయి భక్తుడు ఆ విగ్రహాన్ని బహూకరించాడు. దీనిని హరీష్ బాలాజి తా ఎమ్ అను శిల్పి చెక్కాడు. (బాబా సమాధి మందిరంపై బాబా విగ్రహాన్ని చెక్కిన స్వర్గీయ బాలాజి వసంత్ తా ఎమ్ గారి కుమారుడు)

2007 సంవత్సరంలో ఈ విగ్రహాన్ని ఆపాదమస్తకం కప్పి మ్యూజియమ్‌లో ఉంచారు. దీనిని గురుస్థానంలో పెట్టేంతవరకు మ్యూజియమ్‌లోనే ఉంచటం జరిగింది. దీనిని 'ఉత్థాపన్ విధి' అంటారు. ఎప్పుడు ప్రాణ ప్రతిష్ఠ జరుగుతుందో అప్పుడు పూజారి విగ్రహానికి ప్రాణం

పోస్తాడు. ఏ కారణం వల్లనైనా విగ్రహాన్ని కదప దలిస్తే ఆ కాలానికి పూజా పునస్కారాలు ఆచరించకూడదు. ఉత్థాపాన్ విధి జరగవల్సిందే. విగ్రహ ప్రాణశక్తిని లేక ఆత్మను రాగి కలశంలో ఆసీనులగునట్లు ప్రార్థిస్తారు. కలశాన్ని నీటితో నింపి మూతకు బట్టకట్టి ప్రక్కన ఉంచుతారు. తిరిగి విగ్రహాన్ని పూర్వస్థితిలో వుంచాలనుకున్నప్పుడు విస్తారమైన ఆగమవిధివిధానాలను పాటిస్తారు. కలశం నుండి ప్రాణశక్తి విగ్రహంలో ప్రవేశించమని అభ్యర్థిస్తారు. దీనితో 'ఉత్థాపాన్ విధి' పరి సమాప్తమవుతుంది.

బాబా విగ్రహ విషయంలో వేపచెట్టు మృతినొందుచున్నందున పాత గురుస్థాన్‌ను పగులగొట్టి ఒక చిన్న మార్పుగావించారు.

**బాబాగారి మూల (అసలైన) చిత్రపటం**

బాబా షిరిడీలో వున్నప్పుడు బాబాగారి మూల చిత్రపటాన్ని ఆ చిన్నగుడిలో పెట్టారు.(ఫోటో15) రోజుకు రెండు సార్లు బాపు సాహెబ్ జోగ్ 'ఆరతి' ఇచ్చేవాడు. తరువాత బాబా సలహాపై ఆ ఆరతి కార్యక్రమాన్ని విరమించారు. ఈ చిత్రపటం చాలామంది భక్తులకు ఇష్టదేవతా సాక్షాత్కారాన్ని, దర్శనాన్ని కలిగించినట్లుగా పేరుగాంచింది.

1952 సెప్టెంబర్ 30వ తారీఖున అనగా బాబాగారి 34వ మహాసమాధి మహోత్సవ 3వ రోజున ఆ చిత్రపటాన్ని మార్చారు. ఆ చిత్రపటం పాతదైపోయింది. శ్రీ నారాయణరావ్ దేవ్‌హరె బహూకరించిన చిత్రపటాన్ని పెడితే బాగుంటుందని సంస్థాన్ భావించింది. ఉదయం11 గంటల వేళ సరైన సకలోపచారాలతో శ్రీ వసంతరావ్ నారాయణ్ గౌరక్షకార్‌గారు ఆచిత్ర పటాన్ని స్థాపన చేశారు.

(Saileela Magazine Ank 4 year 29 October. Nov. Dec 1952)



**రాతిపై ఆసీనులయిన బాబాగారి భంగిమకు అర్థం**

బాబా తన ఎడమకాలిని నేలపై దృఢంగా పెట్టి కుడికాలును ఎడమకాలిపై మోకాలు మీద 50శాతం డిగ్రీల కోణంలో అడ్డంగా పెట్టుకునేవాడు. ఎడమ చేతిని కుడికాలుపై వుంచేవాడు. కుడిచేయి కుడికాలుకు వెనుక వుండటం వల్ల కనపడేదికాదు. జీవితాన్ని ఎలా గడపవలసింది చూపే సూచన ఆ భంగిమ.

ఈ భంగిమ ద్వారా మాయను ఎలా నియంత్రించామన్నది బాబా చెపుతున్నాడు. రాయి మాయకు ప్రతీక. ఆ మాయపై కూర్చోవాలి. కర్మేంద్రియాలు ఇష్టమొచ్చినట్లు పోకుండా దృఢంగా అట్టిపెట్టాలి. దృఢంగా ఆనించిన ఎడమకాలు దీనిని తెలియజేస్తుంది. అంతరయానంగావించి అసలైన 'నేను'ను కనుగొనాలి. అంతఃకరణ చతుష్టయ, అధిమానసం ద్వారా దీనిని సాధించవచ్చు. కుడికాలు వెనుకవున్న కుడిచేయి దీనిని తెలియజేస్తుంది. సూక్ష్మ దృష్టితోను, అంతరయానమద్దతుతోను జ్ఞానేంద్రియాలు కర్మేంద్రియాలపై సరైన ఒత్తిడి కలిగించాలి. కుడికాలు దీనిని తెలియజేస్తుంది. కామిని, కాంచనం, కాశ్యప్‌లపై నిర్లిప్తతా దృష్టిని అలవరచుకోవాలి. వీటిని ఎడమ చేతి మధ్య ఉంగరం, చిటికెన వ్రేళ్ళు సూచిస్తాయి. అహంకారాన్ని ఎలా స్తంభింపచేయాలో ఎడమచేయి చూపుడు వ్రేలు సూచిస్తుంది. ఎడమచేతి బోటన వ్రేలు పరబ్రహ్మాను సూచిస్తుంది.

మిగతా వ్రేళ్ళు కనిపించవు. త్రిగుణాలు, శరీర త్రయం అరిషడ్వార్గాలపై పనిచేయాలి. పంచభూతాలు, పంచప్రాణాలు అతని పాదాలపై దృష్టిపెట్టాలి. మాయపై ఆసీనులైతే అంతరయానం సాధ్యమవుతుంది. రాయి మాయను తెలియజేస్తుంది. దానిని తలపై మోయకూడదు. దానిపై దృఢంగా కూర్చోవాలి.

# శివలింగం

బాబాగారి చిత్రపటం ముందు శివలింగం వుండేది. (ఫోటో 16). ఈ శివలింగం ఉత్తరాభిముఖంగా వుంటే నంది తూర్పు అభిముఖమై బాబా చిత్రపటం ముందు వుండేది. శ్రీసాయి సచ్చరిత్రలో 28వ అధ్యాయంలో ఈ శివలింగ అద్భుత గాథ ఇవ్వబడింది. బాబా మేఘాకు సాక్షాత్కరించి, దీవించి ఈ శివలింగాన్ని అతడికిచ్చాడు.

శివ అనగా శుభం. లింగ అనగా ప్రతీక. శివలింగ మనగా శుభాలనిచ్చే విశ్వ ప్రభువుకు ప్రతీక అని అర్థం శివ అనగా ప్రళయం తర్వాత సృష్టి అంతా దేనిలో నిద్రిస్తుందో అది శివం. లింగ అనగా కూడా అదే అర్థం. విశ్వ ప్రళయవేళ సృష్టింపబడిన జీవజాలామంతా మునిగి వుండే చోటు అని అర్థం.

శివలింగం చలము, అచలము. అచల లింగాలన్నీ గుళ్ళలో ప్రతిష్ఠితమవుతాయి. అందువల్ల ఉత్థాపన్ విధిని ఆచరిస్తారు. ఈ శివలిగాన్ని విషలింగమంటారు. దీనికి సంప్రదాయ పీఠాలుండవు. ఈ విషలింగాలు నర్మదానదిలో లభ్యమవుతాయి.

ప్రతిరోజు ఈ శివలింగానికి అభిషేకం ఒనరించి అలంకరిస్తారు. మహాశివరాత్రి రోజున రుద్రాభిషేకంలాంటి కర్మకాండను లింగోద్భవకాలంలో ఆచరిస్తారు. మేఘా చనిపోయిన తర్వాత ఈ శివలింగాన్ని 1912లో ప్రతిష్టించారు.

# బాబా పాదుకలు

శ్రీ సాయి సచ్చరిత్రలో 5వ అధ్యాయంలో పాదుకాగాథ ఇవ్వబడింది. డాక్టర్ కేశవ్ బి. గవాంకర్ 'షిలాధి' అను తన గ్రంథంలో వివరంగా విభిన్నకోణంలో ఈ విషయాన్ని తెలియజేశాడు. భక్తుడు ఈ రెండు రకాల గాథలను చదివి తీరాలి.



డాక్టర్ రామారావ్ కొఠారి ముంబాయిలో నివసించేవాడు. అతడు శావివాహనశకం 1834(1912)లో షిరిడి యాత్రగావించాడు. డాక్టర్ కొఠారి గారి వైద్య సహాయకుడు, అతని మిత్రుడు భాయి కృష్ణాజీ అలీబాగ్‌కర్‌లు బాబా భక్తులు. దురదృష్టవశాత్తు వైద్య సహాయకుని పేరు తెలియదు. అలీబాగ్‌కర్, వైద్య సహాయకుడు అంత క్రితమే పెక్కుసార్లు షిరిడీని దర్శించారు. మరి 1912లో షిరిడీని దర్శించారు.

ఒకరోజు సాయంకాలం సగుణమేరునాయక్, కమలాకర్ దీక్షిత్, అలీబాగ్‌కర్, వైద్యసహాయకుడు అందరు కలసి ముచ్చటించుకుంటున్నారు. వారి సంభాషం బాబా షిరిడీ ఆగమనం వైపుకు మళ్ళింది. వేపచెట్టు క్రింద సాధెవాడకు ఆనుకొని వున్న ప్రదేశాన్ని పూజించాలని నిశ్చయించుకున్నారు. బాబా అచట ఆసీనుడవుతున్నందున అలీబాగ్‌కర్ వెంటనే వెళ్ళి ముతకరాలతో చేసిన పాదుకలను తెచ్చాడు. పాదుకలను చూస్తూనే వైద్య సహాయకుడు "ఈ సామాన్య పాదుకలను నిజంగా ప్రతిష్టించాలను కుంటున్నావా?" మన ప్రణాళిక నా యజమానికి తెలిస్తే, సంతోషంగా చలువరాతి పాదుకలను తేగలడు" అన్నాడు.

వారి ప్రణాళికను డాక్టర్ కొఠారికి తెలియజేశారు. అతడు ఒక జత చలువరాతి పాదుకల చిత్రపటాన్ని షిరిడీకి తెచ్చారు. డాక్టర్ ఉపాసనీతో స్నేహంగా వుండటం వల్ల ఆ చిత్రపటాన్ని అతనికి చూపించి వారి ప్రణాళికను తెలియజేశాడు. ఉపాసనీ వారితో "మీ ప్రణాళిక చాలా బాగుంది. వట్టి పాదుకలను ప్రతిష్ట చేయటానికి బదులు శంఖ, చక్ర, గధ, పద్మాలను కూడా చెక్కించి ప్రతిష్ట చేస్తే అందంగా వుంటుంది కదా" అన్నాడు. పాదుకలను నేలపై పెట్టకూడదు. వాటిని చలువరాతిదై వుండాలి. పీఠం ముందు భాగంలో వేపచెట్టు పవిత్రతను, సద్గురు శ్రీసాయిబాబా దర్శన గొప్పతనాన్ని చెక్కించాలి" అన్నాడు. ఆ సూచనను డాక్టర్ కొఠారి సంతోషంగా అంగీకరించారు.

పైన చెప్పిన కళాకృతులు విష్ణువు నాలుగు చేతులలో ఉండేవే. శంఖం నుండి వెలువడే నాదం 'ప్రణవనాదం' లేక ఓంకారనాదం. భగవంతుడు నాదస్వరూపుడని, నాదబ్రహ్మ అని తెలియజేస్తుంది. చక్రం సంసార చక్రభ్రమణకు ప్రతీక అని తెలుపుతుంది. కౌముది అనే గద బుద్ధికి సంకేతంగా నిలుస్తోంది. పద్మం స్వచ్ఛతకు, శాంతికి ప్రతీకగా నిలుస్తోంది.

పీఠం ముందుభాగంలో ఉపాసనీ రచించిన శ్రీసాయినాథ్ మహిమస్తోత్రంలోని 4వ శ్లోకాన్ని చెక్కించడం జరిగింది. ఆ శ్లోకార్థం "వేపచెట్టు క్రింద నివసించే సద్గురు సాయినాథ్‌ల వారికి నా ప్రణామములు. వారి మహిమ వల్ల వేపచెట్టుకుండే చేదు అమృతమయంగా మారింది. కోరికలు తీర్చే కల్పవృక్షానికి మించిన ఘనతను ఆ చెట్టుకు అందించారు.

## పాదుకల స్థాపన

డాక్టర్ కొధారి అందమైన చలువరాతి పాదుకలను చేయించి వాటిని షిరిడీకి పంపించాడు. వాటిని రెండు రోజులు ఖండోబా మందిరంలో వుంచారు. "బాబా వాటిని శ్రావణ శుద్ధ పూర్ణిమ రోజున వేపచెట్టు క్రింద స్థాపన చేయమని" చెప్పాడు. ఆ రోజు 11 గంటల వేళ గోవింద్ కమలాకర్ దీక్షిత్ పాదుకలను తలపై నుంచుకొని ఊరేగింపుగా ద్వారకామాయికి వచ్చి ఆ పాదుకలను బాబా పాదాల ముందుంచాడు. బాబా వాటిని స్పృశించి "ఇవి భగవంతుని పాదాలు. వేపచెట్టు క్రింద స్థాపన చేయండి" అన్నాడు.

పాస్టాసేర్ అనే ముంబాయి పార్శీభక్తుడు బాబాకు దక్షిణగా 25 రూపాయలు పంపించాడు. ఆ డబ్బు మనీఆర్డర్ రూపంలో అవేబాష్కర్‌కు వచ్చింది. దానిని ఆలీబాగ్‌కర్ బాబాకు అందజేశారు. "ఈ డబ్బు రేపు పాదుకల స్థాపనకు అవసరమవుతుంది ఉంచమని చెప్పాడు" బాబా పాదుకల స్థాపన రోజున భక్తబృందంతో ఉపాసనీ, జోగ్, భాచే, దాదాకేల్కర్‌లు ఆ ఉత్సవంలో పాల్గొన్నారు. వంద రూపాయలు ఖర్చు చేశారు. ఆ తరువాత విందు ఏర్పాటు చేశారు. బాబా 25 రూపాయలు ఇచ్చాడు. అలీబాగ్‌కర్, వాసుదేవ్ అప్పాజీ, పాధే, కమలాకర్‌లు 75రూపాయలు ఇచ్చారు. 4 వేదాలకు ప్రతి నిధులుగా



నలుగురు బ్రాహ్మణులు కోపర్‌గావన్ నుండి వచ్చి ఆ పాదుకోత్సవాన్ని నిర్వహించారు. ఆ ఉత్సవంలో గ్రామస్థులు సంతోషంగా పాల్గొన్నారు. అలీబాగ్‌కర్ యొక్క ఇష్టదైవం అక్కల్ కోట్ మహరాజ్. అతడు అక్కల్‌కోటకు వెళ్ళాలనుకున్నాడు. అప్పుడు బాబా "అరె! అక్కల్‌కోటలో ఏముంది? ఎందుకు వెళుతున్నావు? స్వామి సమర్థ షిరిడీలోనే ఉన్నాడు" అన్నాడు. అందువల్ల భాయ్ అక్కల్‌కోటకు వెళ్ళలేదు. ఆ తరువాత తరచుగా షిరిడీని సందర్శించేవాడు.

Shiladhi by Dr.K.B.Gavankar

ప్రతిరోజు కమలాకర్, ఎల్.కె. జకాది పాదుకులకు మంగళస్నానం చేయించి పూజ చేసేవారు. ఇప్పుడు ఆ కార్యక్రమాన్ని సంస్థాన్ పూజారి చేస్తున్నాడు. ప్రస్తుతం వెండి పాదుకలున్నాయి. 2007లో ఉత్థాపన్ విధి ప్రకారం 5"అంగుళాలు ఎత్తులో ఒక చిన్న తిన్నెపై వాటిని ప్రతిష్టించారు.

## నందా దీపాలు / అఖండ దీపాలు / జ్ఞాన దీపాలు

వేపచెట్టుకు ఇరువైపులా గోడపై అఖండ దీపాలను ఉంచేవారు. వాటిని గాజు తలుపు వున్న వెండి గూటిలో 5" అడుగుల ఎత్తున్న దాంట్లో పెట్టేవారు. ఆ ఎత్తులో పెట్టటం వల్ల పూజారికి అనుకూలంగా వుండేది. ప్రతిరోజు వత్తులను సవరించి నూనెంతో నింపేవారు. అవసరమయితే క్రొత్త వత్తులు వాడేవారు. దీపం ఆరిపోకుండా ఈ కార్యక్రమం చేసేవారు. బాబా కాలం నుండి ఆ జ్యోతి వెలుగుతూనే వుంది.

పాదుకాస్థాపన జరిగినప్పటి నుండి దీపాలు వెలిగించుటకు ప్రతి నెల డాక్టర్ కొధారి రెండు రూపాయల పంపేవాడు. సగుణ మేరునాయక్ ఈ సేవ చేసేవాడు. ఇపుడు సంస్థానం వారు చేస్తున్నారు. 2007

గురుపూర్ణిమ రోజు నుండి ఒకే ఒక చిన్న అఖండ జ్యోతి వెలుగుతోంది. ఈ దీపాన్ని బాబా చిత్రపటం ముందు కుడివైపు మూలలో పెడుతున్నారు. (ఫోటో 1.10) జరిగి పోయిన రోజులలో గురుస్థాన్ అంతర్భాగం దృశ్యాన్ని ఈ ఫోటో చూపిస్తుందా. ఇప్పుడు ఎలా వుండేది భక్తులు తమంత తామే చూడగలరు.

**పవిత్రమైన వేపచెట్టు**

ఔదుంబర(మర్రి) అశ్వత్థ వృక్షాలను పవిత్రమైన వృక్షాలుగా భక్తులు పరిగణిస్తారు. బాబా ఈ వేపచెట్టు నీడన కూర్చొని దానికి పవిత్రతను చేకూర్చారు. ఈ చెట్టును దేవతల నివాసంగా భక్తులు విశ్వసిస్తారు. దీనిని 'నీనారి' అని కూడా అంటారు. అమావాస్య తరువాత వచ్చే చైత్రమాసంలో దుర్గ, మహాకాళి ఈ వృక్షంపై వహిస్తారని భక్తులు విశ్వసిస్తూ పూజలుగావించి, మిరియాలు, చక్కెర ఆకులను మిశ్రమం చేసి తింటారు. ఈ ఆకులకు స్వచ్ఛత చేకూర్చే గుణాలున్నాయని వీరి నమ్మిక. ఎల్లమ్మ అప్పుడప్పుడు ఈ వేపవృక్ష రూపం దాలుస్తూ ఉంటుందని, ఈ వృక్షంపై ఆటలమ్మ, సిత్లాదేవి వహిస్తారని ప్రజల నమ్మిక. అందువల్ల వ్యాధి వచ్చినప్పుడు ఈ చెట్టును పూజించి, చెట్లు ఆకులను మారి చర్మానికి పట్టిస్తుంటారు. లెండీబాగ్‌లో 'వేపచెట్టు' శీర్షికన వేపచెట్టు విశిష్టతను గురించి వివరంగా ఇవ్వబడింది.

-x-



## అధ్యాయం-2

## మసీదు లేక ద్వారకామాయి

శ్రీ సాయి సచ్చరిత్రలోని 22వ అధ్యాయంలో బాబా '2ఆమె పేరు మసీద్‌మాయి ఇచ్చిన మాటను తప్పుతుందా?" అన్నాడు.

ఒక తల్లి ఎల్లప్పుడు తన బిడ్డపై ప్రేమ, దయా రసాలను నిండుగా కురిపిస్తనే వుంటుంది. మసీద్ లేక మ+సీ+ద అనగా శివుని పాదాలను ఆశ్రయించటమని అర్ధం. షిరిడీలో షిరిడీకి వచ్చే అనేకమంది భక్తులకు పరబ్రహ్మ స్వరూపుడైన బాబా ఆశ్రయమిచ్చాడు. ఇంకా యిస్తూనే వున్నాడు.

ఈ మసీద్‌ను బాబా ద్వారావతి, ద్వారకామాత అని పిలుస్తాడు. ఆమె ఒడిలో కూర్చున్న వారికి భయభ్రాంతులుండవు. వారికెట్టి హాని వాటిల్లదు. ఆమె దయామూర్తి. ఆమె ఈ భవసాగరాన్ని దాటించగలదు. ఆమెపై అతనికుండే ప్రేమను రవంత చూపిస్తుంది.

'ద్వారక' అన్న పదాన్ని ద్వార్+క అని విభజించవచ్చు. 'ద్వార్' అనగా ద్వారము 'క' లనగా బ్రహ్మన్. బ్రహ్మను చేరుకోవటానికి ఇది సింహద్వారం. కర్మబంధాల నుండి విడవడి స్వేచ్ఛను అందించే చోటు ద్వారక. ద్వారకను ముక్తి ధామమని, మోక్షపురి అని కూడా అంటారు. తీర్థయాత్రాపరులకు మోక్షాన్ని ప్రసాదించే పవిత్రమైన యజ్ఞ భూమి అని ద్వారకను నారదముని స్తుతించాడు. ద్వారకా దర్శనంలో శ్రీమన్నారాయణు లవుతారు. భక్తాదులు. ద్వారకను దర్శించినవారు. ద్వారకాగాథను విన్నవారు. పరవంత దానం చేసినా వారు అమృతతుల్యులగుదురు. మన ద్వారకామాయి వీటన్నిటిని మరెంతగానో ప్రసాదిస్తుంది.

ఇచట బాబా 60సంవత్సరాలు ఆనందంగా గడిపాడు. తల్లి తాబేలు వలె భక్తుల కోర్కెలు తీరుస్తూ వారిని పోషించెడివాడు. చివరకు మసీద్‌మాయిలోనే మహాసమాధి పొందాడు.

## ఈ మసీదు ఎలా కనిపిస్తుంది

బాబా స్తుతించే ఈ మసీదు పాతది. శిధిలమైనది. తళవరసలో లోతైన గోతులు. పెద్దపెద్ద చొరియలుండేవి. ప్రతి మూలలోనె చెత్త చెదారము పేరుకొని వుండేది. ఇటువంటి పరిసరాలలో చిలుము పీలుస్తూ రేయింబవళ్ళు ఆనందంగా వుండేవాడు. తన ఆకలి తీర్చుకోవటానికి ఇండ్లలో భిక్ష స్వీకరించేవాడు. ఆహారం పాసిపోయినదో, మధురమైనదో తెలిసేది కాదు.

శరీరంపై చినిగిన దుస్తులుండేవి. ఇలాంటి వ్యక్తిని ఇతని దివ్యత్వాన్ని గుర్తించటం ప్రజలకు సాధ్యమేనా. అప్పుడప్పుడు దగ్గర్లో వున్న అడవిలో తిరిగేవాడు. అచట ఒక తుమ్మచెట్టు క్రింద కూర్చొని. తెలియని/ అగమ్యగోచర వస్తువుతో మాట్లాడుతూ చేతులనూపుతూ వాటిని భయపెట్టేవాడు. గ్రామములు అతని జీవి.... చూసి పట్టించుకునేవారు కారు. కుటుంబంలో ఎవరైనా జబ్బు పడితేనో, లేక మందులు కావలసివస్తేనో గ్రామస్థులు బాబాను కలిసేవారు. బాబా వెంటనే మందులిచ్చేవాడు. వ్యాధిగ్రస్థుడు త్వరగా కోలుకోలేకపోతే బాబానే వెళ్ళి అతడికి స్వస్థత చేకూర్చేవాడు.

నానా సాహెబ్ చందోర్కర్ షిరిడీకి వచ్చిన తర్వాతనే బాబా దివ్యత్వము ప్రజలకు తెలిసింది. బాబా అతీతశక్తులును, దివ్యత్వాన్ని చూసిన నానాసాహెబ్ బాబా మహత్తును ఒప్పుకున్నాడు. గంగాగిరి మహరాజ్ గ్రామస్థులతో, "బాబా చెత్తకుప్పలో పడివున్న ఒక వజ్రం. మీ మధ్యకు వచ్చి వుండుట. మా అదృష్టం." అన్నాడు.

భక్త జనోధరణకు సద్గురువు వెలిసేవాడు. అతని చింత అంతా భక్తులక్షేమమే. వారి ఆధ్యాత్మిక పురోగతికి ఆతురత కనపరిచేవాడు. వారి మనసు నిండా ప్రేమానందాలను నింపేవాడు. గురుసేవ ఒనరించుటకు, దానధర్మాలు ఒనరించుటకు గురు కోరికలను తీర్చేందుకు భక్తులు కూడా ఆతురత చూపించేవారు.



## మసీదు జీర్ణోధరణ

నానాసాహెబ్ హృదయం భక్తి, ప్రేమలతో పెల్లుబుకింది. శిధిలావస్థలో వున్న మసీదును జీర్ణోధరణగావించుటకు కుతూహలపడేవాడు. అతని ఆలోచన అంతా "మసీదును నివాస యోగ్యంగా చేయటానికి అనుమతి ఎలా పొందాలి?" వుండేది. బాబా మాత్రం సంతృప్తిగా వుండేవాడు. అనుమతి మాత్రం మంజూరు చేయలేదు. ఏమైనా ఈ ఆలోచనతో అతడు షిరిడి వెళ్ళాడు.

మరుసటి రోజు ఉదయం భిక్ష కోసం వెళ్ళిన మహల్సాపతి కోసం వేచి చూస్తూ మసీదు బయట నిలబడి వున్నాడు నానా. భిక్షగైకొని మహల్సాపతి మసీదులో ప్రవేశించినంతనే నానా అతని వెంట వెళ్ళాడు. నానా తన ప్రణాళికను తెలియజేయటానికి ఆదుర్దాగా వున్నాడు. ఆ సమయంలో బాబా మహల్సాపతిని పిలిచాడు.

మహల్సాపతి వెంటనే బాబా చెంతకెళ్ళాడు. అప్పుడు బాబా "అరె భగత్ ఎవరు బయట నిలబడింది?" అన్నాడు. చందోర్కర్ అని సమాధానమిచ్చాడు మహల్సాపతి. అమాయకంగా బాబా "అలాగా?", భగత్ ఈ విషయంపై నీ అభిప్రాయం కావాలి" అన్నాడు. "బాబా? నేను క్రొత్త మసీదును నిర్మించాలను కుంటున్నాను" అన్నాడు నానా. "ఈ పాత మసీదు మనకు సరిపోవడం లేదా ఆలోచించు?దీనికి మహల్సాపతి "బాబా! క్రొత్త మసీదును కట్టనీయండి. అది మనందరికి ఉపయోగకరమే కదా. అవసర మొచ్చినప్పుడు కూర్చోవటానికి, నిద్రించటానికి మనకంటూ ఒక చోటు వుంటుంది" అని సమాధాన మిచ్చాడు. అప్పుడు బాబా సమ్మతించి తన అంగీకారాన్ని తెలిపాడు. బాబా తన సమ్మతి తెలిపిన వెంటనే మహల్సాపతి నానాను పిలిచి పనిని ప్రారంభించమన్నాడు. వెంటనే నానా ఒక కొబ్బరికాయ తెచ్చి పగులగొట్టాడు. మహల్సాపతి సలహాపై మసీదు జీర్ణోద్ధరణకు నానాకు అనుమతి లభించింది. కాకా దీక్షిత్ తళవరసను పరచటానికి అనుమతి లభించింది.

ఉరుసును ఆరంభించిన గోపాల్‌గుండా మసీదును జీర్ణోద్ధరణగావించదలచు కున్నాడు. అయితే అప్ప చందోర్కర్‌కు దీక్షిత్‌కు దక్కింది.

Shri Sai Saccharitra Chapter.6

కొండాజి, గబాజి, తుకారాం సుతార్ అను ముగ్గురన్నదమ్ములైన వడ్రంగివారు ఎంతో సహాయం చేసారు. వడ్రంగి పని అంతా ఆ ముప్పురే చేసారు. జీర్ణోద్ధరణ తర్వాత మసీదు యాజమాన్యం చాలా సంవత్సరాలు వారి సేవలను కొనసాగించింది. బాబా మహాసమాధి చెందే వరకు తుకారాం మసీదును ఊడ్వటం చేసేవాడు. బాబాకు వేడి నీరు కాగపెట్టటం, ఆ నీటిని ముఖప్రక్షాళనానికి అందించడం లాంటి బాబా అవసరాలను తీర్చేవాడు. ఆ పనులు చేయుటకు మరెవరిని బాబా అనుమతించేవాడు కాదు.

Shri Sai Baba of Shirdi by the late Rav Bahadur M.W.Pradhan

## 1920లో ద్వారకామాయి

ద్వారకామాయిలోని ప్రతి వస్తువు భక్తుని హృదయాన్ని ప్రేమ, ఆనందం, శాంతులతో నింపేది. బాబా ఇచట 60సంవత్సరాలు గడిపాడు. ఇందున్న ప్రతిరాతిని, ఇటుకను, చెక్క వస్తువులను తన స్పర్శచే జీవం పోశాడు. ఇచ్చోటనే ప్రతి భక్తుని యోగక్షేమాలనడిగి వారికి మంచి కథలు చెప్పేవాడు. తల్లిలా వారికి తీపు పదార్థాలు తినిపించేవాడు. అప్పుడప్పుడు పండ్లను చిన్నచిన్న ముక్కలుగా చేసి వారి నోటికి అందించేవాడు.

తాను కూర్చున్నచోట దక్షిణాభిముఖమై శ్యామారావ్ ఆర్. జయకర్ గీసిన పెద్ద చిత్రపటం వుండేది. ఇప్పుడు ఆ చిత్ర పటం కాపీ మాత్రమే వుంది. ఒరిజినల్ చిత్ర పటం మ్యూజియమ్ మొదటి అంతస్తులో వుంచారు. ఈ కళాఖండం ఎంత పేరు వడసిందంటే అది ద్వారకామాయి భంగిమను తెలియజేస్తున్నట్లు వుండేది. ఈ చిత్ర పటం క్రింద ఒక చప్పి (చిలుము చివర



చుట్టూ కట్టిన తడిబట్ట). ఒక చిలుము వుండేది. చిత్రపటం ముందు భక్తులు నమస్కరించుకునేందుకు ఒక జత చలువ రాతి పాదుకలుండేవి. ప్రతిరోజు వేపచెట్టుకు పూలదండ వేసేవారు. ఒక శాలువాను కూడా కప్పేవారు. ప్రక్కన మూడు అఖండ దీపాలుండేవి. ఆ దీపాలు ఇంకా వెలుగుతూనే ఉన్నావి. దీపాల ప్రక్క రెండు ఇసురాళ్ళు (తిరుగలి) వుండేవి. కలరా వ్యాధిని పారద్రోలటానికి గోధుమలను విసిరేందుకు బాబా పెద్ద తిరుగలిని వాడేవాడు. అన్నదానం చేయలను కున్నప్పుడు పప్పు ధాన్యాలు, సుగంధ ద్రవ్యాలను నూరటానికి చిన్న తిరుగలిని ఉపయోగించేవాడు. దీపాల ప్రక్క గోధుమలతో నింపిన ఒక సంచి వుండేది. ఇప్పటికి వుంది.

ఎడమ ప్రక్క మంటపంలో నీళ్ళకుండ వుండేది. కుండకు దగ్గరలో మూలన చిలుములకుప్ప వుండేది. అవి ఇప్పుడు మ్యూజియమ్‌లో వున్నాయి. వీటి ప్రక్క బాబాగారి భిక్షా పాత్రలుండేవి (టమ్‌రెల్.కోలంబ). ఈ టమ్రల్లు ప్రస్తుతం. మ్యూజియమ్‌లో వున్నాయి. ముందటి భాగంలో బహిరంగ ధుని మాయి వుంది. దీనిచుట్టూ ఒక చిన్న గోడ కట్టారు. ధునిమాయిని కప్పేశారు. ధునిమాయి ప్రక్క ఒక కప్‌బోర్డ్/ అల్మారాలో బాబా కఫ్నీలను మదబ భద్రపరచారు. ఇప్పుడు బాబా కఫ్నీని మ్యూజియమ్‌లో వ్రేలాడ వేశారు.

Shiladhi by Dr. Kesav B.Gavankar

ప్రస్తుతము బాబా అలంకార వస్తువులైన చందనం, అష్టగంధం, కుంకుమ భద్రపరచేందుకు ఆ అల్మారాను వాడుతున్నారు. అల్మారాలో ఎడమ ప్రక్క రాత్రికి అవసరమైన వస్తువులను భద్రపరచారు. ఆ వస్తువులు దోమతెర, నీటిని నింపే రాగి కలశం, పూన్‌పాత్ర (కలశ ముఖ భాగంపై పెట్టే చదునైన రాగి పాత్ర) కిరోసిన్ లాంతరు.

1959లో షిరిడి సాయిబాబా సంస్థాన్ వారు మరిన్ని జీర్ణోధరణ కార్యక్రమాలను చేపట్టారు. 1998లో సంస్థానం వారు వేడిని తట్టుకునే ఇటుకలను అడుగున పెట్టి ధునిమాయిని తిరిగి తీర్చిదిద్దారు. ఒక పొగ గొట్టం తయారు చేశారు. ఈ పని జరిగేటప్పుడు కొద్దిరోజులు జ్యోతిని ఒక చిన్న తాత్కాలిక ధునిమాయిలో ఏర్పాటు చేశారు.

## సభా మంటపం(1911)

ద్వారకామాయి ముందున్న ప్రదేశము అంతా ఖాళీస్థలం. ఆరతి సమయంలో వానటెండలకు ఓర్చుకొని అక్కడ నిలబడేవారు భక్తులు. అచట ఒక సభామంటపం నిర్మిస్తే భక్తులకు సౌకర్యంగా వుంటుందని దీక్షిత్ తలపోశాడు. ఎంతైనా ఖర్చుకాని సభామంటపం నిర్మించటానికి నిశ్చయించుకున్నాడు.

పొడవైన ఇనుమ స్తంభాలు, వంపుబ్రాకెట్లు కొన్నాడు. చావడిలో బాబా నిదురపోయిన రోజున దీక్షిత్, ఇతర భక్తులు రాత్రంతా కష్టపడి సభా మంటపం నిర్మించారు. మరుసటిరోజు బాబా ద్వారకామాయికి వచ్చి చూసి వెంటనే స్తంభాను పెరికించివేశాడు.

దీక్షిత్‌ల అంకిత భావానికి, దృఢ నిశ్చయానికి ధన్యవాదములు. భక్తులమైన మేము హాయిగా వున్నాము. ఈ మంటపంలో చాలా పల్లకీలు కొద్దిసేపు ఇచట నిలబడతాయి. వివాహ సందర్భాలలో దండలు మార్చుకోవటానికి, నామకరణం కావించటానికి, అన్న ప్రాశన (పిల్లవాడికి ఘన పదార్థాన్ని ఆహారంగా ఇచ్చే ఉత్సవము/ వేడుక)నికి ఈ మంటపాన్ని ఉపయోగించేవారు. అయితే ముఖ్యంగా భక్తులు విష్ణు సహస్ర నామం పారాయణ చేయటానికి, బాబా నామం జపించటానికి, శ్రీసాయి సచ్చరిత్ర పఠనానికి దీనిని వాడేవారు.

అందువల్ల ద్వారకామాయి రెండు భాగాలుగా వుంది. ఒకటి గర్భగుడి అయిన మసీదు లేక ద్వారకామాయి. రెండవది సభామంటపం.

గర్భగుడి తూర్పుకు అభిముఖమై వుంది. 17'పొడవు, 15'వెడల్పు గల మెట్లు గర్భగుడిలోనికి దారితీస్తాయి. (ఫోటో 24)

సభామంటపం ప్రవేశద్వారం దక్షిణానికి అభిముఖమై వుంటుంది. పైకప్పుకు c1 వంకర్లు గల బీనా రేకులున్నాయి. ఈ రేకులను కృతజ్ఞతాపూర్వకంగా క్యాప్టన్ దరువాలా అను బాబా భక్తుడు



బహూకరించాడు. 1905 రష్యా-జపనీస్ వారి యుద్ధంలో దరువాలోను, అతని సిబ్బందిని. కొన్ని ఓడలను శత్రువుల బారి నుండి మార్మిక మార్గాలలో బాబా రక్షించాడు. పై కప్పుకు 15'అడుగుల పొడవున్న ఇనుప స్తంభాలు ఊతమిస్తున్నాయి.

బాబా చిత్రపటం వుండే గుడికి ఎడమవైపు పది, కుడివైపు 7 గూళ్ళు తూర్పు గోడపై వున్నాయి. పూర్వం భక్తులు బాబాకిష్టమైన మట్టి ప్రమిద దీపాలను వెలిగించే వారు. సభా మంటపం పొడవు 48'అడుగులు, వెడల్పు 38' అడుగులతో వేదిక నుండి గుడి వరకు వుంది. సభామంటపం తూర్పు గోడనానుకొని ఒక గది వుండేది. దీని ద్వారం తూర్పుకు అభిముఖమై వుండేది. దీనిపైన 'శ్యామసుందర్‌హావ్' అని ఒక నామ ఫలకముండేది.

### ఘంట/గంట

సభామంటప ప్రవేశ ద్వారానికి ఎడమవైపు పై భాగాన పెద్ద ఇత్తడి గంటను కట్టారు. ఇది ఒరిజినల్ గంట కాదు. చాలాసార్లు మార్చారు. ఇది దినానికి మూడుసార్లు 4గం॥లకు, 11.30గం॥లకు, 8గం॥లకు మ్రోగుతుంది. భక్తులను ఆరతి కోసం రమ్మని పిలుస్తూ పూజారి గంట మ్రోగిస్తాడు. మిగతా వేళలో మ్రోగితే గ్రామంలో జరగరాని సంఘటన జరిగినట్లని ఒకగుర్తు. అలా మ్రోగినప్పుడు గ్రామస్థులంతా మంటపం దగ్గర గుమికూడి అక్కడ నుండి ప్రమాదస్థలం చేరుకొని వ్యవహారాన్ని చక్కబెడతారు. ఈ ఆచరణ నేటికి కొనసాగుతూ వుంది. అందువల్ల గంటను ఇపుడు కిటికీకి కట్టారు.

దీన్ని గురించి శ్రీసాయి సచ్చరిత్ర 19వ అధ్యాయంలో తెలియజేశారు. దాబోల్కర్‌ను శ్యామా ఇంటికెళ్ళి దక్షిణ తెమ్మని బాబా పంపినప్పుడు శ్యామా రాధాభాయి దేశ్‌ముఖ్ గాథను వివరించాడు. కథ ముగించే సమయానికి గంట మ్రోగింది. ఇరువురు మధ్యాహ్న హారతికి మసీదుకు త్వరగా వెళ్ళారు.

## ద్వారకామాయి జెండాలు

గోపాల్‌గుండ్ బాబా భక్తుడు. అతనికి సంతానం లేదు. బాబా దీవెనల వల్ల ఒక కుమారుడు కలిగాడు. షిరిడీలో సాంవత్సరిక జాతర చేయాలనుకున్నాడు. బాబాకు ముఖ్యభక్తులైన తాత్యాకోటే, దాదాపాటిల్, శ్యామాకు తన కోరికను వెలిబుచ్చాడు. అతని కోరిక వారికి వచ్చింది. ప్రతి ఒకరు దానికి తగిన ఏర్పాట్లు మొదలుపెట్టారు. అయినా రెవెన్యూ ఆఫీసర్ అయిన కులకర్ణి దాన్ని వ్యతిరేకించారు. జిల్లా కలెక్టరు ఆ జాతరకు అనుమతి మంజూరు చేయలేదు. అయితే అందరు ఏకమనసుతో పోరాడి జాతరకు అనుమతిని తెచ్చుకున్నారు.

జాతరకు శ్రీరామనవమి పండుగను ఎంచుకున్నారు. తాత్యాకోటే ఏర్పాట్లను పర్యవేక్షించాడు. గోపాల్‌గుండ తన స్నేహితుడయిన దామున్నారశ్నీకి ఒక జెండా పంపమని అడిగాడు. నానాసాహెబ్ మరొక జెండాను పంపాడు. ఈ రెండు జెండాలను మంగళవాయిద్యాలతో గ్రామంలో ఊరేగింపుగా తీసికెళ్ళి ద్వారకామాయి శిఖరంపై నిలిపారు.

ఈ రోజుకు ఈ ఆచరణ కొనసాగుతోంది. దామున్నా మనవడైన ప్రదీప్ రశ్నే కాషాయ వర్ణ జెండాను కుటుంబంతో సహా అహ్మద్‌నగర్ నుండి తెచ్చాడు. నానాసాహెబ్ నమ్నోంకర్ మనవడైన చంద్రకాంత్ దేశ్‌పాండే నిమ్నోంకర్ పునా నుండి ఆకుపచ్చ వర్ణంగల జెండాను తెచ్చాడు.

### పతాక/ జెండా విశిష్టత

పతాకాన్ని ధ్వజమంటారు. ఇది హిందూ ఆలయాలలో సర్వసాధారణంగా ఉంటుంది. పతాకాన్ని బట్టతో చేసి ఆలయ శిఖరానికెక్కిస్తారు. పండరీపురం, షిరిడిలాంటి పవిత్ర ప్రదేశాలకు పాదయాత్రీకులు వాటిని తీసికెళతారు. ఆలయాన్ని దేవుడుండే ఆలయంగా భావిస్తారు. అతడు చక్రవర్తులకు చక్రవర్తి. అతని గౌరవార్థం పతాకాలను శ్రీసద్గురు సాయిబాబా పరబ్రహ్మ చోటుని తెలియజేస్తాయి.



## చిన్నపాటి ఎరుపు స్తంభం

పొయ్యి ముందు ఒక చిన్న ఎరుపు స్తంభం ఉండేది. బాబా తరుచుగా పొయ్యి దగ్గర కూర్చొని స్తంభానికి వీపు ఆనించి విశ్రాంతి తీసుకునేవాడు. గర్భగుడి నుండి బయటకెళ్ళినా, తిరిగి వచ్చినా ఆ స్తంభానికి ప్రదక్షిణ చేసేవాడు. ఆలయానికో, పవిత్ర గ్రంథానికో, పవిత్ర వృక్షానికో ప్రదక్షిణ చేస్తుంటారు. అలాగే ఈ స్తంభానికి ప్రదక్షిణ చేసి దాని అనుగ్రహం పొందాలని చూస్తుంటారు.

ఈ స్తంభానికి ఒక అసమానమైన లక్షణం ఉంది. ఎవరైనా వీపు నొప్పితో గాని, కీళ్ళనొప్పితో గాని బాధపడుతుంటే వారు ఈ స్తంభానికి ఆనుకంటే వారినొప్పి తగ్గిపోతుంది. చాలామంది భక్తులు ఇలా చేయటం కనపడుతూ వుంటుంది. కొందరు స్తంభానికి ఆనుకొని శ్రీసాయి సచ్చరిత్ర పఠనం చేస్తుంటారు. మరికొందరు దీనికి ఆనుకొని హారతి పాట పాడుతుంటారు. దీనికి దగ్గర్లో మరికొందరు ద్యానం చేస్తుంటారు.

నానాసాహెబ్ డెంగ్లీ బాబా ప్రియభక్తుడు. బాబాకు ఆగమశాస్త్ర ప్రకారం పూజ చేయాలనుకుంటాడు. పూజా ద్రవ్యాలతో వచ్చి బాబా అనుమతి కోరతాడు. బాబా అనుమతి నిరాకరించాడు. స్తంభానికి ఆ పూజ ఒనరించమని చెప్పాడు. ప్రతి ఉదయం ద్వారకామాయి పూజారి ఈస్తంభానికి అష్టగంధం (గ్రంథం పౌదరు, కుంకుమ పౌడర్ కలిపినది)పూసేవాడు. ఆ స్తంభ సంరక్షణకు భద్రతకు దానిచుట్టూ ఒక ఇనుప చట్రం ఏర్పాటు చేశారు.

### స్తంభం ముందు మూడు మెట్లు / సోపానాలు

ద్వారకామాయి దక్షిణవైపు ఈ మూడు మెట్లున్నాయి. గర్భగుడిలోకి పోవాలన్నా, బయటకి రావాలన్నా బాబా ఈ మెట్లనే ఉపయోగించేవాడు.

### ద్వారకామాయి మూడు మెట్ల విశిష్టత

ఈ మూడు మెట్లు సత్వ, రజస్, తమస్ అను త్రిగుణాలను తెలియజేస్తాయి. ప్రకృతి లేక మాయ యొక్క మూడు ముఖ్యాంశాలను ఈ త్రిగుణాలు తెలియజేస్తాయి. వీటివల్లే ఈ విశ్వసృష్టి జరిగింది.

ఈ గుణాలు సత్త్వ, రజస్, తమస్‌లు. ఈ గుణాలు ప్రకృతి లక్షణాలు కావు. తాడులోని మలక పేళ్ళ వలె ముఖ్యమైన ఈ మూడు సూక్ష్మ మూలకాలతో ప్రకృతి రూపొందింపబడింది. ఇవి జీవాత్మను శరీరానికి కట్టిపడేస్తాయి.

రజస్, తమస్ తగ్గినప్పుడు సత్త్వం పెరుగుతుంది. సమ్యక్ జ్ఞానం, స్వచ్ఛత, ఆనందం, సత్కర్మలు ఈ గుణాన్ని తెలియజేస్తాయి. మృతినొందిన తర్వాత ఇవి జీవులను ఊర్ధ్వ లోకాలకు తీసికెళతాయి.

రజస్ పెరిగినప్పుడు మిగతా రెండు తగ్గుతాయి. దీనివల్ల స్వార్ధపూరిత చర్యలు, కోపం, ఆశ, వ్యామోహం, సంలగ్నత, బాధ, అహంకారాలు జనిస్తాయి. మృతినొందిన తర్వాత జీవులు తిరిగి ఈ భూమిపై జన్మిస్తారు.

తమస్ పెరిగినప్పుడు మిగతా రెండు తగ్గుతాయి. దీనివల్ల అజ్ఞానం, మందకొండితనం, సోమరితనం, పాపం జనిస్తాయి. మృతినొందిన తర్వాత జీవులు అదోలోకాలకు వెళతారు. పరబ్రహ్మను చేరుకోవాలంటే మనం గుణాతీతులం కావాలి. ఇది సాధనవల్లనే సాధ్యం. ఈ సాధన సద్గురు సంరక్షణలో జరగాలి. సద్గురువు కటాక్షం లభ్యం కావటం దుసాధ్యం. అందువల్ల త్రిగుణాతీతులమై సంపూర్ణ సత్త్వ గుణాన్ని అలవరచుకోవాలి. దీన్ని అలవరచుకోవటానికి ద్వంద్వాలను సమభావంతో చూడ గలగాలి. లాభ నష్టాలను గురించి విచారించ కూడదు. ఒంటరిగా శాంతచిత్తులై ఉండాలి. పరబ్రహ్మకు సంపూర్ణ శరణాగతి నొందాలి.

గుణరహితమైన పరబ్రహ్మ స్థితిని చేరుకోవటానికి ద్వారకామాయి యొక్క మూడు సోపానాలను ఎక్కవలసిందే/ ద్వారకామాయి యొక్క మూడు సోపానాలను అధిరోహించి గుణరహితమైన పరబ్రహ్మ స్థితిని చేరుకోవాలి.

**తీరు/రథం గది ముందు పాదుకలు**

ప్రతిరోజు ఉదయం గోడకు ఆనుకొని నిలబడేవాడు బాబా. కొద్దిసేపు అలా నిలబడి సూర్యన్ని చేసేవాడు. ఆ ప్రదేశాన్ని గుర్తించటానికి రెండు జతల పాదుకలుండేవి. ఒక చిన్న జత పాదుకలు దక్షిణపు గోడపై భాగాన



వుండేవి. గోడకు ఆనుకున్నప్పుడు బాబా తన కుడిచేతిని పెట్టిన స్థలమిది. ఈ చిన్ని పాదుకల క్రింద పెద్ద జత పాదుకలు చుట్టూ ఒక చిన్న గుడి వుండేది. (ఫోటో 2.10). బాబా పవిత్ర చరణాలుండే స్థలమిది.

అష్టగంధంతో ద్వారకామాయి పూజారి ప్రతిరోజు వీటికి పూజగావిస్తాడు.

**పొయ్యి**

శ్రీసాయి సచ్చరిత్రలోని 38వ అధ్యాయంలో "హంది వర్ణన" అనే శీర్షిక క్రింద బాబాగారి అన్నదాన కార్యక్రమాన్ని గురించి వివరంగా ఇవ్వబడింది. అర్థ వృత్తాకారంలో వుండే మట్టి పొయ్యి ఇది. (ఫోటో 2.11) ఇందు చిన్న చిన్న కట్టె పుల్లలను వేసి వెలిగిస్తారు. పొయ్యి అంచులపై ఒక పాత్రను పెడతారు. ఈ పొయ్యి సభా మంటపంలోని ఎర్ర స్తంభం ముందు వుండేది.

కలియుగ బాధలను తొలగించుకోవటానికి దానధర్మాలు చేయాలని శాస్త్రాలు పేర్కొంటున్నాయి. అన్ని దానాలకంటే అన్నదానం ఉత్తమమైనది. ఆకలి బాధను తీర్చేదానమని ప్రతి ఒకరు భావిస్తారు. బాబా సగుణరూపం వహించినందున అన్నదానం చేశాడు. బాబా ఎప్పుడు అన్నదానం చేసినా ఈ పొయ్యినేవాడే వారు.

బాబా రెండు రాగిపాత్రలలో ఏదో ఒకటి వాడేవాడు. చిన్న రాగిపాత్ర 50 మందికి పెద్దపాత్ర 100 మందికి భోజనమందించగలవు. పెద్దపాత్రలో వండిన భోజనం 100 మందికి వడ్డించినా ఇంకా మిగిలి వుండేది. భోజనంలో ఉప్పు, మసాలా, ఇతర దినుసులను చాలా జాగ్రత్తగా వాడేవాడు. బాబా కిరాణా కొట్టుకెళ్ళి డబ్బబ్బ కావలసిన పదార్థాలు తెచ్చుకునేవారు. బాబానే తిరుగలిలో గోధుమ, జొన్న, ఇతర ధాన్యాలను విసిరి ఆహారం తయారు చేసేవాడు. ఆ పాత్రలు తిరుగలి ఇప్పుడు మ్యూజియమ్‌లో వున్నాయి.

బాబా తరుచుగా మీటా చావల్ (మధురాన్నము), మటన్ పలావ్(మాంసంతో మసాలా అన్నం) వరన్ (ముల్లంగి రసం లేక పప్పు రసం) న్ను గోధమ సుగయలు వేసి చేసేవాడు. అప్పుడప్పుడు రుచికరమైన పెసర బ్బాళ్ళ సుగయలు వరన్‌లో వేసేవాడు. అప్పుడప్పుడు గెరిటకు బదులు వట్టి చేతులతో వేడి ఆహారాన్ని కలియ బెట్టేవాడు. అయినా చేతులు కాలేటివికావు. బొబ్బలెక్కేటివి కావు.

ఆహారం తృప్తిదీరా వండిన తర్వాత గర్భగుడికి తీసికెళ్ళేవాడు. అచట మౌలాని ప్రార్థన చేసేవాడు. ఆ తరువాత ఆహారాన్ని మహల్సాపతి, తాత్యా ఇళ్ళకు పంపించేవాడు. మిగిలిన ఆహారాన్ని అచట గుమికూడిన భక్తులకు వడ్డించేవాడు. 'కొంచెం, ఇంకొంచెం తీసుకోండి' అని లాలనగా వడ్డించేవాడు.

## పొయ్యికుండే అర్థం

పొయ్యికి అర్థాన్ని తెలుసుకోవాలంటే మనం అంతర్ ప్రయాణం చేయవలసి వుంటుంది. ఏ జీవి పుట్టుకకైనా ఆహారమే కారణము. నీరు ఆవిరై వర్ష రూపంలో విత్తనాలపై పడి పంట ధాన్యంగా రూపాంతరం చెందుతుంది. ఆ ధాన్యాన్ని భుజించిన మనిషిలో వీర్యంగానో, అండంగానో మారుతుంది. వీర్యం అండంల కలయికతో మనిషి పుట్టుక జరుగుతుంది. ఆ తరువాత 'ప్రారబ్ధ'మనే అగ్నిలో మనిషిని కాల్చటమో, వండమో జరుగుతుంది. ఈ ప్రక్రియ పూర్తవుటకు ఎంతకాలం పడుతుందో ఎవరికి తెలియదు. ఈ ప్రక్రియ కాలాన్ని తగ్గించటానికి సద్గురువు తన కృపాకటాక్షంతో వేడి ఆహారంలో చేయి పెట్టి కలియ పెట్టాలి. ప్రారబ్ధం నుండి మూడొంతులలో రెండొంతుల బాధను తగ్గించే అగ్నిని తెలియజేస్తుంది పొయ్యి.

ఇంకొక వివరణ ఇలా వుంది. పొయి మాయ అనే అగ్నిని కలిగి వుంటుంది. దానిపై శరీరమనే పాత్రను పెడతారు. అపుడు 'కర్మ' అనే దాన్ని నీటిలో మరగిస్తాం. ఈ కర్మలు సంచిత, ప్రారబ్ధ, ఆగామ అన్నవి. వీటివల్ల సుఖదుఃఖాలు అనుభవిస్తాం. ఇది అంతులేని జననమరణ చక్రానికి దారితీస్తుంది.



ఏదిఏమైనా మనం సద్గురువుకు సంపూర్ణ శరణాగతి చేసి సాధనామార్గం అనే నీటిలో మరగటానికి మనంత మనం సిద్ధంగా ఉండాలి. మనవంతు కృషి మనం చేస్తే సద్గురువు తన చేతిని పాత్రలో పెట్టి మనల్ని అమరత్వానికి తీసికెళ్ళగలడు. బాబా వాడిన తిరుగలి, రాగి పాత్రలను మొదటి సభా మంటపంలోని 'ప్రదర్శనా గది'లో వుంచారు. ఇప్పుడు అవి మ్యూజియమ్‌లో ఉన్నాయి.

## రథం గది

ద్వారకామాయి సింహద్వారానికి ఎడమవైపు ఈ గది ఉంది. పాతరథాన్ని ఈ గదిలో పెట్టేవారు. ఈ రథాన్ని అవస్థి, రేగేలు బాబాకు బహూకరించారు. ఈ రథాన్ని 1918లో గురుపూర్ణిమ రోజున ఊరేగింపుగా తీసికెళ్ళారు. అనుమతి ఇమ్మని భక్తులు బాబాను వేడుకొన్నారు. బాబా అయిష్టంగా ఒప్పుకున్నాడు. ఈ రథంలో బాబా ఎప్పుడూ కూర్చోలేదు. పండుగ సందర్భాలలో ఈ రథాన్ని గ్రామంలో ఊరేగింపుగా తీసికెళతారు.

ఇంతక్రితం ఊదీని జల్లెడపట్టేముందు వేడి ఊదీ నుంచే పాత్రలను ఈ గదిలో భద్రపరచేవారు. రథాన్ని తీసి సమాధి మందిరాన్ని విస్తీర్ణం చేసిన స్థలంలో ఉంచారు. ఇప్పుడు కుడి గోడకు బోను లాంటి చిన్న తలుపులున్నాయి. అందువల్ల ధుని మాయి నుండి తట్టల్లోకి ఊదీని నేరుగా తోడేయవచ్చు. మిగతా గదిలో పిడకల సంచులను ధుని మాయిలో వేయటానికి కలప మొద్దులను భద్రపరచారు. కొంతకాలం రథాన్ని సమాధి మందిర విస్తీర్ణ స్థలంలో వుంచారు. ఆ తరువాత మ్యూజియమ్ నిర్మించి క్రింది అంతస్తులోని హాలులో ఉంచారు.

## ధునిమాయి

అఖండ ధునిని బాబా స్వయంగా వెలిగించాడు. 150 సంవత్సరాల క్రిందటి వెలిగించిన ధుని నేటికీ మండుతూనే వుంది. ధుని అన్న పదం 'ధున్' అనే ధాతువు నుండి వచ్చింది. దాని అర్థం వెలిగించుట లేక కొట్టుకొని

పోవుట అని అర్థం. కలరా వ్యాధి ప్రబలినప్పుడు, గ్రామంలోకి ఏ ఇంధన బండి రాకూడదని పంచాయితీవారు ఆజ్ఞాపించటంతో బాబానే ఇంధన బండి దగ్గరికెళ్ళి ధుని కోసం కలపను కొన్నాడు. విరామ సమయంలో క్రమం తప్పకుండా దగ్గర్లో వున్న అడవికెళ్ళి ధుని కోసం పెద్దపెద్ద మొద్దులను మోసుకొచ్చేవాడు. ధుని నుండి వెలువడే పొగ మసి అక్కడ కూర్చున్న భక్తులను తాకి భస్మ స్నానం చేసినట్లు వారిని కప్పేసేది.

ధుని 7'అడుగుల పొడవు, 5' అడుగుల 2" అంగుళాల వెడల్పు వుంది. భక్తులు పవిత్రమైన ఈ ధునిలోకి కలపను, ఆవునేతిని, నవధాన్యాలను, ఐదు రకాల కలపను వేస్తుంటారు. ధునికి ఒక తెరకట్టినందున భక్తులు ఇప్పుడు వాటిని సమర్పించలేకున్నారు. ధునిలోకి పనికిరాని వస్తువులను, ప్లాస్టిక్ పేపర్లను సాంబ్రాణితో పాటు వేస్తున్నందున ధునిమాయి పవిత్రతను కాపాడుటకు సంస్థాన్ వారు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. ధుని దగ్గర ఒక పెద్ద డ్రమ్ము పెట్టారు. భక్తులు వారి ఆహూతులను అందులో వేయాలి. తరువాత పూజారి వాటిని ధునిలోకి వేస్తాడు.

ప్రతిరోజు 11 గంటల వేళ సంస్థాన్ వారు ధుని పూజగావిస్తారు. ఒకేసారి ధునిమాయిలో 11 కొబ్బరికాయలు, కలప,పిడకలు వేసేవారు. సమాధి మందిరం పూజారి వైష్ణవదేవ(అగ్ని) పూజగావించి అన్నాన్ని (నెయ్యి కలిపిన అన్నం) ఆహుతి ఇచ్చేవాడు. బాబా సూచనల ప్రకారం సగుణ్‌మేరు నాయక్ ప్రతిరోజు ఈ పూజగావించేవాడు. ఇతని జీవితాన్ని గురించి, పూజను బాబా ఎలా చేయమని చెప్పింది 'బాబావాణి' అను గ్రంథంలో వివరంగా ఇవ్వబడింది.



మనదైనందిన జీవితాలలో ఎన్నో క్రిమికీటకాదులను, ఈగలను, దోమలను చంపుతుంటాం. దానివల్ల ఎన్నో పాపాలను మూటకట్టుకుంటాం. ఈ పాపాల నుండి విమోచనం కలగటానికి, అగ్నికి ఆహుతులివ్వాలి. చీమలకు చక్కెర పెట్టాలి. కుక్కలకు, కాకులకు, ఆవులకు ఆహారమందించాలి. ఇలా చేయటం, అందరికీ సాధ్యం కాకపోవచ్చు. అందువల్ల బాబా దయతో మనకోసం చేసేవాడు. ఇప్పుడు ప్రతిరోజు వైష్ణ దేవపూజను సంస్థాన్ వారే నిర్వహిస్తున్నారు.

బాబా చేసే ప్రతికర్మ వివేకంతో కూడుకొని వుంటుంది. అతని జీవితంలోనే అన్ని వేదాంత ధోరణులను, యోగాలను, సిద్ధాంతాలను, వాదాలను చూడవచ్చు. అతని జీవితమే ఒక బోధ. భక్తుడు అతని నుండి గ్రహించే దాన్ని బట్టి వుంటుంది. ధుని మాయిని వెలిగించి పూజించి పరమాత్మను తెలుసుకునే మార్గాన్ని మనకు బోధించాడు. ఎలా?

నిష్కామకర్మతో మన విద్యుక్త ధర్మాన్ని పాటించాలని చెప్పాడు. మొదట అరిషడ్వర్గాలనే ఆరు మంది శత్రువులతో పోరాడాలి. సుఖదుఃఖాలు, రాగద్వేషాలు, ఆశ నిరాశలనెడి ద్వంద్వాలకు కారణమైన అధో ప్రకృతిని జయించాలన్నాడు. ఇవన్నీ సత్యాన్వేషకునికి శాశ్వత శత్రువులని చెప్పాడు.

ఆశాగ్నిని రగిలించకుండా ధునిమాయి అనే జ్ఞానాగ్ని రగిలించాలన్నాడు. అంతర శత్రువులైన అరిషడ్వార్గాలను అందులో వేయాలన్నాడు. చివరి ఆహుతి మన అహంకారాన్ని కూడా దాంట్లో వేయాలన్నాడు. అప్పుడే పరమాత్మ మాదిరి శుద్ధ చైతన్యవంతులమవుతాము అని అన్నాడు.

అగ్ని శక్తి ఏమిటో ధునిమాయి తెలియజేస్తుంది. ఇది ఆత్మజ్ఞానాన్నే కాకుండా, పరబ్రహ్మ నిజస్వరూపాన్ని కూడా తెలియజేస్తుంది. ఈ విషయంల భగవద్గీత 4వ అధ్యాయం 14,15 శ్లోకాలలో ఇవ్వబడింది. "జీవరాశులు అన్నం వల్ల ఉద్భవించాయి. అన్నం వర్షం నుండి జనించింది. వర్షం యజ్ఞం నుండి జనించింది. యజ్ఞం కర్మ నుండి ఉద్భవించింది. కర్మ సృష్టికర్త నుండి, ఆ తరువాత అవినాశమంది జనించింది. అంతటా నిండి నిబడీకృతమైన బ్రహ్మయజ్ఞ సంభవుడు".

మన కోసం బాబా దయతో ధుని పూజగావిస్తున్నాడు.

**ధునిమాయి ముందు చిన్నపాటి వెండి పాదుకలు**

ఈ చిన్న వెండిపాదుకలు ధునిమాయి ముందు వాయవ్యమూలలో ఉన్నాయి. ప్రతి ఉదయము బాబా కూర్చొనే పవిత్ర స్థలమిది. ఉదయం 5గంటల ముందే కూర్చునేవాడు. ఈ సమయాన్ని ఏకాంతంగా గడిపేవాడు. ఆ సమయములో బాబాను కలవటానికి భక్తులనెవరిని అనుమతించరు. సేవకులు గర్భగుడిలో ప్రవేశించి చిమ్మి శుభ్రం చేసేవారు. బాబా దగ్గరకెళ్ళి కాలిన చేతిని మర్దన చేసే ప్రథమ భక్తుడు భాగోజిషిండే. పాదుకలకు ఆనుకొని వుండే స్తంభం దగ్గర బాబా కూర్చునేవాడు. బాబాకు ఆ స్తంభమంటే చాలా ఇష్టం. ఈ స్తంభానికి పూజ చేయమని చాలామంది భక్తులకు చెప్పేవాడు. గురుపూజ అనే శీర్షిక క్రింద వివరాలు ఇవ్వబడినవి. ధునిమాయి ముందు బాబా కూర్చున్న ఒరిజినల్ చిత్రపటం ఉండేది.

**ధునిమాయి ముందు బాబా కూర్చున్న భంగిమకు అర్థం**

బాబాను చేరటానికి బాబాలో ఐక్యమవటానికి మనం చేయాల్సిన అంతరయానాన్ని గురించి ఈ భంగిమ తెలియజేస్తుంది. ప్రాపంచిక జీవితం నుండి పూర్తిగా కర్మేంద్రియాలను వైదొలగే మొదటి సోపానంతో ప్రయాణం మొదలవుతుంది. కనిపించని ఎడమకాలు దేనిని సూచిస్తుంది. (ఫోటో 2.16)



కర్మేంద్రియాలపై అజమాయిషీ చేసే జ్ఞానేంద్రియాలను అదుపులో ఉంచుకోవాలి. ఎడమకాలిపై పెట్టిన కుడికాలు దీనిని తెలియజేస్తుంది.

అంతరయాన సందేశాన్ని పాటించి పై విషయాన్ని సాధించవచ్చు. చెవి దగ్గర పెట్టుకున్న కుడిచేతి మూసిన పిడికిలి తెలియజేస్తుంది. కుడిచెవి ప్రక్క పెట్టిన కుడిచేయి అంతఃకరణ చతుష్టయాన్ని అధిమానసను తెలియజేస్తుంది.

కుడికాలుపై పెట్టిన ఎడమచేయి సంపూర్ణ శరణాగతిని తెలియజేస్తుంది. త్రిశరీరాలను, త్రిగుణాలను, అరిషడ్వార్గాలను, పంచప్రాణాలను, పంచకోశాలను సమర్పించవలసి వుంటుంది. జ్ఞాన, భక్తి, కర్మ మార్గాల కలయికలో దీనిని సాధించవచ్చు.

**బిక్షాపాత్ర**

బాబా ఉపయోగించే భిక్షాపాత్ర ఒక మట్టిపాత్ర. దీనిలో భిక్ష ద్వారా వచ్చిన ఆహారాన్ని కలిపేవాడు. అలా కలిపిన మిశ్రమాహారాన్ని కాల అంటారు. దీనిని ఎంతో మంది భక్తులకు, పక్షులకు, పిల్లులకు, కుక్కలకు పంచిపెట్టి మిగిలిన స్వల్ప ఆహారాన్ని బాబా స్వీకరించేవాడు.

ఈ భిక్షాపాత్రకు ఒక విశిష్టత ఉంది. మట్టితో చేసినది కావున ఎప్పుడైనా పగిలిపోవచ్చు. అలాగే మానవ శరీరం కూడా ఒక పాత్ర. తాత్కాలికంగా వుండేవి. మృత్యువు ఏ క్షణంలోనైనా కబళించవచ్చు. జీవితంలో జరిగే వివిధ కర్మను కలిపే పాత్ర ఈ మానవ శరీరం. మన కర్మలు, కర్మ ఫలితాలు భిక్ష ద్వారా స్వీకరించే ఆహారంతో సమానం. ఆహారపు రుచి తియ్యగా (సుఖం) ఉండవచ్చు లేక పుల్లగా (దుఃఖం) ఉండవచ్చు. మన జీవితాల్లో జరిగే సంఘటనలను సమభావంతో స్వీకరించాలని బాబా బిక్షాహారాన్ని మిశ్రమం చేసి మనకు బోధిస్తున్నారు.

ఆహారం నాలుకపై ఉన్నంత వరకు అది తియ్యగా వుండొచ్చు, పుల్లగా వుండొచ్చు, చేదుగా వుండొచ్చు. ఒకసారి ఆహారం నాలుకను దాటిపోయిందంటే రుచి తెలియదు. జీర్ణవ్యవస్థలో ప్రత్యేక విభాగాలు ఏమీలేవు. జీర్ణవ్యవస్థకు వివిధ ఆహార పదార్థాలు సమానమే. వాటిని జీర్ణం చేయటానికి.

6సెంటీమీటర్ల పొడవున్న ఈ అవయవము మన శరీరంలో ముఖ్యమైనది. ఈ అవయవ అవసరాలు తీర్చటానికి మనం రకరకాల పనులు చేస్తాం. ఆ పనులు మన కోసమే కాదు. తొమ్మిది తరాల వరకుండాలని చేస్తాం. సంపదను ప్రోగు చేసుకునేందుకు ప్రయత్నిస్తుంటాం. కాని మనకీ ఉనికే మనకు తెలియదు. వ్యామోహాలకు బానిసలవుతాం. దానివల్ల మన ఆత్మ మరుగవుతుంది.

నాలుకకు బానిస కాకూడదని బాబా మనకు బోధిస్తున్నాడు. వ్యామోహాలకు ఈ నాలుకే మూలం. నాలుకను అదుపులో ఉంచుకుంటే దైవం వైపు ముందడగు వేయగలం. సద్గురు దయతో పవిత్రమైన అడుగుజాడలను మనం అనుసరించాలి.

## నీటిపాత్ర

నీటిపాత్ర ఒక మట్టికుండ. ఇందు బాబా నీటిని నింపుకునేవాడు. భిక్షాపాత్ర ప్రక్కన బట్టచుట్టతో చేసిన ఒక చట్టంపై ఆ కుండను పెట్టేవాడు. ద్వారకామాయిలో పెట్టిన నీటికుండను ఎన్నోసార్లు మార్చారు. అయినా ఆ చట్టాన్ని/స్టాండును మ్యూజియమ్‌లో ఉంచారు.

భువిపై వర్షం పడినప్పుడు విత్తనాలు మొలకెత్తి అవి వృక్షాలవుతాయి. ఆ వృక్షాలకు పండ్లు కాస్తాయి. వాటిని మనుషులు తింటారు. వీర్యం, అండం కలయికతో క్రొత్త జీవితం ఆరంభమవుతుంది. అక్కడి నుండి  పిల్లవాడు పెరగటం ఆరంభించి. గర్భంలో 9వ నెల అవుతూనే పిల్లవాడు పుడతాడు.



కుమ్మరి మట్టిని కలిపి ఒక క్రమబద్ధతను ఏర్పరుస్తారు. ఆ తరువాత దానికి ఒక రూపునిచ్చి కొలిమిలో కాలుస్తాడు. పూర్తిగా కాలిన తర్వాత బయటకి తీస్తాడు. కుమ్మరులు దేవుని ప్రతీకలు. నీటికుండ మానవ శరీరానికి ప్రతీక. నీటికుండ మానవ జీవిత అస్థిరత్వాన్ని, అశాశ్వతను తెలియజేస్తుంది.

నీరు ఆత్మను తెలియజేస్తుంది. శరీరానికి ప్రాణమిచ్చే మూలకం. నీటికి వాసన, రూపు, రంగు ఉండదు. అలాగే ఆత్మకు ఉండదు. ఇది నిర్లింగము, నిర్లిప్తము, నిర్వికారము. పాత్రలో పోసిన నీరు పాత్ర ఆకారాన్ని ధరిస్తుందో మానవ శరీరంలోగాని జీవరాశిలో గాని ప్రవేశిస్తే ఆ ఆకారాన్ని పొందగలదు. ఇచట మనం నేర్చుకొనవలసిన పాఠం ఆత్మలన్ని ఒకటేనని, అందులో బాబా వుంటాడని తెలుసుకోవాలి. ఆకలిగొన్న కుక్కకు తర్కాడ్ ఆహారమందిస్తేబాబా తృప్తిపడే వాడు. (శ్రీ సాయి సచ్చరిత్ర 9వ అధ్యాయం)

రెండవ వివరణ వేదాంత గ్రంథాలలో కనిపిస్తుంది. 'ఘటం' అన్న పదం శరీరాన్ని సూచించటానికి ఉపయోగిస్తారు. ఇది నీటికుండ ఎంత పెలుచైనదో అంత పెలుచూనది. మామిడాకులతో అలంకరించి, కొబ్బరికాయ దానిపై పెడితే కలశమవుతుంది. ఆ కలశం ఏ దేవతనైనా ఆహ్వానించటానికి అర్హతవుతుంది. నాలుగు ఆశ్రయాలలో ఇది ఒకటి. మిగతా మూడు అగ్ని, విగ్రహం, స్థాందిలా (యజ్ఞ వేదిక)

హఠయోగంలో ఘటం లేక ఘటా వద్ద ప్రాణాయామ స్థితిని సూచిస్తుంది. ఈ స్థితిలో ప్రాణం అపానం సమతుల్య స్థితిలో వుంది. జీవాత్మ పరమ్మాతతో ఐక్య మవటానికి మార్గమేర్పరుస్తుంది. ఈ వాస్తవాల ఆధారంగా వాటి అర్థమేమిటో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. శరీరము అశాశ్వతమని, దీనికి ప్రాధాన్యత ఇవ్వకూడదని మనలోని అహంకారానికి అనవసర ప్రాముఖ్యత ఇవ్వకూడదని బాబా అంటున్నాడు. మట్టికుండ ఏ విధంగా పగిలిపోతుందో అదే విధంగా ఈ శరీరం ఎప్పుడైనా చనిపోతుంది. నీటితో నింపిన కుండ ఆత్మతో కూడిన శరీరంలాంటిది. ఇది ఎంతో పవిత్రమైనది. దివ్యత్వాన్ని ఆహ్వానించవచ్చు. పరబ్రహ్మతో అనుసాంధానం

గావింపవచ్చు. అందువల్ల శరీరాన్ని దుర్వినియోగం చేయకూడదు. శరీరం స్వభావంలో తాత్కాలికమైనా దీనిని పరబ్రహ్మను చేరటానికి వినియోగించవచ్చు.

**హఠయోగాన్ని ఆచరించలేకున్న మనం ఏమి చేయాలి?**

హఠయోగాన్ని ఆచరించలేనప్పుడు మన విద్యుక్తధర్మానికి మనం పూర్తిగా కట్టుబడి ఉండాలి. సరళంగా చెప్పాలంటే వైఫల్యాలకు క్రుంగకూండదు. విజయాలకు పొంగ కూడదు. నిస్స్వార్థ సేవ చేయాలి. నిర్జీవమైన, నిరాసక్తమైన సేవ చేయకూడదు. నిస్స్వార్థ సేవ స్వార్థసేవ కంటే ఆహ్లాదకరంగా చేయాలి. ఈ విధానాన్ని అలవచుకోవాలి.

కర్మవాదానికివదిలి వేయకూడదు. కర్మవాదము తమోగుణ జీవితము, సోమరితనానికి, అవిశ్వాసానికి జడత్వానికి ప్రతీక. కర్మవాదమంటే విద్యుక్త ధర్మంపై ఏవగింపు. అవగాహనాలేమి కర్మయోగంలో విద్యుక్త ధర్మంపై ఏవగింపు ఉండదు. కర్మ ఫలితాలపై ఆసక్తి ఉండదు. ఈ విషయాన్నే శ్రీ కృష్ణుడు భగవద్గీత 3వ అధ్యాయం 47, 48 శ్లోకాలలో నుడివాడు. “కర్మ చేయుట యందే అధికారం కలదు. కాని కర్మ ఫలితాలపై కాదు. కర్మ ఫలితాలకు నీవు కారణం కాకూడదు. విద్యుక్త ధర్మాన్ని చేయకుండా బంధం పెంచుకోకూడదు..” 48వ శ్లోకంలో “అర్జునా! జయపజయాలతో నిమిత్తం లేకుండా సముచిత్తాన్నే యోగమంటారు.” అని శ్రీకృష్ణుడు చెప్పాడు. ఈ భావననే ‘పొయ్యి, కుండ’ ప్రతీకలతో బాబా ద్వారకామాయిలో చెబుతూ వచ్చాడు.

**హఠయోగాన్ని కర్మయోగంగా బాబా ఎలా మార్చాడు?**

కుండలోని నీటివలె స్వచ్ఛంగా వుండాలంటున్నాడు బాబా. నీటిలో కలిపే పదార్థాన్ని బట్టి దానికి సువాసన. రుచి, రూపు, రంగు వస్తుంది. కానీ దాని సహజత్వాన్ని కోల్పోదు. అలాగే మన ఆత్మ కూడా కుండలోని నీటివలె సహజంగా ఉండాలి. అలా వుంది పరబ్రహ్మతో అనుసంధానం, ఐక్యం కావాలి.

-x-



## అద్భుతమైన బలము

ఈ భువిపైవున్నన్నాళ్ళు సటకామాదిరే ఈ అద్భుతమైన చిలుము బాబా చిరకాల మిత్రుడు. వీటిని తయారుచేసిన కుమ్మరి ఎంతటి ధన్యుడో, బాబా హస్తాలను, అధరాలను స్పృశించిన మట్టి ఎంతటి ధన్యత్వానొందినదో.

బాబా పొగపీల్చే చిలుముల సంచి మూలన నీటి కుండకు కుడిప్రక్కన వుండేది ఆ సంచి ప్రక్కన వాడసటువంటి చిలుముల కుప్ప వుండేది. ఈ అమరిక బాబా జీవితకాలంలో వుండేది. 1930 వరకు ఈ చిలుములను ఈ విధంగానే వుంచారు. వాడనటువంటి క్రొత్త చిలుములను దీక్షిత్ వాడాలోని మ్యూజియమ్‌లో ఉంచారు. చాంద్‌భాయి పాటిల్ నిజంగా ధన్యజీవి. బాబా చిలుములను మొట్టమొదటిగా రుచి చూసినవాడు. వీరిద్దరి మధ్యగల ఋణానుబంధాలు. బాబా చిలుము పీల్చి చాంద్ భాయ్‌తో పంచుకున్న తర్వాత వెళ్ళి చాంద్‌భాయ్‌తోనే వుండేవాడు. చాంద్‌భాయ్ పాటిల్ తన వివాహబృందంతోపాటు బాబాను షిరిడీకి రప్పించటంలో నిమిత్తమాత్రుడు.

బాబా ఎంతోమంది భక్తులపై తన దయామృతాన్ని వర్షించాడు. చిలుమును పీల్చటానికి అనుమతినిచ్చాడు. అలా అనుమతించిన భక్తులలో బలరామ్ దురంధర్ గాథ అద్భుతమైనది. (శ్రీసాయి సచ్చరిత్ర 51వ అధ్యాయం). ఇతడు 6 సంవత్సరాల నుండి ఆస్మాతో బాధపడుతూ మాటిమాటికి దగ్గుతుండేవాడు. ఇతడు షిరిడీ సందర్శించి ఒక మధ్యాహ్నం ద్వారకామాయికెళ్ళాడు. ఎంతో వినయంతో బాబా పాదాలను ఒత్త నారంభించాడు. బాబా అతడికి తన చిలుమునిచ్చి పీల్చమన్నాడు. బలరామ్ అంగీకరించి ఒక దమ్ము ప్రసాదంగా పీల్చాడు. పొగపీల్చటం బాధాకరమైనప్పటికీ, అతనికి క్రొత్త అయినప్పటికీ బాబాపై వున్న విశ్వాసంతో కొద్దిసేపు చిలుము పీల్చి బాబాకు తిరిగి ఇచ్చేశాడు.

చూడండి! అతని ఆస్మా మటుమాయమయింది. అతని ఛాతీలోవున్న బిగువు నివారణ అయింది. ఆ తరువాత మాటిమాటికి దగ్గు రావటం, ఊపిరాడకపోవటం లాంటివి నిలిచిపోయాయి. బాబా మహాసమాధి చెందిన రోజున అతని ఆస్మా తిరగ దోడించి, ఆ రోజంతా దగ్గాడు. ఆ రోజు మాత్రమే దగ్గాడు. మరి దానివల్ల బాధపడలేదు. అతడు ఈ చిలుము పైపు మహత్తును ఎలా మరచి పోగలడు.

గణేష్ ఎస్.కపర్దీ అమరావతిలో పేరు వడసిన ధనవంతుడయిన లాయర్. బర్మాలో 6 సంవత్సరాలు శిక్ష అనుభవిస్తున్న లోకమాన్య తిలక్‌కు విధేయుడు. సహాయకుడు. బాబా కపర్దీని షిరిడీలోనే ఉంచాడు. రాజద్రోహం క్రింద ఇతనిని శిక్షించాలని అవకాశం కోసం ఎదురుచూస్తున్న బ్రిటీషు వారి సంకెళ్ళ నుండి రక్షింపబడ్డాడు. కపర్దే ఆధ్యాత్మిక వ్యక్తి. సంస్కృతం, శాస్త్రాలు, పురాణాలలో ప్రావీణ్యుడు. హారతి ఇచ్చే సమయంలో బాబా మార్మిక సంజ్ఞలు చేసి తన చిలుమును కపర్దేకి ఇచ్చేవాడు. కపర్దే ఆ సంజ్ఞలకు సమాధానమిచ్చేవాడు. అప్పుడప్పుడు చిలుము పీల్చినప్పుడు అతని మనసు నిమ్మళమయ్యేది. ధైర్యమొచ్చేది. 1912 జనవరి 22వ తారీఖున కపర్దే ఇలా వ్రాశాడు. "పూజగావించేటప్పుడు బాబా రెండు పుష్పాలను ముక్కురంధ్రాలపై, మరి రెండు పుష్పాలను, చెవులు, తలకు మధ్య పెట్టుకునేవాడు. అది బాబా బోధన అని అనుకునేవాణ్ణి. నా మనసులో ఆ సంజ్ఞను గురించి వ్యాఖ్యానించుకున్నప్పుడు బాబా చిలుము ఇచ్చి నావ్యాఖ్యానాన్ని ధృవీకరించేవాడు."

'సాయి సగుణోపాసన' గ్రంథరచయిత అయిన కృష్ణాజీ.జె.భీష్మ ఒక ముస్లిమ్ సాయి బాబా పాదతీర్థాన్ని భక్తులు స్వీకరించటమనే ఆలోచనను జీర్ణించుకోలేక చీదరించుకున్నాడు. బాబా చిలుము పీల్చిన తర్వాత బ్రాహ్మణ భక్తులు అదే చిలుము పీల్చటం చూసి నిర్ఘాంతపోయాడు. ఈ రెండు చేయకూడదని మనసులో దృఢంగా తలచాడు. ఒక రోజు బాబా అతనికి ఒక కథ చెప్పాడు. ఈ కథ ఇంత క్రితం స్వప్న దర్శనంలో విన్న కథే.



బాబా కథ చెప్పేటప్పుడు తన చిలుమును భీష్మకు ఇచ్చేవాడు. భీష్మ ఒక దమ్ములాగి అమితానందభరితుడయ్యాడు. అతని జీవితమే మారిపోయింది. ఆ క్షణం నుండి బాబాకు అత్యంత భక్తుడయ్యాడు.

భాగోజి షిండే, మహల్సాపతి బాబాతో పాటు ప్రతి ఉదయం చిలుమును పీల్చేవారు. ఇప్పుడు అద్కర్ గారి 'ఆరతి సాయిబాబా సౌఖ్యాదాతారజీవ' అనే హారతి పాటను చావడిలో పాడేటప్పుడు బాబా ఫోటోకు ఈ చిలుమును అందజేస్తారు.

## ఇంటిలో కప్పకున్న కొక్కీలు

వేపచెట్టు ముందు లోకప్పుకు ఈ కొక్కీలున్నాయి(ఫోటో 220) నానా సాహెబ్ డెంగ్లీ 2' అంగుళాల వెడల్పు 5'అడుగుల పొడవు వున్న ఒక బల్లను తెచ్చి బాబాకిచ్చాడు. బాబా నేలపై పడుకునే బదులు బల్లపై పడుకోవచ్చని డెంగ్లీ తలచాడు. ఆ బల్లను లోకప్పుకున్న కొక్కీలకు పాత గుడ్డ పీలికలతో కట్టాడు. బాబా, నాలుగు మట్టి దీపాలను వెలిగించి బల్లకు ప్రతిమూలలలో పెట్టాడు. అప్పుడు బాబా ఆ బల్లపై పడుకున్నాడు. బాబా తలను వంచి కూర్చోవటంగాని, లేక బల్లపై నిద్రించటం గాని చూడవచ్చు. బాబా ఆ బల్లను ఎలా ఎక్కుతాడు, దిగుతాడు అని ఆశ్చర్యపడ్డారు. ఈ లీలను గమనించ టానికి ప్రయత్నించారు. కాని వారు గమనించలేకపోయారు. ఒకరోజు బాబా బల్లను విరగ గొట్టాడు. ఈ లీలను గురించి వివరంగా శ్రీసాయి సచ్చరిత్ర 10వ అధ్యాయంలో వివరించడం జరిగింది. "బల్ల లోకప్పుకు దగ్గరగా వ్రేలాడేది. అందువల్ల ఎవరు నేరుగా కూర్చోలేరు. శరీరాన్ని అర్థవృత్తాకారంలో వంచి కూర్చోవలసిందే. అయితే యోగి అయిన బాబా దానిపై నిద్రించేవాడు" అని దాసగణు పేర్కొన్నాడు.

'భక్తలీలామృత' అధ్యాయం 31

బాబా పరబ్రహ్మ స్వరూపుడు. పుట్టుక, శరీరం, వయసు మరణం లేదు. అటువంటి బాబాను రూపరహిత స్థితి– అణిమ' స్థితిలో ఎలా చూడగలం.

## గూడు లేక అల్లా లభ్యమయ్యే చోటు

గర్భగుడి మధ్యమెట్లు ఎక్కగానే ఎదురుగా మసీదు గూడు లేక అల్లా లభ్యమయ్యే చోటు కనిపిస్తుంది. (ఫోటో 2.21). ఈ గూడు గోడలో వున్న అర్ధచంద్రాకార నిర్మాణము. ద్వారకామాయికి పడమటి గోడపై వుంటుంది. ప్రతిరోజు ఈ గూటికి పూలమాల వేసి శాలువతో కప్పి గౌరవిస్తారు. పూజిస్తారు.

మసీదులో నున్న ఈ గూడు మక్కాలోని దర్గాను తెలియజేస్తుంది. ముస్లిము భక్తులు దీని ముందు నమాజ్ చేస్తారు. శ్రీ సాయి సచ్చరిత్రలో పెక్కు చోట్ల ఈ గూటిని గురించి తెలియజేశారు. 1897లో ఉరుసును ఆరంభించారు. ఈ యాత్రలో  చందన ఊరేగింపు/ గంధోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ ఊరేగింపును ముస్లిము సన్యాసుల గౌరవారం నిర్వహిస్తారు. "ఉరుసు గంధోత్సవం" శీర్షిక క్రింద దీన్ని గురించిన వివరణ ఇచ్చారు. ఈ గంధోత్సవాన్ని అమీర్ షక్కర్ దలాల్ ఆరంభించారు. ఇతడు కాహ్రోలా వాసి, ఈ సంప్రదాయాన్ని అతని వంశీయుడైన అబ్దుల్ బాబా నిర్వహిస్తున్నాడు.

శ్రీ సాయి సచ్చరిత్ర 6వ అధ్యాయం

మధ్యాహ్న హారతి తర్వాత భక్తులు ఇళ్ళకెళ్ళేవారు. అప్పుడు బాబా లోనికెళ్ళి మసీదు గూటికి వీపు ఆనించి తెర వెనుక భోజనానికి కూర్చునేవాడు. భక్తులు రెండు వరసలలో కూర్చునేవారు. నైవేద్యాన్ని కలిపిన తర్వాత భగవంతునికి సమర్పించేవాడు. ఆ తరువాత శ్యామా, నిమ్మోంకర్‌లు ఆ నైవేద్యాన్ని భక్తులకు వడ్డించేవారు. ప్రతి భక్తుడు తృప్తి తీరా ఆరగించేవాడు.



శ్రీ సాయి సచ్చరిత్ర అధ్యాయం 38

## అఖండ దీపాలు/జ్యోతులు

బాబాకు దీపాలు వెలిగించటమంటే చాలా ఇష్టం. (ఫోటో 2.212) ద్వారకామాయిలో ఉన్నప్పటి నుండి ప్రతిరోజు బాబా దీపాలను వెలిగిస్తున్నాడు. అవి నిరంతరం వెలుగుతూ వుండేవి. దీపావళిని పెక్కు జ్యోతులు వెలిగించి ఘనంగా జరిపేవాడు. బట్టలను పీలికలుగా చించి వాటిని వత్తులుగా చేసి వాడేవాడు. అప్పుడప్పుడు తన కఫ్నీని పీలికలుగా చించి వత్తులుగా వాడేవాడు.

శ్రీ సాయి సచ్చరిత్ర 5వ అధ్యాయంలో నీటితో దీపాలను వెలిగించిన ఇతి వృత్తం ఇవ్వబడింది. ఒకరోజు దుకాణాదారులు బాబాకు నూనె ఇవ్వటాన్ని తిరస్కరించారు. ఒకింత నూనెవున్న ఒక తంబిరల్‌లో నీరుపోసి, త్రాగి పుక్కిలించి, దైవానికి సమర్పించి దీపాలను వెలిగించాడు. అద్భుతం, రాత్రంగా ఆ దీపాలు వెలిగాయి.

అప్పటి నుండి ఆ జ్యోతులు వెలుగుతూనే వున్నవి. ఇత్తడి 8 దీపాలను శుద్ధి చేయాలనుకున్నప్పుడు వత్తులను మరొక దీపంలో తాత్కాలికంగా పెట్టేవాడు. ఈ దీపాల నుండి కారిన నూనెకు  స్వస్థత పరచే గుణము. దేవి. కీళ్ళ వాతానికి, తలనొప్పికి, ఇతర నొప్పులకు ఈ నూనెను ఎంతోమంది భక్తులువాడి అద్భుత ఫలితాలను పొందారు.

## మర లేక తిరుగలి

శ్రీ సాయి సచ్చరిత్ర 1వ అధ్యాయంలో బాబా గోధుమలను విసిరిన అద్భుత లీల వివరించబడింది. ఒకరోజు ఉదయాన్నే గోధుమలను విసరటానికి తిరుగలి ముందు కూర్చున్నాడు. నలుగురు గ్రామీణ స్త్రీలు ఈ దృశ్యాన్ని చూశారు. వారు అతని చేతి నుండి తిరుగలి పిడిని పట్టుకుని గోధుమలను విసరటం ఆరంభించారు. ఇలా విసురుతూ, "బాబాకు బంధువులెవరు లేరు. భిక్షపై జీవనం సాగిస్తున్నాడు. ఈ గోధుమ పిండిని తమకు ఇస్తాడని" అనుకున్నారు. వారు గోధుమలను విసిరిన తరువాత ఆ

పిండిని నలుగురు నాలుగు భాగాలు చేసుకున్నారు. అప్పుడు బాబా వారిని దుర్భాషలాడారు." దోపిడి ముండల్లారా?" అని పిండిని తీసికెళ్ళి గ్రామ పొలిమేరలో చల్లండని చెప్పాడు. ఆ సమయంలో గ్రామంలో కలరా వ్యాధి ప్రబలంగా వుంది. ఏడుగురు ఆ కలరాకు బలి అయ్యారు. ఈ వ్యాధిని నివారించటానికి బాబా చేసే చికిత్స ఇది. అప్పటి నుండి పొరుగు గ్రామాలు కలరాకు బలైనప్పటికి షిరిడీలా మాత్రం అలా జరగలేదు. కలరాకు, గోధుమ పిండికి గల సంబంధమేమిటి?

కలరాను మహమ్మారి అంటారు. మహమ్మారి అనగా వ్యాధి సోకినప్పుడు మరణం తథ్యమని అర్థం. మరణ భయంకంటే మరో భయం ఏముంటుంది. పుట్టుక తర్వాత గిట్టుక తప్పని సరి. మరణ భయాన్ని జయించినవాడే అమృతతుల్యుడు. జననమరణ వలయాన్ని జయించాలనుకుంటే వాటి నుండి విముక్తి పొందాలి. అంతిమ గమ్యం విముక్తి అయినప్పుడు బంధాలతో ఎందుకు కట్టుబడాలి? వాస్తవమేమంటే మానవులు కర్మ, మాయలతో కట్టుబడతారు. ఆ రెండు విడదీయరాని జోడీలు. జీవితానికి రెండు పార్శ్వాలు.

కొందరు పునర్జన్మ ఎత్తటానికి తల్లి గర్భంలో ప్రవేశిస్తారు. కొందరు విత్తనపు పిండంలో ప్రవేశించి వృక్షంగా జన్మిస్తారు. ఆచరించిన కర్మను బట్టి, ఆర్జించిన జ్ఞానాన్ని బట్టి మరుజన్మ వస్తుందని కఠోపనిషత్ చెబుతుంది.

1. గోధుమ బస్తా సంచిత కర్మలతో నిండి వుంటుంది. గతంలోని ఎన్నో జన్మలలో ఆచరించిన కర్మలను సంచిత కర్మలంటారు.

2. సంచిత కర్మ బస్తా నుండి గైకొని తూర్పార బట్టన గోధుమను ఈ జీవితకాలంలో వినియోగించుకుంటారు. దీనిని ప్రారబ్ధకర్మ అంటారు. పుట్టినప్పటి నుండి ప్రస్తుత జీవితంలో అనుభవించే సుఖదుఃఖాలే ఈ ప్రారబ్ధ కర్మ.

3. సంచిత కర్మ ముగిసిన తర్వాత ఈ జన్మలో ఆచరించిన కర్మను క్రియమాన్ లేక ఆగామ కర్మ అంటారు.



## గోధుమ బస్తా

బాబా షిరిడీలో వున్నప్పుడు ఈ గోధుమ బస్తాను ద్వారకామాయి గోడకు ఆనించి పెట్టేవారు. ఇప్పుడు గోధుమబస్తాను గాజు తలుపులున్న ఒక చిన్న బీరువాలో పెడుతున్నారు. బీరువా తిరుగలి ప్రక్కనే వుంది. చాలాజ పాటిల్ నేవాస్కర్ నిస్వార్థ సేవ చేసేవాడు. బాబా నడయాడే వీధులన్నిటిని శుభ్రంగా చిమ్మేవాడు.

ప్రతి సంవత్సరం పంటకాలంలో ధాన్యానంతా తెచ్చి బాబాకు ఇచ్చేవాడు. బాబా తిరిగి అతనికిచ్చిన ధాన్యంతోనే తాను, తన కుటుంబం జీవించేది. ధాన్యం పెద్ద మొత్తంలో ఇచ్చాడా, చిన్న మొత్తంలో ఇచ్చాడా అన్నది ప్రాధాన్యంకాదు. అంతా బాబాకు చెందినదనే నమ్మేవాడు. అతడు చనిపోయేంతవరకు ఇలానే కొనసాగించాడు. ఈ సంప్రదాయాన్ని అతని కుమారుడు కొనసాగిస్తున్నాడు. ఈ గోధుమతో చేసిన చపాతీలను మాత్రమే తినేవాడు.

ఆహ్వానించిన అతిథుల కంటే మూడింతలు ఎక్కువగా వచ్చినప్పుడు సాంవత్సరిక శ్రాద్ధకర్మలీలను గురించిన విషయం శ్రీసాయి సచ్చరిత్ర 35వ అధ్యాయంలో ఇవ్వబడింది. అత్తగారు "ఆహారం బాబాకు చెందినది, ఒక గింజ కూడా మనదికాదు" అతడొక్కడే మనల్ని కాపాడుతాడు. "ఏ దోషం జరిగినా అది అతనిదే కాని మనది కాదు" అని చెప్పేది. కొంత ఊది తీసికొని ప్రతి పాత్రలో కొంతవేసి బట్ట కప్పి వడ్డించేది. ప్రతి అతిథి తృప్తిదీరా ఆరగించేవాడు. అతిథులు వెళ్ళిపోయిన తర్వాత పాత్రలపై కప్పిన బట్ట తొలగించేది. అద్భుతం! మొదటి పాత్రలో ఎంత ఆహారముండినదో అంతే ఆహారం ప్రతిపాత్రలో మిగిలి వుండేది.

## తిరుగలి లేక చేతి మర విశిష్టత

బాబా షిరిడీలో 60 సంవత్సరాలు జీవించాడు. ఎంతోమంది భక్తుల మానసిక, శారీరక బాధలను, విచారాలను పారద్రోలాడు. తిరుగలిలోని రెండు రాళ్ళు కర్మను గురించి చెబుతాయి. క్రిందిరాయి కర్మ అయితే, పైరాయి భక్తిని తెలియజేస్తుంది. పిడి జ్ఞానాన్ని తెలియజేస్తుంది. మన స్పందనలను, కోరికలను, పాపాలను, త్రిగుణాలను, అహంకారాన్ని నిర్మూలించకున్న ఆత్మ సాక్షాత్కారం సాధ్యంకాదు. అహంకారం ఎంతో సూక్ష్మమైనది. దాన్ని వదిలించుకోవటం చాలా కష్టం.

ఒకసారి ధాన్యాన్ని విసిరే ఒక స్త్రీని కబీరు చూశాడు. ఆమె "ధాన్యం మాదిరి ఈ భవ చక్రంలో పడి నలుగుతున్నందున పెడుస్తున్నాను" అంటోంది. అప్పుడు కబీరు గురువు హామీ ఇస్తూ "భయపడకు, చేతిమరకున్న జ్ఞాన పిడిని గట్టిగా పట్టుకో చెదరిపోవద్దు. అంతర్ముఖ కేంద్రానికెళితే రక్షింపబడతావు." చెప్పుతుండేవాడు.

శ్రీసాయి సచ్చరిత్ర అధ్యాయం.1. నగేష్ వి. గుణాజ మరొక వివరణ ఈ విధంగా వుంది. ఒకరు పుట్టారంటే కర్మ చేయాలి. అది పునర్జన్మకు దారితీస్తుంది. కర్మ ఫలితాన్ని ఆశించకుండా నిష్కామకర్మ చేయాలి. పునర్జన్మ నిచ్చే కర్మ బీజాన్ని నశింపచేసుకోవాలి.

"జ్ఞానేశ్వరి" 18వ అధ్యాయంలో 205వ శ్లోకంలో సంక్షిప్తంగా పరిష్కారం ఇవ్వబడింది". "ఒక కర్మను ఆచరించినప్పుడు చేస్తున్నాననే కర్తృత్వ భావము, ఆ కర్మ ఫలితాన్ని పొందాలనే కోరిక ఉత్పన్నమవుతాయి. ఇవే బంధాన్ని కల్పించేటటు వంటి" అని భగవాన్ శ్రీకృష్ణుడు చెప్పాడు.

## భవబంధాల సంకెళ్ళ నుండి ఎలా విముక్తి పొందాలి

దీనికి భక్తిమార్గం అతి సులువైనది. పాటించటానికి మంచి మార్గం. తిరుగలిని దృష్టిలో వుంచుకొని పాటిస్తే దీన్ని సాధింపవచ్చు. తిరుగలికి నూరే రాళ్ళు రెండు వుంటాయి. క్రిందరాయి నిలకడగా ఉంటుంది. ఇది



సబూరికి ప్రతీక. పై రాయి నిష్టకు ప్రతీక. సబూరి ఆనందదాయకమైనది. ధైర్యమిచ్చేటటువంటిది. ఓర్పు కలిగించునది. "సబూరి పాపాన్ని బాధను, కష్టాలను అధిగమిస్తుంది. నేర్పుతో ప్రమాదాన్ని అరికడుతుంది. భయాన్నంతటనీ పారద్రోలుతుంది" అని బాబా చెప్పేవాడు.

నిష్ట అనగా బెదరని విశ్వాసం. ఆకలిదప్పులు మరచి రేయింబవళ్ళు భక్తి, ప్రేమలతో గడపటం. అందువల్ల తిరుగలిలోని పైరాయి దృఢ నిశ్చయంతో, ఏకాగ్రతతో తిరిగిన అనుకున్న గమ్యాన్ని సాధించవచ్చు. అందువల్ల గోధుమ పిండిని సంపాదిస్తే కర్మ బీజము వినాశనమవుతుంది. తిరుగలికి పిడి లేకుండా, చెక్క గూటం లేకుండా తిరుగలి తిరుగదు. పై రాతి రంధ్రంలోకి దృఢంగా ఈ గూటాన్ని, పిడిని బిగించాలి. విసిరేటప్పుడు పిడి వదులై విడబడదు. ఒక తిరుగలికి ఒక పిడి మాత్రమే ఉంటుంది. అది పై రాతి రంధ్రంలో బిగువుగా (నిష్ట) ఉంటుంది. ఈ పిడి పై రాయి తిరిగే దానికి దోహదపడుతుంది. ఈ చెక్కపిడి సద్గురువును తెలియజేస్తుంది. నీకు మార్గం చూపే సద్గురువు ఒకరే వుండాలి. అప్పుడు చేయి తొడుగును పైకి లాగి నిష్ట, సబూరితో తిరుగలిని ఒకే దిశలో త్రిప్పవచ్చు. ప్రారబ్ధమనే గోధుమను సులభంగా విసరవచ్చు. అప్పుడు పిండి సిద్ధమవుతుంది. కర్మ బీజం నశిస్తుంది. జనన మరణ వలయం ఆగిపోతుంది. మహమ్మారి ఆగిపోయి మోక్షం సిద్ధిస్తుంది.

"ఆల్యరండ ఘ్వకత్ ఖావో" అని అంటున్నాడు బాబా. రండ అంటే అవ్యభిచారిణి, ఆమె మన వివేకం. బుద్ధిని, గౌరవాన్ని, ఆరోగ్యాన్ని, సంపదను, మనోశాంతిని, కుటుంబానందాన్ని తస్కరించుటకు పరిగెడుతూ వస్తోంది. అవ్యభిచారిణియే మాయ.

జీవాత్మ మోక్షాన్ని కాంక్షిస్తుంది. అయితే పుట్టినప్పటి నుండి మాయతో పరివేష్టితమయింది. కాలగతిలో ఈ మాయ ఆత్మను ప్రలోభపెడుతుంది. చిక్కుల్లో పెడుతుంది. పూర్తిగాము సగేంతవరకు ముంచుతుంది. ఆమె సంకెళ్ళ నుండి జీవాత్మ తనంతతానే తప్పించుకొని విముక్తి పొందాలి.

ప్రపంచంలో మూడు రకాలైన ప్రజలుంటారు. వారు జ్ఞానులు, అజ్ఞానులు, ముముక్షువులు. జ్ఞానులు నెమ్మదిగా, శాంతంగా, స్థిరంగా ఉంటారు. వీరు జీవన్ముక్తులు. ఈ మాయ ప్రపంచంలో జీవిస్తున్నప్పటికీ, మాయా ప్రభావం వారిపై ఉండదు.

రెండవ వారు అజ్ఞానులు. వీరు మాయలో మునిగి ఉన్న అజ్ఞానులు. వీరికి తత్త్వజ్ఞానాన్ని వివరించినప్పటికి అది గాడిద ముందు గీతాలాపాన చేసిన దానితో సమానము.

మూడవ వారు ముముక్షువులు. వీరు భక్తి, జ్ఞాన, కర్మ మార్గాలలో ఏదో ఒక దానిని ఎంచుకొని పురోగతి సాధించగలరు. వీరి నిశ్చయము దృఢమైనది. వీరికి భగవంతుడే సహాయపడగలరు. వ్యభిచారి అయిన మాయ వీరిని ప్రలోభపెట్టటానికి ప్రయత్నం చేస్తూనే ఉంటుంది. కాని వీరు ప్రలోభాలకు లొంగరు. మాయ చేత బాధనొందరు. గమ్యాన్ని స్పష్టంగా తెలుసుకొని సాధించటానికి దృఢనిశ్చయంతో ఉంటారు. వీరు తమ కృషితో యోగులవుతారు. వీరిని మభ్యపెట్టే మరొకటి సిద్ధియోగి అన్నవాడు సిద్ధులలో చిక్కుకున్న తన పతనాన్ని తనే ఆహ్వానించుకున్నట్లే.

నలుగురు స్త్రీలు పరుగిడుకుంటూ వచ్చి మసీదు మెట్లెక్కారు. ఆ నలుగురు స్త్రీలు దేహసిద్ధులలో మొదటి నాలుగింటికి ప్రతీకలు. అవి అణిమ, మహిమ, గరిమ, లఘిమ. ఇవి అష్టమహాసిద్ధులు. ఉపసిద్ధుల గురించి తెలియజేయవచ్చు. వీటితో పోరాడాలి. దుర్భాషలాడాలి. తరుమగొట్టాలి. అపుడే ముక్తి లభిస్తుంది. ఆత్మ దర్శనమవుతుంది. దోపిడి చేసే వ్యభిచారులెవరో, వారి గమ్యమేమిటో తెలుకున్న యోగి గోధుమను తన స్వంత ఆస్తిగా పరిగణించవచ్చు. వ్యభిచారి/మాయ తండ్రి నుండి పొంది వుండకూడదు. అజ్ఞానానికి, తమస్సుకు, దేహంకారానికి ప్రతీక తండ్రి కావున యోగి అన్నవాడు చిరునవ్వు చిందిస్తూ తన స్వంత గోధుమను విసిరి, ఎవరికి పంచకుండా ఊరి పొలిమేరలలో పడేయాలి. ఇది తనమోక్షానికి పరాకాష్ట.



**ధుని మాయి ముందున్న బాబా చిత్రపటం**

ప్రఖ్యాత చిత్రకారుడైన శ్యామారావ్ రామచంద్ర జైకర్ ఆయిల్ పెయింట్‌తో చిత్ర పటాన్ని గీశాడు. (ఫోటో 2:24) మోరేశ్వర్ ప్రధాన్ జయకర్‌ను షిరిడికి తెచ్చి రెండు బాబా చిత్రపటాలను గీయమని అర్థించాడు. జయకర్ బాబాను కలిసిన తర్వాత తనుకుతానుగా రెండు చిత్రపటాలకంటే ఎక్కువ గీశాడు.

బాబా మహాసమాధి నొందిన తర్వాత సంస్థాన్‌కు ఈ చిత్రపటాన్ని బహూకరించారు. బాబా కూర్చోనే చోట దాన్ని ప్రతిష్టితం చేశారు. ఆ చిత్ర పటం బాబా అనుమతితో గీసినది కాబట్టి రూపురేఖలు అసాధారణంగా వుండేవి. భక్తి, ప్రేమలతో చిత్రపటాన్ని చూసిన భక్తునికి బాబా ఆ పటంలో ఉన్నాడు అనే అనుభూతి కలిగేది.

బాబా అనుమతి లేకుండా భక్తులు షిరిడి వదిలి వెళ్ళేవారు కారు. వారు వెళ్ళాలనుకున్నప్పుడు ద్వారాకామాయిలోని బాబా దగ్గరకొచ్చి బాబా అనుమతిని కోరేవారు. బాబా ఊదీ, దీవెనలు అందిస్తే వారి ప్రయాణము సజావుగా సాగేది. ఈ రోజుకు భక్తులు చిత్ర పటం దగ్గరికెళ్ళి, సాష్టాంగపడి అనుమతిని కోరుతుంటారు. అప్పుడు ఊదీ తీసుకొని సురక్షితంగా ఇల్లు చేరుకుంటూ వుంటారు. ప్రస్తుతము జయకర్‌గారు గీసిన బాబా చిత్రపటం మ్యూజియమ్‌లో ఉంచారు. ద్వారకామాయిలో వుండేది మరొక కాపీ.

ప్రఖ్యాతిగాంచిన అందమైన చిత్రపటం ఒక కళాఖండం. 'ద్వారకామాయి భంగిమ'గా అందిరికి తెలిసినటువంటిది.

**ద్వారకామాయి భంగిమ అర్థం**

బాబా ఇనుప కమ్మీ ప్రక్కన కూర్చునేవాడు. అతని ఛాయాచిత్రం త్రికోణాకారంలో వుండేది. త్రికోణ శీర్షం బాబా తల వద్ద బిల్వ పత్రంతో వున్నట్లుండేది. ఇది పార్వతి నిలయమైన మేరు పర్వతాన్ని సూచిస్తున్నట్లుండేది. అతడు తల్లి వలె పిల్లలను పిలుస్తూ తన వద్ద ఆశ్రయం

పొందండి అన్నట్లు వుండేది. "నీవు శాంతి, క్షమాపణలనందించే మేరు పర్వతానివి. ఈ భవసాగారాన్ని దాటించే ఓడవు నీవు" అని కాకడ్ హారతి చెపుతుంది. బాబా ఈ భంగిమలో (ఫోటో 2:242) అతని పాదాల చెంత సంపూర్ణ శరణాగతినొందమని మనకు బోధిస్తున్నట్లుంది. సంపూర్ణ శరణాగతికి పంచప్రాణాలు, అరిషడ్వర్గాలు, కర్మేంద్రియాలు, జ్ఞానేంద్రియాలను సమర్పించాలి. అలా సమర్పించమని బాబా ఎడమచేతి వ్రేళ్ళు సూచిస్తున్నాయి. కనిపించని కుడిచేతి మూడు వ్రేళ్ళు మనసు, బుద్ధి, చిత్తాన్ని తెలియజేస్తున్నాయి. చూపుడువ్రేలు అహంకారాన్ని తెలియజేస్తుంది. అందుకే బొటనవ్రేలు తన వైపుకే చూపిస్తోంది. ఈ సద్గురువే జీవాత్మకు పట్టిన కల్మశాలనన్నింటిని ప్రక్షాళన చేయగలడు.

బాబా పాదపద్మాలకు శరణాగతి చేయవలసిన తీరు. ఇది బాబా హామీ ఇస్తున్నాడు. (దృఢంగా నేలపై మోపిన కుడిపాదం తెలియజేస్తుంది.) పూర్తిగా/సంపూర్ణ శరణాగతి మనం చేయగలిగితే తల్లివలె తన ఒడిలోనికి తీసుకునేందుకు సిద్ధంగా వున్నానని ఆ భంగిమ హామీ ఇస్తోంది. ఇది ఒరిజనల్ చిత్రపటం కాపీ. ఈ నిజరూప కాపీ మ్యూజియమ్‌లో పై అంతస్తులో ఉంచారు.

ప్రతిరాత్రి పూజారి నీటితో నింపిన కలశాన్ని తెరతో కప్పుతారు. మనిషి నిద్రించినప్పుడు ఆత్మ శరీరాన్ని పదవి అచటచట ప్రయాణం చేస్తుంది. చివరకు శరీరంలోకి తిరిగి వస్తుందని ప్రజలు నమ్ముతారు. శరీరాన్ని గుర్తించటానికి నీరు బంధనశక్తిగా పనిచేస్తుంది. లాంతరులోని వెలుగు కూడా అదే చేస్తుంది.

**బాబా చిత్రపటం ముందు పాదుకలు**

జయకర్ గీసిన చిత్ర పటం ముందు వెండి పూత పూసిన పాదుకలుండేవి. (ఫోటో 2.25) నేలకు 3" అంగుళాల ఎత్తున్న గ్రానైట్ వేదికపై పెట్టేవారు. బాబా మహాసమాధి తర్వాత శ్యామా దీక్షిత్ వాడాలో ఉండేవాడు. బాబా సంస్థానం ఏర్పడిన తర్వాత శ్యామాను బాడుగ చెల్లించమన్నారు. శ్యామా దీక్షిత్ వాడ వదలి పాదుకలు, ఫోటోగ్రాఫ్ తన



ఇంటికి వెళ్ళాడు. సంస్థానం వారు వాటిని అప్పగించమని అర్థించారు. మొదట తిరస్కరించాడు. ధుమాన్ ఒక పెద్ద ఊరేగింపుతో శ్యామా ఇంటికి వెళ్ళటంతో శ్యామా వస్తువులన్నింటిని సంస్థానానికి అప్పగించారు.

ప్రతిరోజు ఉదయం ద్వారకామాయి పూజారి పాదుకలను పూజించి అష్టగంధంతో అలంకరిస్తాడు. సమాధి మందిరపు పూజారి ద్వారకామాయికి 11:30, 12 గంటల మధ్య వచ్చి వైష్ణవ దేవ పూజ చేస్తాడు. బాబా చిత్ర పటాన్ని పాదుకలను శుభ్రం చేసి తాజా అష్టగంధాన్ని అలముతాడు. ఇప్పుడు ఈ పాదుకలను 3' అడుగుల ఎత్తున్న పీఠంపై పెట్టి బంగారు రేకుతో కప్పారు.

**బాబా తన హస్తాన్ని ఇనుప కమ్మీపై పెట్టడం**

బాబా తన ఎడమ/ వామ హస్తాన్ని పెట్టే ఇనుపకమ్మీ ఇది. గోడకు దగ్గరగా కూర్చునేవాడు కాని గోడకు ఆనుకునేవాడు కాదు. ఎప్పుడు నిటారుగా కూర్చునేవాడు.

బాబా ఈశాన్య మూల దిశగా కూర్చునేవాడు. కాళ్ళను చాచుకునే వాడు. భక్తులకు దీవెనలందించేవాడు. ప్రపంచానికి 8 దిక్కులు ఉంటాయి. ప్రతి దిక్కు ఒక దిక్పాలకునితో రక్షింపబడుతూ వుంటుంది. నంది వాహనుడైన ఈశాన్యుడు సంరక్షించే ఈశాన్య మూలలో బాబా కూర్చునేవాడు. ప్రతివ్యక్తి ఒక దిక్కుకు లేక ఒక మార్గంలో పయనిస్తాడు. అతని వాసనలను బట్టి అతడి జీవితం బాగుపడవచ్చు లేక చెడిపోవచ్చు. ఈ విషయాన్ని తెలియజేస్తుంది. ఈశాన్యం ప్రపంచాన్ని నడిపించువాడు ఈశాన్యుడు. పోగైన జీవుల వాసనలను అంతరింపచేయటానికి వృషభవాహనరూపుడై వస్తాడు. అందువల్ల బాబా ఈశాన్యాన కూర్చొని వ్యక్తిని సరైన మార్గంలో నడిపిస్తాడు. కావున ఏ పూజ అయినా అష్టదిగ్బంధనంతోనే మొదలవుతుంది. వ్యక్తి మనసు ఇష్టమొచ్చిని దిశలోపోకుండా అడ్డగింపబడుతుంది. తన నిజ స్వభావమేమిటో తెలుసుకుంటాడు.

బాబా దక్షిణాభిముఖుడై కూర్చుంటాడు. అతడు దక్షిణామూర్తి. ఆత్మసాక్షాత్కారం పొందిన వ్యక్తి కాలాతీతుడు అనే వాస్తవాన్ని దక్షిణముఖాభియై చిరునవ్వుచిందించే గురువేనన్నది తెలుసుకోవాలి. యముని వలలో చిక్కుకున్న భక్తులపై గురువు తన దయామృతాన్ని వర్షిస్తూనే వుంటాడు. గురువు శిష్యుణ్ని అమరత్వం వైపుకు తీసికెళతాడు. యముని పాపం దక్షిణం యమ అనగా నియంత్రణ. అది స్వయం నియంత్రణ కావచ్చు. తమ సామర్థ్యంపై పరిమితికావచ్చు.

ఇనుప కమ్మీకి ఎన్నోసార్లు రంగులద్దారు. బాబా తనహస్తముంచే కమ్మీపై ఎవరైనా నొసలు పెడితే ఒకింత అవపాదానికి లోనవుతారు. ఈ మధ్యనే ఈ ఇనుప కమ్మీకి ప్లాస్టిక్ కవరును కప్పారు.

**బాబాగారి ఆసనం**

బాబా ఒక సంచిపై కూర్చునేవాడు. సంచి అల్లిక స్పష్టంగా కనిపించేది. పేక మనిషి ఆశలకు, ఆశయాలకు గమ్యాలకు ప్రతీక. అయితే వీటిని సాధించుకోవటానికి చేసే అన్ని కర్మలను ఈపేక తెలియజేస్తుంది. పడుగు సద్గురువు ఇచ్చును, జోక్యాన్ని తెలియజేస్తుంది. భక్తుడు జీవితంలో సాధించుకున్నా, సాధించకున్నా ఈ పడుగు, పేకల ఖండనలే అతని మైలురాళ్ళు. సంచి జీవిత సారానికి ప్రతీక. మనం వేచి కొలది కోరికలు కోరుతాం. కాని ఫలితం సద్గురువు కోరికపైనే ఆధారపడి వుంటుంది. కావున గురువు ఏమిస్తాడో దానిని సంతోషంగా స్వీకరించాలి. చల్లని నేలపై బాబా కూర్చోవటం దీక్షిత్‌కు ఇష్టం లేదు. చాలా బాధపడేవాడు. చలికాలంలో మరింత చల్లగా ఉండేది. తాను ఏర్పచిచిన టైల్సుపై నిలబడటం అసాధ్యంగా ఉండేది. అయితే బాబా గంటల తరబడి కూర్చునేవాడు. బాబా దూది పరుపును అంగీకరించినందున అతడు వెంటనే బట్టసంచిని తయారుచేశాడు. దీనికి బాబా ఆక్షేపించలేదు. ఆ రోజు సాయంకాలం బాబా ఆశ్రమాన్ని కలియ తిరిగి వచ్చిన తర్వాత బట్ట సంచిని తొలగించమని చెప్పాడు. అందువల్ల ప్రతి సాయంత్రం దీక్షిత్ ఆ సంచిని వాడకు తీసికెళ్ళి



మరుసటి రోజు ఉదయం తెచ్చేవాడు. అలా బట్ట సంచి బాబా ఆసనమయింది. 'బాబా ఋణానుబంధం' అనే పుస్తంలో బాబా ఆసనాన్ని వివరంగా ఇవ్వబడింది.

Sai Leela Marga Shirsh Shake 1857Year 12(1936)

**ఊదీస్టాండు**

ఇనుపకమ్మీ (రైలింగ్) స్తంభానికి అతికించి వుంది. ఆ స్తంభానికి ఊదే స్టాండును/ ఊదీ పాత్రను తగిలించారు. పవిత్రమైన ఊదీ బాబా గారి ధుని మాయి నుండి వస్తుంది. అది పెద్ద మొత్తంలో వుంటుంది కాబట్టి దాంట్లో నుండి బాబా భక్తులకు పిడికిలి నిండా ఊదీని ఇచ్చేవాడు. ఈ ఊదీని అంగర, రఖ, భస్మ, విభూతి అని పిలిచేవారు. ధునిమాయి ప్రసాదించిన బహుమానమిది. బాబా ద్వారకామాయికి వచ్చినప్పుడు వెలిగించిన అద్భుతమైన ధునిమాయి అది.

బాబా సంతోషంగా ఉన్నప్పుడు మధుర స్వరంతో పాటలు పాడేవాడు. "శ్రీరాముడొచ్చాడు. తాము తిరుగాడుతూ వచ్చాడు. సంచులనిండా ఊదీని తెచ్చాడు." అఖండ ధునిమాయి దండిగా ఊదీని ఇస్తోంది. కాలాంతం వరకు ఇస్తూనే వుంటుంది.

శ్రీసాయి సచ్చరిత్ర అధ్యాయం 33

పగలు బాబా అచటచట తిరిగేవాడు. రాత్రికి ద్వారకామాయికి తిరిగి వచ్చేవాడు. బాబా షిరిడీకొచ్చిన తొలినాళల్లో వ్యాధిగ్రస్థులకు మందులిచ్చేవాడు. ఆశించినట్లు రోగికి నయంకాకపోతే స్వయంగా బాబానే వెళ్ళి చికిత్స చేసేవాడు. ఏ విధమైన సొమ్ము తీసుకునేవాడుకాదు. కొన్ని సంవత్సరాల తర్వాత మందులివ్వడం మానేసి ఊదీ ఇవ్వటం ఆరంభించాడు. బాబా దీక్షిత్‌లో "ఇంత క్రితం రోగులకు మందు లిచ్చేవాడిని. ఇప్పుడు మందులివ్వటం ఆపేశారు. హరి,హరి అవటం ఆరంభించాను. హరిని దర్శించాను." అన్నాడు.

శ్రీసాయి సచ్చరిత్ర 33, 44వ అధ్యాయంలో ఊదీ గొప్పతనాన్ని గురించి లీలల గురించి చక్కగా ఇవ్వబడింది. మోతీరామ్ జాన్ లీల గురించి ఇచట ఇవ్వబడింది. ఈ లీల మరిన్ని వివరాలను తెలియజేస్తుంది. నాసిక్‌లో జాన్ అనే బ్రాహ్మణుడు నివసించేవాడు. బాబా మహాసమాధి కాకముందు అతడు షిరిడిని రెండుసార్లు దర్శించే భాగ్యం వచ్చింది. బాబా మహాసమాధి తర్వాత 3సంవత్సరాలు బాబా సమాధిని దర్శించుకోలేకపోయాడు. ఇది ఎంతో బాధించింది. అనారోగ్యం వల్ల షిర్డి దర్శించలేకపోయాడు. ఇతడు కొంతకాలం బాబా జబ్బు పడ్డాడు. ఒకరాత్రి స్వప్న దర్శనంలో బాబా ఒక పెద్ద సొరంగం నుంచి వస్తున్నట్లు చూసాడు. బాబా అతని పడక దగ్గరకొచ్చి, "విచారించకు రేపటి నుండి నీ ఆరోగ్యం మెరుగవుతుంది. 8 రోజుల్లో పూర్తిగా కోలుకుంటావు. ఈ ఊదీ తీసుకొని నీ దగ్గర వుంచుకో. ఈ ఊదీకి అర్థం ఎల్లవేళలా నీతో వున్నానని తెలుసుకో. అటువంటప్పుడు భయమెందుకు?" అన్నాడు. ఈ మాటలు చెప్పి బాబా అంతర్థానమయ్యాడు. బాబా మాట ప్రకారం జాన్ మరుసటి రోజు నుండికోలుకోవటం ఆరంభించాడు. వారం లోపల చక్కటి ఆరోగ్యవంతుడయ్యాడు.

Sai Leela Hach Chamatkar by Dr. Kesav. B. Gavaskar.

షిరిడీకి చుట్టుప్రక్కల గల అడవుల్లోకి వెళ్ళి ధునిమాయికి కలపను తెచ్చేవాడు. అప్పుడప్పుడు దూరంగా వుండే అడవుల్లోకి వెళ్ళి పెద్దపెద్ద మొద్దులను తెచ్చేవాడు. ఇది తనంతతానుగా చేసేవాడు. ద్వారకామాయి దగ్గర ఎప్పుడు ఒక కట్టెల మోపు ఉండేది. ఈ మొద్దులను ధునికి అందించి వచ్చే ఊదీని భక్తుల నొసలుకు పట్టించేవాడు. ఊదీని అసాధారణమైన రీతిలో పట్టించేవాడు. కనుబొమ్మల మధ్య సరిగా ఆజ్ఞా చక్రకేంద్రంలో పట్టించేవాడు. ఈ కేంద్రాన్ని భ్రుకుటి అంటారు. ఇది బ్రహ్మకు వాసము. ఆత్మ సాక్షాత్కారం పొందటానికి బ్రహ్మ మనకు శక్తినిస్తాడు. ఆజ్ఞా చక్రం



వుండేది. ఈభ్రుకుటిలోనే, కుండలినీ శక్తి మేల్కోన్నప్పుడు మనకు ఆ విషయం అవగతమవుతుంది. ఈ ఆజ్ఞా చక్రం తామరపువ్వును పోలి వుంటుంది. ఇది తెలుపు వర్ణంలో వుంటుంది. షట్చక్రాలలో ఇది ఒకటి. ఇదే మనోకేంద్రం. బాబా ఈ భ్రుకుటిని 17వ కాల అని అంటాడు. దీనర్థం ఇక్కడ ఇవ్వబడింది.

భస్మ అంటే పవిత్రమైన బూడిద/విభూతి. ఇది అశాశ్వతమైన విశ్వాన్ని గురించి తెలియజేస్తుంది. ఏదో ఒక రోజు సకల జీవరాశులు బూడిద కావలసిందే కదా. అందువల్వ వివేకులు వాటితో బంధం ఏర్పరుచుకోరు. శరీరానికి రాసుకునే భస్మం. అశాశ్వత ప్రపంచాన్ని గుర్తు చేస్తుంది. అందువల్ల శాశ్వతమైన పరబ్రహ్మను ధ్యానించాలి.

'విభూతి' అనగా సర్వ వ్యాపకత్వము. బాబా ఊదీని అసాధారణమైన రీతిలో పట్టించేవాడు. తరచుగా బాబా బొటనవ్రేలు చూపుడువ్రేళ్ళ మధ్య ఊదీని తీసుకొని ఆజ్ఞా చక్రంపై దిద్దేవాడు. బొటనవ్రేలుతో ఆజ్ఞా చక్రంపై అదిమేవాడు. ఆ తరువాత ఊర్ధ్వముఖంగా బొటనవ్రేలును శిరస్సుపై దిద్దేవాడు.

ఇది ఏమి సూచిస్తుంది? దీనిని 17వ 'కాల' అని ఎందుకంటారు? ప్రశ్నోపనిషత్ 6వ అధ్యాయంలో సుఖేషపుష్పలాదునితో "నీకు 'షోడశ కళాపురుష' తెలుసునా లేక 16 గుణాలున్న వ్యక్తి' ఎవరో తెలుసునా?" అని అడుగుతాడు. పిప్పలాదుడు బదులిస్తున్నాడు. ఈ శరీరము ఎవరిదివారిదే. దీనికి అధిపతి ఆత్మ. ఆత్మయే సృష్టికర్త. అతడు మొదట ప్రాణాన్ని సృష్టించాడు. ప్రాణమే సమస్త సూక్ష్మ వృష్టి. దీని నుండి మిగతావన్ని రూపందుకున్నాయి. అవి ఇచట ఇవ్వడం జరిగింది. 2. శ్రద్ధ లేక విశ్వాసం. 3. ఆకాశం, 4. వాయువు, 5. అగ్ని, 6. నీరు, 7. భూమి, 8. ఇంద్రియాలు, 9. మనసు, 10. అన్నం, 11.వీర్యం, 12. తపస్సు, 13, మంత్రాలు, 14. కర్మలు(వేదకర్మలు), 15. లోకాలు, 16. నామము (సృష్టిలోని వస్తువుల పేర్లు).

పురుషుడు 16 గుణాలతో రూపొందించబడినప్పటికి, అతడు నిరంతరం సత్యాన్వేషణ చేసి ఆత్మ సాక్షాత్కారం పేరిట పొందాలనుకున్నాడు... మాయలో చిక్కుకొని ఉంటాడు. కాబట్టి అది సాధ్యపడదు. సద్గురువు దయ వల్లనే శిష్యునికి సరైన మార్గం బోధపడుతుంది. సద్గురువు మాత్రమే అతనికి సరైన మార్గాన్ని చూపించగలడు.

బాబా భస్మాన్ని ఆజ్ఞా చక్రంపై పెడుతూనే పురుషుడు తాను మాయలో వున్నట్లు తెలుసుకుంటాడు. ఈ తాత్కాలిక ప్రపంచం ఏదో ఒక రోజు బూడిదవుతుందని తెలుసుకుంటాడు. ఈ భస్మం పరబ్రహ్మను తెలుసుకోవటానికి మార్గం ఏర్పరుస్తుందని బాబా చెపుతుంటాడు. ధారణ (భగవంతునిపై మనసును నిలపటం) ధ్యానం (భగవంతుణ్ణి ధ్యానించటం) సమాధి (అతీత చైతన్యానుభవం) ద్వారా భగవత్ సాక్షాత్కారాన్ని సాధిస్తాడని చెపుతుంటాడు.

ఈ విషయాన్నే భగవద్గీతలోని విభూతి యోగంలో కృష్ణుడు అర్జునునకు బోధించాడు. "ఈ విషయాలను తెలుసుకోవటం వల్ల ఉపయోగమేమి? ఇదంతా మనసును కలవరపెడుతుంది. నా యోగ శక్తి ద్వారా ఈ విశ్వాన్నంతటిని వ్యాపించి నటువంటివాడనని మీరు తెలుసుకుంటే చాలు. ఈ విషయం మీకు తెలుసుకొని అన్నివేళలా నన్ను గుర్తుంచుకుంటే మీరు ఈ బాధ నుండి విడవడతారు?"

మాయా బంధం నుండి విముక్తి కావటానికి ఊదీని రాసి మనో నియంత్రణ/సంయమాన్ని వృద్ధిగావించుకోవాలంటున్నాడు బాబా.

విచక్షణా జ్ఞానాధారంగా బంధరహితంగావించుకోమని చెప్పటమే ఊదీ అర్థం. ఊదీకి ముఖ్యార్థం 'వెళ్ళుట' అని, బాబా భక్తులకు ఊదీని, దీవెనలను అందిస్తే వారు ఆధ్యాత్మిక అభివృద్ధిలో ఉన్నతస్థితికి చేరుకోగలరని భావం.

ఊదీ మనకు ఏమి బోధిస్తుంది



గర్వంతో ఊగిసలాడిన ఈ దేహం మృతినొంది బూడిద అవుతుంది. అందువల్ల నాలుగువైపుల మాయ, మహామాయ, ఆది మాయతో కమ్ముకున్న మనం జాగరూకత కలిగి వుండాలి. బ్రహ్మసత్యం, జగత్ మిథ్య అన్న ఆదిశంకరుల బోధనే ఊదీ మనకు బోధిస్తుంది.

ఈ ప్రపంచంలో సోదరుడు, సోదరి, బంధువు, మిత్రుడు నీవారుకాదు. వీరందరిని కలిపేది డబ్బే. బంధువులను, మిత్రులను కలిపేది ఇదే. పేదలకు అణగారిన వారి మిత్రుడు బాబాయే. ఈ లోకంలోకి నగ్నంగా వచ్చా, నగ్నంగా పోతాం. జనన మరణాలు అనివార్యము. పిల్లవాడు పుడితే తండ్రి తీపి పదార్థాలను పంచి పెడతాడు. అంతటా ఆనందం వెల్లివిరుస్తుంది. ఒక వ్యక్తి చనిపోయాడంటే, అంతటా కన్నీళ్ళు, దుఃఖం తాండవిస్తాయి. మరణమనే భయంకర ఆలోచనకు కారణము మన దుఃఖమే. మన ఇంటికి మిత్రుడొస్తే ఆహ్వానిస్తాం. అదేవిధంగా మృత్యువును ఆహ్వానిస్తే, మృత్యువుకు మనసు, ఆలోచన సిద్ధమవుతుంది. ఈ స్థితికి చేరుకున్నామంటే జీవితంలో కష్టాలను, దుఃఖాలను జయించినట్లే.

చావుబ్రతుకులు శుభప్రదమైనవి. చావు కూడా భగవత్ స్వరూపమే. ఇది జీవ వృక్షానికి పూసే మధుర ఫలం. మానవాకృతి ఒక మట్టికుండ. జగత్ ప్రభువు ఈ కుండలకు ఒక రూపునిచ్చాడు. కొన్ని చిన్నవి, కొన్ని పెద్దవి, కొన్నిపెళుసైనవి. మరికొన్ని దృఢమైనవి. కొన్ని పాతవి, చీలికలుండునని, పగిలినవి. మరికొన్ని క్రొత్తవి, బలమైనవి, వివిధ ఆకారాలనిచ్చి ప్రభువు భూలోకానికి పంపాడు. మంచి పనులు చేస్తూ భూస్వర్గంలో నివసిస్తారు.

మరణమొక మహాయాత్ర. మహాప్రస్థాన్, మహానిద్ర, రాత్రిళ్ళు పరిసరాలను మరచి గాఢంగా నిదురిస్తాం. ఆ నిద్ర స్వల్ప మృత్యువుతో సమానం. మృత్యువు గుమ్మం దరి జేరిందంటే రిక్తహస్తాలతో పంపలేము. మనం ఏమివ్వగలం? మన జీవితంలో జరిగిన ఎన్నో సంతోషకర ఘటనలనిచ్చాం. అలాగే దుఃఖ ఘటనలను ఇస్తాం. చివరకు మనం ఇంతవరకు ప్రోగు చేసుకున్న పుణ్య సంపదను ఇవ్వాల్సి వస్తుంది.

భక్తులు తమ పనులకు వెళ్ళేటప్పుడు ఊదీని ధరించరాదు. ఊదీ అంతరార్థాన్ని తెలుసుకోవడం ప్రతి భక్తుని కర్తవ్యం. బాబా నొసట ఊదీని దిద్దినప్పుడు చేసిన ఆదేశాన్ని, ఉపదేశాన్ని భక్తులు ఆలోచించాలి. అహంను వీడాలి. అంతరాత్మను తెలుసుకోవాలి.

ఎన్నో జన్మలలో చేసుకున్న సత్కర్మల పుణ్యఫలంగా మనకు మానవ జన్మ ఎత్తే అదృష్టం కలిగింది. ప్రతి మనిషి హృదయంలో బాబా ఆసీనుడయి వుంటారు. బాబాయే ప్రాణశక్తి, దేవాలయాన్ని పై విధంగా శుభ్రంగా, స్వచ్ఛంగా, ఆనందంగా వుంచాలనుకుంటామో, అదేవిధంగా మానవ హృదయాలయాన్ని అలాగే వుంచుకోవాలి. సత్కర్మలతోనింపి ఆధ్యాత్మిక జీవన మార్గాన్ని పాటిస్తూ వుండాలి.

మనిషి గర్వాహంకారాల నుండి విడవడుతాడో, మమకారం నుండి విడువడుతాడో/ మనిషి అహంకార, మమకారాల నుండి విడివడి జీవన్ముక్తుడవుతాడో, అతడు ఆ భక్తుడు ఆధ్యాత్మిక జీవితాన్ని సాధించినట్లు లెక్క. మానవుని అంతరజ్యోతి, విశ్వజ్యోతితో తాదాత్మ్యం చెందిన అతనిలో వివేకం, వైరాగ్యం జనింపగలదు.

### బాబావారి స్నానపు బండ

ద్వారకామాయి వరండాలో బాబాగారు స్నానం చేసే బండ ఒకటుండేది. మ్యూజియమ్ నిర్మాణమై తెరచిన తర్వాత ఆ బండను అక్కడ వుంచారు.

### వేదిక ప్రక్కనున్న మూడుమెట్లు / సోపానాలు

ద్వారకామాయికున్న మూడు మెట్లు గర్భగుడిలోకి దారి తీస్తాయి. గర్భగుడి నుండి బయటికి రావటానికి ఆమెట్లను ఇప్పుడు ఉపయోగిస్తున్నారు. బాబా ఎప్పుడు భిక్షకెళ్ళి వచ్చినా లేక లెండీభాగ్‌కు వెళ్ళి వచ్చినా ఈ మెట్ల మీద హస్తాలను, పాదాలను ప్రక్షాళనం చేసుకునేవాడు (దీనిని ఉపస్నానమంటారు). ఈ పాద ప్రక్షాళన కోసం భక్తులు వేచి



వుండేవారు. బాబా పాదాల నుండి జాలువారిన నీటిని పాదతీర్థంగా పుచ్చుకునేవారు. వారు పుచ్చుకోవటమేకాక ఇంటికి తీసికెళ్ళి ఇంటిల్లిపాదాకి పంచిపెట్టేవారు. ఈ పాద తీర్థం శారీరక, మానసిక రుగ్మతలను నయం చేస్తుందని వారికి తెలుసు.

### అగర్‌బతి స్టాండుతో ఒటా/వేదిక

వేదికకకు అతికించి ఒక అగర్‌బతి స్టాండు వుంది (ఫోటో 2:30) ఈ వేదిక ద్వారకామాయి సింహద్వారానికి కుడివైపున ఉంది. ఈ వేదిక దాదాపు 6 అడుగుల పొడవు, $3\frac{1}{2}$ అడుగుల వెడల్పు, $2\frac{1}{2}$ అడుగుల ఎత్తు ఉవంది. భక్తులు బాబాకు అగర్‌బత్తీలను వెలిగించి హారతి ఇస్తుంటారు. తరువాత ఒక స్టాండులో పెడుతుంటారు. బాబా కూర్చునే బండ ప్రక్క మరొక కదిలించగల అగర్‌బతిస్టాండు వుంది. ఈ స్టాండును ఇప్పుడు ఉపయోగించటం లేదు.

బాబా అప్పుడప్పుడు ఈ వేదికపై కూర్చునేవాడు. ఈ వేదికపై బాబా కూర్చున్న నిజరూప చిత్రపటం వుంది.

### పల్లకి గది

ద్వారకామాయి సింహద్వారానికి కుడిప్రక్క పల్లకి గది ఉంటుంది. రాధాకృష్ణమాయి కృషి వల్ల షిరిడి సంస్థానమయింది. 1912లో ఒక పల్లకి, ఒక రథం, కొన్ని వెండి పాత్రలు సంస్థానానికి బహుకరించబడినవి. ఒకసారి ద్వారకామాయి బయట పల్లకిని వదిలేశారు. అప్పుడు దానిలో నాలుగు వెండి ఆభరణాలు దొంగిలించబడినవి. కలవరపడ్డ భక్తులు బాబా దగ్గరికి పరుగెత్తికెళ్ళి దొంగతనాన్ని గురించి ఫిర్యాదు చేశారు. బాబా ఆదుర్దా పడక "దొంగలు మొత్తం పల్లకీని ఎందుకు తీసుకుని పోలేదు.?" అన్నాడు. అందువల్ల పురంధరి, రాధాకృష్ణమాయి పల్లకీకి ఒక గది ఏర్పాటు చేయాలని నిశ్చయించారు.

పురంధరె రాధాకృష్ణమాయి ఇంటికెళ్ళాడు. ఆమె అతనితో ప్రస్తుతం పల్లకీని చావడిలో పెట్టింది. అయితే అదికూడా అంత మంచిదికాదు" అంది. అప్పుడు పురంధరె ఆమెతో, "పల్లకీని ద్వారకామాయి ప్రక్కన పెడతాము. తలుపులుండే ఒక చిన్న గదిని నిర్మిస్తే దాన్ని అందులో పెట్టి తాళం వేయవచ్చు. సురక్షితంగా ఉంటుంది. ఈ పని రేపు చేస్తాము" అన్నాడు. పల్లకిని నర్యాన్ టెలి ఇంటి వద్ద సాయంకాలం పెడితే బాగుంటుందని పురంధరే సూచించాడు. కారణం బాబా నిలబడే చోటు ఖాళీగా వుండాలనేది అతని ఉద్దేశ్యం. చాలాసేపు చర్చించిన తర్వాత పల్లకి గదిని గర్భగుడి ప్రక్క నిర్మించాలని నిశ్చయించారు. ఆ సమయంలో దీక్షిత్ వారిని మధ్యాహ్న భోజనానికి ఆహ్వానించటానికి వచ్చాడు. వారు వారి ప్రణాళికను అతనికి తెలియజేశారు. అతడు దానికి ఒప్పుకున్నాడు. అప్పుడు అతడు వెళ్ళి బాబా అనుమతి కోరాడు. బాబా వెంటనే అంగీకరించాడు.

మరుసటిరోజు ఉదయం బాబా లెండీబాగ్‌కు వెళ్ళినప్పుడు పురంధరే పనిని మొదలుపెట్టాడు. వెంటనే అతడు, అతని సహాయకుడైన ఫకీరు ఆ స్థలాన్ని శుభ్రం చేశారు. చెత్తాచెదారం దండిగా ఉండేది. పగలిపోయిన టైల్సును వేసినప్పుడు వాటి క్రింద చాలా తేళ్ళుండేవి. అయినా అవి వారిని కుట్టలేదు. ఫకీరు ఆ పగిలిన టైల్సును ప్రక్కన పెట్టించాడు. నీరుపోసి నేలను తాక ఉగేశాడు

తరువాత కప్పును తగరం రేకులతో కప్పారు. అయితే రేకులు స్థిరంగా లేనందున వాటికి ఊతమిచ్చే దూలాలను పెట్టాలని నిశ్చయించారు. ద్వారకామాయి బయట గోడకు 3 అంగుళాలుండే రంధ్రాలను చేసి అందులో దూలాలు ఒక కొస వుండునట్లు పెట్టారు. రెండు రంధ్రాలను దూలాలతో నింపిన తర్వాత మూడవ రంధ్రాన్ని నింపేటప్పుడు బాబా లెండీబాగ్ నుండి తిరిగొచ్చాడు.



ఒసారి పాద ప్రక్షాళన చేసుకోకుండా నేరుగా బాబా పురంధరే దగ్గరికొచ్చాడు. బాబా అగ్రహస్తాడని పురంధరేను వదలి ప్రతి ఒకరు పారిపోయారు. బాబా వేగంగా వచ్చి ఒక చేత్తో ఇటుకను తీసికొని మరొక చేత్తో పురంధరే గొంతుపట్టుకున్నాడు. అప్పుడు బాబా పురంధరేతో "ఇక్కడ న ఉండి వెళ్ళిపో. నాకు చాలా ఇబ్బంది కలిగిస్తున్నావు. నిన్ను చంపేస్తా. పోతున్నావా లేదా?" అన్నాడు. పురంధరే ప్రశాంతంగా, "పల్లకి పెట్టేందుకు గది నిర్మాణం పూర్తి అయ్యే వరకు నేను వెళ్ళను". నేను నీ మసీదును నాశనం చేయటం లేదు. దూలాలు పెట్టేందుకు గోడకు చిన్న రంధ్రాలు మాత్రమే చేస్తున్నాను. చివరి రంధ్రాన్ని చేయబోతున్నాను. బదులిచ్చాడు. అప్పుడు బాబా "నాతో పోటీ పడేందుకు ప్రయత్నిస్తున్నావా? నిన్ను గమనిస్తూనే వున్నాను. ఈ రోజు ఈ బడవా చాలా మొండిగా వున్నాడు. నా మసీదుకు రంధ్రాలు చేయాలని నిశ్చయించుకున్నాడు. కొద్దిసేపైన తర్వాత, సరే నీకు ఏది మంచిదనిపిస్తే అది చేయి. తరువాత మేము ఓ మంచి గది నిర్మించుకుంటాం. పో! ఇక్కడ నుండి పో" అన్నాడు. బాబా పాదప్రక్షాళన చేసి వెళ్ళి తన యధాస్థానంలో కూర్చున్నాడు. పురంధరే పని చేస్తూనే వున్నాడు. ప్రతి సుత్తి దెబ్బకు గోడకు ఆవైపు కూర్చున్న బాబా తిట్ల వర్షం కురిపిస్తున్నాడు. పని పూర్తయేంతవరకు ఈ తిట్ల వర్షం కొనసాగింది. అప్పుడు మధ్యాహ్న హారతి జరిగింది. పురంధరే తప్ప ప్రతి ఒకరు భోజనానికి ఇళ్ళకు వెళ్ళాడు.

బాబా బడే బాబావైపుకు తిరిగి "ఈ బడవను చూడు ఆకలి దప్పులు మరచి పనిముగించాలని కృతనిశ్చయంతో ఉన్నాడు. భోజనానికి ఇంటికి కూడా వెళ్ళలేదు. నేను నా పిల్లలు ఆకలితో వున్నాం" అన్నాడు. (ఇక్కడ బాబా అంటే భర్త కోసం వేచి వుండే శ్రీమతి పురంధరే). అప్పుడు బాబా పురంధరేను పిలుచుకు రమ్మని బడే బాబాను పంపాడు. అతడు వచ్చి క్రింద నిలబడ్డాడు. బాబా అతనితో, "పైకి రా.. నా మసీదును పడగొట్టటం ముగిసిందా. పైకిరా" అన్నాడు. బెదురుతో పురంధరే పైకి వెళ్ళాడు. బాబా పైకి లేచి కొట్టే దానికి చేయి చాచాడు. కొట్టకుండా పురంధరే చేయి పట్టుకొని దగ్గర కూర్చోబెట్టుకొని, "వెళ్ళి భోంచేయి. సాయంకాలానికి పని పూర్తవుతుందిలే" అన్నాడు.

ఆ మాట అన్న వెంటనే పురంధరే తన శిరస్సును బాబా పాదాలపై పెట్టాడు. అతడు శిరసు ఎత్తుతూనే ఊదీ తెమ్మని అతన్ని అడిగాడు. పురంధరే ఊదీ తెచ్చి బాబా చేతిలో పెట్టాడు. బాబా ఊదీని అతని నొసటికి రాసి శిరస్సుపై హస్తముంచి దీవించాడు. అప్పుడు బాబా "నీ విశ్వాసం దృఢమైనది. దీన్ని ఏమాత్రం సడలించకు. అల్లా నిన్ను దీవిస్తాడు. నీ కోరికలన్ని నెరవేరుతాయి. నా మసీదు మాయి నిన్ను దీవిస్తుంది" అన్నాడు. ఈ దీవెనలతో పురంధరే పని ముగించి పల్లకీకి గదిని ఏర్పాటు చేశాడు.

Shirdi Chi Sai Baba by Dr. Kesav. B. Gavankar.

బాబా పల్లకిలో ఎప్పుడు కూర్చోలేదు. అతని చిత్రపటం దాంట్లో పెట్టారు. ప్రతి గురువారం 9:15P.M. గంటల వేళ పల్లకీని సమాధి మందిరం నుండి ఊరేగింపుగా ద్వారకామాయికి తీసుకొచ్చి అక్కడి నుండి చావడికి తీసికెళ్ళేవారు.

## కూర్మం / తాబేలు

చలువ రాతి తాబేలు (ఫోటో 2.31) బావి మధ్యలో ఉంది. దీనిచుట్టు వున్న నల్లని టైల్సు బావి అడుగునకు దారి తీసే నాలుగుమెట్లను తెలియజేస్తున్నాయి.

ఈ తాబేలును గురించిన కథలు ఎన్నో ఉన్నాయి. 1. ఇది విష్ణువు అవతారం (కూర్మావతారం). కూర్మ పురాణంలో క్షీరసాగరాన్ని మధించిన కథ ఇవ్వబడింది. మేరు పర్వతాన్ని కవ్వముగాను, వాసుకిని కవ్వము త్రాడుగాను ఉపయోగించారు. అప్పుడు మేరు పర్వతము మునగటం ఆరంభమయింది. విష్ణువు పర్వతము క్రింద పరుండి తన వీపును పర్వతానికి ఊతమిచ్చాడు.

బాబా మేరు పర్వతము. అహంకారాల బరువుతో మునుగుతున్న మన అహంకారాలను మధించాలి. బాబా మనల్ని తన వీపు మీద ఉంచుకొని ఊతమిస్తాడు. అతని ఊతంతో ఈ భవసాగరాన్ని మనం దాటాలి.



పంచప్రాణాలు శక్తినిచ్చే మూలాధారాలు. కూర్మవాయువు వాయువులలో ఒక ఒకప్రాణం. కళ్ళు మిటకరించేందుకు దోహదపడే అధిష్టాన దేవత, కళ్ళు మిటకరించకుండా చూడటం సాధ్యంకాదు. బాబా కూర్మం కాబట్టి మనకు శక్తినిస్తుంటాడు. మన కర్మలను వేయి కళ్ళతో గమనిస్తూంటాడు.

కళ్ళు మిటకరించినప్పుడల్లా మన ఆయువు క్షీణిస్తోందని తెలుసుకొమ్మని కూర్మావతారం ద్వారా బాబా మనకు బోధిస్తున్నాడు. ప్రమాదం పొంచినప్పుడు కూర్మం తన పాదాలను ఎలా ముడుచుకుంటుందో అలాగే మన ఇంద్రియాలను ముకుళింప చేసుకొని ఆత్మను తెలుసుకోవాలంటాడు బాబా.

1. కూర్మం మాదిరి సంపూర్ణ శరణాగతితో శిరమొంచి నిదానంగా పూజా మందిరంలో ప్రవేశించాలి. కూర్మం ఎలా శరణాగతి చెందుతుందో అలాగే మన అహంకారాన్ని బయట వదలి బాబాకు సంపూర్ణ శరణాగతినొందాలి. ''ఆలయంలోకి కూర్మం మాదిరి శిరమోంచి ప్రవేశించాలిగాని శిరమును పైకెత్తి గుర్రంలా ప్రవేశించకూడదు" అని చెప్పబడింది.

2. భగవద్గీత 2వ అధ్యాయం 58వ శ్లోకంలో శ్రీకృష్ణుడు ఇలా నుడివాడు. "కూర్మం" పై విధంగా తన అవయవాలను ముకుళింపచేసుకొని దృఢమైన ఏకాగ్రతా జాగరూకతతో వుంటుందో, అలాగే మనం కూడా వస్తు సముదాయం నుండి మన ఇంద్రియాలను మరలించుకోవాలి." కూర్మం ఏ సమయంలోనైనా తన అవయవాలను ముకుళించుకోగలదు. ఏ సమయంలోనైనా వాటిని బహిర్గతం చేసుకోగలదు. ఇంద్రియాలను స్వయం తృప్తికి గాకుండా దైవసేవకు మాత్రమే వినియోగించుకోవాలి. కూర్మం తన ఇంద్రియాలను నియంత్రణలో వుంచుకోవటమన్నది మనకు సరైన సాదృశ్యము.

3. కూర్మానికి భగవంతుడు రెండు వరాలనిచ్చాడు. మరొక ఒడ్డు నుండి తన పిల్లలను చూపులతోనే పోషించుకుంటుంది. పెంచుకుంటుంది. విష్ణు భగవానుడు తన చతుర్భుజాలను దానికి చూపిస్తూ సద్గతిని ప్రసాదించాడు. ముఖ్యంగా కూర్మం బాబాను చూస్తూనే వుంటుంది. ఈ ఉదాహరణను పాటించి మన మనస్సును బాబావైపు త్రిప్పుకుంటే అతడు మనల్ని కాపాడతాడు.

శ్రీసాయి సచ్చరిత్ర 18వ అధ్యాయంలో "గురువే మనకు తల్లి తండ్రి. దేవతలు ఆగ్రహించినప్పుడు గురువు ఒకరే మనల్ని కాపాడుతాడు. సంరక్షిస్తాడు. గురువుకే ఆగ్రహం వచ్చిదంటే మనల్ని ఎవరు కాపాడలేరు." అని చెబుతాడు. 19వ అధ్యాయం ఓ.వి.68లో బాబా కూర్మ సాదృశ్యాన్ని ఇస్తూ.. "తల్లి కూర్మ తన చూపులతో తన పిల్లలను ఎలా పోషిస్తుందో. నా గురువు కూడా నన్ను అలాగే పోషిస్తాడు" చెబుతాడు. ఓ.వి. 71లో "కూర్మం ఒక ఒడ్డున వుంటుంది. దాని పిల్లలు మరొక ఒడ్డున ఉంటాయి. చూపులతోనే వాటిని పెంచిపోషిస్తుంది" అని అంటాడు.

ఇది కూర్మగాధార్థం.

తులసి బృందావనం

తులసిలో మూడు రకాల మొక్కలున్నాయి. వాటిని 1)రామతులసి, 2) కృష్ణ తులసి, 3) శ్రీతులసి అని అంటారు. తులసి దళాలను విష్ణు, కృష్ణ పూజలలో విస్తృతంగా ఉపయోగిస్తారు.

మసీదు బయట బాబా తులసి బృందావనాన్ని నాటాడు. బాహ్య మంటప నిర్మాణం పూర్తి అయిన తర్వాత భక్తులు ఈ తులసి బృందావనాన్ని లోనికి తెచ్చి పెంచారు. ఇది ఇప్పుడు ఈశాన్య మూలలో ఉంది. ద్వారకామాయి పూజారి దీనిని సంరక్షిస్తూ వుంటాడు. సూర్యరశ్మి లేనందున దీని పోషణ అనుకున్నట్లు లేదు. ప్రతి సంవత్సరం దీపావళి 12వ రోజున తులసి వివాహం జరుగుతుంది.



## తులసి వివాహపౌరాణిక గాధ

తులసి వివాహం కార్తీక శుక్ల ద్వాదశి అనగా కార్తీకమాసం శుక్ల పక్షపు 12వ రోజున జరుగుతుంది. కార్తీక శుక్ల ద్వాదశిని ఉత్తర ద్వాదశి అని కూడా అంటారు.

జలంధరుడు ఒక శక్తివంతుడైన అసురుడు/రాక్షసుడు. దేవతలకు జలంధరుడంటే భయం. అతని శక్తి రహస్యము పవిత్రురాలు, భక్తి పరురాలు అయిన అతని భార్య బృంద దేవతలు వారిని కాపాడమని విష్ణువును వేడుకున్నారు. విష్ణువు జలంధర రూపంలో ఆమెను కలిశాడు. ఆమె పాతివ్రత్యం పోవటంతో జలంధరుని శక్తి సన్నగిల్లింది. తుదకు మృత్యువు వాత పడ్డాడు. బృంద ఈ విషయం తెలుసుకొని విష్ణువును శపించింది. విష్ణువు పశ్చాత్తాపపడి ఆమె భర్త చితిపై ఆమె ప్రక్కన కూర్చున్నాడు. పార్వతి దయవల్ల ఆ చిత ఒక అందమైన తోటగా మారిపోయింది. ఆ తోట వాడా తులసి, ఉసిరి, మల్లె మొక్కలుండేవి. ఆ మూడింటిలో తులసి మొక్కను బృంద అని పిలిచారు. తోటను తులసి బృందావనమన్నారు.

సతీసహగమనం చేసి బృంద మరుసటి అవతారంలో రుక్మిణి అయి కార్తీక శుక్ల ద్వాదశి రోజున కృష్ణున్ని వివాహమాడింది.

ఇప్పుడు సమాధి మందిరం వున్నచోట దీక్షిత్‌వాడాలో తులసి తోట వుండేది. క్షీర సముద్రాన్ని చిలికేటప్పుడు తులసి మొక్క పుట్టిందని అంటారు. విష్ణువుకు తులసి ఇష్టమైనదిగా చెపుతారు. అతని భార్య లక్ష్మీదేవిగా గుర్తిస్తారు. ఇంటి పెరటిలో బృందావనం వుంటే యమభటులు దరిజేరరని ఒక నమ్మకం. పాపాలను ప్రక్షాళన గావించేది. దీని కొమ్మలను చితిలో ఇంధనంగా వాడతారు. దేవతలు, పుణ్యతీర్థాలన్నీ ఇందువసిస్తాయని కొన్ని పురాణాలు చెపుతాయి. రాజసిక, తామసిక ఆహారాన్ని సాత్త్విక ఆహారంగా మార్చే వరం పొందింది తులసి. ఇళ్ళలో తులసి బృందావనం వుండేవారు

లబ్ధి పొందుతారు. దీని ప్రభావము ఒక యోజన దూరం, లేక 9 మైళ్ళ దూరం వుంటుంది. అందువల్ల తులసీ దళాలను భగవంతునికి నైవేద్యంగా సమర్పిస్తారు.

షిరిడీలో తులసి వివాహాన్ని దీపావళి 12వ రోజున ద్వారకామాయిలో జరుపుతారు. సమాధి మందిరపు పూజారులు ద్వారకామాయికొచ్చి వివాహం జరిపిస్తారు. భక్తులు కూడా వివాహంలో పాల్గొంటారు. పాత తులసి మొక్క స్థానంలో క్రొత్త తులసి మొక్కను పెడతారు. దానికి ఆకు పచ్చని చీర కట్టి పెళ్ళి కూతురులా చూస్తారు. మొక్క కొమ్మలకు పచ్చని గాజులు తొడుగుతారు. అప్పుడు కృష్ణునికి, తులసి ఆగమశాస్త్రానుసారం వివాహం జరిపిస్తారు.

వివాహం అయిన తర్వాత దీపావళికి చేసే ఏలకులతో చేసిన తినుబండారం బాదుషాను అక్కడున్న భక్తులకు పంచి పెడతారు. ఇది చాలా ఆనందదాయకమైన సందర్భం.

## శ్యామ్‌కరణ్ విగ్రహము

గుర్రాల వ్యాపారి అయిన కాశీం తన ఆడ గుర్రం ఎండిపోయినదని/గొడ్రాలని కలవరపడేవాడు. తన గుర్రానికి పిల్ల పుడితే మొదట పుట్టిన దానిని సమర్పిస్తానని బాబాకు వాగ్ధానం చేశాడు. బాబా దయవల్ల వరుసగా పిల్లలు పుట్టాయి. మొదట పుట్టిన దానిని బాబాకు సమర్పించటానికి బాబా దగ్గరకొచ్చాడు. బాబా దానిని శ్యామ్‌కరణ్ అని పిలిచాడు. (ఫోటో 2.33)కృష్ణుని మాదిరి నల్లగా వుండేది కాబట్టి ఆ పేరు పెట్టాడు.

బాలాసాహెబ్ సుర్తే ఈ విగ్రహాన్ని బహూకరించారు. బాబా రాతికి ఎడమ ప్రక్కన దాన్నుంచారు. 'సమాధి ఆఫ్ శ్యామ్‌కరణ్'అన్న శీర్షిక క్రింద గుర్రం వివరాలు ఇవ్వబడినవి.



## బాబా ఆసీనుడయ్యే బండ/ అరుగు

సభా మంటపం తూర్పు గోడకు మధ్యలో ఈ రాతి బండను ఉంచారు. పడమటి ముఖాభిముఖుడై బాబా దీనిపై ఆసీనుడయ్యేవాడు. చిన్నపాటి చలువరాతి పాదుకలను ఈ రాతిపై ప్రతిష్ఠించారు. ఇప్పుడు చలువరాతి పాదుకల స్థానే వెండి పాదుకల నుంచారు.

బాబా తరచుగా సభామంటపంలో కూర్చునేవాడు. గర్భగుడి (ద్వారకామాయి) ముందున్న మంటపం ఇది. అక్కడున్న రాతిపై కూర్చునేవాడు. ఈ రాయి ద్వారకామాయికి ఆనుకొని వుండేది. ఇప్పుడు దీనిని తూర్పుగోడ వైపు కదిలించారు.

ఒకసారి ఒక పహల్వాన్ అమిత గర్వంతో షిరిడీకి వచ్చాడు. బాబా అతడిని ఆరాతిని ఇంతకుముందున్న స్థానం నుండి ప్రస్తుతస్థానానికి కదలించమని అడిగాడు. అతడు ఎంత ప్రయత్నించినా ఒక అంగుళం కూడా కదలలేదు. పహల్వాన్ రాతిని, బాబాను చూస్తూ నిలబడిపోయాడు. అప్పుడు బాబా నవ్వి తన సటకాతో చిన్న బంతిలా ఆడుకుంటున్నట్లు మూడు అంగులతోనే తూర్పు గోడకు కదిలించాడు. మారుమాట్లాడక పహల్వాన్ గర్వ ముడిగి ఇంటికెళ్ళిపోయాడు.

Sai Baba Hach Chamatkar by Dr. Kesav. B. Gavankar.

## రాతిపై బాబాగారి పెద్ద చిత్రపటం

నీరయ్ బాబాకు అత్యంత భక్తుడు. అతడు ఒక ఫోటోగ్రాఫర్, కళాకారుడు. బాబాగారి ఫోటోలనెన్నటినో గీశాడు. ఆ ఫోటో క్రింద బాబాగారి 11 సూక్తులు ముద్రించబడ్డాయి. ఈ ఫోటోలను పలు కంపెనీలకు, ఆలయాలకు అమ్మాడు.

నీరయ్ కాము బాబాకు భక్తుడుగా వుండేవాడు. (ముంబయిలోని గిర్‌గావన్ సన్యాసి). బాబా రాతిపై ఆసీనుడయిన ఫోటోను తెచ్చి ఒక మంచి ఫ్రేమ్‌లోకి ఎక్కించాడు. నలుగురు వ్యక్తులు సహాయంతో దానిని

గిరిగావన్‌కు తీసుకొచ్చాడు. ఆ ఫోటోను గురువుగారికి సమర్పించాడు. కామూబాబా ఆ ఫోటోను మెచ్చుకున్నాడు. కాని దాన్ని సైగలతోనే స్వీకరించేందుకు తిరస్కరించాడు. షిరిడీకెళ్ళి ద్వారకామాయి సభా మంటపంలో పెట్టమని చెప్పాడు. నిరాశతో గురువు పాదాల చెంత కూర్చొని "ఈ చిత్రపటాన్ని గీయటానికి మూడు సంవత్సరాలు పట్టింది. దీనికి ఫ్రేమ్ కట్టించడానికి ఒకటిన్నర నెల పట్టింది. ఖర్చు గురించి బాధలేదు. మీ తిరస్కరణ బాధేస్తుంది" అన్నాడు. కాము బాబా ప్రశాంతంగా, "తిరస్కరించటం అన్నది ముఖ్యం కాదు. దీన్ని షిరిడీకి తీసికెళితే వేలకొలది భక్తులు దీన్ని పూజించి లబ్ధి పొందుతారు" అన్నాడు. అలా ఈ చిత్రపటం ద్వారకామాయి సభా మంటపంలో ప్రతిష్ఠితమయింది.

ఆ చిత్రపటం 6'అడుగుల పొడవు, 4' అడుగుల వెడల్పు ఉంది. దీనికి పూర్వం చెక్క ఫ్రేమ్ వుండేది. ఇప్పుడు వెండి ఫ్రేమ్ వుంది. ఈ మధ్యనే దీనికి ఒక గాజు తలుపుండే కప్‌బోర్డు/బీరువాను చేసి అందులో ఉంచారు. కాకడ హారతికి ముందు పూజారి అలంకారం చేసి అష్టగంధాన్ని అలిమి పూలమాల వేస్తాడు.

The Master by Bejoy N.Desai.

## పులి వ్యాఘ్రపు విగ్రహము

బాబా కూర్చునే రాతికి కుడిప్రక్క ఈ పులి విగ్రహం ఉంది. (ఫోటో 2.36). ఓజార్ గ్రామ నివాసి అయిన త్రయంబకరావు శ్రీపతిరావు శిలాదార్‌చే బహుకరింపబడిన ఈ విగ్రహాన్ని 12-11-1969 తారీఖున ప్రతిష్టించారు. బాబా మహాసమాధికి ఏడు రోజుల ముందు బాధపడుతున్న పులికి బాబా పద్ధతినిచ్చిన లీల గురించి శ్రీసాయి సచ్చరిత్ర 31వ అధ్యాయంలో ఇవ్వబడింది. 'పులి సమాధి' శీర్షికన వివరాలు ఇవ్వబడ్డాయి.

బాబా పాదాల చెంత ద్వారకామాయిలో పులి చనిపోయింది. అది ఎలా తిరిగి పునర్జన్మ నొందగలదు?

శ్యామ్ సుందర్‌హాక్



సభామంటపం చివర బాబా ఆసీనుడయే రాతికి వెనుక శ్యామ్‌సుందర్ హాక్ ఉంది. (ఫోటో 2.37)దీని ప్రవేశ ద్వారము తూర్పు ముఖాభియై వుంది. శ్యామా బోధించే పాఠాశాల ఇది. ఇతడు ఒక సహాయపోధ్యాయుడు. అప్పుడప్పుడు రాత్రి వేళ పాఠశాలలోనే నిద్రించేవాడు. రాత్రిళ్ళు బాబా ఇంగ్లీషు, హిందీ, అరబిక్ ఇతర భాషలలో మాట్లాడటం విన్నాడు. పడమటిగోడ కిటికీ గుండా తొంగి చూశాడు. బాబా ఒంటరిగా కూర్చొని ఏదో అదృశ్య వ్యక్తితో మాట్లాడుతుండటం చూశాడు. అప్పుడు బాబా ఒక సత్పురుషుడని శ్యామా తెలుసుకున్నాడు.

ఈ హాలును తర్వాత బాబా శ్యామాకరణ్ గుర్రపు శాలగా వినియోగించారు. ఆ తరువాత ఊదీని జల్లెడపట్టి భద్రపరచేవారు. తరువాత జల్లెడ పట్టం చావడికి ఆనుకొని వున్న గదిలో చేసేవారు. ఈ గదిని 'పారాయణ కక్ష'గా వాడరు. భక్తులు శ్రీసాయి సచ్చరిత్ర పారాయణ చేసేవారు. నామజపం చేసేవారు. లేక ధ్యానం చేసుకునేవారు. తరువాత 'పారాయణ కక్ష'ను 'కాపాడ్‌కోటి' ముందున్న గదికి మార్చారు. ప్రస్తుతం ఈ హాలును ఊదీని, ఊదీ ప్యాకెట్లను భద్రపరచటానికి వాడుతున్నారు.

## బాబా 'మసీదు'ను ఎందుకు 'ద్వారకామాయి' అని పిలిచారు.

"ఇది మన స్వంత ద్వారకమాయి. ఈ తల్లి తన బిడ్డకు సంపూర్ణ రక్షణనిస్తుంది. ఆమె ఒడిలో ఎవరు కూర్చుంటారో వారి కష్టాల నుడి గట్టెక్కినట్లే. ఈ మసీదుమాయి చాలా దయమాయి." అని అని బాబా బాలసాహెబ్ మిర్కార్‌తో అన్నాడు. అప్పుడుతడు చితాలికి వెళ్తూ ఒక పామును యెదిరించటం జరిగింది.

## శ్రీసాయి సచ్చరిత్ర అధ్యాయం -22

బాబా మాటలు ఎల్లప్పుడూ యధార్థమే. అతడెందుకు 'మసీదు'ను 'ద్వారకామాయి' అని పిలిచాడు? ద్వారకను భౌగోళికంగా, చారిత్రాత్మకంగా, పౌరాణాత్మకంగా షిరిడీలో వుంచేందుకే. బి.వి.దేవ్ ఈ అంశంపై విస్తృత

పరిశోధన చేశాడు. ఇతడు 'సాయిలీల' మ్యాగజైన్‌లో ఒక విస్తృతమైన వ్యాసాన్ని వ్రాశారు. ఇచట కొన్ని ముఖ్యాంశాలు మాత్రమే ఇవ్వబడినవి.

**1. క్షీరసాగరమధనం**

ఎవరైతే హాలాహలాన్ని గ్రోలుతారో వారికి అమృతంలో భాగం వుంటుందని క్షీరసాగర మధనం జరిగేటప్పుడు సురలకు, అసురులకు ఒక అంగీకారం కుదిరింది. శివుడు హాలాహాలాన్ని గ్రోలి కంఠంలో దాన్ని బంధించుకున్నాడు. అందుకే అతనికి 'తిరునీవ్ కుతప్పర' అని, ఆ ప్రదేశానికి "ఘుట్ శిరస్" అని పేరొచ్చింది. (షిరిడీకి అగ్నేయంలో తాలుకా పదార్థి వుంది). ఈ ఆలయాన్ని రుద్రేశ్వర్ అని పిలుస్తారు. ఈ ఆలయంలో వుండే శివలింగం స్వయంభూలింగం.' (దానంతటదే వెలిసింది). ఈ శివలింగపు ఆసక్తి దాయకమైన అంశం ఏమంటే ఇది హాలాహలంతో క్షీణించినందున అసమానంగా వుంటుంది.

హాలాహలం తర్వాత అమృతం ఉద్భవించింది. దీన్ని సురులు స్వీకరించారు. ఆ సమంలో రాహువు, కేతువు దొంగగా సురుల వైపుకువచ్చి అమృతాన్ని స్వీకరించటం చంద్రునికి, సూర్యునికి తెలిసింది. వెంటనే విష్ణువుకు తెలియజేశారు. విష్ణువు అందమైన మోహిని అవతారం రాహువు, కేతువులకు దిగ్భ్రాంతి గొలిపింది. అప్పుడు రాహువు తలను తన చక్రంతో చేధించాడు విష్ణువు. రాహువు శరీరం పడిన చోటును 'రాహురి' అని పిలవబడుతోంది. (షిరిడీకి 45 మైళ్ళ దూరంలో వుంది), అచట అతని ఆలయం వెలసిందని చెపుతారు. ఆ సంఘటన జరిగిన చోటును 'మోహినిరాజ్ దగ్గరున్న నెవాసా' అని అంటారు. అర్ధనారీశ్వర ఆలయం కూడా వుంది. షిరిడీకి ఆగ్నేయ దిశలో 110 మైళ్ళ దూరంలో నెవాసా వుంది కేతు తల రతన్ ఘడ్‌లో పడింది (రాహురికి వాయువ్యంలో 60 మైళ్ళ దూరంలో) అచట కేతువుకు ఆలయం వుంది. కేతువు నోటి నుండి పడిన అమృతం ప్రవర నది అయింది. ఈ నదిని అమృత వాహిని అని ఇంత క్రితం పిలిచేవారు.



క్షీరసాగరం నుండి ఉద్భవించిన 14 రత్నాలలో హాలాహాలాన్ని అమృతాన్ని, చంద్రున్ని శివుడు గైకొన్నాడు / స్వీకరించాడు. చంద్రుని ప్రదేశాన్ని చాండ్‌గావన్ అని పిలుస్తారు (షిరిడీకి) 30 మైళ్ళ దూరంలో వుంది). అచట చంద్రేశ్వర ఆలయముంది. విష్ణువు లక్ష్మీని కౌస్తుభాన్ని, శంఖును, ధనురేను స్వీకరించాడు. ఇంద్రుడు ఐరావతాన్ని, కామధేనువును, రంభను, ధన్వంతరిని (అశ్వినీకుమార్) స్వీకరించాడు. వీటికి చెలావూర్ వద్ద ఎల్‌వేళ్వర్ ఆలయముంది (షిరిడీకి 25 మైళ్ళ దూరంలో) అశ్విన్‌కుమార్ చోటును అశ్వి అని పిలుస్తారు. ఇది షిరిడీకి 25 మైళ్ళ దూరంలో వుంది. షిరిడీకి 45 మైళ్ళ దూరంలో గల కొలార్ వద్ద 7 తలల గర్రాన్ని శివుడు స్వీకరించాడు.

**2. యాదవ వంశం**

12 & 13వ శతాబ్ధపు మలిదశలో యాదవ వంశం (కృష్ణ వంశం) ప్రస్తుత మహారాష్ట్రను పాలించింది. దీని రాజధాని 'జ్ఞానేశ్వరి'లో పేర్కొన్నట్లు ఔరంగాబాద్ దగ్గరున్న దేవగడ్ కోట కృష్ణుని భార్య అయిన రుక్మిణి నాగపూర్ దగ్గర అమరావతి జిల్లాలోని కుండీపురంలో జన్మించింది. ఆమె తండ్రి ఒక రాజు. అతని రాజధాని దేవగడ్‌కోట.

**3. పండరీపురం**

ద్వారకకు దక్షిణ గ్రామం పండరీపురం. ఇది షిరిడీకి 450 మైళ్ళ దూరంలో షోలాపూర్ జిల్లాలో వుంది. పండలీకుని గాధ ఇలా వుంది. ఒకసారి రుక్మిణి కృష్ణునిపై అలిగి అతన్ని వదిలి వెళ్ళింది. ఆమెను ఓదార్చటానికి కృష్ణుడు ఆమె వెంటవెళ్ళాడు. అతడు దింద్రివన్ అడవి అంతా తిరిగి కనుగొని ఆమెను ఓదార్చాడు. దారిలో తల్లి దండ్రులకు సేవచేసే పుండలీకున్ని చూశాడు. కృష్ణున్ని చూస్తూనే పుండలీకుడు ఒక ఇటుకను విసిరి తన సేవ ముగిసే వరకు ఆ ఇటుకపై కూర్చుండమని అడిగాడు. కృష్ణుడు ఆ ఇటుకపై నిలబడి చేతులను నడుముపై పెట్టి ఆశ్చర్యంతో వేచి వుండెను.

## 4. గోపాల్‌కాలా

గోప బాలునిగా కృష్ణుడు గోపాలకాల ఆచరించేవాడు. గోపికల మట్టికుండలను పగులగొట్టి పెరుగు, వెన్న తినేవాడు. బాబా తన మట్టి పాత్రలో భిక్షాన్నాన్ని కలిపి, కొంత తీసుకుని భక్తులకు పంచేవాడు. షిరిడీలో అన్ని పండుగలు ముగిసిన తర్వాత సంస్థాన్ వారు గోపాలకాల ఆచరించేవారు.

## 5. మా ద్వారకామాయి:

"ఎచట ప్రజలు ధర్మార్థకామమోక్షాలను నిర్వరిస్తూంటారో వారి కోసం తులుపు బార్లా తెరచి వుంటారో, కులమత, జాతి, తెగతో నిమిత్తం లేని ప్రదేశమేదో దానిని 'ద్వారక' అంటారని" స్కంద పురాణంలో ద్వారకకు నిర్వచనమివ్వబడింది. షిరిడీలోని బాబా మసీదు అందరికి/సర్వులకు తెరచియే వుంటుంది.

గర్భగుడిని రాత్రి 9గంటలకు మూసివేస్తారు. కాని సభా మంటపం రాత్రంతా తెరచియే వుంటుంది. గర్భగుడిని మూసే ముందు దానిని చిమ్మి, శుభ్రం చేసి, బాబా ఫోటోగ్రాఫ్ ముందు నీటితో నింపిన రాగి పాత్రను పెడతారు. దోమతెరను ఫోటోకు వ్రేలాడదీస్తారు. ఇనుపకమ్మీ (రైలింగ్)పైన ఒక లాంతరును వ్రేలాడదీస్తారు.

1996లో ఈ లాంతరు ఊగడం ఆరంభించింది. (ఫోటో 2.38) చాలామంది భక్తులు శుభశూచకంగా భావించేవారు. మరికొందరు గొప్ప మార్పు లేక సంఘటన షిరిడీలో జరుగబోతుందని భావించేవారు. దీన్ని చూసేందుకు భక్తులంతా చుట్టూ గుమికూడేవారు. లాంతరు స్థలాన్ని మార్చినా ఊగడం ఆగేదికాదు. ఇలా ఒక వారం జరిగింది. జరిగిన ఒకే ఒక సంఘటన 1996 ఫిబ్రవరి 12వ తారీఖున శివకేశవ్ స్వామిజీ చనిపోవటం. అతనికి ద్వారకామాయి అంటే చాలా ఇష్టం. 1960 నుండి దానిని ఎంతో ప్రేమతో కాపాడుకుంటూ వుండేవాడు.



# అధ్యాయం-3

## చావడి

గ్రామస్థులు కలిసే చోటును చావడి అంటారు. (ఫోటో 3.1.3.1.ఎ). మహారాష్ట్రలో ప్రతి గ్రామానికి ఒక చావడి ఉంటుంది. సాయంకాలం గ్రామస్థులు సమావేశమై వవారి పంటల గురించి, పశువుల గురించి గ్రామ సమస్య పరిష్కారం గురించి చర్చించుకుంటారు. షిరిడీలో రెండు చావడిలు ఉన్నాయి. ఒక చావడి దక్షిణాభిముఖమై వుంటుంది. ఇచట బాబా దినం మార్చి దినం నిద్రించేవాడు. తుఫాను తీవ్రతకు మసీదు తట్టుకోలేదని భక్తులు బాబాను ఈ చావడిలో నిద్రించమనేవారు. ముందు తిరస్కరించినప్పటికీ భక్తుల ప్రేమాదరణలు చూసి చివరికి ఒప్పుకున్నాడు. కావున దినం మార్చి దినం చావడిలో నిద్రించటం ఆనవాయితీ అయింది. శ్రీసాయి సచ్చరిత్ర 33వ అధ్యాయంలో చావడి ఊరేగింపును గురించి వివరించడం జరిగింది.

ఉత్తరాభిముఖమై వున్న చావడిని రీడింగ్‌రూముగా ఉపయోగించేవారు. ఇప్పుడు దీన్ని మూసివేశారు. వాడుకలో లేదు.

ఏ గ్రామంలో వున్న చావడైనా గ్రామస్థులకు ఒక న్యాయస్థానం లాంటిది. ఇచట గ్రామస్థులు తమ ఫిర్యాదులను తెలియజేసేవారు. గ్రామపెద్దలు ఆ ఫిర్యాదులకు తగినట్లు న్యాయం, తీర్పు చెప్పేవారు గ్రామాభివృద్ధి కోసం గ్రామ పంచాయితీ నిర్ణయాలు గైకొనే చోటు కూడా ఇదే. దీన్ని గురించి 'జ్ఞానేశ్వరి' 13వ అధ్యాయంలో వివరంగా ఇవ్వబడింది.

ఇతర చిన్న గ్రామాలలో జరిగినట్లు షిరిడీలో కూడా గ్రామస్థులు వారి సమస్యలను బాబా దృష్టికి తెచ్చేవారు. సత్య ప్రకటనలపై తప్పుడు ప్రకటనలపై బాబా నిర్ణయం గైకొనేచోటు ఇదే. పాప పుణ్యాల గురించి కూడా చెప్పేవాడు. భక్తులు తమ బాగోగుల కోసం సంక్షేమం కోసం బాబాను చావడికి వెళ్ళమనేవారు. ప్రశాంతమైన ద్వారకామాయి వదలి భక్తులు

చెప్పినట్లు చెసేవాడు. భక్తులమైన మేము కూడా ప్రతి ప్రత్యామ్నాయ దినంలో సూక్ష్మ శరీరంతో చావడికి వెళ్ళేవాళ్ళం. మా జీవితాలలో తీసుకోదలచని నిర్ణయాలను తీసుకునేవారం. ఉదాహరణకు సరైన మార్గంలో వుంటే ఆలోచించేవారం. పాపకర్మలు చేస్తున్నామా? లేక పుణ్యకర్మలు చేస్తున్నామా? వేదాల్లో పేర్కొన్నట్లు మన జీవితాన్ని గడుపుతున్నామా? అని సమీక్షించుకునేవారం. కర్మం ఫలితాలు వచ్చినప్పుడు ఆత్మ పరిశీలన చేసుకునేవారం. తరువాత మాయంతకు మేమే తీర్పు చెప్పుకునేవారం. ఏమైనా సవరించుకోవలసి ఉందా అని ఆలోచించుకునే న్యాయస్థానం ఈ చావడి.

దక్షిణాభిముఖమై వున్న చావడిలోకి ప్రవేశిస్తూనే ఒక నామ ఫలకాన్ని చూడవచ్చు. దానిపై "శ్రీసాయినాథ్ బాబాంచి లక్ష్మీబాయి దామోదర్ బాగ్రే, చించనీకర్ చావడి షేక్ 1859"అని చెక్కబడింది. దామోదర్ బాగ్రే ధాసే జిల్లాలోని బించిన గ్రామం నుండి షిరిడీకి వచ్చాడు. అందువల్ల ప్రతి ఒకరు ఇతన్ని అన్నా చించనీకర్ అని పిలుస్తారు. అతడు, అతని భార్య షిరిడీని తమ స్వంత ఊరుగా చేసుకున్నారు. ఈ దంపతులు బాబా నుండి ఏమీ ఆశించక నిస్వార్ధ సేవ చేశారు. ఒక రోజు శ్యామా "ఈ దంపతులకు ఎందుకు కుమారున్ని ప్రసాదించలేదు?" అని బాబాను అడిగాడు. బాబా చిరునవ్వు నవ్వి. '2ఎవరైనా నన్ను ఏదైనా అడిగితే మంజూరు చేయకుండా ఉండటమన్నది జరిగిందా?" అన్నాడు. బాబా అంతర్యామి కాబట్టి వారి పేరును ఒక తరం వరకే కుమారుడు కొనసాగిస్తాడని తెలిసికొని అన్నా పేరు చిరకాలము ఉండాలని కోరుకున్నాడు.



అన్నా పొలాల గురించిన ఒక పౌరవ్యాజ్యము ధామోర్టులో జరుగుతోంది. ఆ వ్యాజ్యం పర్యవసానమేమిటో తెలుపమని బాబాను పదేపదే అడిగేవాడు. "అల్లా భలా కరేగా" అని బాబా ఎప్పుడూ సమాధాన మిస్తుండేవాడు. అచ్యుత్ నారాయణ్ భారే అనే ఒక ప్రసిద్ధ వకీలు ఆవ్యాజ్యాన్ని చూసేవాడు. "వ్యాజ్యంలో ఓడిపోయాడు" అని ద్వేషంతో ఎవరో ఒకరు అతనికి వ్రాశారు. అన్నా దీక్షిత్‌కు తెలియజేశాడు. ఇరువురు ద్వారకామాయికెళ్ళారు. వారు ద్వారకామాయిలో ప్రవేశిస్తూనే బాబా "ఈ మసీదుకి నామీద నమ్మకంలేదు. ఆ ఉత్తరాన్ని విసిరేయండి" అని గట్టిగా అరచాడు.

చివరకు అన్నా గెలిచాడు. కోర్టు ఫీజుతోపాటు రూ. 1800/-లు అతనికి ఇచ్చారు. అన్నా, దీక్షిత్ ఉత్తరంతో బాబా దగ్గరికెళ్ళారు. బాబా ప్రశాంతంగా "ఇప్పుడు నాపై నమ్మకం కలిగిందా? అడిగాడు. అన్నా ఆ ఉత్తరాన్ని బాబా పాదాలచెంత పెట్టి, "బాబా' ఇదంతా నీదే. నాకేమీ వద్దు" అన్నాడు. తాను ఫకీరునని ఆడబ్బును బాబా తిరస్కరించాడు. తీసుకొమ్మని బాబాను అర్ధించాడు. ఈ సంభాషణ కొద్దిసేపు కొనసాగింది. ఈ డబ్బును చావడి మరమ్మత్తులకు వాడి దానికి అన్నా లక్ష్మీబాయి అని పేరు పెడతామని దీక్షిత్ సూచించాడు. (ఫోటో3.2)

1920లో చావడి ఒక భవంతి. దీంట్లోకి పోవటానికి మూడుమెట్లుండేవి. దక్షిణాభిముఖమై మూడు తలుపులుండేవి. మెట్లుకిరువైపుల రెండు వరండాలను జతచేశారు. ఆ వరండాలు 13'అడుగుల పొడవు, 8' అడుగుల వెడల్పు వుండేవి. 1970లో వీటికి ఇనుప కిటికీలను (గ్రిల్స్)పెట్టారు. చావడి ఊరేగింపులో బాబాకు హారతి ఇచ్చిన తర్వాత బాబాకు చిలుము ఇచ్చేవారు. ఇప్పుడు వెండి సింహాసనంపై బాబా చిత్రపటముంచి హారతి ఇస్తున్నారు. బాబా కాలం నుండి వివిధ దేవుళ్ళ, దేవతలగాధలు, లీలలు చిత్తరువులు వుండేవి.

1920లో ఒక గాజు పెట్టెను తయారు చేసి బాబా పాదుకల నుంచి బాబా ఫోటోగ్రాఫ్ ముందు పెట్టారు. ఆ పెట్టె 1970 వరకు ఉండేది. 1970లో దర్శనం కోసం రెండు జతల పాదుకలుండేవి. తరువాత పాదుకలను సమాధి మందిరం ప్రదర్శనా గదిలో వుంచారు. మ్యూజియమ్ తెరచాక పాదుకలను అక్కడికి తెచ్చారు. బాబా సమాధి తర్వాత చావడి ఊరేగింపు ప్రతి గురువారం, పండుగ రోజుల్లో జరుపుతారు. సామూహిక ఆరతి, పల్లకి ఊరేగింపు జరపటం 2008 డిసెంబరు 9వ తారీఖు నాటికి వంద సంవత్సరాలైంది. షిరిడి సాయిబాబా సంస్థాన్ వారు గొప్ప ఉత్సవమే జరిపారు. ఉదయం 6 గంటల 45 ని॥లకు బాబా మంగళస్నానం అయిన తర్వాత గొప్ప ఊరేగింపు జరిగింది. సమాధి మందిరం నుండి చావడికి వెండి పాదుకలను తెచ్చారు. హారతి ఇచ్చారు. శ్రీసాయి సచ్చరిత్రలోని 37వ అధ్యాయాన్ని పఠించారు. ఈ అధ్యాయానికి "చావడి ఉత్సవ వర్ణన" అని పేరు పెట్టారు. భక్తులు, గ్రామస్థులు దాసగణు గారి 'స్తవన మంజరి'ని పఠించారు. ఆ తరువాత సంస్థాన్ వారు మహా ప్రసాద వితరణగావించారు. మొదటి రోజు ఉత్సవము ఇంతటితో ముగిసింది.

సంవత్సరాంతం ప్రముఖ గాయకులచే భజనలు జరుగుతుంటాయి. కొన్ని రోజులలో ఆధ్యాత్మిక వ్యక్తులపైన, అంశాలపైన ప్రవచనాలు, వివిధ గురువులు, దేవ పురుషులచే సత్సంగాలు జరుగుతుంటాయి.

**ఉత్తర కుడ్యంపై బాబాగారి పెద్ద చిత్తరువు**

బాబా మహాసమాధి తర్వాత 1953లో నవసారి వాస్తవ్యుడైన అంబరం లాల్‌భాయి కహర్‌కు బాబా స్వప్న దర్శనమిచ్చాడు. కళాకారుడు, చిత్తకారుడు అయిన అంబరంపై ఈ దర్శనం ఎంతో ప్రభావాన్ని చూపించింది. అతడు బాబా చిత్రపటాన్ని గీశాడు. (ఫోటో 3.3) రాతిపై ఆసీనుడయిన భంగిమలో ఆచిత్తరువు 6'అడుగుల పొడవు, 4' అడుగుల వెడల్పు వుండేది. బాబా వెనుక బ్రహ్మాండమైన 'ఓం' అక్షరముండేది.



నవసారిలో అవతార్ మెహర్ బాబాకేంద్రానికి ఈ చిత్తరువును అంబరం బహూకరించాడు. ఈ చిత్తరువును షిరిడీకి తెచ్చేముందు ప్రజాదర్శనం కోసం దీనిని ఉంచారు. రెండు రోజులు భక్తులు బాబాగారి అఖండ నామ జపం, అదే సమయంలో రేయింబవళ్ళు భజనలు గావించారు. నవసారి గ్రామస్తులు ఈ చిత్తరువుకు ఆకర్షితులైనారు. బాబా లీలలకు మంత్రముగ్ధులయినారు. అందువల్ల వారు చందాలు వసూలు చేసి చిత్తరువుకు ఫ్రేమ్ కట్టించారు. దీనికి పూజగావించిన తర్వాత షిరిడీకి ఊరేగింపుగా తెచ్చి సంస్థాన్‌కు బహూకరించారు.

బాబా సమాధిపైన ఈ చిత్తరువును పెట్టాలని షిరిడిసాయి బాబా సంస్థాన్ ప్రతిపాదించింది. అయితే అచట బాబా విగ్రహాన్ని చెక్కుతున్నందున ఆ చిత్తరువును చావడిలో పెట్టారు. హారతి ఇచ్చేటప్పుడు బాబా ఎచట ఆసీనుడవుతాడో అచట దీన్ని ఉంచారు. చావడి పూజారి ప్రతిరోజు అష్టగంధంతో అలంకరిస్తారు.

**వెండి సింహాసనంపై బాబాగారి చిన్న చిత్తరువు**

ఈ చిన్న చిత్తరువు బాబాగారి అసలు సిసలైన చిత్తరువు (ఫోటో 3.4) దీనిని రాజ్ ఉపచార్ చిత్తరువు అని కూడా అంటారు. వివిధ ద్రవ్యములతో స్నానమాచరించటంతో పాటు 30 చిన్న కర్మకాండలతో కూడిన విస్తృతమైన కర్మకాండ రాజ్ ఉపచార్. అందు పంచామృత స్నానం, శుద్ధ ద్రవ్యస్నానం, చందన స్నానం, అభిషేకంలు ఉంటాయి. ఈ చిత్తరువుకు ఈ కర్మకాండలను ఆచరించటం కుదరదు కాబట్టి పంచ ఉపచార్ మాత్రమే ఆచరిస్తుంటారు.

ఈ చిత్తరువును ప్రతి గురువారం మధ్యాహ్నం సమాధి మందిరానికి తీసికెళతారు. సమాధిపై పెట్టి 8.45గంటల వేళ ధూప ఆరతి ఇచ్చిన తర్వాత ఊరేగింపుగా పల్లకిలో తీసికెళతారు.

ఈ చిత్తరువును మాత్రమే పవిత్ర సిల్కు శాలువను కప్పుతారు. ఇచట వివరణ అవసరం, కొంతమంది బ్రాహ్మణులు ప్రక్షాళన, శుద్ధి కార్యక్రమాల ద్వారా అత్యున్నత స్థితిని సాధించామని అనుకుంటూ ఉంటారు. అపరిశుద్ధ వస్తువులను తాకినప్పుడు వారి పవిత్రత మసకబారుతుందని తలపోస్తారు. దుస్తులు, పాత్రలు, ఆహారం, సాధారణ వస్తువులకు ఈ పదాన్ని వాడుతుంటూరు. వాటిని కడిగి, శుద్ధి చేసిన తర్వాత వాడకానికి పనికొస్తాయని వారి భావన. అయితే సిల్కు, ఉన్ని దుస్తులను ఎటువంటి నియమ నిర్బంధము లేకుండా వాడవచ్చు.

బాబాగారి చిత్తరువును సమాధి మందిరానికి తీసికెళ్ళేవారు. అచట పూజారి పంచ ఉపచారం గావించేవాడు. పంచోపచారం గంధంతో లేక చందనపు చూర్ణంతో చేసేవారు. ఆ తరువాత ధూప, దీప, పుష్పములను అర్పించి నైవేద్యం పెట్టేవారు. చిత్తరువుకు సిల్కు శాలువా కప్పేవారు. జననేంద్రియాల వద్ద బిగుతుగా కుచ్చెళ్ళతో ధోవతిని కట్టేవారు. ఇది వస్త్రధారణ పద్ధతి. స్త్రీమూర్తులకు కూడా ఇలాగే చేసేవారు. ఇంత క్రితం స్త్రీ పురుషులిరువురికి కౌపీనం లేక లంగోట తప్పనిసరి. వాటిపైన ధోవతి లేక చీర కౌపీనాన్ని కప్పుగూ కుచ్చెళ్ళు వేసి కట్టేవారు.

ఈ వస్త్రధారణకు అర్ధమేమిటి? దీనర్ధం. 1. పవిత్ర వస్త్రం ధరించటంతో బాబా పవిత్ర స్థితిలో ఉండేవాడు. ఇటువంటి స్థితి కలగాలంటే ఎంతో క్రమశిక్షణ, స్వయం నియంత్రణ అవసరం. ఈ స్థితిలోనున్నప్పుడు దేనిని స్పృశించకూడదు. కాలకృత్యాలు తీర్చుకోకూడదు. ఈ పవిత్ర స్థితిని కాపాడుకోవటానికి క్రమశిక్షణ, స్వయం నియంత్రణతోకూడిన జీవితాన్ని గడపాలి. దీన్ని జీవితాశ్రమాలన్నిటిలో పాటించాలి. బాబాయే పరబ్రహ్మ అయినప్పుడు ధోవతిని ఈ తీరులో ఎందుకు ధరించాలి.

ఎటువంటి జీవితం మనం గడపాలో ఉదాహరణగా బాబా చేసి చూపిస్తున్నాడు. జననేంద్రియాల్ని మూత్ర విసర్జనకు మాత్రమే ఉపయోగించాలని చెపుతున్నాడు. ధోవతిని బిగుతుగా కట్టటమంటే



గృహస్థాశ్రమంలో జననేంద్రియాల్ని సంతానోత్పత్తికి మాత్రమే వాడాలని అర్ధం. న్యాయబద్ధంగా వివాహం చేసుకున్న స్త్రీతోనే జరగాలంటున్నాడు. వ్యామోహానికి బానిసకాకూడదని ఇంకోరకంగా చెప్పటం. "బాబా ఎందుకు ఒకరాత్రి తర్వాత రాత్రి చావడిలోని నిద్రిస్తున్నాడు" అన్నది తరువాత ప్రశ్న.

నిద్రను ఉన్నతస్థాయిలో అర్ధం చేసుకోవాలి. అనగా సమాధి స్థితిని అనుభవించటంలేక మరణాన్ని అభ్యాసం చేయటం మరణంలో ఏకాకివై ఉంటావు. భార్యా పిల్లలు మన వెంటరారు. బాబా స్వయాన అనుభవించి ఈ సత్యాన్ని మనకు బోధిస్తున్నాడు.

"చావడి గర్భగుడిలోకి స్త్రీలను ఎందుకు అనుమతించరు?" అన్నది చివరి ప్రశ్న?

చావడి జీవాత్మ, మానవ స్వభావం కామిని, కాంచనం, కశ్యపలకు ఆకర్షిత మవుతూ వుంటుంది. ఈ నియమాన్ని పాటిస్తే లైంగిక వ్యామోహంలో పడకుండా వుంటామని బాబా బోధిస్తున్నాడు. స్త్రీని తల్లిలా చూస్తే ఆధ్యాత్మిక ఎదుగుదల తప్పక వుంటుందంటున్నాడు.

## చెక్కమంచం 2 చక్రాలకుర్చీ

ఈ చక్రాలకుర్చీ చావడిలో చెక్కమంచం ప్రక్కనే వుండేది. (ఫోటో 3.5.3.6) స్త్రీలకు ప్రవేశం లేని చావడి వాయవ్యమూలలో వుండేది. మ్యూజియమ్ నిర్మాణం అయిన తర్వాత కుర్చీని మంచాన్ని అక్కడికి చేర్చారు. క్రింది నట్టింట్లో వాటిని పెట్టారు.

## దీపం పెట్టే గాజుపాత్ర

రాధాకృష్ణమాయి వయసులో వున్న ఒక వితంతువు. ఆమె పండరీపురం నుండి వచ్చింది. చందోర్కర్ ద్వారా బాబా లీలలను విని షిరిడీకొచ్చి షిరిడీని తన నివాసంగా చేసుకుంది.

రాధాకృష్ణమాయికి బాబా అంటే చాలా ఇష్టం. బాబాకు రాయన్ సంస్థాన్ వుండాలని కోరకుంది. వెండి సామాన్లను, మంచి దుస్తులను కాపాడుకోవచ్చని ఆమె అభిలాష. దీనికోసం ఎంతో శ్రమించింది. బాబా

కోసం అందమైన వస్తువులను తెమ్మని ధనిక భక్తులను కోరేది. పండరీపురం విఠలప్రభువు మాదిరి బాబా కూడా ఆదర్శా అనుభవించాలని కోరుకునేది. "రాధాకృష్ణమాయి సలహాపై కాకా మహాజని చావడిలో వున్న దీపాలకు గాజు గ్లోబులను తెచ్చాడు. గోవర్ధన్ దాస్ గుప్త ఛత్రచామరాలను ధరించే సేవాదళం వారికి క్రొత్త యూనిఫామ్ దుస్తులనుసిల్కు తెరలను తెచ్చాడు." అని కపర్దే తన షిరిడీ డైరీలో వ్రాశాడు.

## అధ్యాయం-4

## లెండీబాగ్

ఈ తోటకున్న గేటు తూర్పు ముఖమై ఈశాన్య మూలలో ఉన్నది. ఇది భూవైకుంఠం. షిరిడీలో వున్న తొలి రోజులలో ఉదయానే బాబా లెండీబాగ్‌కు వెళ్ళేవాడు.

4.1 చిత్తరువు చాలా పాత చిత్తరువు. ఈ క్రింద పేర్కొన్న సమాచారమిది. "ఈ చిత్తరువు లెండీకాలువ చిత్తరువు. దీని ఒడ్డున ఉదయం, మధ్యాహ్నం బాబా కూర్చునేవాడు."

బాబాకు వేప, రావి వృక్షాలంటే చాలా ఇష్టం. ప్రతి రోజు తోటకి నీళ్ళు పోసేవాడు. శ్రీ కృష్ణుడు పై విధంగా మర్రిచెట్టు క్రిందనిలబడేవాడో బాబా అశ్వత్థవృక్షం క్రింద నిలబడి భక్తులకు హితోపదేశం చేసేవాడు. ఒకరోజు బాబా ఈ చెట్టు క్రింది నిలబడి మోరేశ్వర్ ప్రధాన్‌న్ను తనవైపుకులాక్కున్నాడు. ప్యాకెట్ నుండి ధాన్యాన్ని చేతినిండా తీసుకొని ప్రధాన్‌కు ఇచ్చి నాటమన్నాడు. నాటిన తర్వాత బాబా నీటిని చిలకరించాడు. ప్రధాన్, మిగతా భక్తులు అలాగే చేశారు. ఈ లీల రెండు ఫలితాలనిచ్చింది. ప్రధాన్ బాగ్‌నుకొని బాబాకు బహూకరించటమొకటి. భక్తులు బాబాను ఊరేగింపుగా లెండీబాగ్‌కు తీసికెళ్ళి, తిరిగి తీసుకురావటం రెండవది. గేటుపై వున్న బోర్డుపై "మోరేశ్వర్ ప్రధాన్ చే లెండీబాగ్"అని వ్రాయబడింది.

లెండీబాగ్ నిధిలాంటి ఖజానా. బాబా పాదధూళితో పవిత్రంకాబడింది.



ప్రతిరోజు ఇచట బాబా ఏకాంతంగా గడిపేవాడు. ఈ తోట నిండా చెట్లు, పారిజాతం, చంప, చమేలి, జూ,జే పూలమొక్కలుండేవి. ఇటువంటి మొక్కలు మాత్రమే ఇచట బ్రతికేవి. 1980వరకు ఈ తోటకు అందమైన ప్రవేశముండేది. దానికి బోగన్‌విల్లా పూల పందిరి వుండేది. (ఫోటో 4.2). ప్రవేశ ద్వారానికి ఎడమవైపు మరొక గులాబీ తోట వుండేది. ఇచట జింకలు, కుందేళ్ళు తిరుగాడుతూ వుండేవి.

అచట మామిడి, అంబోర్, వేప, అశ్వత్థ, మేడి చెట్లు వుండేవి. హిందూ పురాణాలలో ఈ చెట్లు చాలా పవిత్రమైనవి. ఒక్కొక్క అధిష్ఠాన దేవతా ఈ చెట్లపై నివసిస్తూ వుంటుంది.

పైన పేర్కొన్న చెట్ల ఆకారాలను గమనిస్తే అవి బ్రహ్మ, విష్ణు, శంకర, ఓంకార స్వరూప గణపతిలను తెలియజేస్తాయని నమ్మిక. మరాఠీ భాషలో ఈ చెట్ల పేర్లలోని అచ్చులను తీసుకుంటే అవి 'ఓంకారాన్ని' సూచిస్తాయి. 'అంబోర్'లోని '22' విష్ణువును, 'ఔదంబర్'లోని శంకరున్ని, మల్కా లేక నింబ వృక్షంలోని "14" బ్రహ్మదేవుణ్ని సూచిస్తాయి. అమ్రలోని అర్థమంత్రం '22' అంబోర్‌లోని బంధువు బ్రహ్మ కాల రూపాన్ని తెలియజేస్తాయి. ఆకార్, ఉకార్, మకర్, అర్ధమంత్ర, బిందు ఓంకారాన్ని సూచిస్తాయి. కష్టాలను బాపే గణపతి దేవతవలె సాయిబాబా ఇచట వున్నాడు.

Saibaba Hach Chamatkar by Dr.Kesav.B.Gavankar

లెండీబాగ్ పొడవు, వెడల్పులతో ఒక ఎకరా వుంటుంది. లెండీ ఒక చిన్న పురాతనమైన, పేర్గాంచిన నది. ఇది అంతర్వాహిణిగా ప్రవహించి లెండీబాగ్‌లో వెలుగు చూస్తుంది. ఇది తోటను రెండు భాగాలు చేస్తుంది. లెండీబాగ్‌లో ఒక కాలువ వలె నెమ్మదిగా ప్రవహిస్తుంది. ఇందు సంవత్సరమంతా నీరుండదు. ప్రతిరోజు బాబా లెండీబాగ్‌కెళ్ళి నదిలో

కొన్ని వెండి నాణాలను విసిరేసేవాడు.

భక్తుల ధనానికి, బంగారంకు ప్రలోభపడతారేమోనని వారిని పరీక్షించేవాడు. ఒకసారి పురంధరేను తన వెంట లెండీబాగ్‌కు రమ్మన్నాడు. ఇరువురు లెండీకెళ్ళి ఒడ్డున నిలబడ్డారు. అప్పుడు తళతళ మెరిసే మూడు బంగారు పళ్ళాలను చూపించాడు. ఆ పళ్ళాలు నదిలో వున్నాయని చూపించాడు. పురంధరే ప్రలోభ పడలేదు. వాటి ప్రక్క చూడనైనా చూడలేదు.

బాబా లెండీ నదికి తీసికెళ్ళిన మరో భక్తుడు జ్యోతీంద్ర. ఇతనికి బంగారు ముద్దలు చూపించి కావలసినంత తీసుకోమన్నాడు. జ్యోతీంద్ర వాటిని గురించి పట్టించుకోలేదు. అతని కోరికల్లా బాబాతో వుండటం. ఆధ్యాత్మికంగా ఎదగటం.

బాబా భక్తులతో పరివేష్ఠితమైనప్పటికి ఒక ఖచ్చితమైన నియమాన్ని పాటించేవాడు. ఉదయం 8 గంటలకు, సాయంకాలం 3 గంటలకు లెండీబాగ్‌కు వెళ్ళేవాడు.

మేళగాండ్లు అతని కోసం సిద్ధంగా కాచుకొని వుండేవారు. మేళగాండ్లు, భక్తులు తిరిగి వెళ్ళిపోతే, అతడు ఒక్కడే లెండీబాగ్‌లో ప్రవేశించేవాడు. పడమట ద్వారం గుండా లెండీలోకి ప్రవేశించేవాడు. నంద దీపానికి వీపును ఆన్చి పడమటి ముఖమై కూర్చునేవాడు.

అబ్దుల్ బాబా కుండలతో నీరు తెస్తే ఆ నీటిని అన్ని దిక్కుల చల్లి ఏదో పఠిస్తూ వుండేవాడు. పడమటికి అధిష్టాన దిక్పాలకుడు వరుణుడు. ఈయన వర్షాధిదేవత. నీటిని, బావులను, నదులను పాలించువాడు. విశ్వశక్తికి న్యాయాధిపతి. దుర్మార్గులను, అసత్య వాదులను శిక్షించి న్యాయం అందించేవాడు. ఇతన్ని పూజిస్తే ప్రసన్నుడవుతాడు. ప్రతి ఒకరు పడమటికి తిరిగి అతన్ని ప్రార్థించాలి. సాయంత్రం వేళ నీటిని అర్ఘ్యవాస్తూ ప్రార్థించాలి. మన తప్పులను క్షమించమని వేడుకోవాలి.



ఋషులు అరచేతిలో నీరు తీసుకొని, ఆ నీటిని శాపగ్రస్థునిపై శపిస్తారు. బాబా హారతి జరిగేటప్పుడు పూజారి నీటిని అన్నివైపులా చల్లి భక్త బృందాన్ని దీవిస్తాడు.

బాబా పడమటి ముఖమై కూర్చొని అన్ని దిక్కులా నీటిని చల్లి మంత్రాలను పఠిస్తూ వరుణదేవున్ని శాంతపరుస్తారు. నేర్చుకొనవలసిన పాఠం ఏమంటే ప్రతిరోజు మనం వరుణ దేవుడిని ప్రార్థించాలని చెప్పటం.

వరుణుని వాహనము మకరం(మొసలి). ఇది కాలాన్ని తెలియజేస్తుంది. కాలం గడబడుతూ వుంటుంది. అందువల్ల కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఆత్మసాక్షాత్కారం కోసం జీవితాన్ని వెచ్చించాలి. కాలం ఎవ్వరి కోసం ఆగదు. ఏ మాత్రం కనికరం లేకుండా అర్రులు చాచి కబళించేదానికి మనల్ని సమీపిస్తోంది.

## లెండీబాగ్ ప్రాముఖ్యత

ఒక తోటమాలి వలె బాబా బాగ్‌కు వెళ్ళి మొక్కలను పెంచి పోషిస్తాడు. మొక్కలన్నీ బాబా భక్తులు. అందువల్ల బాగ్‌లోని కలుపు మొక్కలను పెరికివేస్తాడు. కలుపు మొక్కలు మన చెడు ప్రవృత్తులకు ప్రతీకలు. ఇవి మన జీవితాలను చెల్లాచెదురు చేస్తాయి.

మరొక వివరణ పితృయానం మరణించిన తర్వాత ఆత్మచేసే ప్రయాణం. ఒక వ్యక్తి బావిని త్రవ్వినా లేక తోటను పెంచినా మరణించిన తర్వాత అతని ఆత్మ సంపూర్ణానందదాయకమైన చంద్ర లోకానికి ప్రయాణిస్తుంది. బావిని త్రవ్వటం, తోటను పెంచటం ఎలా చేయలేమో మన పూర్వీకులు కూడా చేసి వుండకపోవచ్చు. తల్లిదండ్రులు చనిపోయిన తర్వాత కొన్ని కర్మకాండలను ప్రతిదినమో లేక సంవత్సరాని కోసారో మనం

చేయవలసి వుంటుంది. ఉదాహరణకు ప్రతి రోజు కాకులకు ఆహారం అందించటం. ప్రతి సంవత్సరం శ్రాద్ధకర్మను ఆచరించటం చేస్తుండాలి. అయితే మనం వాటిని పాటించం.

మన ప్రయాణం సుళువుగా వుండేటట్ల చూడటం సద్గురువు బాధ్యత. ఆ ప్రయాణానికి మనం ఏమి చేయాలో బోధిస్తాడు. అందువల్ల బాబా బావిని త్రవ్వి లెండీబాగ్‌కు పెంచి పోషిస్తున్నారు.

**పూలతోట**

1920లో మంచి సువాసనలీనే పూల మొక్కలుండేవి. (ఫోటో 4.2ఎ) పలు నెమళ్ళు, జింకలు, కుందేళ్ళు, ముంగిసలు, పక్షులుండేవి. ఇలా 1980 వరకు వుండేవి. ఆ తరువాత ఆ భాగాన్ని అందమైన వేడుకైన ప్రాంతంగా మార్చి జలపాతాన్ని రూపొందించారు.

**వేపచెట్లు**

బాబా రెండు వేపచెట్లు నాటాడు. (ఫోటో 4.3), అయితే అవి చనిపోయాయి. ఒకదాన్ని భూస్థాయిలో నరికారు. మరొకటి 6 అడుగుల పొడవున్న ఒక అడుగు మొద్దు.

దీని బొటానికల్ పేరు 'అజాది రచిత ఇండికా. సంస్కృతంలో నింబ అంటారు. నింబ అంటే ఆరోగ్య ప్రదాయిని అని అర్ధం. దీనిని రవి సంబ అని కూడా అంటారు. లేక సూర్యరశ్మి అని కూడా అంటారు. అమృతం వేపచెట్టుపై పడిందని మన హిందూ పురాణాలు చెబుతాయి. రాక్షసులను నుండి తప్పించుకునేందుకు సూర్యుడు వేపచెట్టును ఆశ్రయించాడని మరొక పురాణ గాధ వుంది.

వేపచెట్టు దేవతా స్వరూపానికి ప్రతీక. ప్రకృతి, పురుషులు అని భాజ్యములు. అందరి దేవుళ్ళకు స్త్రీ, పురుషులని సగుణరూపాన్నిచ్చాము. అయితే బాబా పరిపూర్ణ పరబ్రహ్మం. ప్రకృతికి ప్రత్యేకమైన రూపమంటూ ఏమీ లేదు. ఇతర దేవుళ్ళ వలె గాక బాబాకు స్త్రీ సహచారిణి లేదు.



వేపచెట్టు క్రింద కూర్చొని బాబా మనకు సందేశాన్ని ఇలా ఇస్తున్నాడు. "తన స్వంత సృష్టి అయిన 'మాయ' పూర్తిగా తన ఆధీనంలో వుంది. దానిని నియంత్రిస్తున్నాను." ఈ మాయ మనపై తన ప్రభావాన్ని చూపించినట్లు బాబాపై చూపదు. ఈ విశంలో మానవాకృతి ధరించాడు కాబట్టి అతనికి మాయ అవ.... విశ్వము. జగత్తు, మాయ బాబా సృజించినవే. ఒకే ఒక బేధం ఏమిటంటే మనవలె గాక మాయ అతని ఆధీనంలో వుంది మనమంతా మాయ ఆధీనంలో ఉంటాము.

జగన్నాధపురి ఆలయంలో వున్న దేవతా విగ్రహాలు వేపచెట్ల నుంచి చెక్కినవే. కొన్ని చిహ్నాలున్న చెట్లనునెంపిక చేశారని ఇంద్ర నీలమణి పురాణం, సూక్త సంహితలు పేర్కొంటున్నాయి. బలభద్రుని చెట్టు రంగు తెలుపు, నాగని శలాక చిహ్నాలు కలిగి వుంటుంది. సుభద్ర చెట్టు రంగు ఎరుపు. దీని చిహ్నం పద్మం(తామర). జగన్నాధుని వేపచెట్టు రంగు నలుపు, చిహ్నాలు శంఖు, చక్ర, గద, పద్మాలు. సుదర్శన చెట్టు రంగు పసుపు. చిహ్నం నాభి చక్రం. వివిధ రంగుల కాండాలను కలిగినటువంటిది వేపచెట్టు. ఎంపిక చేసిన చెట్లు చేదుగా గాక ఒకింత తియ్యగా వుంటాయి.

వేపచెట్ల నుండి చెక్కిన పూజా విగ్రహాలు ఆయుష్షును, సంపదను, కీర్తిని, విజయాన్ని చేకూరుస్తాయి.

**వేపచెట్టునే ఎందుకు ఎంచుకోవాలి.**

అమావాస్య మిధున సంక్రాంతి రోజున నిర్దేశించిన వేపచెట్టుపై ఆదిపురుషుడు వెలుస్తాడని పురాణం పేర్కొంటోంది. ఆ రోజున చేదుకు బదులుగా ఆ చెట్టు శ్రీగంధం సువాసనను వెదజల్లుతుంది. అప్పుడు ఆ చెట్టును దేవతా విగ్రహం చెక్కడానికి వినియోగిస్తారు. ఆ చెట్టుకు బ్రహ్మపాదరధముంటుంది/బ్రహ్మపదార్ధముంటుంది.

జగన్నాధుని శరీరంలో మార్మికంగా దాగున్న అనంతశక్తియే బ్రహ్మ పదార్థం. ఆ బ్రహ్మ పదార్ధాన్ని బుద్ధుని యొక్క పన్ను అని బౌధులు నమ్ముతారు. ఆ పదార్థం. సజీవ సాలగ్రామమని వైష్ణవులు నమ్ముతారు.

కాలని శ్రీకృష్ణుని నాబి యని శబరులు (నిమ్న జాతుల వారు) నమ్ముతారు.

మహేంద్రగిరిలో జర శబర అనువాడు బారాంతో శ్రీకృష్ణున్ని కొట్టగా, శ్రీకృష్ణుడు మరణించాడని మరొక గాథ. అప్పుడు అతని శరీరాన్ని దహనం చేయగా నాభి భాగం తప్ప మిగిలిన శరీరమంతా కాలిపోయింది. ఆ భాగాన్ని ఆది దేవతలో పెట్టటం జరిగింది. కావున శబరులు ఆ దేవతను నీలమాధవగా పూజిస్తారు. విస్తృతమైన, కాలవిధారణార్థకమైన, రహస్యమైన ఉత్సవంగా 'నవకలావర్'ను జరుపుతారు.

ఆ దేవి సూచనల ప్రకారం బంగారు గొడ్డలితో చెట్లను పడగొడతారు. చెట్ల మొద్దులను రుద్రాభిషేకం, విష్ణుసహస్ర నామ పారాయణ, నరసింహమంత్ర వాహనం లాంటి కర్మకాండంచే పవిత్రంగావిస్తారు. పూజారి కళ్ళకు గంతలు కడతారు. చేతులను సిల్కు రిబ్బన్లతో కడతారు. అందువల్ల అతడు బ్రహ్మ పదార్థాన్ని చూడలేదు. అనుభూతి పొందలేదు. అర్ధరాత్రి మూసిన తలుపుల వెనుక నుండి ఆ పదార్థాన్ని మాతృ దేవతలకు మార్పు చేస్తారు.

నంద దీపానికి ఎడమవైపున రెండు వేపచెట్లు వుండేవి. వీటిని బాబా నాటాడు. దురదృష్టవశాత్తు ఆచెట్లు ఎండిపోయాయి. ఒకటి మూలానికి నరికేశారు. మరొకటి నరికేశారు. దానిపై ఒక తీగ పెరుతోంది.

## నందా దీపం

ఈ అఖండ నంద దీపాన్ని బాబా వెలిగించాడు. ఎప్పుడు వెలిగించాడో ఎవరికి తెలియదు. ఆ రోజుల్లో దీన్ని ఒక గోతిలో పెట్టేవారు. అబ్దుల్ బాబా ఈ దీపాన్ని కాపాడేవాడు. జ్యోతి ముఖంగా వీపు పెట్టి బాబా కూర్చునేవాడని అబ్దుల్ బాబా పేర్కొంటూ వుండేవాడు. అతడు కుండలతో నీరు తెచ్చి నంద దీపం దగ్గర పెట్టేవాడు. బాబా ఆ నీటిని దశదిశల చల్లేవాడు.

1942లో గల్వాంకర్ ఒక వేదికను నిర్మించి దానిపై నంద దీపాన్ని పెట్టేవాడు. తరువాత ఒక గాజు పెట్టెలో చలువరాతి స్తంభంపై పెట్టేవాడు. (ఫోటో 4.2) అలా పంచభూతాల నుండి కాపాడేవాడు. 1998



సుందరీకరణ ప్రణాళిక అమలు చేసినప్పుడు ప్రస్తుతమున్న పాత్రలో పెట్టేవాడు.

కొద్ది సంవత్సరాల క్రితం వరకు గురుస్థాన్ పూజారి నంద దీపం ఎల్లవేళల్లో వెలుగుచున్నట్లు చూసుకునేవాడు. తరువాత కపాడ్‌కోటకి ఆనుకొని వున్న హాలుకు పారాయణకక్షము మార్చారు. ఇప్పుడు పారాయణ కక్ష పూజారి ఆనంద దీపాన్ని కాపాడుతున్నాడు. అలాగే దత్తాత్రేయ మందిరాన్ని కూడా కాపాడుతున్నాడు.

## నందా దీపం ముఖ్యార్థం

మహానారాయణోపనిషత్‌లో ఈ శ్లోకం చక్కగా ఇలా వివరిస్తుంది. "ఓ అగ్నిదేవా! సకల జీవరాశుల ప్రాణశక్తీ! నీవు ఎంతో ప్రకాశమానంగా వెలుగుతావు. నీ వెలుగులోనే నా సాధనా మార్గంలోని అడ్డంకులన్ని తొలగిపోతాయి. ప్రతి ఒకరిని సంరక్షించు. నా సంరక్షణలో వున్న వారినందరిని కాపాడు."

## అశ్వత్థ వృక్షం/రావివృక్షం

బాబా షిరిడీకొచ్చేటప్పటికీ పెళ్ళినాట అశ్వత్థ వృక్షం అక్కడ ఉంది. ఈ అశ్వత్థ వృక్షం ఎండిపోవటం ఆరంభమైనప్పుడు, దానిలో నవగ్రహాలను ప్రతిష్టించి ఆ వృక్షానికి ప్రాణం పోశాడు. అందువల్ల ఈ వృక్షానికి తొమ్మిది కొమ్మలు, తొమ్మిది వేర్లు ఉన్నాయి. తదనంతరం ఎక్కువ కొమ్మలను కత్తిరించటం జరిగింది. బాబా ప్రతిరోజు ఈ వృక్షానికి నీరుపోసి కాపాడేవాడు. ఈ వృక్షంపై గణేషుని ఆకారం కూడా కనిపిస్తుంది.

ఈ వృక్షాలలో నివసించే పెక్కు దేవతల దీవెనలను స్వీకరించటానికి భక్తులు ఇచ్చట ప్రదక్షణగావిస్తారు. "ఒకప్పుడు సురులకు, అసురలకు మధ్యభీకర యుద్ధం జరుగుతుండేది. విష్ణు భగవానుడు ఈ వృక్షాన్ని ఆశ్రయించి ఇందులో దాగున్నాడు." అని బ్రహ్మ పద్మ పురాణాలు పేర్కొంటున్నాయి. ఈ వృక్షం త్రిమూర్తి స్వరూపం. వేళ్ళు బ్రహ్మ, కాండం విష్ణువు, ఆకులు శివుడు.

ఈ భువి నుండి నిష్క్రమించుటకు కృష్ణ భగవానుడు అశ్వత్థ వృక్షాన్ని ఎంచుకున్నాడు. బౌద్ధులకు అశ్వత్థ వృక్షం పవిత్రమైన వృక్షం. ఈ వృక్షం క్రిందనే బుద్ధ భగవానుడు నిర్యాణం చెందాడు. దీనిని బోధవృక్షమని కూడా అంటారు. శనివారాలలో ఈ వృక్షంపై లక్ష్మి ఆసీనురాలవుతుందని అంటారు. "జ్ఞానేశ్వరి గ్రంధం 15వ అధ్యాయంలోని ఓ.వి. 1-3లలో కృష్ణ భగవానుడు అర్ధాన్ని అందంగా వివరించాడు. భగవానుడు" ఈ వృక్షం వ్రేళ్ళుపైకి కొమ్మలు క్రిందకి ఉన్నాయి. ఈ వృక్షానికి అంతం లేదు. అందువల్లనే అశ్వత్థ వృక్షం అని పిలిచారు. వేదాలు దీని ఆకులు ఈ వృక్షాన్ని తెలుసుకున్నవాడు వేదాలను తెలుసుకున్నవాడు అని చెప్పాడు.

ఓ.వి2లో ఇలా పేర్కొనడం జరిగింది. "త్రిగుణాలచే పోషింపబడే ఈ వృక్షానికి జ్ఞానేంద్రియాలు ఆకులు. సృష్టిలోని విభిన్న క్రమాకృతులలలో పైకి, క్రిందకి వ్యాపించినవి కొమ్మలు. కర్మలను బట్టి ఈ వృక్షం వేర్లు ఆత్మను బంధిస్తూ అన్నివైపులా పైకి, క్రిందకి వ్యాపిస్తాయి."

ఓ.వి. 3లో ఇలా పేర్కొన్నారు. "జాగ్రత్తగా గమనిస్తే ఈ ప్రాపంచిక జీవిత వృక్షం పైకి కనిపించే స్వభావం గల వృక్షం కాదు. దీనికి ఆదిలేదు అంతం లేదు. స్థిరత్వం లేదు. ఈ అశ్వత్థ వృక్షాన్ని వైరాగ్యమనే గొడ్డలితో తెగ నరకాలి."

## బాబాగారి నుయ్యి/బావి

ఈ బావి (ఫోటో 4.6) లెండీబాగ్ మధ్య భాగంలో ఉంది. పడమటి గోడకు ఆనుకొని వుంది. పేద, ధనిక భక్తుల సహాయంతో బాబా ఈ బావిని త్రవ్వాడు. ఈ బావి నీటినే త్రాగేవాడు. దీనిని 'బుడ్కి' అని పిలిచేవాడు. ఈ బావి నీరు జ్వరాలను, ఎక్కువ రోగాలను పారద్రోలుతుందని ఆ ప్రాంతంలో పేరు వడసింది. పూర్వం భక్తులు ఈ బావి నుండే నీరు తీసుకునేవారు. రానురాను ఈ బావి ఎండిపోయింది. 1983లో ఎ.ఆర్.



షిండే అనునతడు బావిని లోతుగా త్రవ్వించాడు. నీరు సమృద్ధిగా పడింది. ఆ రోజుల్లో షిరిడీలో రెండు బావులుండేవి. ఒక బావి సమాధి మందిరపు నిష్క్రమణ మెట్లకు ఎడమవైపు ఉండేది. మరొకటి లెండీబాగ్‌లో ఉండేది.

శిష్యున్ని బావిలో తలక్రిందులుగా వ్రేలాడదీయటం సూఫీ సంప్రదాయ పద్ధతి. తత్ఫలితంగా అతనిలో మార్పు కలుగుతుంది. ఈ మార్పిడి అనుభవాన్ని 'తౌబత్' అంటారు.

ఇచట బావి అంటే చల్లని శాంతి జలమున్న ప్రదేశమని అర్ధం. విద్యార్థిని బావిలో తలక్రిందులుగా కట్టడమంటే అతని అహంకారాన్ని నిర్మూలించటం. అహంకారాన్ని నిర్మూలించటం వల్ల చల్లని శాంతి జలాన్ని చేరుకుంటాడు. ఈ ప్రక్రియ అంతా గురువుగారు నిర్వహిస్తారు.

శ్రీసాయి సచ్చరిత్ర 32వ అధ్యాయంలో "గురువు గొప్పతనం" శీర్షిక క్రింద బావిలో శిష్యులను వ్రేలాడదీసే లీలను గురించి ఇవ్వబడింది.

దీనికి మరొక అర్ధం కూడా వుంది. మనం అంతా భౌతిక ప్రపంచపు లోతైన నూతిలో వున్నాము. సద్గురువు మనల్ని సమీపించినప్పుడు దయామయుడైన అతడు మన చేతులను, కాళ్ళను కట్టవేసి తలక్రిందులుగా వ్రేలాడ దీసి 'అసత్యపు అహంకారాన్ని' శరీరం నుండి గ్రక్కునట్లు చేస్తాడు. మనం భౌతికానందాలలో మునిగినప్పటికి వాటి నుండి మనకు విముక్తి లభిస్తుంది. సరళంగా చెప్పాలంటే ఈ తాత్కాలిక ప్రపంచంలో మనం వైరాగ్య దృష్టితో వుండాలని బోధిస్తున్నాడు.

## దత్తాత్రేయ మందిరం

ముక్తారామ్ సమాధి ముందు ఎడమవైపున దత్తాత్రేయ ఆలయముంది (ఫోటో 4.7) అనామధేయులుగా వుండాలనుకనే ఇరువురు ప్రాంతీయ భక్తులు ఈ ఆలయాన్ని కట్టించారు. 1976 ఆగస్టులో సంస్థాన్ వారు దత్తాత్రేయ విగ్రహానికి, చలువరాతి పాదుకలకు ప్రాణప్రతిష్ఠ చేశారు. ఈ ఆలయం వెనుక ఒక మేడి చెట్టు వుంది. గురుస్థాన్ పూజారి ఈ

ఆలయ సంరక్షణగావించేవాడు. ఉదయాన మంగళస్నానం, అలంకారం వుండేది. వస్త్రాలను మార్చేవారు. నైవేద్యాన్ని దినానికి మూడుసార్లు అర్పించేవారు.

2008 డిసెంబరు 12వ తారీఖున దత్తజయంతి నాడు దత్త ప్రభువుకు హారతినిచ్చేవారు. భక్తులు ఈ ఆలయ ప్రదక్షిణ చేసి కోరికలను తీర్చుకునేవారు.

బాబా షిరిడీలో వున్నప్పుడు ఒక చిన్న దత్త మందిరం ఉండేది. బాబా తరచు వెళ్ళి దాని ముందు నిలబడేవాడు. లెండీబాగ్ అలంకరణ అయిన తర్వాత ఈ ఆలయాన్ని తొలగించారు.

**అమిదాస్ భవాని మెహతా సమాధి**

ఇతని సమాధి (ఫోటో 4.8) లెండీబాగ్ మధ్య భాగంలో వుండేది. ఇతని వాస్తవనామం అమృతార్. ఇతడు భావనగర్ నుండి వచ్చిన నగర బ్రాహ్మణుడు. నరసింహ మెహతా తెగకు చెందినవాడు. తెలివైన కవి. కృష్ణభక్తుడు. ప్రతిసారి కృష్ణున్ని పూజించేవాడు. కృష్ణుని చిత్తరువును చూసినప్పుడు ఆ చిత్తరువులో ఒక ఫకీరును చూశాడు. కృష్ణుడు ముస్లిం ఫకీరు వేషంలో చూసి దిగ్భ్రాంతి చెందాడు. అతనిలో కుతూహలం పెరిగింది. ఆ ఫకీరును చూడాలని బయలుదేరాడు. ఆ ఫకీరు ఎవరోకాదు షిరిడీ సాయి బాబాయే.

అమిదాస్ చదువుకున్న వ్యక్తి. భారతదేశ సాంప్రదాయ, వాయిధ్య, గాత్ర సంగీతంలో శిక్షణ పొందాడు. ఇతడు ధనవంతుడు. దయాశంకర్, రేవా శంకర్ పాండ్యా అనే ఒక చిన్నరాజు సంరక్షణలో ఉండేవాడు. ఆ రోజుల్లో కథియవాడ్ చిన్న చిన్న రాజాలుగా విభజింపబడి వుండేది. వాటిని నవాబులు పరిపాలించేవారు.



ధనవంతుడు కాబట్టి తరచుగా షిరిడీని సందర్శిస్తూ వుండే వాడు. ఒక గడిని అద్దెకిచ్చి ఎక్కువ సమయం బాబాతోనే వుండేవాడు. గుజరాతి భాషలో బాబాను గురించి వ్రాయటం ఆరంభించాడు. గుజరాతి మాట్లాడే ప్రజలకు బాబా పేరును వ్యాప్తిగావించాడు.

అమిదాస్ కవి. అతని కవిత్వం జీవితం, అలవాట్లు, ఇష్టాయిష్టాలు, పూర్ణ పరబ్రహ్మ అయిన సాయిబాబా గుణగణాల గురించి వుండేది. స్వామి శరణానంద తన గ్రంథం 'పూర్ణ పరబ్రహ్మ శ్రీ సద్గురుసాయినాథ్ మహరాజ్'లో గురించి పేర్కొన్నాడు. అమిదాస్ దయా స్వభావం చూసి అతన్ని బాబా ప్రేమించేవాడు. షిరిడిలో ఎవరైన జబ్బు పడితే బాబా అమిదాస్‌ను పంపి చూడమనేవాడు. అమిదాస్, ఆ రోగిని ప్రేమతో చూసుకొని తిరిగి ఆరోగ్యాన్ని చేకూర్చేవాడు. అతని కోరిక షిరిడిలో తన గురువు సమక్షంలో చనిపోవాలన్న ప్రగాఢమైన కోరికగా వుండేది.

అతని కోరికని బాబా "నీవు ఎక్కడ చనిపోయినా, ఎల్లప్పుడు నాతోనే వుంటావు." అని సమాధనమిచ్చాడు. అమిదాస్ షిరిడీలో తుది శ్వాసని విడిచాడు. అతని సమాధి లెండీభాగ్‌లో వుంది. ముక్తారామ్ సమాధికి ఆనుకొని వుంది. సమాధిపైన ఒక నామ ఫలకం ఉంది. ఆ నామ ఫలకంపై ఇలా వ్రాసి వుంది. "శ్రీ సచ్చిదానంద సద్గురు బాబా ఆనంద మహరాజ్ అలియాస్ అమిదాస్ భవాని మెహతా బుధ్వార్ (బుధవారం) తారీఖు మాగ (ఫిబ్రవరి–మార్చి) శుద్ధ 14 షేక్ 2844 (31–1–1923)

**ముక్తారామ్ సమాధి**

ముక్తారామ్ 1911లో షిరిడీని ప్రప్రథమంగా దర్శించాడు. ఇతడు యాత్రీకుల బృందంతో వచ్చాడు. బాబా దివ్యత్వము అతనిపై అధికంగా పడింది. ఆ తరువాత ఎన్నోసార్లు షిరిడీని సందర్శించాడు. చివరకు షిరిడీని తన స్వగ్రామంగా చేసుకున్నాడు. ఇతడు రావిర్కెడ్ నివాసి. అచట భార్య,

తల్లి, పిల్లలతో నివసించేవాడు. దురదృష్టవశాత్తు ఇతని అసలు పేరు ఎవరికి తెలియదు. ఇతనిని బాబా ముక్తారామ్ అని పిలిచేవాడు. గ్రామస్థులు, భక్తులు కూడా అలాగే పిలిచేవారు.

ఇతడు చాలా ధనవంతుడు. ఇతనికి ఒక 'వాడ' వుండేది. ఎన్నో ఎకరాల వ్యవసాయం భూమి కలవాడు. అతి త్వరలో పంటలపై, వ్యవసాయంపై, కుటుంబంపై ఆసక్తిని పోగొట్టుకున్నాడు. దినమంతా బాబా నామజపం చేసేవాడు. ఇతని ఆలోచనంతా ఎప్పుడు సద్గురువు చెంతనే ఉండాలని వుండేది. చివరకు కుటుంబాన్ని వదలి షిరిడీకి వచ్చాడు.

ముక్తారామ్ సహజంగా సన్యాసి. సద్గురువు కృప సంపాదించాలని కఠోరమైన తపస్సు చేయాలనుకున్నాడు. మంచి క్రమశిక్షణ గలవాడు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు బాబాతోనే వుండేవాడు. ధుని మాయి ప్రక్క బాబా ముందు కూర్చునేవాడు. శీతలము, ఉష్ణం ఎంత తీవ్రంగా వున్నా మండే ధుని మాయి ప్రక్కనే కూర్చునేవాడు. శ్రీరాముని ముందు హనుమాన్, విష్ణువు ముందు గరుడడు ఎలా కూర్చుంటారో అలాగే బాబా ముందు కూర్చునేవాడు. బాబాపై ముక్తారామ్‌కు వున్న భక్తి రామునిపై మారుతికున్న భక్తికి ఏ మాత్రం తీసిపోయేదికాదు.

బాబా తన భిక్ష నుండి ఏమిస్తే అది తీసికొని జీవించేవాడు. మధ్యాహ్న హారతి తర్వాత బాబా మధ్యాహ్న భోజనం చేసి కొద్దిసేపు విశ్రమించేవాడు. ముక్తారామ్ తన గదికి వెళ్ళేవాడు. ఇతని గది దీక్షిత్ వాడకు ఆనుకొని వున్న టిన్.షెడ్‌లో వుండేది. అచట కూర్చొని ధుని ముందు ధ్యానం చేసేవాడు. బాబా మాట ప్రకారం తన గదిలో అఖండ ధునిమాయిని ఏర్పాటు చేసుకున్నాడు. తిరిగి ద్వారకామాయికి వెళ్ళేంత వరకు అక్కడే కూర్చునేవాడు. తన గది కొలిమిలా వేడిగా వున్న సంతోషంగా తపస్సు చేశాడు.



ముక్తారామ్ వేషధారణ బాబా వేషధారణలాగానే వుండేది. తెల్లటి కఫ్నీ ధరించేవాడు. తలచుట్టూ తెల్లని పాగా వుండేది. కటికి లంగోటా వుండేది బాబానే అతనికి కఫ్నీ, తలపాగా ఇచ్చాడు. గురువుపై ముక్తారామ్‌కున్న భక్తి, ప్రేమ, ఏకాగ్రత త్వరలోనే సత్ఫలితాలన్నిచ్చింది. కొంతకాలమైన తర్వాత ఇతని జీవనశైలి బాబా జీవనశైలిగానే వుండేది.

బాబా నిర్యాణానికి ముందు మూడు నెలలు ముక్తారామ్ దగ్గు, జ్వరంతో బాధపడ్డాడు. సమయమంతా తన గదిలోనే గడిపేవాడు. బాబా మహాసమాధి సమయంలో అతని పరిస్థితి తీవ్రంగా వుండేది. బాబా మహా సమాధి తర్వాత 8 రోజులకు ద్వారకామాయి వెళ్ళి త్వరగా తన గది కొచ్చాడు. ద్వారకామాయిలో వున్నప్పుడు తన సంచిపై మధ్యస్తంభానికి ఆనుకుని కూర్చునేవాడు.

ముక్తారామ్ ఇనుపకమ్మీ (రైలింగ్) దగ్గరున్న బాబా సంచిపై కూర్చోలేదు. తన ఎడమచేతిని కమ్మీపై పెట్టలేదు. తన సంచిపైనే కూర్చునేవాడు. ముక్తారామ్ ద్వారకామాయికెళ్ళి బాబా ఆసనాన్ని ఆక్రమిస్తున్నాడని చాలామంది భక్తులు అనుకునేవారు. అతడు తన గదికి త్వరగా రావటం చూసి వారి అనుమానం తొలగిపోయింది. కొందరు ఈ అవకాశాన్ని చూసుకొని అతన్ని నిందించేవారు. వారు "ముక్తారామ్ ద్వారకామాయికెళ్ళి బాబా ఆసనంపై కూర్చుంటున్నాడు." అతడు లేచేటపుడు అతని పాదం బాబా ఆసనాన్ని తాకింది. దానితో ఆయన చనిపోయాడు." అని వార్తను వ్యాపింపజేశారు.

ముక్తారామ్ తన గదికి తిరిగొచ్చిన తర్వాత చాలామంది భక్తులు ముక్తారామ్ ''ద్వారకామాయికెందుకెళ్ళావు? త్వరగా ఎందుకు తిరుగొచ్చావు?" అడిగారు. దానికి ముక్తారామ్ "నా జబ్బు తీవ్రమయింది. చాలా బాధపడ్డాను. అందువల్ల ద్వారకామాయికి వెళ్ళాను. కొంత ఉపశమనం ఇమ్మని బాబాను వేడుకున్నాను. కాని ఎక్కువసేపు అక్కడ కూర్చోలేదు. అంతేకగా ఎడతెరపి లేకుండా రక్తం, గళ దగ్గినపుడు పడుతోంది. ద్వారకామాయిలో ఉమ్మేయటం బాగుండదు అనిపించింది. అందువల్ల త్వరగా నా గదికి వచ్చాను అని సమాధానమిచ్చాడు.

ఆ తరువాత ముక్తారామ్ తన గదిని వీడలేదు. దినదినం గడిచేకొద్ది అతని పరిస్థితి అధ్వాన్నమయింది. 1919 జనవరి నెలలో అతడు తుదిశ్వాస వదిలాడు. (ఫోటో 4.9)

Saibaba Hach Chamatkar, Anther Kesav.B. Gavankar

1955 మరాఠీ శ్రీసాయి సచ్చరిత్ర 5వ ముద్రణలో నగేష్ అమరమ్ సవంత్ "దోన్ శబ్ద" (రెండు పదాలు) అన్న శీర్షికతో ఒక వ్యాసం వ్రాశాడు. బాబా భౌతిక రూపంలో వున్నప్పుడు ముక్తారామ్ అనే గృహస్థుడు షిరిడీకొచ్చాడు అని నగేష్ పేర్కొన్నాడు. ఆ వ్యాసంలో బాబా మహా సమాధి తర్వాత రెండు రోజులకు ముక్తారామ్ "శ్రీ సాయి బాబా నన్ను తన గద్దెపై ఆసీనుడవుకమ్మని నన్ను ఆదేశించాడు. అందువల్ల అతని ఆసనాన్ని ఆక్రమించబోతున్నాను" అని అన్నాడు. తాత్యా, రామచంద్ర దాదా పాటిల్, ఇతర భక్తులు అలా మాట్లాడవద్దన్నారు. వారి సలహాను లక్ష్యపెట్టకుండా ముక్తారామ్ బాబా గద్దెపై కూర్చున్నాడు. కొద్దిసేపైన తర్వాత అతని పురీషనాళం నుండి రక్తం స్రవించటం ఆరంభమైంది. తన గదికి వెళ్ళినా రక్తం స్రవిస్తూనే వుంది. 8వ రోజున బాబాను క్షమాపణ కోరుతూ తన తుది శ్వాస విడిచాడు.

అందిన సమాచారాన్ని బట్టి ఇచట రెండు నాణాలను ఇస్తున్నాను. దేనినైనా పాఠకుడు నమ్మవచ్చు. పాఠకుని ఇష్టం.

## శ్యామ్ కరణ్ సమాధి

ఫకీర్ గుర్రాన్ని ఎందకు పెట్టుకున్నాడా అని అప్పుడప్పుడు నాకాశ్చర్యమేసేది. 'అశ్వ' అన్న పదానికి చాలా అర్థాలున్నాయి. అశ్వ అనగా 'అధిక భక్షకుడు' అని అర్థం. మన కర్మలను భక్షించటం కర్మలను నిర్మూలించటం అన్నదాన్ని అశ్వం తెలియజేస్తుంది. 'అశ్వ' అనగా అనంత జ్ఞానమని కూడా అర్థం. ఈ జ్ఞానం ప్రాపంచిక వస్తువులపై వున్న ప్రేమను నిర్మూలిస్తుంది. అలా ప్రాపంచిక వస్తువుల ప్రలోభాన్ని అంతంచేసి అశాశ్వతం నుండి శాశ్వతం వైపుకు పయనించేందుకు ఈ జ్ఞానం దోహదపడుతుంది.



ఇంద్రుడు అహంకారానికి ప్రతీక. అతడు గుర్రంపై స్వారీ చేస్తాడు. బృహదారణ్యక ఉపనిషత్ ప్రథమోధ్యాం 5వ శ్లోకంలో గుర్రానికున్న అర్థాలను ఈ విధంగా తెలియజేశారు.

"యజ్ఞాశ్వపు శిరస్సు ఉషోదయం. దాని నేత్రాలు సూర్యచంద్రులు. ప్రాణశక్తి వాయువు. తెరచుకొన్న నోటిలోని అన్ని వైశ్వానరుడు. దాని శరీరము సంవత్సరం. దాని వీపు స్వర్గం, కడుపు ఆకాశం, గిట్టలు భూమి, ప్రక్కలు నాలుగు దిక్కులు, ప్రక్కటెముకలు మధ్యమూలం, దాని అంగాలు ఋతువులు, కీళ్ళు నెలలు పక్షం.

"దాని ముందస్తు భాగాలు, పాదాలు రేయింబవళ్ళు. ఎముకలు నక్షత్రాలు, మాంసం మేఘాలు, జీర్ణమైన ఆహారంలో సగం ఇసుక తిన్నెలు రక్తం, రక్తనాళాలు నదులు. కాలేయము, ప్లీహము పర్వతాలు, జూలు మూలికలు, చెట్లు ఆరోహణా సూర్యుడు. దాని ఆవులింత మెరపు. శరీర కదలిక ఉరుము. దాని మూత్ర విసర్జన వర్షం. దాని అరవు శబ్ధం."

'శ్యామా' అనగా నలుపు అని అర్థం. మచ్చలేని నలుపు కంటికి విందు అవుతుంది. కాని హిందూ పురాణాలలో దీనర్థం స్వచ్ఛమైనది. పవిత్రమైనదని అర్థం. ఈ పదాన్ని వివిధ అర్థాలనిచ్చేందుకు పదం ముందు వాడతారు. ఉదాహరణకు శ్యామ్‌కరణ్ అంటే శ్రీకృష్ణుడని, శ్యామ్‌కారణ్ అంటే శ్రీశంకరుడని అర్థం.

శ్యామ్‌కరణ్ అన్నది అశ్వమేధంలో ఉపయోగించే అశ్వం. శ్యామ్‌కరణ్‌కు బాబాకు వున్న ఋణానుబంధం గాఢమైనది. హారతి ఇచ్చిన ప్రతిసారి ఆ అశ్వం నాట్యం చేసేది. హారతి ఇచ్చిన తర్వాత బాబాకు మొదట నమస్కరించేది ఈ అశ్వమే. అప్పుడు బాబా దాని నొసలుకు ఊదీని పట్టించి తరువాత భక్తులకిచ్చేవాడు. మొత్తం విశ్వానికి ప్రతీక అయిన ఈ అశ్వం బాబాను పూజించేటప్పుడు బాబాకు వంగి నమస్కరించి ఆనందంతో నాట్యం చేసేది. దీని సమాధి లెండీభాగ్‌లో వుండటం ఆశ్చర్యమేమీకాదు.

ద్వారకామాయికి తూర్పువైపు వున్న గదిలో దీన్ని వుంచేవారు. ఇప్పుడు ఈ గదిని శ్యామ్‌సుందర్ హాల్ అని అంటున్నారు. శిక్షకుడైన భాజ్‌గివాలే అశ్వాన్ని సంరక్షించేవాడు. దీనిపై వేసే శృంగార దుస్తులు ఇప్పుడు మ్యూజియమ్‌లో ప్రదర్శనకు పెట్టారు. బాబాముందు నిలబడటం, ద్వారకామాయి మెట్లు ఎక్కడం, బాబాకు నమస్కరించడం తరువాత బాబా సమాధికి నమస్కరించడంలో మంచి శిక్షణనిచ్చారు.

మధ్యాహ్నం 1గంటకు మధ్యాహ్న హారతి వైభవంగా చేసేవారు. ఆ సమయంలో శ్యామ్‌కరణ్‌కు మాలను వేసేవారు. కాళ్ళకు గజ్జెలు వేసేవారు. రాజఠీవితో కనిపించేది. సభా మంటపం మధ్యలో నిలబడేది. హారతి కోసం ఓపిగ్గా వుండేది. భక్తులు దానికి ఇరువైపులా నిలబడేవారు. హారతి ఆరంభమవుతూనే కాళ్ళగజ్జల సవ్వడికి అనుగుణంగా నాట్యం చేసేది. బాబా లాల్కరి తర్వాత ద్వారకామాయి మెట్లెక్కి బాబాకు నమస్కరించేది. దాని నొసట బాబా ఊదీ రాసి దీవించేవాడు. ఆ తరువాత భక్తులు ఊదీని, ప్రసాదాన్ని స్వీకరించేవారు.

బాబా మహాసమాధి తర్వాత సమాధి మందిర హారతికి వచ్చి బాబా సమాధికి నమస్కరించేది. ప్రతి విజయదశమికి దాన్ని చక్కగా అలంకరించి ఊరేగింపుగా తీసికెళ్ళేవారు. ఊరేగింపుకు ముందు భక్తులు రూపాయి నాణెం తీసికొని దాని శిరస్సు చుట్టూ త్రిప్పేవారు. చెడు దృష్టి నివారించుటకు ఇలా చేసేవారు.

చావడి ఊరేగింపు రోజులలో నాట్యం చేస్తూ ఊరేగింపును నడిపించేది. బాబా చావడిలో ప్రవేశించిన తర్వాత బాబాకు ముఖమై నిలబడేది.

1945లో శ్యామ్‌కరణ్ చనిపోయింది. దీని సమాధి (ఫోటో 4.10) లెండీబాగ్‌లో వుంది. 1950లో సమాధి ప్రక్కన ఒక బోర్డు వుండేది. దానిపై ఇలా వ్రాసి వుంది. "శ్యామ్ కరణ్ శిక్షకుడు కృష్ణాజీ భాజ్‌గివాలా బాబాకు ఇష్టమైన అశ్వం. దీని సమాధి ఇది" ఇప్పుడు అటువంటి బోర్డు లేదు.



# అధ్యాయం 5
# షిరిడీలోని మూడు వాడలు
## సాఠేవాడ

ఈ వాడ (ఫోటో 5.1) గురుస్థాన్ వెనుకవైపు సమాధి మందిరపు నిష్క్రమణ ద్వారాలలో ఒక దానికి ఆనుకొని వుంది. బాబా హరి వినాయక సాఠేతో "ఈ గ్రామ గోడను కూల్చి నిర్మించండి" అన్నాడు. బాబా ఉద్దేశ్యము అచట ఒక నివాస భవంతిని నిర్మించి అందు గ్రామ గోడ వుండాలని అర్థం. అందువల్ల సాఠే ఆ భూమిని కొని వాడను కట్టాడు. దూరప్రాంతాల నుండి వచ్చే భక్తులు ఉండుటకు చాలా ఉపయోగకరమైనది ఈ వాడ.

శ్రీసాయి సచ్చరిత్ర అధ్యాయం-4

బూటీవాడ తర్వాత దీక్షిత్ వాడ కట్టబడింది."1908లో బాబా ఆజ్ఞపై నేను ఈ వాడను కట్టాను. నిర్మాణం జరిగేటప్పుడు, గోడలు లేప వలసి వచ్చినప్పుడు కొన్ని వేపచెట్టు కొమ్మలను నరకవలసి వచ్చింది. ఎవరూ ధైర్యం చేయలేకపోయారు." అప్పుడు బాబా "నిర్మాణానికి అడ్డువచ్చే కొమ్మలన్నింటిని నరికేయండి. మన పిండమే అడ్డుపడినప్పుడు గర్భాన్ని తీసివేయవలసిందే గదా. అయినా ఎవరూ ధైర్యం చేయలేదు. అప్పుడు బాబానే అడ్డొచ్చిన కొమ్మలను తొలగించాడు" అని సాఠే పేర్కొన్నాడు.

ఈ వాడకు ఎంతో చరిత్ర వుంది. భక్తులు బరువుకు సరి తూగగల బంగారమంత విలువైన వారు ఇచట బస చేశారు. ఈ వాడలోనే తాత్యా సాహెబ్ నూల్కర్‌కి బాబా సద్గతిని ప్రసాదించాడు. ఆ సమయంలో అతని చిన్న నాటి స్నేహితుడు నీలకాంత్ సహస్రబుద్ధే అతనితో వుండేవాడు. నీలకాంత్ షిరిడీకి వచ్చినప్పుడల్లా ఈ వాడలోనే వుండేవాడు. దాదాకేల్కర్, హరి వినాయక్ సాఠే తమ కుటుంబాలతో ఇక్కడే వుండేవారు.

ముఖ్యంగా మేఘ, దాదాసాహెబ్ కపర్దీ చాలాకాలం ఇచట వుండేవారు. మేఘా గాధ 'మేఘ అను పేరున్న 'గుజరాతి బ్రాహ్మిణ్' శీర్షికన శ్రీసాయి సచ్చరిత్రలోని 28వ అధ్యాయంలో ఇవ్వబడింది. ఈ వాడలోనే బాబా అతనికి స్వప్న దర్శనమిచ్చాడు. "మేఘా! ఒక త్రిశూలాన్ని గీయండి" అన్నాడు. తాళం వేసి బోల్టు పెట్టిన గదిలో బాబా కనిపించేటప్పటికీ మేఘ నమ్మలేకపోయాడు. అప్పుడు బాబా," నా ప్రవేశానికి ఏ తలుపు అవసరం లేదు. నాకు ఆకారం లేదు, పరిమాణం లేదు. నేను సర్వాంతర్యామిని. పేరున్న ప్రతి వస్తువులో నేనుంటాను." అన్నాడు. ఒక రామదాసి బాబాకు సమర్పించిన శివలింగాన్ని బాబా మేఘాకు బహూకరించాడు.

కపర్దే ఇదే వాడలో ఉండేవాడు. 'షిరిడీ డైరీ'ని రచించాడు. కె.జె.భీష్మ 'శ్రీ సాయినాథ్ సగుణోపాసన' వ్రాశాడు. జ్యోతీంద్ర షిరిడీకొచ్చినప్పుడల్లా బాబాసాహెబ్ తర్కాడ్. అతని కుటుంబం షిరిడీకొచ్చి ఇక్కడే వుండేవారు. అక్కడ వున్న భక్తులందరూ ఒకే మనస్తత్వము గలవారు. దైనందిన కార్యక్రమాన్ని రూపొందించారు. ఉదయాన్నే లేచి కాకడ హారతికి హాజరయ్యే వారు. హారతి తర్వాత వాడకు తిరిగివచ్చేవారు. బాబా లెండీబాగ్‌కు వెళ్ళేంత వరకు కాచుకొని వుండేవారు. బాబా ఊరేగింపు వాడకు చేరుతూనే వారంతా వచ్చి బాబా దర్శనం చేసుకునేవారు. లెండీబాగ్ నుండి బాబా తిరిగొస్తూనే మరీ దర్శనం చేసుకునేవారు. అన్ని హారతులకు హాజరయ్యేవారు.

సాయంకాలం సద్గ్రంధ పఠనం, పారాయణాలుండేవి. రామాయణం ఏకానాధుని భాగవతం, యోగ వాశిష్టం పఠించి చర్చించుకునేవారు రాత్రివేళ భజనలు చేసేవారు. సాధారణంగా భీష్మ పాడేవాడు.

పరమభక్తుడైన స్వామి శరణానందుడు ఇదే వాడలో వుండేవాడు. ఇతడు తన 74వ ఏట అనగా 1783 వరకు చనిపోయే వరకు షిరిడీని దర్శిస్తూ వుండేవాడు.



ఈ వాడలో ఇంకొంతమంది భక్తులు ఉండేవారు. ఈ వాడను ఆర్.ఎస్.నవాల్కర్ అనునతడు 1924 సెప్టెంబర్ 30 తారీఖున కొన్నాడు. వి.ఎన్.గోరక్షకార్ అనునతడు నవాల్కర్ వారసులను ఒప్పించి వాడను సంస్థాన్‌కు బహుమతిగా ఇచ్చునట్లు సలహా ఇచ్చాడు. ఈ వాడ 1939లో సంస్థాన్‌కు బహూకరింపబడింది. 1941లో సంస్థాన్ వారు భక్తులుండేందుకు నాలుగు డబుల్ బెడ్‌రూమ్‌లను ఏర్పాటు చేశారు. 1980 వరకు భక్తులు ఈ వాడలో వుండేవారు. తరువాత దీనిని పి.ఆర్.ఒ. కార్యాలయంగా మార్చుకున్నారు. సంస్థాన్ వారు గ్రామ సుందరీకరణను చేపట్టినప్పుడు ఈ వాడను పడగొట్టారు. (1998-99) దురదృష్టవశాత్తు ఈవాడ నేల మట్టం అవుతూనే షిరిడీ చరిత్ర ఎంతో మరుగున పడింది.

## దీక్షిత్ వాడ

ఈవాడ దక్షిణముఖమై వున్న రెండంతస్తుల భవనము. దీంట్లో ఒక పెద్దహాలు వుండేది. 1950లో దీన్ని ప్రసాద నిలయంగా వాడేవారు. ఇప్పుడది మ్యూజియమ్. హాలుకు ఆనుకొని వున్న గదులను రీడింగ్ రూములుగా వాడేవారు. ఇప్పుడు వాటిని ప్రథమ చికిత్స కేంద్రాలుగాను, రక్తదాన శిబిరాలుగాను వాడుతున్నారు. మొదటి అంతస్తులోని గదులను సంస్థాన్‌వారు పాత రికార్డులు, పేపర్లు భద్రపరిచేందుకు వాడుతున్నారు.

పరమభక్తుడైన కాకా దీక్షిత్‌ను గురించి చెప్పటానికి నాకు మాటలు రావటం లేదు. బాబాకు, కాకా దీక్షిత్‌కు మధ్య వున్న ఋణానుబంధాన్ని గురించి, కాకా దీక్షిత్ గురుభక్తి గురించిన కొన్ని ముఖ్యాంశాలను పేర్కొంటున్నాను. కాకాదీక్షిత్ 1909నవంబర్2వ తారీఖున ప్రప్రధమంగా షిరిడీని సందర్శించాడు. బాబా దివ్యత్వానికి, దయకు ముగ్ధుడై తన జీవిత గమనాన్నే శాశ్వతంగా మార్చుకున్నాడు. మరీ డిశంబరులో షిరిడీని దర్శించాడు. అప్పుడు జీవితాంతం బాబా పాదాల చెంత గడపాలని అనుకున్నాడు.

తన కంపెనీకి చెందిన 25 షేర్లను అమ్మి ఒక టన్‌షెడ్‌ను నిర్మించాలనుకున్నాడు. తరువాత టన్‌షెడ్‌కు బదులుగా ఒక వాడను భక్తుల వాడకం కోసం నిర్మించాలని నిశ్చయించుకున్నాడు. డిశంబర్ 9వ తారీఖున బాబా అనుమతి పొందాడు. పునాదిరాయి వేశారు. అతని సోదరుడు కూడా అక్కడ ఉండటం తటస్థించింది. ఇరువురు రేయింబవళ్ళు శ్రమించారు. తత్ఫలితంగా వాడ ఆరు నెలలలోపునే పూర్తయింది. 1911 శ్రీరామనవమి రోజున గృహప్రవేశం ఆగమ ఆచారాన్ని అనుసరించి జరిగింది.

దీక్షిత్ ఉన్నత విద్యావంతుడు. ముంబాయిలో ప్రఖ్యాత వకీల్. ఇతడు మంచి ధనవంతుడు. ముంబాయిలోను, లోనోవాలాలోను మంచి ఆస్తి వున్నవాడు. రాజకీయంగా ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌లో వుండేవాడు. బాంచే శాసనమండలి సభ్యుడుగా ఎన్నికైనవాడు. ఇతడు సాధించిన ఘనకార్యాల పట్టిక సుదీర్ఘమైనది. మానవుడు ఆశించే ప్రతిదీ వుందని చెపితే సరిపోతుందనుకుంట. దీక్షిత్‌కు పేరు ప్రఖ్యాతలు, సంపద కలిగినటువంటివాడు అయినా అంతా వదిలేసి షిరిడీలో ఉండాలనుకున్నాడు. చాలామంది "సాయిబాబా అనే ఫకీరు అతనిపై మంత్రోచ్చాటన చేసి షిరిడీకి లాక్కున్నారు. అతనికి పిచ్చి పట్టింది." అనుకునేవారు. నిజం చెప్పాలంటే దీక్షిత్ బాబా మైకంలో పడి పిచ్చివాడయ్యాడు.

బాబా బాహాటంగా ప్రత్యేకంగా "కాకా! నీకెందుకింత చింత విచారము? నీ ఆందోళనలు, బాధ్యతలు నావి." కాకాను అడిగాడు. బాబా సలహా ఇచ్చినట్లే కాకా షిరిడీలో వుండి గ్రంథాలను అధ్యయనం చేశాడు. భక్తులకు ఏమైనా అనుమానాలొస్తే బాబా దీక్షిత్ దగ్గరికి పంపేవాడు. అతడు చదివే గ్రంథంలోనే వారికి పరిష్కారం, సమాధానం దొరికేది.



న్యాయవాదవృత్తిలో దీక్షిత్ లేనందువల్ల అతని ఆదాయం సన్నగిల్లింది. అయితే దానివల్ల అతడు దుఃఖించలేదు. నిరాశ చెందలేదు. దీక్షిత్ తన తనువు, మనస్సు, ధనాన్ని ఇచ్చేసి సంపూర్ణ శరణాగతినొందాడు. సంపూర్ణ వైరాగ్యాన్ని అలవరచుకొన్నాడు.

ఈ వాడలోని పై అంతస్తులో గల చిన్న గదిని ఏకాంత ధ్యానం కోసం వాడుకునేవాడు. బాబా కాకాతో "కాకా! నీవాడలోని పై అంతస్తులో వుండు. అక్కడికి ఇక్కడికి వెళ్ళవద్దు. ద్వారకామాయికి కూడా రావద్దు." అనేవాడు. తొమ్మిది నెలలు బాబా మాటను శిరసావహించాడు. భాగవతంలోని 10వ స్కంధాన్ని, ఏకనాథ్ భాగవతంలోని 11వ స్కంధాన్ని క్రమంగా చదివేవాడు. వీటిని బాబా 'బృందావన్ పోతి' అని పిలిచేవాడు. ఇతర గ్రంథాలను చదివి వాటిపై చర్చ జరిపేవాడు బాబా కాకాకు 9 నెలల సాధననిచ్చాడు. మిగతావారికి సంవత్సరాలు కేటాయించాడు. తల్లి మాదిరి బాబా 9 నెలల తర్వాత 'నవ దీక్షిత్'ను కన్నాడు. కాకా వివేకం, వైరాగ్యం, ప్రశాంతత, దయ, కరుణ, చెదరని భక్తితో విరాజిల్లాడు.

బాబా ధబోల్కర్‌తో "దీక్షిత్ మంచివాడు. అతనితోనే వుండు" చెప్పేవాడు. అందువల్ల దభోల్కర్ ఎప్పుడు షిరిడీ వచ్చినా దీక్షిత్‌వాడాలో వుండేవాడు. ఒక సందర్భంలో అతడు, ఇతర భక్తులు ఈ వాడపై అంతస్తులో కూర్చొని వున్నారు. ఒక పాము కిటికీకున్న బొరియ ద్వారా వచ్చి చుట్ట చుట్టుకొని కూర్చుంది. వెంటనే దాన్ని గమనించి చంపటానికి కర్రలు తేవడానికి పరుగెత్తారు. అయితే అది వెనుకకు మళ్ళీ ప్రాకుతూ వెళ్ళిపోయింది. మరుసటి రోజు వారు బాబాను అడిగారు. ఆ పామును చంపివుండాల్సింది. అప్పుడు బాబా "అన్ని జీవరాశులలో భగవంతుడు ఉంటాడు. అది పాము కాని తేలు కాని. ఆయన ఆజ్ఞలేనిది ఏ జీవి పనిచేయదు. అన్ని జీవ రాశులపై దయ కలిగి ఉండాలి. ప్రేమ చూపాలి" అని సమాధానమిచ్చాడు.

మొదటి నుండి బాబా "నా కాకాను విమానంలో తీసికెళతాను" అనేవాడు. విమానం దేవతల రథం. ఆకాశంలో పయనించే వాహన నౌక అది. దానంతకదే కదులుతుంది. దిశను మార్చుకుంటుంది. తుకారాం కూడా విమానంలో స్వర్గానికెళ్ళాడు. 1926 జూలై 5వ తారీఖున దీక్షిత్ దభోల్కర్‌తో ట్రైనులో ఉన్నప్పుడు "అన్నా సాహెబ్, బాబా ఎంత దయామయుడో, ఒక్క నిమిషం కూడా లేచి వుండకుండా మనకోసం ట్రైన్ను పంపించాడు. ఇది సాయి దయ" అని ధబోల్కర్‌తో అన్నాడు. ఈ మాటలు చెప్పి శాశ్వత నిద్రలోకి జారుకున్నాడు. భయం లేదు. పోరాటం లేదు. ఆందోళన లేదు. పరమశాంతిని పొందాడు.

మూడవ వాడ బూటీవాడ (ఫోటో 5.3) దీని వివరాలు 'శ్రీ చే సమాధి మందిర్ లేక దగ్గివాడ అలియాస్ బూటీవాడ' శీర్షిక క్రింద ఇవ్వబడ్డాయి.

**తాకియా లేక అ మావ్ షర్**

ఫకీరు వినియోగించే విశాలమైన గది ఇది. వారు తీర్థ యాత్రలకు వెళ్ళినప్పుడు వారి ప్రయాణాన్ని నిలుపుదల చేసి ఈ తాకియాలో వుండేవాడు. అప్పుడప్పుడు బాబా కాళ్ళకు గజ్జెలు కట్టి నాట్యమాడేవాడు.

శ్రీ సాయి సచ్చరిత్ర అధ్యాయం 5

సమాధి మందిరపు ఉత్తర గోడపై వున్న 'నిష్క్రమణ ద్వారం' ముందు ఈ తాకియా వుండేది. తరువాత ఈ గదిని ఊదీని పంచే కేంద్రంగా వారారు. కాకడ్ హారతి తర్వాత ఈ గదిని ప్రసాదం, తీర్థం పంచే దానికి వాడేవారు. ఈ మధ్య ఈ గదిని ప్రకటన కేంద్రంగా వాడుతున్నారు.



## అధ్యాయం 6

### లెండీబాగ్ దారిలో వున్న సమాధులు

50వ దశకంలో పెక్కు ధగ్గాసులు ఇచట వుండేవి. ధగ్గా అంటే ఒకరకమైన సమాధి, ఈ ధగ్గాసులన్ని బహుశ షిరిడీలో వున్నటువంటి చాలామంది గోసావీలని, అప్పుడు అచట నీటి ఊట (జలయంత్రం) వుండేది. ఇప్పుడు ఆ స్థలం ముందు 4వ గేటు అని వుంది.

**హాజి అబ్దుల్ బాబా**

అబ్దుల్‌బాబా ఖండేష్‌లోని నాందేడ్ నివాసి. అతడు 1889లో ప్రప్రధమంగా షిరిడీకొచ్చాడు. అతడు అమిరుద్దీన్ ఫకీర్ సంరక్షణలో వుండేవాడు. అమిరుద్దీన్‌కు బాబా స్వప్న దర్శనమయింది. ఆ దర్శనంలో బాబా అతనికి రెండు మామిడి పండ్లనిచ్చి అబ్దుల్‌కు ఇమ్మన్నాడు. అబ్దుల్‌ను షిరిడీకి పంపమన్నాడు. ఫకీర్ అలాగే చేశాడు. అబ్దుల్ షిరిడీకి వచ్చాడు.

మ్యూజియమ్‌కు ఎందురుగా కుడిప్రక్క వున్న సమాధి మొదటి సమాధి (ఫోటో 6.1, 6.12) ఇతడు బాబాకు ముఖ్య సేవకుడు, ఉదయం నుండి షిరిడీని శుభ్రపరిచేందుకు శ్రమించే వాడు. బాబా అవసరాలను తీరుస్తూ ఉండేవాడు.

బాబా సంరక్షణలో అతడు ఆధ్యాత్మికంగా ఎదిగాడు. బాబా అతన్ని ప్రతిరోజు ఖురాన్ను చదవమనేవాడు. ధ్యానించమనేవాడు. బాబా చెప్పింది ప్రతిదీ వ్రాసే అలవాటు అబ్దుల్‌కు ఉండేది. బాబా మహా సమాధి తర్వాత ఈ ప్రతిని భవిష్యత్ చెప్పేందుకు వాడేవాడు.

1954 ఆగస్టు 16వ తారీఖున అతడు సమాధి చెందాడు. అతని వంశస్థులు ఆ సమాధిని కాపాడుతూ వుంటారు. అతని వంశీకుడైన ఘనీభాయ్‌కి బాబా సమాధిని శుభ్రం చేసి పూజ చేసే గౌరవం దక్కింది. ఈ కర్మకాండ ప్రతిరోజున ఉదయం 10 గంటలకు చేసేవాడు. షిరిడీలో శ్రీరామనవమి రోజున ఉరుసు జరిగేది. 'ఉరుసు చందన ఊరేగింపు' శీర్షిక క్రింద ఈ ఉత్సవాన్ని గురించి వివరించారు.

## భావూ మహరాజ్‌కు. భార్ సమాధి

ఈ సమాధి నానావలీ సమాధికి ఆనుకొని వుంది. (ఫోటో 6.2) భావూ మహరాజ్ కుంభార్ యుక్త వయస్సు నుండే అత్యున్నత ఆధ్మాతికవేత్త, సన్యాసి. ఇతని పూర్వీకులు కైరీనీమ్‌గావన్ అనే ఒక చిన్న గ్రామములో నివసించవారు. వృత్తిరీత్యా కుమ్మరులు. అందువల్ల ఇంటిపేరు అలా వచ్చింది. ఆ గ్రామం నుండే భావూ మహరాజ్ షిరిడీ కొచ్చాడు. తిరిగి వెనక్కి వెళ్ళలేదు.

షిరిడీలో శని ఆలయం దగ్గర వుండేవాడు. మిగతా సమయాలలో రహతాకు వెళ్ళేదారిలో వున్న మర్రిచెట్టు క్రింద వుండేవాడు. అప్పుడప్పుడు రహతా, సవోరి, నీమ్‌గావన్, ఇతర పొరుగు గ్రామాలకు వెళుతుండేవాడు. తిరిగి షిరిడీకి వచ్చేవాడు.

అతడు భిక్షను స్వీకరించేవాడు. స్వీకరించిన భిక్షతో బ్రతికేవాడు. ఇతరుల అవసరాలకు స్పందించేవాడు. అప్పుడప్పుడు భిక్షను అడిగేవాడు లేక సందర్శక భక్తులను డబ్బు అడిగేవాడు. డబ్బును స్వీకరించిన వెంటనే పేదలకు, ఇళ్ళు లేనివారికి పంచిపెట్టేవాడు. కొన్ని సందర్భాలలో కొంత సొమ్ము దగ్గరపెట్టుకుని చక్కెర కొని పిల్లలకిచ్చేవాడు. మరికొన్ని సందర్భాలలో మందులు కొనేవాడు. ఆ మందులను పిల్లలకు డాక్టర్లు వ్రాసి యిచ్చిన ప్రకారం పిల్లల తల్లులకిచ్చేవాడు. బట్టలు, దుప్పట్లు తనకు వచ్చిన వాటిని అవసరమైన వారికిచ్చేవాడు. అన్ని జీవరాశులను ప్రేమించేవాడు. చెట్టుకు దుప్పటి కప్పేవాడు. చెట్టు కూడా చలితో బాధపడుతుందని భావించేవాడు.

భావూ మహరాజ్‌కు ప్రతి ఒకరితో సత్సంబంధాలుండేవి. మృదువుగా, మర్యాదగా మాట్లాడేవాడు. గ్రామస్థులు, సందర్శక భక్తులు ఇష్టపడేవారు. గౌరవించేవారు. అప్పుడప్పుడు తుంటరులు అతనితో కొట్లాడేవారు. అతడు స్వీకరించిన ధనాన్ని, బట్టలను దొంగిలించేవారు. బాధపడేవాడు కాదు. వారి పట్ల వైరం పెంచుకునేవాడు కాదు.



ఏదీ దాచుకునేవాడుకాదు. అతని భౌతిక సంపద అంతా ఒక కర్ర కాటన్ ధోవతి, కాటన్ తలపాగా, మొల ధోవతి మాత్రమే. భుజంపైన గొర్రె వున్నితో నేసిన కంబళి వుండేది.

## అతని దైనందని కార్యక్రమము

భావూ మహరాజ్ షిరిడీని శుభ్రం చేయుటలో తేలిక లేకుండా వుండేవాడు. ఉదయం 8గం॥, మధ్యాహ్నం 2గంటల మధ్య షిరిడీలోని ప్రతి వీధిని చిమ్మేవాడు. ఇదంతా తన బ్లాంకెట్‌తోనే చేసేవాడు. అంతేగాక ప్రతి తూమును శుభ్రం చేసేవాడు. ఆడవారు పాత్రలు, బట్టలు కడిగే 'మూరీ'ని శుభ్రం చేసేవాడు. అందువల్ల తూముల్లో మూరీలలో మురికి పేరుకునేది కాదు. సాయంకాలం లోపునే వీధులు చిమ్మేవాడు. తూములలో తేలాడే చెత్తచెదారాన్ని తొలగించేవాడు. వర్షం వస్తున్నా, ఎండ కాస్తున్నా తనదైనందిన కార్యక్రమాన్ని వీడే వాడుకాదు.

ఉదయం 5గంటలకే వెళ్ళి బాబా దర్శనం చేసుకునేవాడు. చాలా రహస్యంగా చేసుకునేవాడు. దినానికి ఎన్నోసార్లు వెళ్ళి దర్శనం చేసుకున్నా బాబా నోటమాటగానో, నిశ్శబ్దంగానో సంభాషించేవాడు. అతడు ఎప్పుడు దర్శనానికి వెళ్ళింది ఇతర భక్తులకు తెలిసేదికాదు. బాబా ఇచ్చే ఆధ్యాత్మిక మార్గదర్శనం అర్థమయ్యేదికాదు.

బాబా ఇలా చేయటం స్పష్టంగా తెలిసినప్పటికీ భావూ మహరాజ్ బాబాతో తన ఆధ్యాత్మిక సమావేశాలను తనలోనే నింపుకునేవాడు. ఎవరికి చెప్పేవాడుకాదు. ఒకసారి బుట్టి సాహెబ్ ఇతన్ని ఆ విషయం గురించి అడిగాడు. భావూ మహరాజ్ నవ్వి "నా తండ్రి నాకు అతని రొట్టెలో పావువంతు ఇచ్చి తియ్యటి కథలు చెపుతాడు" అన్నాడు. బాబా మహాసమాధి చెందిన తర్వాత భావూ మహరాజ్ రోజు ఎన్నోసార్లు సమాధి దర్శనం చేసుకునేవాడు. ఇది రహస్యంగా చేసేవాడు. ఎప్పుడు దర్శనానికి వెళ్ళి నది ఎవరు చెప్పలేకపోయేవారు బాబాకు, భావూ మహరాజ్‌కు మధ్య ఋణాను బంధాలు గాఢంగా వుండేవి.

భావూ మహరాజ్ సమాధి చెందే ముందు వారంలో అతడు జబ్బు పడ్డాడు. ఆకలి కోల్పోయాడు. ఏమీ తినేవాడుకాదు. నీరు ఎక్కువ త్రాగాడు. అతనిలో డయాబటీస్ లక్షణాలు కనిపించాయి. రఘువీర్ బి.పురంధరే, సగుణమేరునాయక్‌లు అతన్ని జాగ్రత్తగా చూసుకునేవారు. 1860 శకం 12వ తారీఖు బుధవారం అనగా 1937 ఏప్రిల్ 27వ తారీఖున చైత్ర కృష్ణ పక్షం రోజున తుది శ్వాస విడిచాడు. అతని మరణ వార్త దావానలంలా వ్యాపించింది. భక్తులంతా గుమిగూడి లెండీభాగ్ దారిలో వేపచెట్టు క్రింద సమాధిని కట్టారు.

1937 మే నెల 7వ తారీఖున (చనిపోయిన 12వ రోజు) ఈ సన్యాసి గౌరవార్థం గొప్ప విందు ఏర్పాటు చేశారు. మరుసటిరోజు (13వ రోజు) నమకొక 'షీరా' విందు ఏర్పాటు చేశారు. భక్తులెంతోమంది తృప్తిదీరా ఆరగించారు. ఆ శుభ దినాన సంత్ భావూ మహరాజ్ కుంభార్‌కు గౌరవార్థంగా సమాధి మందిరం ఫోటో గ్రాఫ్ గ్యాలరీలో అతని చిత్తరువును పెట్టారు.

ప్రతి సంవత్సరం చైత్రమాసంలో షిరిడీ సాయిబాబా సంస్థాన్ వారు అతని పుణ్య తిథిని జరిపి గొప్ప విందు ఏర్పాటు చేస్తుంటారు. ఎవరైనా ఇందులో పాల్గొనవచ్చు. ఈ రోజుకు ఎంతోమంది తల్లులు తమ పిల్లలను తెచ్చి అతని సమాధిపై పెడుతుంటారు. సమాధి నుండి కొంత ధూళిని తీసికొని పసివాడి నొసటికి పట్టించి ప్రార్థన చేసుకుంటారు. వారి పిల్లవాండ్లు అతనిలా పెరగాలని కోరుకుంటారు.



## నానావళీ సమాధి

శంకర్ నారాయణ్ వైద్య బాబాకు అత్యంత భక్తుడు. అయితే అతని భక్తిని చాలామంది ఇతర భక్తులు తప్పుగా అర్థం చేసుకున్నారు. రెండు కక్షి గ్రూపులుండేవి. ఒక వర్గం వారు అతన్ని గౌరవించే వారు. రెండవ గ్రూపు వారు ఇతడు అందరికి ఇబ్బంది కలిగించీ వాడుకునేవారు. నానావళీ ఒక అవధూతలాగ వుండేవాడు. భక్తులకు ఇబ్బంది కలిగించే వింత పనులు చేసేవాడు. నోటిలో తేళ్ళను పెట్టుకునేవాడు. మురికి కాలువ నీరు త్రాగేవాడు. అప్పుడప్పుడు భక్తుల చెంపై కొట్టేవాడు. మరొకసారి భక్తులతో కొట్లాటకు దిగేవాడు. బాబా అతన్ని మందలిస్తూ "నీవు ఇలా ప్రవర్తిస్తే, భక్తులు షిరిడీ రావటం మానేస్తారు." చెప్పేవాడు. ఒకసారి తన శరీరానికి మురికిని పులుముకునేవాడు. ఇది పిల్లలకు వినోదదాయకంగా వుండేది. పిల్లలతో ద్వారకామాయి కెళ్ళి గందరగోళాన్ని సృష్టించేవాడు. నానావళి బాబాను 'కాకా' అని పిలిచేవాడు. బాబాకు అతడెంతో ఇష్టం. నానావళి మొదట షిరిడీ వచ్చినప్పుడు బాబా "నానావళీ! నిన్ను తాళం వేసి బంధిస్తాను. తాళం చెవి నీ దగ్గరే వుంటుంది. నన్ను మోసగించకు. నిన్ను నేను మోసగించను" అని చెప్పాడు. ఈ మాటలు వారి మధ్య వున్న ఋణాను బంధాన్ని తెలియజేస్తాయి.

ద్వారకామాయిలో ఒక క్రమ పద్ధతిని పాటించటానికి ఆసక్తి చూపేవాడు. ప్రతి భక్తునికి బాబా దర్శనమయ్యేటట్లు చూసేవాడు. అతడు మంచి ధృడకాయుడు. శరవేగంగా నడిచేవాడు. పరుగెత్తేవాడు. ఒకసారి జ్యోతీంద్రకు ఒక చమత్కారాన్ని చూపించేందుకు చావడికి తీసికెళ్ళాడు. ఇరువురు చావడికెళ్ళాడు. నానావళి గంతేసి, పరిమాణాన్ని తగ్గించుకొని గాజు గ్లోబులో కూర్చున్నాడు. అతడు ఒక కోతిలాగ కనిపించాడు. అప్పుడప్పుడు తన పాంట్ వెనుక భాగంలో తోక వలె ఒక చింపిరి గుడ్డ కట్టుకునేవాడు. హనుమాన్ మునుగును ధరించేవాడు. పిల్లలందరిని పిలిచి వారితో సభా మంటపానికెళ్ళి రచ్చ చేసేవాడు. శ్రీరామునిపై హనుమాన్‌కున్న భక్తి ఎంతో అంత అతని భక్తి ప్రేమలు బాబాపై వుండేవి.

ఒకసారి నానావళి బాబా దగ్గరికొచ్చి చేయి పట్టుకొని లేవమనేవాడు. తరువాత ఆ గద్దెపై ఒక నిమిషం పాటు కూర్చోమనేవాడు. అతని ముందు సాష్టాంగ పడి, 'ఓ ప్రభూ' ఈ ఆసనంపై కూర్చోవటం నీకు మాత్రమే తగును. నీ దివ్యత్వానికి సరిపోతుంది. నా స్థానం నీ పాదాలచెంత మాత్రమే" అనేవాడు. ఈ లీల గురించి శ్రీసాయి సచ్చరిత్ర 10వ అధ్యాయంలో చెప్పబడింది.

బాబా మహాసమాధి చూసి నానావళి దుఃఖంతో కకలావికలమైనాడు. బాబాలేని జీవితం వ్యర్థం అనుకొని జీవించకూడదనుకున్నాడు. బాబా మహాసమాధి చెందిన 13వ రోజున "కాకా, కాకా" అని ఏడ్చి తన శరీరాన్ని వదిలాడు. అతని శరీరంపైననే అతని సమాధిని నిర్మించారు. (ఫోటో 6.3 6.32) ఇతని సమాధి అబ్దుల్ బాబా సమాధి ప్రక్కనే వుంది.

**వి.పి. అయ్యర్ సమాధి**

నానావళీ సమాధి వెనుక (ఫోటో 6.4) అయ్యర్ సమాధి వుంది. అతడు తన భార్య. ఆరు మంది పిల్లలతో లక్నోలో నివసించేవాడు. అయ్యర్ దయార్ద్ర హృదయుడు. ప్రేమాభిమానాలు కలిగినవాడు. బాబా భక్తుడు. బాబాను మిక్కుటముగా ప్రేమించేవాడు. ఒకసారి బాబాను గురించి తప్పుగా మాట్లాడం విని ఓదార్చలేనంతగా ఏడ్చాడు.

వృత్తిరీత్యా చక్కెర సాంకేతిక నిపుణుడు. ఆ రోజుల్లో ఉద్యోగం ఒప్పదంపై దొరికేది. అందువల్ల ఋతువు అయిపోయేంత వరకు వివిధ చక్కెర కర్మాగారాలకెళ్ళి పని చేయవలసి వచ్చేది. 1943లో ఉద్యోగ ఒప్పందం దొరకనందున గడ్డుకాలాన్ని ఎదుర్కొన్నాడు. ఈ విషయం అతన్ని బాధించలేదు. విచారించవద్దని కుటుంబీకులకు చెప్పాడు. అతనికేదీ మంచిదో బాబాకు తెలుసన్నాడు.



1944లో కోపర్‌గావన్ దగ్గర గల లక్ష్మివాడి చక్కెర కర్మాగారంలో ఉద్యోగం వచ్చింది. చాలా సంతోషపడ్డాడు. షిరిడీకి దగ్గరగా బాబా పిలిపించుకున్నాడని కుటుంబానికి, మిత్రులకు చెప్పాడు. బాబాకు అత్యంత భక్తుడైనందున తరచు షిరిడీ సందర్శిస్తుండేవాడు. ఉద్యోగ ఒప్పందం మే 7వ తారీఖు వరకు కొనసాగింది. మిగతా జీవితాన్ని షిరిడీలోనే గడపాలని నిశ్చయించుకున్నాడు.

మే 27వ తారీఖున తన షిరిడీ సందర్శనలో జబ్బు పడ్డాడు. కలరా అని వ్యాధి నిర్ధారణ అయింది. అతనికి చికిత్స చేయటానికి డాక్టరును పిలిపించారు. అతని పరిస్థితి మరింత అధ్వాన్నమయింది. అసంపూర్ణ స్మృతిరాహిత్యంలోకి వెళ్ళిపోయాడు. కళ్ళు మూసుకొని పడుకొన్నాడు. కళ్ళు తెరచిన వెంటనే బాబా చిత్తరువును ప్రేమ పూర్వకంగా చూశాడు. ఆ చిత్తరువును హత్తుకొని, "బాబా! సాయిబాబా" అంటూ తుదిశ్వాస విడిచాడు. గ్రామస్థులు అతన్ని మిక్కుటంగా ప్రేమిస్తున్నందున షిరిడీలో అతనికి సమాధి నిర్మించమని సంస్థాన్ దారిని అర్థించారు.

**తాత్యాకోట్‌పాటిల్ సమాధి**

ఈ సమాధి చివరి సమాధి (ఫోటో 6.5) లెండీబాగ్ కాంపౌండ్ గోడకు ప్రక్కనే వుంది. బైజమ ముద్దుల తనయుడైన తాత్యా 1945 మార్చి 12వ తారీఖున మృతి చెందాడు. జన్మతః బాబా దయకు పాత్రుడైనవాడు. తాత్యాకు, బాబాకు మధ్య ప్రేమ సంబంధం వుండేది. తాత్యా ఇల్లు వదిలి 14 సంవత్సరాలు బాబా చెంత ద్వారకామాయిలో నిద్రించేవాడు. తాత్యా కోసం తన జీవితాన్నే ధారపోశాడని అనుకుంటూ వుంటారు. తాత్యా జబ్బు నుండి కోలుకొని ప్రశాంతమైన, ఫలవంతమైన జీవితాన్ని గడిపాడు.

తాత్యాకు ముగ్గురు భార్యలు. మొదటి భార్యకు పిల్లలు లేరు. రెండవ భార్యకు ఒక కుమార్తె, మూడవ భార్యకు ఒక కుమార్తె, ముగ్గురు కుమారులు కలిగారు. తాత్యా యోగక్షేమాలను చూసుకుంటానని అతనికి సంతానం ఇస్తానని బైజమాకు బాబా వాగ్ధానం చేశాడు.

దురదృష్టవశాత్తూ అతడు పుట్టిన తేదీ. అతని జీవిత విశేషాలు ఏమీ తెలియవు. బాబా "ఋణానుబంధం" అన్న గ్రంథంలో తాత్యాకు, బాబాకు మధ్యగల ఋణానుబంధం వివరాలు ఇవ్వబడినవి. అతని వంశస్థులు షిరిడీలో ఫలవంతమైన జీవితాన్ని గడుపుతున్నారు.

## లెండీమార్గం

దినానికి రెండుసార్లు బాబా లెండీబాగ్‌కు వెళ్ళేవాడు. మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా వెళ్ళేవాడు. ఉదయం 9 గంటలకు చిన్న దర్బార్ అయిన తర్వాత కావలసిన భక్తులతో వెళ్ళేవాడు. నానా సాహెబ్ నిమోంకర్ కుడిప్రక్కన గోపాల్‌రావు బుట్టి ఎడమ ప్రక్కన వుండేవారు. చంక క్రింద చేయి పెట్టుకొని బాబాను పట్టుకుని వుండేవాడు. బాబాపై బుట్టికి ఎంతో గౌరవం. బాబా పాదాలనే చూస్తుండేవాడు. నేరుగా బాబాతో మాట్లాడేవాడు కాదు. బాబా వెనుక భాగోజి షిండే అల్లిన గొడుగు పట్టుకొని వుండేవాడు. ఇది బాబా పరివారము. గదాధరులు తమ యూనిఫామ్‌లో జయజయధ్వానాలు చేస్తూ బాబాను అనుసరించేవారు.

వారు ద్వారకామాయి నుండి బయటికొచ్చి గురుస్థాన్ ముందున్న మూలలకెళ్ళేవారు. అచట బాబా గురుస్థాన్‌కు ముఖమై నిలబడి తన కుడి చేత్తో సైగలు చేసేవాడు. సాఠెవాడాలో వున్న భక్తులు ఊరేగింపు రాక కోసం వేచి వుండి బాబా వస్తూనే బాబా పాదాలకు సాష్టాంగ నమస్కారం చేసుకునేవారు. షిరిడీకి సందర్శనార్థమై వచ్చిన భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బాబాకు నమస్కరించేవారు. బాబా లెండీబాగ్‌కు వెళ్ళేటప్పుడు, తిరిగి వచ్చేటప్పుడు ఇలా జరిగేది.

ఊరేగింపు ఎడమవైపుకు తిరిగి ఎలాజి గారి ఇంటికెళ్ళేది. అచట కొంతసేపు అతని ఇంటి గోడపై విశ్రాంతి తీసుకునేవాడు. కుటుంబీకులు పాదుకలను ఆ పవిత్ర స్థలంలో పెట్టేవారు. నలుపు, తెలుపులో వున్న లెండీ ఊరేగింపు చిత్తరువు బాబా ఆ ఇంటినానుకొని విశ్రాంతి



తీసుకుంటున్నట్లు చూపిస్తుంది. తరువాత విఠల్ మందిర్‌కు వెళ్ళేవారు. అది సేవాధామ్‌కు ఎదురుగా వుండేది. అక్కడ నుండి కనీఫ్‌నాథ్ మందిర్‌కు వెళ్ళేవారు. అప్పుడప్పుడు ఈ ఆలయంలో బాబా ప్రవేశించేవాడు కాబట్టి అది మంచి పవిత్రాలయమైంది. ఈ ఆలయం సేవాధామ్‌కు ఆనుకొని రోడ్డుకు అడ్డంగా వుండేది.

ఆ తరువాత 'ట్రంక్‌రోడ్' వెంబడి నడచివెళ్ళేవారు. ఆ ట్రంక్ రోడ్డును ఇప్పుడు నగర్ మన్మాడ్ రహదారి అంటున్నారు. బాబా ఒకరే లెండీ బాగ్‌లో ప్రవేశించేవాడు. భక్తులు సంగీతకారులతో సహా తమ గదులకు తాము తిరిగివచ్చేవారు. గంట తర్వాత లెండీబాగ్ బయట సమావేశమయ్యేవారు. సంగీతకారులు తమ వాయిద్యాలను వాయించేవారు. అప్పుడు బాబా బయటికొచ్చేవాడు. గదాధరులు జయజయధ్వానాలు పలికేవారు. మొత్తం పరివారమంతా ద్వారకామాయికొచ్చేది. ద్వారకామాయికి అదే మార్గంలో వచ్చేవారు.

## భిక్షామార్గం

బాబాకు ఒక ఖచ్చితమైన భిక్షామార్గం లేదు. అతనికిష్టమొచ్చినప్పుడు భిక్ష తీసుకునేవాడు. ఇలా మహాసమాధి చెందే వరకు జరిగింది. బాబా భిక్ష కోసం ఉదయం 8గంటలకే బయలుదేరేవాడు/ ఉదయం 8గంటలకే భిక్షను ఆరంభించేవాడు. గాఢమైన ఋణానుబంధం వున్న కుటుంబీకులు గల ఐదు ఇళ్ళల్లో భిక్షను స్వీకరించేవాడు. తలపై వున్న బట్టను మడచి, ముడివేసి జోలెగా చేసేవాడు. దీంట్లో కూడా ఆహారాన్ని కుడి చేతిలో గల పాత్రలో ద్రవాహారం స్వీకరించేవాడు. ద్వారకామాయి నుండి చావడి దాటి శిఖరం షిల్కే. వామనరావ్ గోండ్కర్ ఇళ్ళ మధ్య ఒక చోట నిలబడి 'భాయి భిక్ష నిమ్మ్మ" అని పిలిచేవాడు. అచట బాబా నిలబడిన అసలైన చిత్తరువు ఉంది. ఇప్పుడు దాన్ని మ్యూజియమ్‌లో పెట్టారు. శిఖరం ఇల్లు ఎడమవైపు గోండ్కర్ ఇల్లు కుడివైపు ఉండేది. అక్కడ నుండి బయ్యాజి ఇంటికెళ్ళేవాడు.

దారిలో ఒక చిన్న గుట్ట వుంది. కొద్దిసేపు అక్కడ నిలబడి పక్షులకు, కుక్కలకు, పిల్లులకు ఆహారమందించేవాడు. ఆ పవిత్ర స్థలంలో పాదుకలను ప్రతిష్ఠించారు. పాదుకలకు ఒక ప్రత్యేకత ఉంది. వాటిని రాతిపై చెక్కలేదు. రాతిలో చెక్కారు. పాదుకల ముందు ఒక పాత్ర వుంది. అందు పక్షులు, కుక్కల కోసం నీరు పెట్టేవాడు. ఈ పాదుకలిప్పుడు కొహరాలెలో శ్రీసాయి బాబా మందిరంలో వున్నాయి.

బయ్యాజి, తాత్యా ఇండ్లు ఒక దానికొకటి ఆనుకుని ఉన్నాయి. ఈ ఇళ్ళ నుండి భిక్ష గైకొని నంద్రామ్ ఇంటికెళ్ళేవాడు. తాజిమ్‌ఖాన్ దర్గా దాటి వెళ్ళేవాడు (ఫోటో 6.6). అప్పుడప్పుడు ఈ దర్గాలోకి వెళ్ళేవాడు (ఫోటో 6.62). తరువాత నంద్రామ్ ఇంటికి వచ్చేవాడు. దురదృష్టవశాత్తూ ఈ సన్యాసిని గురించిన విషయం తెలియదు. ఈ సన్యాసి కోటీ కుటుంబానికి రక్షణగా వుండేవాడు. ఒకసారి కుంభవృష్టి వచ్చి షిరిడీ వరదకు గురైందని చరిత్ర చెపుతోంది. తాజమ్‌ఖాన్ కోటే ఎస్టేట్ సంరక్షకుడు కూడా. అప్పుడతడు ఆ కుటుంబాన్ని ఇల్లు వదలి ఎత్తైన ప్రదేశానికి వెళ్ళమన్నాడు. అతనికి, కుటుంబీకులకు రగడ జరిగింది. ఆ రగడలో తాజిమ్‌ఖాన్ చనిపోయాడు. ఆ కుటుంబం తమ తప్పుకు పశ్చాత్తాపపడి అతని గౌరవార్థం దర్గాను నిర్మించారు. ఆ దర్గాను కుటుంబం వారే చూసుకునేవారు. ఇప్పుడు వారి వంశస్థులు చూస్తున్నారు. ఈ దర్గా వద్ద సంవత్సరానికొకసారి ఉరుసు జరుగుతుంది. గ్రామస్థులు ఈ సన్యాసిని ప్రార్థించి దర్గాకు కొబ్బరికాయలను అర్పించేవారు. శుభసందర్భాలలో ఇలా చేసేవారు. ముఖ్యమైన విషయం ఏమంటే బాబా ఈ సన్యాసిని గౌరవించేవాడు. భిక్షకెళ్ళినప్పుడు దర్గాలోకి వెళ్ళేవాడు.

నంద్రాం నుండి భిక్షగైకొని బాబా ద్వారకామాయికొచ్చేవాడు. వచ్చిన భిక్షను కలిపి ఒక మట్టిపాత్రలో పెట్టేవాడు. ద్వారకామాయిని చిమ్మే స్త్రీ ప్రతిరోజు కొన్ని రొట్టెలను ఇంటికి తీసికెళ్ళేది. కలిపిన ఆహారాన్ని బాబా భక్తులకు ప్రసాదంగా పంచేవాడు. మధ్యాహ్న భోజనం వేళ ప్రసాద వితరణ జరిగేది.



## భిక్షా స్వీకరణ విశిష్టత

ఉదాహరణలతో బాబా నాలుగు మహాయజ్ఞాల గురించి మనకు బోధిస్తున్నాడు. పితృయజ్ఞాన్ని మానవులు నిర్వహించాలి. స్వాహా అంటూ అగ్నిలోకి వేసే ఇంధన యజ్ఞాన్ని దేవయజ్ఞమంటారు. జంతువును బలి ఇచ్చి, భూత యజ్ఞలు నిర్వహిస్తారు. అతిథులకు ఆహారమందించటం, అన్నదానం చేయటాన్ని మనుష్య యజ్ఞమంటారు.

బాబా ప్రతిరోజు భిక్షను స్వీకరించి మన సంక్షేమం కోసం భూత మనుష్య యజ్ఞం నిర్వర్తించేవాడు. షిరిడీకి వచ్చిన భక్తులను జోలె తీసుకొని భిక్షకెళ్ళమని చెప్పేవాడు.

నంద్రాం అనే ఒక జైన మార్వాడి నుండి భిక్షగైకొని సమానత్వ దృష్టిని అలవరచుకొమ్మని బోధించేవాడు. జాతి, కులం ముఖ్యం కాదనేవాడు. అలా ఆహారాన్ని బ్రహ్మంగా స్వీకరించాలని రుచికరమైన ఆహారం కోసం వెంపర్లాట ఉండకూడదని చెప్పేవాడు. జీవితం చేదైనా, తీపైనా, భగవత్ ప్రసాదంగా స్వీకరించాలని అనేవాడు.

భిక్షా మార్గంలో బాబా ఎందుకు ప్రదక్షిణ చేసేవాడు? శ్రాద్ధ కర్మల విషయంలో మనం అపసవ్య మార్గం అవలంభించాలి. బాబా భిక్షగైకొని మన పూర్వీకులకు అర్పించాలని, ప్రతి భోజనానికి ఇలానే అర్పించాలని చెప్పేవాడు. దీనిని ఆపోషణ లేక యమకర్మ అంటారు. ప్రతి సంవత్సరం శ్రాద్ధ కర్మను చేయాలి. కొన్ని సంవత్సరాల తర్వాత మరచిపోతుంటాం కాబట్టి బాబా మనకు గుర్తు చేస్తున్నాడు.

దత్త పరంపర మధుకరి ప్రకారం ఏడు ఇళ్ళలో గాక ఐదు ఇళ్ళలో బాబా భిక్షను గైకొనేవాడు. ఈ ఐదు ఇండ్లు పంచప్రాణాలకు ప్రతీకలు. 1. ప్రాణవాయువు: ఈ ప్రాణశక్తి ఆహారాన్ని శరీరానికి పంపిస్తుంది., 2. అపానవాయువు: ఇది వ్యర్థ పదార్థాన్ని విసర్జింప చేస్తుంది., 3. సమాన వాయువు : ప్రాణవాయువు తెచ్చిన ఆహారాన్ని గైకొని జీర్ణింపజేస్తుంది., 4. వ్యానవాయువు : ఈ వాయువు ఆహారాన్ని అన్ని శరీర భాగాలకు సరఫరా చేస్తుంది., 5. ఉదానవాయువు: ఊర్ధ్వ దిశగా తీసుకుపోయేందుకు దోహదపడుతుంది.

## అధ్యాయం-7

## బాబా భిక్షగైకొనే ఐదు ఇళ్ళు

### 1.శఖరమ్ పాటిల్ షెల్కే ఇల్లు (ఫోటో 7.1)

చావడి దగ్గర పశ్చిమ ముఖ ప్రవేశ ద్వారమున్న ఇల్లు శఖరమ్ ఇల్లు. అతడు ఒక రైతు. ధనిక భూస్వామి, బాబా భక్తుడు. బాబా శఖరంని మిక్కుటముగా ప్రేమించేవాడని అతని మనుమడైన హరిభావు భార్య శకరభాయ్ పేర్కొంటూ వుండేది. బాబా అతని ఇంటికి వామన్‌రావ్ గోడ్కవే ఇంటి మధ్య కూడలిలో నిలబడి "శకరం రోటీ ఇవ్వు" అని అడిగేవాడు. హరిభావూ తండ్రి అయిన త్రయంబక్ బాబా సంస్థానానికి కొంత భూమిని విరాళంగా ఇచ్చాడని కూడా పేర్కొంది. షిరిడి బస్టాండుకు కూడా కొంత భూమిని ఇచ్చాడు. త్రయంబక్ సమాధి శకరం ఇంటి వెనుక గల నరసింహస్వామి ఆలయం కాంపౌండులో వుంది. మిగతా రెండు సమాధులు తాన్‌భాయ్ (త్రయంబక్ భార్య) రామ్‌గిర్ బువా వి. వీరిని గురించి శ్రీసాయి సచ్చరిత్ర 33వ అధ్యాయంలో తెలుపబడింది. ఆ కాలంలో షిరిడీలో చాలామంది గోసాయిలు నివసిస్తూండేవారు. వారి సమాధులు ఆ కాంపౌండ్‌లోనే వున్నాయి. దురదృష్టవశాత్తూ వారి నామధేయాలు తెలియవు.

నరసింహాలయాన్ని షెల్కే కుటుంబీకులే నిర్మించారు. ఆ కుటుంబానికి నరసింహస్వామి కులదేవత. ఒక పూజారి ప్రతిరోజు హారతితోపాటు పూజ చేసి నైవేద్యం పెడతాడు.

2000సం॥లో ఈ ఇంటిని అతడి వంశీయులు అమ్మేశారు. ఆ ప్రదేశంలో బహుళ అంతస్తు గల షాపింగ్ కాంప్లెక్స్ వెలసింది.



### 2.వామన్‌రావ్ గోడ్కర్ ఇల్లు (ఫోటో7.3)

ఈ ఇల్లు శకరం ఇంటికి ఎదురుగా కుడివైపు వుంది. వామన్‌రావ్ షిరిడీలోనే పుట్టి పెరిగాడు. అతని కుటుంబం ధనవంతమైన కుటుంబం, వారంతా రైతులు, భూస్వాములు. అతని వంశస్థులు అతనికి షిరిడీ చుట్టుప్రక్కల 500 ఎకరాల భూమి వుండేదని చెప్పారు. అలాగే లెంబీబాగ్ దానినానుకొని వున్న భూములు వారివే. వారు లెండీభాగ్‌ను మోరేశ్వర్ ప్రధాన్‌కు అమ్మారు. మోరేశ్వర్ దానిని సంస్థానానికి ఇచ్చాడు. బాబా భిక్ష గైకొనే పవిత్రమైన ఇల్లు వీరిది.

ఈ ఇంటిని గురించి శ్రీసాయి సచ్చరిత్ర 19వ అధ్యాయంలో చెప్పబడింది. బాబా ఈ ఇంటికి నిచ్చెన వేసి ఇంటిపై కప్పు మీదకు ఎక్కేవాడు. రాధాకృష్ణమాయి ఇంటిపైకప్పును దాటి ఇంటి వెనుక వైపు నుండి దిగేవాడు. ఆ సమయంలో బాబా జబ్బుపడ్డాడు. అలాగే రాధామాయి కూడా జబ్బు పడింది. మాయి జబ్బును నయం చేయమని పురంధరే బాబాను వేడుకున్నాడు. బాబా అందించిన చికిత్స అసమానమైనది.

బాబా వెంకూషింపే కంబ్లేకర్‌కు రెండు రూపాయలిచ్చి నిచ్చెన తెమ్మన్నాడు. బాబా ఎక్కువ చెల్లించాడని మిగతా భక్తులు ఆక్షేపణ చేశారు. ఏ పనైనా చేయించు కున్నామంటే దానికి సరిపడ మూల్యం చెల్లించాలని వారితో అన్నాడు. కంబ్లేకర్‌కు పిల్లలు లేరు. అతడు డబ్బు స్వీకరించాక ధనవంతుడయ్యాడు. ఇరువురు కుమారులు కూడా కలిగారు.

వామన్‌రావ్ గోండ్కర్ చక్కటి జీవితాన్ని గడిపి 1964 ఏప్రిల్ 15వ తారీఖున మరణించాడు. అతని వంశీయులు షిరిడీలో నివసిస్తున్నారు. వారసత్వాన్ని కొనసాగి స్తున్నారు. పండుగ సందర్భాలలో పల్లకి, రథం గ్రామం గుండా ఊరేగింపు పోయేటప్పుడు ఈ ఇంటి వద్ద మొదట నిలబడేవారు. బాబాకు, పల్లకి రథానికి మొదట పూజ ఒనరించే గౌరవాన్ని ఈ కుటుంబానికి దక్కింది.

## 3. బయ్యాజి అప్పాకోటే పాటిల్ ఇల్లు (ఫోటో 7.4)

ఇతని ఇంటికి 'సాయి కుటీర్' అని పేరు. ఈ ఇల్లు కోటీగల్లీ చివరలో ఉండేది. ఇతడు షిరిడీలోనే జన్మించాడు. ఇతని తండ్రి బాబాకు మంచి భక్తుడు కాబట్టి చిన్నతనం నుండే బాబాకు దగ్గరగా వుండేవాడు. అతని 11వ ఏట నుండే బాబాకు సేవ చేయటం ఆరంభించాడు. ముస్లిములు 'నమాజ్' చేసేటప్పుడు హిందువులు నిశ్శబ్ధత పాటించమని అలాగే హిందువులు ప్రార్ధన చేసేటప్పుడు ముస్లిములు నిశ్శబ్ధత పాటించమని న్యాయంగా చెప్పేవాడని బయ్యాజి పేర్కొన్నాడు. అందరికి సమానంగా తీపి పదార్ధాలను పంచి పెట్టేవారు.

ఇతడు రెవెన్యూ ఆఫీసర్‌గా, పోలీస్ ఆఫీసర్‌గా బైరగావన్‌లో పనిచేశాడు. ఇతడు చాలా ధనవంతుడు. 80 ఎకరాల భూస్వామి. ఇతనికి ప్రతి రోజు 4 రూపాయలిచ్చి, "తినవద్దు (వాడుకోవద్దు) ఖర్చు పెట్టు" అనేవాడు. అందువల్ల అతడు ఆ డబ్బును భూమిపై పెట్టుబడిగా పెట్టాడు. భూమిని ఎప్పుడు, ఎలా సేద్యం చేయాలో అతడికి సలహా ఇచ్చేవాడు. ఒకసారి బాబా సలహాను లక్ష్యపెట్టలేదు. అప్పుడు పంట రాలేదు. రూ.300/-లు నష్టపోయాడు.

బాబా మహాసమాధి జరిగేటప్పుడు అతడు బాబాతోనే వున్నాడు. బాబా అతనితో స్పష్టంగా, "నేను వెళ్ళిపోతున్నా, నన్ను వాడకు తీసికెళు ్ళ." బ్రాహ్మణులంతా నా దగ్గరే వున్నారు" అన్నాడు. బాబా తుదిశ్వాస విడిచినప్పుడు కూర్చునేవున్నాడు. నానాసాహెబ నిమ్నోంకర్ బాబా నోటిలో నీరుపోశాడు. అయితే ఆ నీరు బయట కొచ్చింది. బాబా గడ్డ క్రింద దోసిలి పట్టి ఆ నీటిని సేకరించేందుకు ప్రయత్నించాడు బయ్యాజి. బాబా అతనిపై వ్రాలి, సమాధిపొందాడు.

అతని వంశీయుడైన గోపీనాథ్‌కోటే అదే ఇంట్లో ఇంకా నివసిస్తూనే వున్నాడు. చావడి ఊరేగింపుకు షిరిడి సాయి బాబా సంస్థాన్‌వారు ఆ కుటుంబ గౌరవార్ధం పాదుకలను, సటకాను తీసికెళ్ళే భాగ్యం వారికి కలిపించారు.



## 4. బయజాభాయ్ గణపత్ కోటే పాటిల్ ఇల్లు

వీరి ఇల్లు (ఫోటో 7.5) 'సాయి కుటీర్'కు ఆనుకొని వుంది. ఈమె ధనిక భూస్వామి అయిన గణపత్ కోటేపాటిల్‌ను వివాహం చేసుకొన్న తర్వాత షిరిడీ కొచ్చింది. ఈమె విద్యుక్త ధర్మాన్ని పాటించే తర్వాత షిరిడీకొచ్చింది. ఈమె విద్యుక్త ధర్మాన్ని పాటించే ప్రేమ గల ఇల్లాలు. ఇంటి పనులన్నింటిని తానే చేసుకునేది. తన ఇంటికొచ్చే బంధువర్గానికి, వివిధ అతిథులకు వండి వడ్డించటమంటే చాలా ఇష్టం. 'ఆహారం పరబ్రహ్మం' అని ఆమెకు తెలుసు. కాబట్టి వండిన ఆహారాన్ని బాబాకు పెట్టే మొదటి స్త్రీ ఈమెయే. శ్రీసాయి సచ్చరిత్ర 8వ అధ్యాయంలో ఈమె ప్రేమ, భక్తి, సంరక్షణ గురించి చక్కగా చెప్పబడింది.

బాబా ద్వారకామాయికి రాగానే ఆమె ఇబ్బంది తొలగిపోయింది. ప్రతిరోజు భిక్షను ఆమె ఇంటి నుండి గైకొనేవాడు బాబా. బాబా స్వరం విన్న వెంటనే ఏ పని చేస్తున్నా ఆ పని వదిలేసేది. ఆమె పశువుల పాకలో వున్నా, గుర్రపు శాలలో వున్నా వదిలేసి ఇంట్లోకెళ్ళి బాబా కోసం తాజా రొట్టెలు, కూరలు తయారు చేసేది. ఆమె భక్తుల ప్రేమకు బాబా అమితానంద భరితుడయ్యేవాడు.

ఒకసారి బాబా ఆమె "భాయి, నీకేమి కావాలి? సంపదనా, సంతానమా?" అని అడిగాడు. సంకోచించకుండా తాత్యా క్షేమాన్ని కోరింది. తాత్యాకు ముగ్గురు భార్యలున్నప్పటికి సంతానంలేదని ఆమె విచారిస్తూ వుండేది.

బాబా భౌతిక రూపంలో వున్నప్పుడు అతనికి హారతి ఇచ్చేవారు. సాధారణంగా మాధవ్ అడ్కర్ హారతి జరిగేటప్పుడు బాబాకు చిలుము ఇచ్చేవారు. బాబా ఒకటి లేక రెండు దమ్ములు పీల్చి ప్రక్కనున్న వారికి ఇచ్చేవాడు.

పల్లకి ఊరేగింపులో బాబా చిత్తరువును మోసుకెళ్ళే భాగ్యాన్ని షిరిడిసాయి బాబా సంస్థాన్‌వారు తాత్యా కుటుంబీకులకు, వంశస్థులకు కల్పించారు. చావడి ఊరేగింపు గురించి ఈ క్రింద సంక్షిప్తంగా ఇవ్వబడింది.

పల్లకి ఊరేగింపు మొదలయ్యే ముందు తాత్యా మనవడైన విజకోటేపాటిల్, బయ్యాజి మనవడైన గోపీనాథ్ కోట్ సమాధి మందిరానికి వెళ్ళేవారు. పూజారి విజూకు బాబా చిత్తరువును, గోపీనాథ్‌కు పాదుకలను పెట్టెను ఇచ్చేవాడు. (ఇంత క్రితం వారే సమాధి మెట్లెక్కి తీసుకునేవారు. నాలుగు సంవత్సరాల క్రిందట దీన్ని ఆపేశారు). వారు పల్లకి వరకు తీసికెళ్ళి పల్లకీలో పెట్టేవారు. అప్పుడు పల్లకి ద్వారకామాయికి వచ్చేది. అప్పుడు విజు బాబా చిత్తరువును తీసి కొద్దిసేపు రాతిపై ఉంచేవాడు. బాబా దానిపై కొంచెంసేపు కూర్చున్న తర్వాత గర్భగుడికి తీసికెళ్ళేవాడు. చిత్తరువును మండపంలో కొద్దిసేపు ఉంచేవారు. ఆ తరువాత పల్లకి దగ్గరికి తీసికొచ్చి అందులో పెట్టేవారు. పల్లకిని ఎత్తేందుకు పల్లకి బోయీలకు విజు సూచన ఇచ్చేంత వరకు పల్లకిని ఎత్తేవారుకారు. ఏ విధంగా తాత్యా వచ్చి, బాబాను వేసి పల్లకి ఊరేగింపుకు వెళ్ళమని చెప్పేంత వరకు బాబా లేవకుండా వుండేవాడో అలాగే విజు సూచన ఇచ్చేంతవరకు పల్లకి ఎత్తబడేది కాదు. అప్పుడు పల్లకిని చావడికి తీసికెళ్ళి హారతి ఇచ్చేవారు. ఆ సమయంలో విజు చిలుము వెలిగిస్తే బాబా దాన్ని స్వీకరించి పీల్చేవాడు.

### 5. నంద్‌రామ్ మార్వాడి సంక్లీచ ఇల్లు

నంద్‌రామ్ ధనిక భూస్వామి. వృత్తిరీత్యా ఋణదాత. ఇతడు దయార్ద్ర హృదయుడు, మర్యాదస్థుడు. ఇతని తాతగారు రాజస్థాన్ నుండి షిరిడీకి వచ్చాడు. నంద్‌రామ్ 1866లో జన్మించాడు. షిరిడీలోనే పెరిగాడు. 1875లో బాబాకు దగ్గరయ్యాడు. బాబాపై అతని భక్తి అంచెలంచెలుగా



పెరిగింది. వాస్తవానికి ఇతడు తన సమయమంతా బాబాతోనే గడిపేవాడు. బాబా భిక్ష గైకొనే ఐదు ఇళ్ళలో వీరి ఇల్లు కూడా ఒకటి (ఫోటో 7.6) వీరిల్లు ద్వారకామాయికి దగ్గరున్నను ఈ ఇంటిని చివరిగా సందర్శించేవాడని చెపుతారు. బాబాకు ఈ కుటుంబంపై అమిత ప్రేమ కలిగి వుండేవాడు. నంద్‌రామ్ భార్య అయిన రాధాభాయిని 'బడీభాయి భిక్షాదే' "పెద్దక్కా భిక్షనిమ్ము" అడిగేవాడు. ఆమె భిక్ష ఇవ్వటంలో ఆలస్యమైతే ఆమెపై తిట్ల వర్షం కురింపించి ద్వారకామాయికి తిరిగి వచ్చేవాడు. ఎప్పుడైనా బాబా పురాణ్ పోరీలు తినాలనుకుంటే రాధాభాయిని పిలిచి అడిగేవాడు. రాధాభాయి ఆతృతగా పురాణ్‌పోరీలను తయారు చేసేది. తయారు చేయటానికి సమయం ఎక్కువ పట్టేది. బాబా సహనం కోల్పోయి ద్వారకామాయికి వచ్చేవాడు. పోలీలు చేసిన తర్వాత ప్లేటులో పెట్టుకొని ద్వారకామాయికి వెళ్ళేది. బాబా కొంచెం తిని మిగిలింది పంచి పెట్టేవాడు.

రాధాభాయి బాబా భక్తురాలు. బాబా తిట్లు దీవెనలని ఆమెకు తెలుసు. ప్రతి దీపావళికి ఐదు గజాల తెల్లటి బట్టకొని కఫ్నీ కుట్టి బాబాకు బహూకరించేది. వెంటనే ఎంతో సంతోషంగా దాన్ని ధరించేవాడు.

1911లో షిరిడీలో ప్లేగు ప్రబలంగా వుండేది. గ్రామస్థులు పలాయనం చిత్తగించారు. నంద్‌రామ్ కొంతమంది గ్రామస్థులను కలిశాడు. అతడి కళ్ళు ఎర్రగా వున్నాయని, ప్లేగు వ్యాధి మొదటి లక్షణమని వారు ఆయనతో చెప్పారు. భయపడి తన గ్రామమైన 'ఎక్రూకా'కు వెళ్ళాలనుకున్నాడు. గుర్రం ఎక్కి బాబా అనుమతి కోసం వెళ్ళాడు. బాబా అతన్ని చూసిన వెంటనే, "నేను చచ్చేంత వరకు నిన్ను చావనివ్వను" అన్నాడు. బాబా అతనికి ఊదీ ఇచ్చాడు. జబ్బు నుండి కోలుకున్నాడు.

మరొకసారి భయంకరమైన వ్యాధి ప్రబలింది. చాలామంది గ్రామస్థులు దాని భారినపడ్డారు. ఆ వ్యాధి వున్నప్పుడు చక్కెర తీసుకోకూడదని ప్రజల నమ్మిక. చక్కెర తీసుకున్న వారికి వ్యాధి తీవ్రమైంది. కొందరు ప్రాణాలు కోల్పోయారు. నంద్‌రామ్ క్కూడా ఈ వ్యాధి వచ్చింది/ సోకింది. వ్యాధి ప్రాథమిక లక్షణాలు కనపడగానే, నేరుగా ద్వారకామాయికెళ్ళి బాబా పాదాలను ఆశ్రయించాడు. బాబా చక్కెర ప్యాకెట్ ఒకటి తీసి అతనికిచ్చాడు. నంద్‌రామ్‌కు బాబాపై అమిత విశ్వాసము. ఒక్కసారి దాన్ని తిని వ్యాధి నుండి కోలుకున్నాడు.

నంద్‌రామ్ అవ్వగారు తన కుటుంబంలో మగ పిల్లలు పసి వయసులోనే చనిపుతున్నారని కుటుంబాన్ని కాపాడమని బాబాను కోరింది. బాబా ఆమెకు మూడు మామిడి పండ్లు ఇచ్చాడు. ముగ్గురు కుమారులు కలిగారు. ఈ 'మామిడి పండ్ల లీల' తర్వాత ఆమె కుమారులంతా బ్రతికారు.

నంద్‌రామ్ చేసిన మంచిపని ఏదంటే బూటీవాడకు ద్వారకామాయికి మధ్య వున్న భూమిని విరాళంగా ఇచ్చాడు. ఈ కార్యం దామూ అన్న ద్వారా జరిగింది. దానివల్ల సమాధి మందిరం విస్తరింపబడింది. స్వీకరించే దానికంటే ఇవ్వటమే మంచిదని విస్తరింపబడింది. స్వీకరించే దానికంటే ఇవ్వటమే మంచిదని నమ్మేవాడు మారుతి, గణపతి ఆలయాలకు మరమ్మత్తు చేశాడు. నేలపై టైల్సును పరిపించాడు. 1946 అక్టోబర్ 13వ తారీఖున మరణించాడు. అతని దాతృత్వ, సామాజిక కార్యక్రమాలను అతని వంశీయులు కొనసాగిస్తున్నారు.

As related by Nandram's grandson Dilip Sanklechr.



# అధ్యాయం-8

## షిరిడీలోని ఆలయాలు

### ఖండోబా మందిర్

ఈ ఆలయం (ఫోటో 8.1) 500 సంవత్సరాల కంటే పురాతనమైనది. దీని నిర్మాణం ఎవరికి తెలియదు. ఈ చిన్న ఆలయం బస్టాండుకు ఎదురుగా (ఫోటో 8.12) సాయినాథ్ హాస్పిటల్‌కు ఆనుకొని వున్నది. ఈ ఆలయ పూజారి మహల్సాపతి. అప్పటి నుండి నగరే కుటుంబ వంశీయుల హస్తాలతో ఈ ఆలయ నిర్వాహణ కొనసాగుతూ వచ్చింది.

ఈ ఆలయం 15' అడుగుల పొడవు, 15' అడుగుల వెడల్పు వుంది (ఫోటో 8.16) ఆలయం మధ్యలో ఖండోబా రాతి విగ్రహముంది. ఖండోబాకు ఎడమ మహల్సా వుంది. ఆమె వైశ్య కుటుంబానికి చెందిన. ఖండోబాకు కుడివైపున వనయ్ వుంది. ఆమెకురువ కుటుంబానికి చెందినటువంటిది. వారు పార్వతి, గంగ అవతార మూర్తులు. ఖండోబా శివావతారమే. మహరాష్ట్రకు అధిష్టాన దైవం.

ఖండోబా ముందు రెండు శివలింగాలున్నాయి. మహల్సా ముందు పులి, వనయ్ ముందు కుక్క విగ్రహాలున్నాయి. ఆలయ కలప ద్వారాలకు ఇనుపకంచె (గ్రిల్)ను బిగించారు. ఆలయ ద్వారాలు మూసివేసినా భక్తులు దైవ దర్శనం చేసుకోవచ్చు.

ఈ ఆలయంలో మహల్సాపతి పూజ చేసేవాడు. చాంద్‌బాయ్ పాటిల్ వివాహ బృందంతో వచ్చినప్పుడు ముస్లిమ్ ఫకీరు వారి వెంట ఉండేవాడు. ఈ ఫకీరు వెంటనే ఆలయంలోకెళ్ళాడు. తన వెనుకల ఎవరోవున్నారని గ్రహించి వెను తిరిగి ఫకీరును చూశాడు. మహల్సాపతి 'రా! సాయి మహరాజ్' అని స్వాగతించాడు. మహల్సాపతి నమస్కారం

చేసి గౌరవంతో ఫకీరును కూర్చోపెట్టాడు. పూజ అయిన తర్వాత బాబా, మహల్సాపతి చిలుము పంచుకున్నారు. మహల్సాపతి బాబాను గ్రామంలోకి తీసికెళ్ళి కాశీరామ్ షింపీకి, అప్పా జాగ్లేకి పరిచయం చేశాడు.

Shiladhi Written by Dr. Kesav B. Gavankar

తరువాత బాబా ఆలయంలోకి వెళ్ళాడు. ఏకాంతంగా వుంటుంది కాబట్టి ఫకీరుకు తగిన నివాసమని అన్నాడు. "ఏ ముస్లిము హిందూ ఆలయంలోకి ప్రవేశించడు" అని మహల్సాపతి ఆక్షేపించాడు.

శ్రీ సాయి సచ్చరిత్ర అధ్యాయం 5

ఆధ్యాత్మికాభివృద్ధికి $3\frac{1}{2}$ సంవత్సరాలు ఈ ఆలయంలో వుండమని బాబా ఉపాసనికి చెప్పాడు. మిగతాది తాను చూసుకుంటానన్నాడు. 1929లో ఉపాసని ఇటుకలు, గచ్చుతో ఆలయాన్ని పునఃనిర్మాణం చేసి బాబా దయ కోసం బాబాకు కృతజ్ఞతగా గోపురాన్ని ప్రతిష్ఠింపజేశాడు.

ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటలకు, సాయంకాలం 6 గంటలకు హారతు లిస్తారు. చంపా షష్టి పండుగ దినాన సాంవత్సరిక ఉత్సవం వైభవంగా జరుపుతారు. ఇది మార్గశీర్ష శుద్ధ షష్టి రోజున వస్తుంది. చాలామంది భక్తులు ప్రార్థనలు చేసిన తర్వాత 12' అడుగుల లోతున్న గుంతలోని నిప్పులపై నడుస్తారు. కొందరు ప్రాణాలు కోల్పోయారు. నంద్‌రామ్ క్కూడా ఈ వ్యాధి వచ్చింది/సోకింది. ఈ ఉత్సవము 1850 నుండి జరుగుతూ వస్తోంది. పూజారి నిప్పులపై నడవటంతో ఈ ఉత్సవం ముగుస్తుంది.

**చంపాషష్ఠి పురాణగాథ**

మాల్, మని అనే ఇద్దరు రాక్షసులు చావులేని వరాన్ని బ్రహ్మదేవుని నుండి పొందారు. దుష్టులై ప్రజలను చంపటం ఆరంభించారు. శివుడు ఖండోబాగా అవతారమెత్తి రాక్షసులతో పోరాడాడు. ఖండోబా భార్య చంపా



తన భర్త విజయం కోసం ప్రార్థించింది. యుద్ధం ఆరంభమైన ఆరు రోజుల తర్వాత రాక్షసులు చంపబడ్డారు. సంతోషంతో చంపా రొట్టె, వంకాయ కూరలతో గొప్ప విందు ఇచ్చింది. అప్పటి నుండి ఈ ఉత్సవాన్ని చంపాషష్ఠి అంటున్నారు.

ఖండోబా పశ్చాత్తాపడి పెద్ద అగ్ని గుండం ఏర్పాటు చేసినట్టి పాదాలతో కాలే నిప్పులపై ముందుకు వెనక్కు నడిచారు.

**వటవృక్షం/మర్రిచెట్టు**

బాబాకు, చాంద్‌భాయి పాటిల్ వివాహబృందానికి నీడనిచ్చిన పవిత్రమైన వట వృక్షం ఇది (ఫోటో 8.2) కాంపౌండులో ప్రవేశిస్తూనే కుడి ప్రక్క వుంది ఈ వృక్షం. దీనిచుట్టూ చిన్న పారాసెట్/ చిన్నపిడి గోడను నిర్మించారు. బాబా షిరిడీకి తిరిగి రావటాన్ని స్మరించుకునేందుకు బాబా పాదుకులకు ఒక చిన్న గుడి ఏర్పాటు చేశారు.

షిరిడీలో ఈ వృక్షం చుట్టూ వట పూర్ణిమను నిర్వహిస్తారు. స్కాంద పురాణంలో ఈ కథ ఇవ్వబడింది. సావిత్రి భర్త సత్యవన్‌ను కలిసేందుకు భార్య ఆలస్యంగా రావటంతో అతడు ప్రాణాలు పోగొట్టుకున్నాడు. 'తన భర్త ప్రాణాలను తిరిగి ఇమ్మని యమున్ని ప్రార్థించి విజయం సాధించింది. వివాహ వయసొచ్చిన అమ్మాయిలు, వివాహితులైన స్త్రీలు మంచి భర్తను పొందటానికి, దీర్ఘకాలం జీవించటానికి ఈ కర్మ కాండను ఆచరిస్తూ వుంటారు. వృక్షానికి ప్రదక్షిణ చేసేటప్పుడు స్త్రీలు తెల్లని త్రాడును వృక్షం చుట్టూ కడతారు!

**కనీఫ్ నాథ్ మందిర్**

సేవాధామ్ భవంతికి ఆనుకొని ఈ ఆలయం ఉంది (ఫోటో 8.3). ఇది ఒక పురాతన ఆలయం. దురదృష్టవశాత్తూ ఈ ఆలయ నిర్మాణం ఎప్పుడు జరిగిందో తెలియదు. అయితే 1800లో ఈ ఆలయం వుంది. నవనాథ్‌లలో ఒకరైన కానీఫా నాథ్ (ఫోటో 8.32). ఒక పినుగు కర్ణము

నుండి వెలువడింది కాబట్టి ఈ పేరు వచ్చింది. లెండీబాగ్ దారిలో వున్న ఈ ఆలయాన్ని బాబా సందర్శిస్తూ వుండేవాడు. శ్రావణమాసంలో గోకులాష్టమి రోజున, ఇతర శుభదినాలలో ఈ ఆలయంలో పండుగలను నిర్వహిస్తూంటారు. గ్రామపూజారి ప్రతిరోజు పూజాదికార్యక్రమాలు నిర్వహిస్తుంటారు.

అష్టలక్ష్మి మందిర్

ఈ పురాతన అష్టలక్ష్మి ఆలయం (ఫోటో 8.4, 8.42) పింపల్వాడి రోడ్డుపై యాత్రీకుల సత్రపు హోటలుకు ఆనుకొని వుంది. పెరుగన్నం కలిపిన ఆహారాన్ని ఒక నల్లకుక్కకు తినిపించటంతో బాలాగణపత్‌షింపే మలేరియా వ్యాధి ఎలా నయమైనదనే లీలను గురించి శ్రీసాయి సచ్చరిత్రలోని 13వ అధ్యాయంలో ఇవ్వబడింది. బాబా బాలతో, "బాలా! మహల్సాపతి ఆలయానికికెళ్ళి కొంత పెరుగన్నం ఒక నల్లకుక్కకు తినిపించు" అన్నాడు. అలా షింపి జబ్బు నయమయింది.

50వ దశకంలో అందమైన చెక్కదూలాలు, స్తంభాలతో నిర్మించిన పురాతన ఆలయమని నాకు గుర్తుంది. ఆలయ మధ్యంలో అష్టలక్ష్మి పీఠం/ ప్యానెల్ వుంది. దానికి సింధూరం పట్టించి పూజిస్తుంటారు. తరువాత పెక్కు విగ్రహాలను చేర్చారు. ఆలయంలో ప్రవేశిస్తూనే ఎడమ ప్రక్క నవగ్రహాలున్నాయి. కుడి ప్రక్క మూడు గదులు నిర్మించారు. మొదటి గది లేక ఆలయంలో అష్టలక్ష్మి దేవతలున్నారు.

పీఠాన్ని తరువాత చేర్చారు. పీఠం క్రింద ఒరిజినల్ పాతదాన్ని పెట్టారు.

తరువాత గదిలో మహాలక్ష్మి, మూడవ గదిలో దుర్గామాత వుంది. ఆమె ముందు, వెనుక నందితో కూడిన శివలింగం వుంది. తూర్పుగోడకు ఆనుకొని ఏడురాళ్ళున్నాయి. వాటికి సింధూరం అవిమినారు. ఈ పిడురాళు ్ళ ఏడు పవిత్ర నదులకు సంకేతాలు.

2001 ఆగష్టులో ఆలయాన్ని పునఃనిర్మించారు.



## విఠల్ మందిర్

ఈ ఆలయం (ఫోటో 8.5, 8.5.ఎ) సేవాధామ్‌కు ఎదురుగా వీధికి ఎడమ ప్రక్కన వుండేది. షిరిడీ చిన్న చిన్న గుట్టలతో నిండి వుండేదని లక్ష్మణ్ మామ వంశీయులు (ఏడవతరం) చెపుతారం. శ్యామా ఇంటికి ప్రక్కనే ఈ ఆలయం ఉండేది. ఆ ప్రాంతాన్ని సమం చేసి రోడ్డు వేస్తున్నప్పుడు ఆలయాన్ని ఇప్పుడుండే ప్రాంతానికి మార్చారు.

నామ మామ రత్న పర్ఖి విఠల్ భక్తుడని పురాణం అంటోంది. పండరిపురం దగ్గరున్న చంద్ర భాగ నదిలో స్నానం చేసేటప్పుడు నదిలో నుండి విఠల్ విగ్రహం బయటపడింది. శాస్త్రోక్తంగా పూజ ఒనరించి ఇంటికి తెచ్చాడు. అప్పుడు ఒక ఆలయాన్ని నిర్మించి ప్రతి రోజు పూజ చేసేవాడు. రుక్మిణి లేకుండ విఠల్‌స్వామి ఒక్కరేవున్నారన్నది అతనిని బాధించింది. ఇంకొకసారి పండరీపురం సందర్శించినప్పుడు దాసగణును కలసి జరిగిన కథ అంతా చెప్పాడు. అదే రకపు రాతితో తయారు చేసిన రుక్మిణి విగ్రహాన్ని తెస్తానని దాసగణు విన్నవించుకొన్నాడు.

లక్ష్మణ్ రావ్ అలియాస్ లక్ష్మణ్ మామ పూజారి (నాను మామ కుమారుడు) సాంప్రదాయ పరాయణుడు. మొదట బాబా అంటే గిట్టేదికాదు. బాబా జీవన విధానం, మాట తీరు, దైనందిన కార్యక్రమం అతనికి నచ్చేవికావు. ఒకసారి తీవ్రంగా జబ్బు పడ్డాడు. బ్రతుకుతాడనే ఆశలేదు. అప్పుడు బాబా అతన్ని రక్షించాడు. దీనితో అతనిలో మార్పు కలిగింది. బాబాకు అత్యంత భక్తుడయ్యాడు. అతడు (గ్రామ పూజారి. గ్రామంలోని ఆలయాలకు పూజారి) అతని దైనందిన కార్యక్రమము బాబా పూజతో మొదలయ్యేది. తరువాత గ్రామ దేవతలందరికి పూజ చేసేవాడు. బాబా మహా సమాధి తర్వాత మరుసటిరోజున ఉదయాన్నే లక్ష్మణ్ మామకు స్వప్న దర్శనమైంది. ఆ స్వప్నంలో కాకడ హారతి ఒనరించమని బాబా అతన్ని కోరాడు. వెంటనే వేచి కాలకృత్యాల7ు ముగించి పూజాద్రవ్యాలతో ద్వారకామాయికెళ్ళాడు. మౌల్వీల ఆక్షేపణను లెక్క చేయకుండా మునుగు తొలగించి కాకడ హారతి ఒనరించాడు.

బాబా లెండీబాగ్‌కు వెళ్ళేటప్పుడు ఈ ఆలయాన్ని సందర్శించేవాడు. ఇచట నెలకొన్న ప్రశాంత తను చూసి దాసగణును ఈ ఆలయంలో ఉ ండమన్నాడు. ద్వారకామాయిలో ఏకాగ్రతకు భంగం కలుగుతుందని రావద్దన్నాడు.

## దక్షిణముఖి శ్రీహనుమాన్ మందిర్

ఈ గ్రామ మందిరంలో (ఫోటో 8.6, 86ఎ) రెండు మారుతి విగ్రహాలున్నాయి. ఒకటి షిరిడీని, మరొకటి బైరాగావన్‌ను తెలియజేస్తాయి. ఈ ఆలయం అసాధారణమైనది. ఇది దక్షిణ ముఖమై రెండు విగ్రహాలను కలిగి వుంటుంది. మారుతి విగ్రహానికి తలపైకి ఎత్తిన ఒక హస్తం, కటిని కప్పుతూ క్రింద ఎత్తైన హస్తం అహంకారాన్ని, గర్వాన్ని, శక్తిని తెలియజేస్తుంది. మరొక హస్తం లైంగిక కోరికలను తెలియజేస్తుంది. ఇవే మన జీవితాలను నాశనం చేసేటటువంటివి. మారుతి చాలా శక్తిమంతుడు, అత్యధిక మేధావి. మన కోరికలను నియంత్రించువాడు. ఇతడు షిరిడి గ్రామదేవత. అందువల్ల ప్రతిరోజు వీరికి నమస్కరించటం సమంజసం.

దేవిదాస్, పుంతాంబకు చెందిన గంగాగిర్ లాంటి సన్యాసులను ఆలయం ఆహ్వానించింది. వీరితో సత్సంగము నెరవటానికి బాబా ఈ ఆలయానికి వెళుతుండేవాడు. (శ్రీసాయి సచ్చరిత్ర 5వ అధ్యాయం) మిగతావేళల్లో ఒంటరిగా వెళ్ళి ఆలయంలో ప్రశాంతంగా కూర్చునేవాడు.

మారుతితో బాబాకు ప్రత్యేక బంధం వుండేది. చావడికి వెళ్ళేదారిలో ఈ ఆలయానికి అభిముఖమై నిలబడి, చేతులనూపి కొన్ని మార్మిక సంజ్ఞలు చేసేవాడు. మనం కూడా మారుతిని ప్రార్థించేందుకు కొంత సమయం కేటాయించుకోవాలని ఉదాహరణతో మనకు తెలియజేస్తున్నాడు. ఈ రోజుటికి ప్రతి గురువారం, పండుగ దినాలలో పల్లకి ఊరేగింపు వున్నప్పుడు పల్లకిని ఆ ప్రదేశంలో నిలబెట్టడం ఆనవాయితీ. చోపదార్లు (గదాధరులు) జయజయ ధ్వానాలు చేస్తారు. ఈ ఆలయంలో అఖండ నామ జపం, భజనలు నిర్వహించటానికి భక్తులు ఈ ఆలయాన్ని వాడుతుంటారు. ప్రతిదినం



హారతులిస్తారు. మిగతా పండుగల వలె హనుమాన్ జయంతి అయిన తర్వాత సంస్థానం వారు ఈ ఆలయాన్ని కూలగొట్టి నూతన ఆలయాన్ని నిర్మించుటకు పూనుకున్నారు. సంస్థానానికి వదిలేసిన చివరి వారసత్వ ఆలయం. చాలా దుర దృష్టకరమైన విషయమిది.

శ్రీ సాయి సచ్చరిత్ర 7వ అధ్యాయం, 'ఆలయం జీర్ణోద్ధరణ' శీర్షిక క్రింద ఈ ఆలయాన్ని తాత్యాపాటిల్ బాబా ఆదేశంపై పునరుద్ధరించారు. దక్షిణ రూపంలో వచ్చిన డబ్బుతో షిరిడీలోని ఆలయాలన్నింటికి మరమ్మత్తులు గావించాడు బాబా.

గణపతి, శని, మహదేవ్ ఆలయాలు

ఈ పురాతనమైన ఆలయాలు (ఫోటో 8.7, 8.8, 8.9) దగ్గరదగ్గర వున్నాయి. పురాతన భక్త నివాసం ముందున్నాయి. దక్షిణరూపంలో వచ్చిన డబ్బుతో బాబా తాత్యాచే వీటికి మరమ్మత్తులుగావించాడు. 1998 డిసెంబరు 26వ తారీఖున 'ఉత్తపాన్ విధి' తర్వాత ఆలయాలలోని దేవతామూర్తులను కలశ మందిరానికి చేర్చారు. ఆలయ విస్తరణ ప్రణాళిక ప్రకారం ఇలా జరిగింది. క్రొత్త ఆలయాలు నిర్మింపబడ్డాయి. ఈ ఆలయాలు ఒకదానికొకటి కలిసి వున్నవి. క్యూ కాంప్లెక్స్ ముందున్నాయి. 1999 జూలై 3వ తారీఖున ఈ ఆలయ దేవతామూర్తులను యధాస్థానంలో శాస్త్రోక్తంగా ప్రతిష్టించారు. దురదృష్టవశాత్తూ వంశంపారంపర్యంగా వస్తున్న ఆలయాలను నిర్మూలించారు.

## పులి సమాధి

ఈ పులి సమాధి (ఫోటో 8.10) మహదేవ్ ఆలయం ముందుంది. సాయి సచ్చరిత్ర 31వ అధ్యాయంలో బాధపడే పులి లీలను గురించి చెప్పబడింది. 1918లో బాబా మహాసమాధికి వారం ముందు ఒక ఎద్దుల బండిలో నలుగురు సంరక్షకులు గాయపడ్డ పులితో పాటు ద్వారకామాయి గుమ్మం దగ్గరికి వచ్చారు. సంరక్షకులు పులిని లోనికి తెచ్చేందుకు

అనుమతిని కోరారు. వారి ఆదాయాలకి ఆధారమైన పులిని గురించి చెప్పారు. బాబా చేసే అద్భుత చికిత్సల గురించి విన్నామని అందువల్ల ఈ పులిని షిరిడీకి తెచ్చామని చెప్పారు. శ్యామా వారి అభ్యర్థనను బాబాకు చెప్పాడు. వారు పులితోపాటు లోనికి రావటానికి అనుమతి మంజూరైంది.

పులిని లోనికి తెచ్చారు. అది ద్వారకామాయి మెట్లు ఎక్కింది. కొంచెంసేపు బాబాను ప్రేమ పూర్వకంగా చూసింది. అప్పుడు అది తన పంజాను చాపి తలను పంజాపై పెట్టి నమస్కరించింది. అప్పుడది బిగ్గరగా గర్జించింది. తోకను నేలకేసి కొట్టింది. చివరకు తుది శ్వాస విడిచింది. బాబా తన ప్యాకెట్ నుండి 50 రూపాయలు తీసి వారికిచ్చాడు. అలా అప్పును చెల్లించాడు. పులికి, సంరక్షకులకు, బాబాకు మధ్య ఋణానుబంధం వుంది కాబట్టి జనన మరణ, ఋణ వలయము పూర్తయింది. పులి సద్గతిని బాబా పాదాలచెంత పొందింది. సంరక్షకులకు 50 రూపాయల ఋణం ముట్టింది.

ఆ సమయంలో జ్యోతీంద్ర తార్కాండ్ బాబా ప్రక్కనే కూర్చుని వున్నాడు. పులికి, బాబాకు మధ్య ఏమి జరిగిందని తార్కాడ్ బాబాను అడిగాడు. బాబా "ఆ పులి తీవ్రమైన జబ్బుతో బాధపడుతూ వుంది. దాని నుండి నివారణ కావాలని కోరింది. దానిపై దయ చూపించాను. దాని బాధను నివారించి ముక్తిని ప్రసాదించమని అల్లామాయిని కోరాను. ఆ పులి ఇప్పుడు జనన మరణ చక్రము నుండి విముక్తి పొందింది. దానికి మహదేవ్ ఆలయం ముందు పాతి పెట్టమని వారికి చెప్పాను" అన్నాడు.

Live Experiences of the tarkhad family with Shri Sai Bab of Shirdi

### షిరిడీలో బాబా భక్తులగ్రహాలు

షిరిడీలో నివసించే ప్రతి భక్తుని గురించి వ్రాయటం అసాధ్యం. బాబా అనుమతిస్తే వారిని గురించి రాబోయే పుస్తకంలో పొందుపరుస్తాను.



## అధ్యాయం-9

## అబ్దుల్ బాబా కుటీరం

ఈ కుటీరం (ఫోటో 9.1) చావడి ముందుంది. అబ్దుల్ బాబాకు 'సుల్తాన్' అనే బిరుదును ప్రసాదించినందున 'నాందేడ్ చోటు సుల్తాన్' అని పిలిచేవారు. ఉమ్రాన్ బీని వివాహం చేసుకున్నాడు. వారికి ఒక కుమారుడు. అబ్దుల్ బాబా అమిరుద్దీన్ బాబాను సేవించేవాడు. అబ్దుల్ బాబాకు ఒకసారి స్వప్న దర్శనమయింది. ఆ స్వప్న దర్శనంలో అమిరుద్దీన్ అబ్దుల్‌ను షిరిడీకి పంపాడు. షిరిడీలో ఒక సేవకునిగా అన్ని రకాల పనులు చేసేవాడు. అతడికి ఏ ఆదాయం లేనందున ఆహారాన్ని అర్థించేవాడు. "తక్కువ తిను, తక్కువగా నిద్రించు" అన్న బాబా సూక్తులను ఖచ్చితంగా పాటించేవాడు.

ఎక్కడంటే అక్కడ నిద్రించేవాడు. ఇప్పుడు కుటీరమున్నచోట ఒక చిన్న మట్టి ఇల్లును కట్టించుకున్నాడు. సంస్థానం ఏర్పడిన తర్వాత భూమిని, కుటీరాన్ని అతనికి గుత్తకిచ్చారు. బాబా సమాధి సంరక్షణలో విరామం లేకుండా ఉండేవాడు.

ఇతని కుటీరాన్ని సందర్శించిన భక్తులకు ఇతడికి బాబా ప్రసాదించిన త్రిశూలాన్ని పూజించే అవకాశం దక్కేది. (ఫోటో 9.2). అబ్దుల్ దీన్ని భద్రపరచి ప్రతిరోజు సాంబ్రాణితో పూజించేవాడు. బాబా మహా సమాధి తర్వాత అబ్దుల్ భక్తుల బాధలను నివారించేందుకు దీన్ని వాడేవాడు. ఎడమ గోడపై వ్రేలాడదీసిన బాబా ఒరిజినల్ చిత్తరువును దర్శించుకోవచ్చు భక్తులు.

బాబా ఇతడికి ఒక పటిక (ఫోటో 9.3) ఒక టిన్‌మగ్ (ఫోటో 9.4) ఇచ్చాడని చెపుతాడు. బాబా సామెతలు, బోధనలు, నీతి కథలను అబ్దుల్ వ్రాసి పెట్టినందున భక్తులమైన మేము అతడికి కృతజ్ఞతలు చెప్పాలి. అబ్దుల్ వాటిని ఖురాన్‌లో చదువుకునేవాడు.

ప్రతిరోజు ఉదయం 10 గంటలకు బాబా సమాధిని అలంకారం చేసే గౌరవము అబ్దుల్ వంశీయుడైన ఘనీభాయ్‌కి దక్కింది. ఇతడు సమాధిని శుభ్రం చేసే పూలను పరచేవాడు.

## అధ్యాయం-10

## షిరిడీలో జరిపే పండుగలు

అన్ని హిందువుల పండుగలు షిరిడీలో జరుపుతారు. వైభవంగా జరిపే పెద్ద పండుగలు మూడు. అవి శ్రీరామనవమి, గురుపూర్ణిమ, విజయదశమి. వీటిని చాలా ఆడంబరంగా జరుపుతారు. ఒక్కొక్కటి మూడు రోజులు జరుపుతారు. ప్రతి రోజు జరిగే సంబరాలను గురించి 'శ్రీరామనవమి' పండుగ శీర్షిక క్రింద చక్కగా వివరించారు. అందమైన గుడారాలు వేసి ఆలయాన్నిటిని విద్యుద్దీపాలతో అందంగా అలంకరిస్తారు. చూడటానికి స్వర్గంలా అగుపిస్తుంది. సాయంకాలం సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు ప్రఖ్యాత కళాకారులచే నిర్వహింపబడతాయి. ఈ మూడు పండుగలలో ముఖ్యమైన ఉత్సవం జరిగే రోజున అన్నదానం కార్యక్రమం ఉంటుంది. ప్రసాదాలయం వారు ఉచిత భోజనాన్ని వడ్డిస్తారు.

అహ్మద్‌నగర్ జిల్లా కోర్టు వారు షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్టును మంజూరు చేసారు. పరస్పర సంప్రతింపులు జరిపిన తర్వాత సంస్థానం వారు శ్రీరామనవమి ఉత్సవ బాధ్యతను దాసగణు మహరాజ్‌కు తాత్యాకోట్‌కి అప్పగించారు. రెండవ పెద్ద ఉత్సవము గురుపూర్ణి. గోపాల్‌రావ్ ముకుంద్ బూటీ ఈ ఉత్సవాన్ని నిర్వహించేవాడు. తరువాత అతని కుమారులు 1940 వరకు నిర్వహించారు. 1941 నుండి సంస్థానం వారే నిర్వహిస్తున్నారు. బూటి వంశీయులు ఈ పండుగకు విరాళాలను ఈ రోజు వరకు పంపుతూ వున్నారు.

బాబా పుణ్యతిథిని బొంబాయి భక్తులకు అప్పగించారు. వచ్చిన విరాళాల నుండి సంస్థాన్ శాశ్వత నిధిని ఏర్పాటు చేసింది. దానితో 1918 బాబా మహాసమాధి చెందిన 13వ రోజున మొదటి విందు ఏర్పాటు చేశారు.

తాత్యాకోట్‌పాటిల్ ఆధ్వర్యములో గోకులాష్టమి పండుగను జరపటానికి షిరిడి గ్రామస్థులకు అప్పగించారు.



### గుడి పడవ మహారాష్ట్ర నూతన సంవత్సరం

ఈ పండుగ చైత్రశుద్ధ 9 'ప్రతిపాద' రోజున వస్తుంది. (హిందూ పంచాంగం) ఆ రోజున సమాధి మందిరపుపై గోపురంపైన ఒక స్తంభానికి జెండాకట్టి ఎగురవేస్తారు. ఈ జెండా రాగి కలశానికి కట్టి ఒక దండానికి ఎగురు వేస్తారు. ఒక కొత్త బట్టను కప్పుతారు. దానికి చిన్న వేప కొమ్మలను కడతారు. ఒక పూలమాలను వేస్తారు. 'బాత్యామాలా' అనే ఒక తీపి వంటకాన్ని చేస్తారు. సూర్యోదయానికి ముందే జెండాను ఎగురవేస్తారు.

1950, 60ల దశకం వరకు సమాధికి అభిషేకం చేసేవారు. తరువాత 'పురాణ్ పోలి'ని మహా ప్రసాదంగా పంచిపెడతారు. సమాధిని, బాబా విగ్రహాన్ని జరీ అంచుతో కూడిన ఒక అందమైన శాలువను కప్పుతారు. విగ్రహానికి బాత్‌షామాలను ధరింప చేస్తారు. ద్వారకామాయిలో బంగారు గులాబి పూలదండను చిత్తరువుకు అలంకరిస్తారు. ఇంద్రా పెందార్కర్ అనే భక్తుడు సంస్థానానికి ఈ అందమైన దండను బహూకరించాడు. ఈ అసమానమైన ఉత్సవాన్ని ఆపేశారు. ఇప్పుడు సమాధి, విగ్రహమునకు యదాప్రకారంగా స్నానం చేయిస్తారు. సూర్యోదయానికి ముందే జెండాను ఎగురవేస్తారు. రాత్రి 9గంటలకు రథయాత్ర వుంటుంది. దీన్ని పూర్వం సాయంకాలం 4 & 5 గంటల మధ్య చేసేవారు.

### శ్రీరామనవమి - శ్రీరాముడు పుట్టిన పండుగ

చైత్రమాసంలో (ఏప్రిల్ – మే) శుక్లపక్షం 9వ తిథి రోజున శ్రీ రాముని పుట్టిన పండుగ జరుపుతారు. 1911లో శ్రీరామనవమిని ప్రప్రథమంగా జరిపారు. ఉరుసు నుండి కి.జ.భీష్మకు ఈ భావన కలిగింది. ఇతడు కాకా మహాజనిని సంప్రదించాడు. ఆ భావనను మహాజని మెచ్చుకున్నాడు. ఇరువురు బాబా దగ్గరికెళ్ళి అనుమతిని కోరారు. వెంటనే బాబా సమ్మతించాడు. అప్పటి నుండి శ్రీరామనవమిని వైభవంగా జరుపుతూ ఉన్నారు. ఇది మూడు రోజుల పండుగ.

శ్రీసాయి సచ్చరిత్ర అధ్యాయం 5

మొదటి రోజున శ్రీసాయి సచ్చరిత్ర అఖండ పారాయణ వుంటుంది. పండుగకు ఒక రోజు ముందు భక్తులు తమ పేర్లను నమోదు చేసుకుంటారు. సాయంకాలం ఒక పిల్లవాణ్ణి చీటీలను తీయమంటారు. (లాటరీ పద్ధతి) 53 పేర్లు ఎన్నుకోబడతాయి. 53 అధ్యాయాలను వారికి అప్పగిస్తారు. వీరికి సహకరించటానికి 5 పేర్లను అట్టి పెడతారు. ధూపహారతి అయిన తర్వాత పేర్లను ప్రకటిస్తారు. జాబితాలను వివిధ ప్రదేశాల్లో పెడతారు. ఈ పద్ధతిని అన్ని ముఖ్య పండుగలకు పాటిస్తారు.

కాకడ హారతి తర్వాత అఖండ పారాయణ ఆరంభమవుతుంది. సమాధి మందిరం నుండి ఊరేగింపుగా 'తోతీ'ని తెస్తారు. ఊరేగింపులో ఒక భక్తుడు పవిత్రమైన 'తోతీ'ని మోస్తాడు. అతని వెంట మరొక భక్తుడు 'వీణ'ను మోస్తాడు. ఈ వీణ సరస్వతి బ్రహ్మవీణకు ప్రతీక. మరొక భక్తుడు బాబా చిత్తరువును మోస్తాడు. సమాధి మందిరం నుండి ద్వారకామాయి వరకు కీర్తాంకరుడు (పూజారి) కీర్తనలు చేస్తూ వస్తాడు.

మంత్రోపచారం, లఘుహారతి, జయజయ ధ్యానాలతో (లాల్‌కరి) ఊరేగింపు ఆరంభమవుతుంది. సమాధి మందిరపు దక్షిణ ద్వారం నుండి ఊరేగింపు బయటికి వస్తుంది. షిరిడీలో వుండే అయ్యర్, కర్పూర హారతి ఒకరిస్తారు. ఊరేగింపు గురు స్థానానికి వెళుతుంది. ఈ పరివారాన్ని ఎంతోమంది భక్తులు అనుసరిస్తారు.

ద్వారకమాయిలో రైలింగుకు ప్రక్కనున్న వరండా అరటి చెట్లతో అలంకరిస్తారు. బాబా చిత్తరువును, 'తోతీ'ని స్వాగతించటానికి ఒక వెండి గుడిని ఉంచుతారు. ఆ రెండింటికి లఘు హారతినిస్తారు. అప్పుడు పారాయణ మొదలవుతుంది. రాత్రంతా ద్వారకామాయి తెరచే వుంటుంది. మలి సాయంకాలం (రాత్రి) పల్లకి ఊరేగింపు ఉంటుంది.

రెండవ రోజు ప్రధాన ఉత్సవం ఉంటుంది. కాకడహారతి ఉంటుంది. అఖండ పారాయణ తర్వాత 'తోతీ'ని ఊరేగింపుగా సమాధి మందిరానికి తీసికెళతారు.



మంత్రోపచారం, లఘు హారతి, లాల్‌కరి వుంటుంది. 'పోతీ'ని ఊరేగింపుగా తీసికెళతారు. ద్వారకామాయి నుండి బయలుదేరి సమాధి మందిరం వెనుకవైపు నుండి గురుస్థానానికి వెళుతుంది. అచట లఘు హారతి చేస్తారు. పరివారమంతా సమాధి మందిరపు ప్రధాన ద్వారం వైపుకు వెళుతుంది. లోపలికి ప్రవేశించే ముందు సంస్థానం వారు పవిత్ర వస్తువులను మోసుకెళ్ళేవారికి పాదపూజ ఒనరిస్తారు. అప్పుడు సమాధి మందిరంలో ప్రవేశిస్తారు. అలా పరివారమంతా గత రోజు ప్రదక్షిణ చేసిన వారవుతారు.

సమాధి మందిరంలో బాబా విగ్రహానికి మంగళస్నానం చేయిస్తారు. గ్రామస్థులు, భక్తులు గోదావరికెళ్ళి మంగళస్నానానికి పవిత్ర జలాలను తెస్తారు. ఉత్సుకత గల భక్తులు పవిత్ర జలాన్ని గంగ, మరియు ఇతర నదుల నుండి తెస్తారు. ఆ పవిత్ర జలంతో బాబా పాదుకలను కడగటానికి/ప్రక్షాళన చేయటానికి కవాడీలను అనుమతిస్తారు.

ఉదయం 8గంటలకు గోధుమ సంచి మార్పిడి జరుగుతుంది. సమాధి మందిరం నుండి ద్వారకామాయికి ఊరేగింపుగా క్రొత్త గోధుమ బస్తాను తీసుకొస్తారు. పాత బస్తాను ప్రసాదాలయానికి చేర్చుతారు. క్రొత్త బస్తాను అల్మారాలో పెడతారు.

మధ్యాహ్నం 12 గంటలకు శ్రీరామ జననము సమాధి మందిరంలో ఒక ఊయల కడతారు. ఇది పుట్టుకకు ప్రతీక. షిరిడీలో ప్రథమ శ్రీరామనవమి జరిపినప్పుడు రాధాకృష్ణమాయి ఊయలను పంపించారు. ఈ ఉత్సవాన్ని ఇప్పుడు సంస్థానం వారు చేస్తున్నారు. తదుపరి మధ్యాహ్న హారతి ఉంటుంది.

2గం॥, 4గం॥ మధ్య జెండాల మార్పిడి జరుగుతుంది. దీన్ని గురించి శ్రీసాయి సచ్చరిత్ర 6వ అధ్యాయంలో వివరించడం జరిగింది.

ప్రతి సంవత్సరం రెండు క్రొత్త జెండాలను ఊరేగింపుగా తీసికెళతారు. అప్పటి నుండి ఉత్సవము కొనసాగుతుంది. దమ్ము అన్నారన్నే వంశీయులు అల్లిక గల జెండాలను పంపిస్తే నిమ్నోంకర్ వంశీయులు ఆకుపచ్చ జెండాను

పంపిస్తారు. ఈ జెండాలను బాబా సమాధిపై పెట్టి హారతి ఇస్తారు. మధ్యాహ్నే హారతి కూడా జరుగుతుంది. వాటిని తుకారామ్ సుతార్ ఇంటికి తీసికెళతారు (అతని ఇంటిపేరు భవేరావ్ వృత్తి సుతార్ లేక వడ్రంగి). మధ్యాహ్నం 2గంటలకు కాషాయ రంగు జెండాను సమాధి మందిరం నుండి బహిరంగ ప్రదేశానికి ఊరేగింపుగా పిలాజి గురవ్ ఇంటి ముందుకు తీసుకొస్తారు. మిగతా రెండు జెండాలను వడ్రంగి ఇంటి నుండి తెచ్చి వాటిని ఒక పొడుగాటి దండానికి కడతారు. అప్పుడు అన్ని జెండాలను గ్రామం గుండా ఊరేగింపుగా తీసికెళతారు. ఆ సందర్భంలో నాట్యం, సంతోష సంబరాలుంటాయి. చివరకు ద్వారకమాయి శిఖరాన ఆ రెండు జెండాలను కడతారు. కాషాయరంగు జెండాను ద్వారకామాయి లోపల ఉంచుతారు.

### ఉరుసు, గంధం (చందనం) ఊరేగింపు

1897లో బాబాను ఒక ప్రత్యేక పండుగతో గౌరవించాలని గోపాల్ రావ్ గుండా అనుకున్నాడు. అందువల్ల ఉరుసు (ఫోటో 106) ఆరంభమయింది. ఉరుసు అంటే దేవునితో వివాహం లేక మరణమపుడు ఆత్మను దేవునితో ఐక్యంగావించటం. ఇది సాంవత్సరిక ఉత్సవం. ఆ సమయంలో సన్యాసుల ఆధ్యాత్మిక శక్తి ఉచ్ఛస్థితిలో వుంటుంది.

రాత్రి 9-10 గంటల మధ్య గంధం ఊరేగింపు జరుగుతుంది. అబ్దుల్ బాబా వంశీయులు దీన్ని ఆచరిస్తారు/ జరుపుతారు. ఇది ఒక అందమైన ఉత్సవము ధూపంతో పాటు శ్రీగంధం పొడిని పళ్ళెంలో ఉ ంచుకొని మేళతాళాలతో గ్రామం చుట్టూ ఊరేగింపుగా వెళ్ళటం. భగవంతునికి సమర్పించవలసిని బహుమతులను, ధూపమును, శ్రీగంధం పళ్ళాన్ని పందిలి క్రింద తీసికెళతారు. నాలుగు కర్రలకు ఒక శాలువ కడితే పందిలి అవుతుంది. ఈ శాలువ ఆకుపచ్చరంగులో ఉంటుంది. దీనిపై బంగారు వర్ణాక్షరాలుంటాయి. (ఖురాన్ సూక్తులు), ప్రతికర్రకు పైన ఒక 'పంజ' వుంటుంది. (చేతినమునా), ఈ శ్రీగంధం ఊరేగింపు



ముస్లిమ్ సన్యాసులను పూజించటానికి ఉద్దేశించినది. ఈ విషయం శ్రీసాయి సచ్చరిత్ర 6వ అధ్యాయంలో వివరింపబడింది. సమాధి మందిరానికి శాలువ, పండ్లు, తీపి పదార్థాలు లాంటి బహుమతులను సమర్పిస్తారు. అప్పుడు ఊరేగింపు అబ్దుల్ బాబా దర్గాకు వెళ్ళి ఆ బహమతులను సమర్పిస్తుంది. ఊరేగింపు ద్వారకామాయిలో ముగుస్తుంది. అచట శ్రీగంధాన్ని పన్నీరు, అత్తరులో కలిపి వట్టి చేతులతో నింబార్‌పై అలముతారు.

సాయంకాలం ఉదయం, మూడవ రోజు కాకడ హారతి ఉండదు. ఉదయం హారతి తర్వాత మధ్యాహ్నం 12 గంటల వరకు 'కలకీర్తన్' వుంటుంది. ఆ తరువాత 'గోపాల్ వాలా' జరుపుతారు. పండుగ చివర విందు ఉంటుంది. ఒక మట్టికుండలో ఈ క్రింద తెలిపిన ద్రవ్యములుంచిపైన వ్రేలాడదీసి పగులగొడతారు. తరువాత ఆ ద్రవ్యాలను పంచుతారు. ఆ కుండలో నింపిన ద్రవ్యాలు పెరుగులై (జవారి దాన్యం), పసుపు, జీలకర్ర, ధనియాలు, తేనె, శుభముహూర్తంలో ఆ కుండను/ ఉట్టినికొట్టి, ద్రవ్యాలను ప్రసాదంగా పంచిపెడతారు. పైన పేర్కొన్న ద్రవ్యాలు శరీరాన్ని చల్లబరచి శాంతి, ప్రశాంతతలను కలుగజేస్తాయి.

### బాబాను గురించిన కొన్ని వాస్తవాలు, శ్రీరామనవమి పండుగ

ద్వారకమాయిలో వున్న తొలి నాళ్ళ నుండి బాబా శ్రీరామనవమి పండుగను జరుపుతున్నారు. ఆ రోజున ద్వారకామాయిని స్వయంగా శు భ్రం చేస్తాడు. మధ్యాహ్నం, నూనెనుకొని కొన్ని దీపాలను వెలిగిస్తారు. మిగిలిన డబ్బుతో కొంత కుంకుమను కొంటారు. ధునిమాయిలో కొంత కుంకుమ వేసి, కొంత తన తలపై చల్లుకుంటారు. ద్వారకామాయికి వెళ్ళే మెట్లపైన కొంతచల్లి ప్రతిమూలలో గల ప్రవేశ ద్వారానికి అలుముతారు. భక్తులు షిరిడీకి రాగానే సభా మంటపంలో కథ, కీర్తనలు నిర్వహిస్తారు. శ్రీరాముని పుట్టక గురించి చెప్పుకుంటారు. ఆ తరువాత పేడా, బర్ఫీలు ప్రసాద వితరణ బాబా స్వయంగా గావిస్తారు.

1908లో పండరీపురం ఉపన్యాయాధిపతిలు అయిన తాత్యాసాహెబ్ మాల్కర్ షిరిడీలో ఉండటానికి వచ్చాడు. బాబా అతన్ని చావడిలో ఉండమన్నాడు.

ఒకరోజు ఉదయం బాబా శ్యామాతో, "మాల్కర్‌ను స్తంభానికి పూజ చేయమని చెప్పు" అన్నాడు. బాబా ఆదేశించినట్లే శ్యామావెళ్ళి మాల్కర్‌తో చెప్పాడు. ఇరువురు పూజ చేయవలసిన కారణాన్ని గురించి చర్చించుకున్నారు. కాని ఒక సమాధానికి రాలేకపోయారు. చివరకు పంచాంగం చూసి ఆరోజు వ్యాసపూర్ణిమ లేక గురుపూర్ణిమ యని తెలుసుకున్నారు. బాబా అతన్ని తనకు గాక స్తంభానికి పూజ చేయమని అడిగాడు. ద్వారకమాయిలో పూజ చేసేందుకు అనుమతించినందుకు ఇరువురు సంతోషపడ్డారు. శ్యామా తిరిగి చూడగా మాల్కర్ స్తంభానికి పూజ చేస్తున్నాడు. బాబా శ్యామాను "ఒకరే ఎందుకు పూజ చేస్తున్నాడు. నీవు కూడా ఎందుకు చేయకూడదు" అడిగాడు. అప్పుడు శ్యామా ఈ స్తంభానికి పూజ చేయను. మీరు అనుమతిస్తే మీకు పూజను సంతోషంగా చేస్తాను. మిమ్మల్ని మాత్రమే పూజిస్తాను. ఈ స్తంభానికి కాదు."అని బాబాకు సమాధానమిచ్చాడు. వాదోపవాదాల తర్వాత చివరకు బాబా సమ్మతించాడు.

ఆ రోజు గురుపూర్ణిమయని దాదాకేల్కర్‌కు తెలుసు. తన పొలానికిపోయిన తాత్యాను రప్పించాడు. ఇరువురు పూజాద్రవ్యాలను తీసుకొని గురుపూజ చేశారు. మిగతా భక్తులు వారిని అనుసరించారు. పండ్లు, దక్షిణ, వస్త్రాలను గురువుకు సమర్పించారు. ధోతి బాబాకు అవసరం లేదు. అయితే గురుపూజ చేయటానికి వారికి అవకాశం వచ్చింది. భవిష్యత్తులో కూడా కొనసాగించాలని అనుకున్నారు.

అలా గురుపూర్ణిమ వేడుక ఆరంభమైంది. ఇప్పుడది మూడు రోజుల వేడుక. మొదటి రోజున అఖండ పారాయణం ఉంటుంది. రెండవరోజున ప్రధాన పండుగను జరుపుతారు. ఇది గోపాల్‌కౌలాతో మూడవ రోజున ముగుస్తుంది. ఆషాఢమాసంలో గురుపూర్ణిమ జరుపుతారు.

Shiladhi Written by Dr. Kesav. B.Gavankar.



## విజయదశమి లేక బాబా ఆరాధనా విధి

చాంద్రయానంలో పదవకొండు రోజైన ఏకాదశినాడు బాబా నిర్యాణం జరిగింది. బాబా సీమోల్లంఘనం జరిగినప్పుడు దశమి పోయి ఏకాదశి వచ్చింది. దసరా రోజున ఊరేగింపుతో చేసే నియమ ఉల్లంఘనమే సీమోల్లంఘనం/ దసరా రోజున బాబా సీమోల్లంఘనం చేస్తారు. అనాది నుండి సద్గురువు సత్కార్యాలను గుర్తు చేసుకుంటూ వారి పుణ్య తిథిని ఆచరిస్తూ వస్తున్నాము. ఆరాధన పూజలో భక్తుడు పాల్గొనడం సముచితం. సద్గురువుకు సేవ నొనరించే ఇది సరైన పద్ధతి కూడా. షిరిడి సాయి బాబా సంస్థానం వారు ఆరాధన విధిని ఈ విధంగా ఒనరిస్తారు. 1920లో నలుగురు బ్రాహ్మణులను ఆహ్వానించారు. సద్గురువు మృతి చెందలేదని, విశ్వరూపం ధరించాడని వారి నమ్మిక. ఒక్కొక్క బ్రాహ్మణునకు గౌరవమైన స్థానం ఇవ్వబడుతుంది. మొదటి బ్రాహ్మణుని స్థానం సద్గురు(బాబా స్థానం), రెండవ బ్రాహ్మణునిది పరమ గురుస్థానం (బాబా గురువు స్థానం), మూడవ బ్రాహ్మణునిది పరమేష్ఠి గురుస్థానం (బ్రహ్మదేవ స్థానం), నాలుగవ బ్రాహ్మణునిది పరాత్పర గురు స్థానం (భగవంతుని స్థానం) వారిని ఆశీనులను చేసి పాద పూజ ఒనరిస్తారు. వారికి ఆచమన నీరు ఇవ్వబడుతుంది. ఆచమనం అయిన తర్వాత పురుష సూక్తాన్ని పఠిస్తూ పూజ జరుగుతుంది.

పాద పూజ తర్వాత ఒక మండలాన్ని గీస్తారు. దానిపై భోజనం కోసం ఒక పళ్ళెం పెడతారు. పంచ పక్వాన్న విందును వడ్డిస్తారు. ఆ తరువాత తాంబూలం, దక్షిణ, వస్త్రాలు ఇవ్వబడతాయి. అప్పుడు తీర్థ జాచ్యపూజ ఆరంభమవుతుంది. ఆవుపేడ నీళ్ళతో నేలను అలికి అందమైన ముగ్గులు వేస్తారు. ముగ్గుపైన నాలుగు చౌరంగులు పెడతారు. వాటిపైన గోధుమ, బియ్యం కుప్పనుంచుతారు. ఆ ధాన్యంపై నీటితో నిండిన కలశాన్ని పెడతారు. గంగామాయిని ఆహ్వానించి పూజ చేస్తారు. పురుష సూక్తం, ఇతర మంత్రాలను పఠిస్తూ ఈ కలశాన్ని పూజిస్తారు. తరువాత తీర్థంగా వాడుతారు.

పూజ తర్వాత ప్రతి బ్రాహ్మణుడు కలశాన్ని తలపై పెట్టుకుని కలశంలో నీరు శరీరంపై పడేటట్లు నాట్యం చేస్తాడు. తర్వాత కలశాన్ని ధాన్యపు కుప్పపై పెడతాడు. కలశానికి హారతినిస్తారు. బ్రాహ్మణులు ప్రదక్షణ చేస్తారు. కలశంలోని తీర్థాన్ని మొదట బ్రాహ్మణులకు, తరువాత ఇతర భక్తులకు ఇస్తారు. అలా ఆరాధన విధి ముగుస్తుంది. దాదాపు 200 నుండి 300 మందికి విందునిస్తారు. 3వ రోజున గ్రామస్థులందరికీ ప్రసాదాలయంలో ఉచిత భోజనం ఉంటుంది. అందరూ ఆహ్వానితులే.

మొదటి రోజున అఖండ పారాయణముంటుంది. రెండవ రోజున భిక్షాజోలె వుంటుంది. భిక్షువుల పేర్లను లాటరీ పద్ధతిలో తీస్తారు. ఉదయం 8గంటలకు వాందరు సమావేశమవుతారు. వారికి పూలమాలలు వేసి కొద్ది పరిమాణంలో గోధుమ వున్న కాషాయ రంగు జోలెలను ఇస్తారు. ఊరేగింపుగా ద్వారకామాయికి వారిని తెస్తారు. ఆ తరువాత బాబా బిక్ష గైకొనే ఇళ్ళకు తీసుకొస్తారు. దారిలో చాలామంది భక్తులు భిక్షవేస్తారు. తిరిగి వచ్చేటప్పుడు జోలెలోని పదార్థాన్ని కొంత స్వీకరిస్తారు.

షిలాది/Shiladhi Written by Dr. Kesav B. Gavankar

సాయంకాలం 5గంటలకు సీమోల్లంఘన జరుగుతుంది. సీమోల్లంఘనంలో రెండు పదాలున్నాయి. సీమ(హద్దు) ఉల్లంఘన (దాటటం) శతాబ్దాల క్రిందట రాజులు దీన్ని ఆచరించేవారు. రాజులు మొదట తమ పొలిమేరలను ఎవరు దాటుతారో, ప్రక్క రాజ్యాలపై దాడి చేస్తారో వారికి తక్కువ మరణాలు, భూ నష్టం వుంటుందనుకునేవారు నవరాత్రి తొమ్మిది రోజులు ఉపవాసముండి దేవీ పూజ చేసి దసరా రోజున పొలిమేర దాటి, దాడికి దిగేవారు.

శ్రీరాముడు దసరా సీమోల్లంఘనం చేసి రావణుని చంపటానికి బయలుదేరాడు. ఈ రోజుననే దేవీ దుర్గ మహిషాసుర రాక్షసున్ని చంపింది.



సమాధి మందిరపు పూజారి పెక్కుమంది భక్తుతో సీమోల్లంఘనం చేశాడు. దండెపుకర్రకు కాషాయరంగుని షాన్ను కట్టి తీసుకెళ్ళారు. నిషాన్‌కు పూలమాల వేసి దానికి ద్వారకామాయిలో హారతి ఇచ్చారు. ఊరేగింపుగా షిరిడీ పొలిమేర దాటి ఖండోబా మందిరంలోకి ప్రవేశించారు. అచట దానికి హారతి పూజ ఒనరించారు. పూజ అయిన తర్వాత శమీ పత్రాలను ఒకరినొకరు మార్చుకున్నారు. ఊరేగింపు నిషాన్‌తో ద్వారకామాయికి తిరిగి వచ్చింది. నిషాన్ను సభా మంటపు గ్రిల్/ ఇనుప కిటికీ/ కమ్మీకి కట్టి ఎగురవేశారు.

సీమోల్లంఘను తర్వాత శమీ పత్రాలను ఎందుకిస్తారు?

**శమీ పూజ**

సీమోల్లంఘనం తర్వాత శమీ వృక్షాన్ని పూజిస్తారు. దీని పత్రాలను ఒకరినొకరు మార్చుకుంటారు. శమీ పూజ, దీని పత్రాల మార్పిడి గాథ ఇలాగుంది. రఘ మహరాజు దయార్ద్ర హృదయుడు. అతని సహాయాన్ని ఆశ్రయించిన వారెవరైనా వట్టి చేతులతో పోయే వారు కారు. ఒక మతపరమైన ఉత్సవాన్ని ఆచరించటానికి గురువైన వర్తంతు తన శిష్యుడైన కౌల్స్‌ను 14మిలియన్ల బంగారు సవరీనల నడిగాడు. కౌల్స్ రఘుమహారాజు సహాయం కోరాడు. దురదృష్టవశాత్తు ఆ సమయంలో రాజు తన సంపదనంతా అవసరమైన వారికి పంచియిచ్చాడు. అతని దగ్గర డబ్బులేదు. కౌల్స్‌ను వట్టి చేతులతో పంపలేదు.

రాజు కుబేరుని సహాయాన్ని అర్థించాడు. అతన్ని పొలిమేర వరకు తీసికెళ్ళాడు. కుబేరుడు రాజువెంట వెళ్ళాడు. వారు పొలిమేర దాటుతూనే కుబేరుని ఒళ్ళు జలదరించింది. బంగారు నాణాలను శమీవృక్షంపై కురిపించాడు. రఘు మహరాజు కౌల్స్‌కు 14మిలియన్ల బంగారు సావరీన్లనిచ్చాడు. కాని ఆ వృక్షాన్ని ఇంకొన్ని బంగారు నాణాలతో

నింపవలసి వచ్చింది. రాజు కౌల్స్‌కు మిగతా నాణాలను తీసికెళ్ళమని చెప్పాడు. కాని గురువు నిర్దేశించిన పైకం కంటే ఒక నాణం తీసుకోవటానికి అంగీకరించలేదు. రఘు మహారాజు బంగారు నాణాలు తీసుకోలేదు. ఎందుకంటే డబ్బును దాచటంలో అతనికి నమ్మకంలేదు. అందువల్ల రాజు మిగతా నాణాలను తన ప్రజలకు పంచి పెట్టాడు. ఈ ఆచారం ఈనాటికీ కొనసాగుతోంది. సీమోల్లంఘనం తర్వాత, శమీ వృక్షాన్ని పూజించి, దీని పత్రాలను బంగారంగా మార్పిడి చేసుకుంటారు. నేర్చుకోవలసిన పాఠ్యం ఏమంటే మనకింత సంపద వున్నా దాన్ని ప్రసాదంగా స్వీకరించాలి. కానా దాచుకోకూడదు అన్నది. పాండవులు తమ రాజ్యం నుండి బహిష్కరింపబడి అడవులకు వెళ్ళినప్పుడు తమ ఆయుధాలను శమీ వృక్షంపై దాచి పెట్టారని రెండవ పురాణగాథ. తిరిగి వచ్చిన తర్వాత శమీ వృక్షానికి పూజ చేసి తమ ఆయుధాలను తిరిగి ఇమ్మని వృక్షాన్ని అర్థించారు. సీమోల్లంఘనం తర్వాత శమీ వృక్ష పూజ చేస్తారు. షిరిడీలో బాబా దీవెనలను ఆశిస్తూ శమీ పత్రాలను బాబాకు అర్పిస్తారు. చేతి వృత్తుల వారు, కళాకారులు శమీ పత్రాలను తమ సాధనాలకు అర్పించి దీవెనలను స్వీకరిస్తారు.

## కింజగిరి పూర్ణిమ

ఈ పండుగ జరిపేరాత్ర బాబా సమాధికి అభిషేకం చేస్తారు. అర్ధరాత్రి చంద్రపూజను ఒనరిస్తారు. పూజారి గోపురానికి, సమాధి మందిరానికి వెళ్ళి పూజ చేస్తాడు. తియ్యటి పాలు లేక తీపి వంటకాన్ని (ఖీర్) ప్రసాదంగా అర్పించి తర్వాత పంచి పెడతారు.

అన్ని పండుగ సందర్భాలలో పల్లకి రథాన్ని గ్రామం గుండా ఊరేగింపుగా తీసుకెళతారు. రథం దీక్షిత్ వాడ ముందు కొద్దిసేపు ఆగుతుంది. ఇచట భజనలు, దేవతా కీర్తనలు చేస్తారు. అధిక జన సామర్థ్యం వల్ల ఇపుడు ఈ కార్యకలపాలన్నిటిని ఆపేశారు.

Shiladhi Written by Dr. Kesav B. Gavankar



## బాబా దైనందిన కార్యక్రమము

వేలాది మంది భక్తులు షిరిడీ కొచ్చి తమ ఆరోగ్యం సంపద, సంతానం కోసం బాబాను అర్థించేవారు. బాబాకు ఖచ్చితమైన దైనందిన కార్యక్రమం ఉండేది. ఉదయమే లేచి 5గంటల వేళ ధుని మాయి ముందు కూర్చునేవాడు. కాలకృత్యాలు తీర్చుకున్నాక మళ్ళీ ధునిమాయి ముందు కూర్చునేవాడు. “బాబా స్తంభానికి ఆనుకోని ధునిమాయి ముందు కూర్చొని ఏదో చేస్తున్నాడు.” అని పురంధరే చెప్పేవాడు. భక్తులను దగ్గరికి అనుమతించేవారుకారు. 50 అడుగుల దూరానికి కూడా అనుమతించేవారు కారు. “యాద్‌హక్” (అల్లాను గుర్తుంచుకో) “అల్లా మాలిక్” (అల్లా యజమాని) “అల్లా వలీహాయి” (అల్లా ముక్తిప్రదాత) అనే మాటలను ఉచ్ఛరించేవాడు.

అబ్దుల్ బాబా, మధుపాన్లే మెల్లిగ వెళ్ళి తమ పని తాము చేసుకునే వారు. మసీదును చిమ్మి శుభ్రం చేసేవారు. ద్వారకామాయిలో ప్రవేశించే ప్రథమ భక్తుడు భాగోజిషిండే. ప్రతిరోజు ఖచ్చితమైన సమయానికి వచ్చేవాడు. బాబా కుడిచేతిని మర్దన చేసి కట్టుకట్టేవాడు. నిగోజ్‌లో కమ్మరి వారి పసిబిడ్డ కొలిమిలో పడ్డప్పుడు బాబా రక్షించాడు. ఈ విషయం శ్రీసాయి సచ్చరిత్ర 7వ అధ్యాయంలో వివరించబడింది. అలా బాబా చేయి బాగా కాలింది. దానికి చికిత్స గట్టిగా కట్టుకట్టడమే. ఉదయాన్నే భాజాజి షిండే ద్వారకామాయికొచ్చి ఇదంతా చేసేవాడు.

చాలామంది భక్తులు మందులు తీసుకొమ్మని, డాక్టరుతో పరీక్షించుకోమని బాబాను వేడుకునేవారు. కాని వారి అభ్యర్థలన్నీటిని పెడ చెవిన పెట్టేవాడు. ఒకసారి అటువంటి అభ్యర్ధన చేస్తే బాబా “ఆవు పిడకలు తెచ్చి మంట పెట్టి, అవి బాగా కాలుతున్నప్పుడు ఈ శరీరాన్ని పెట్టింది. ప్రక్కన నిలబడి తమషా చూడండి. ఈ శరీరం ఎలా కాలుతుందో” అన్నాడు

వారితో. దీనిని వ్యక్తిరేక్ జ్ఞానం అంటారు. వ్యక్తి అనగా మనిషి. రేక్ అనగా ఖాళీ చేయటం లేక శుభ్రం చేయటం అనగా అరిషడ్వార్గాలను ఖాళీ చేయటం. అసలైన 'నేను' మరచి భౌతిక ప్రపంచంలో చిక్కుకున్న 'నేను'ను తలవటమని అర్థం. ఆత్మ సాక్షాత్కారం పొందిన వారు ప్రక్కన నిలబడి శరీరం కాలటం గమనించి శరీరానుభవానికి సాక్షిగా ఉంటారు.

Shiladhi Written by Dr. Kesav B. Gavankar

బాబాకు సంపూర్ణ శారీరక మర్దన చేసేవాడు. భాగోజీ. బాగా మర్ధన చేసిన తర్వాత చిలుము అంటించి బాబాకు ఇచ్చేవాడు. బాబా ఒకటి లేక రెండు దమ్ములు పీల్చి భాగోజికి ఇచ్చేవాడు. ఇరువురు ఐదు లేక ఆరు దమ్ములు పీల్చిన తర్వాత భాగోజికి వెళ్ళిపోయేవాడు.

ఎంపిక చేసిన కొందరు భక్తులు వచ్చి బాబాకు పాద మర్దన చేసేవారు. ఆ తరువాత బాబా లేచి నోరు, ముఖం, చెవులు శుభ్రం చేసుకునేవాడు. ఇది చూడ తగ్గ దృశ్యం. చాలా మెల్లిగా, సౌమ్యంగా శుభ్రం చేసుకునేవాడు. కనపడే శరీరానికి వారానికొకసారి స్నానం చేయించేవాడు. 'గంగ, యమున'లో స్నానం చేశానని చెప్పేవాడు. ఈ స్నానం అంతఃశరీరానికి చేసేవాడు. అతని వల్ల ఈ నదులు పవిత్రమవుతాయనేవాడు. చాలామంది భక్తులు బాబా స్నానం కోసం షిరిడీలో కాచుకొని వుండేవారు. స్నానం చేసిన నీటిని సేకరించి ఇంటికి తీసికెళ్ళి చాలా జబ్బులను నయం చేసుకునేవారు.

ఉదయం 8 గంటలకు బాబా భిక్షకు ఐదు ఇళ్ళకు వెళ్ళేవాడు. ఖచ్చితమైన చోట నిలబడి భిక్షను అడిగేవాడు. బాబాకు అర్పించిన ఆహారంలో ఏ కొద్దిగానో స్వీకరించేవాడు. మిగిలిన ఆహారాన్ని ఒక మట్టిపాత్రలో పెట్టేవాడు. ఎవరైనా ఆ ఆహారాన్ని తినవచ్చు. తరువాత బాబా ఒక కమ్మీ దగ్గర యధాస్థానంలో కూర్చునేవాడు. ఒక చిన్న సమావేశముండేది.



దగ్గరి భక్తులు వచ్చి నమస్కరించుకునేవారు. తరువాత బహిరంగ దర్బారు వుండేది. అప్పుడు ఎవరైనా బాబాను కలవవచ్చు. దర్బారు 9:30 వరకు కొనసాగేది. భక్తులు బాబాకు ధన్యవాదాలు చెప్పేవారు. కొందరు తమ కోరికను విన్నవించుకునే వారు. ఈ దర్బారు సమయంలో బాబా తన డబ్బుతో పండ్లనుకొని భక్తులకు పంచేవాడు. అప్పుడప్పుడు అరటి పండు ఒలిచి భక్తునికి తినిపించేవాడు. ఇంకొకసారి పండును కోసి ముక్కలను భక్తులకు ఇచ్చేవాడు. గుడార్ధమున్న సామెతలు, నీతి కథలు చెప్పేవాడు. వాటిని ఎవరిని ఉద్దేశించి చెప్పాడో వారికి అర్ధమయ్యేది. మిగతా వారు విలువైన పాఠాలు గ్రహించేవారు.

దర్బార్ తర్వాత బాబా లెండీబాగ్ వెళ్ళేవాడు. వెంట నానాసాహెబ్ నిమ్నోంకర్, గోపాల్‌రావు బూటీ వెళ్ళేవారు. భాగోజి ఛత్రం పట్టుకునేవాడు. బాబా ఒకరే లెండీబాగ్‌లో ప్రవేశించేవాడు. అచట అఖండ జ్యోతివైపు వీపు పెట్టి కూర్చునేవాడు. అబ్దుల్‌బాబా రెండు కుండలనీళ్ళు తెచ్చి బాబా ముందు పెట్టేవాడు. బాబా ఆ నీటిని దశదిశలా చల్లేవాడు. చల్లేటప్పుడు బాబా మంత్రంగాని, ప్రార్థనగాని ఉచ్చరిస్తాడన్నది అబ్దుల్‌కు తెలియదు. గంట తర్వాత బాబా తన పరివారంతో మసీదుకు తిరిగి వస్తాడు. రెండవ దర్బారు ఉదయం 10:30గంటలకు ఆరంభమవుతుంది. బాబా మసీదులో మధ్యాహ్నం 2గంటల వరకు ఉంటాడు. భక్తులు వ్యక్తిగత పూజ ఒనరించుటకు అనుమతినిచ్చేవాడు. తరువాత సాధారణ హారతి ఉండేది. హారతి తర్వాత కొద్ది మంది భక్తులతో మధ్యాహ్న భోజనం చేసేవాడు. భక్తులు తిను బండారాలను తమ పళ్ళాలలో సమర్పించేవారు. బాబా అంతా కలిపిన తర్వాత అందరికి పంచేవారు.

మధ్యాహ్న భోజనం తర్వాత ఒక గంటసేపు లెండీబాగ్‌కు వెళ్ళేవాడు.

## అధ్యాయం-11

## శ్రీ చే సమాధి మందిర్ లేక దగ్డి వాడ అలియాస్ బుట్టివాడ

సమాధి మందిరం, గోపాల్‌రావ్ బుట్టిలది విడదీయరాని బంధం. సమాధి మందిరం ఇతడిల్లు, తన కోసం తన కుటుంబం కోసం కట్టుకున్న వాడ ఇది. శ్రీ సాయి సచ్చరిత్ర అధ్యాయం 5లో అతడి స్వప్న దర్శనం వాడ ఎలా ఫలవంతమైనది వివరంగా ఇవ్వబడింది. ఈ గొప్ప భక్తున్ని గురించి కొన్ని పదాలు వ్రాయటం సమంజసం.

### గోపాల్‌రావ్ ముకుంద్‌రావ్ బుట్టి

బాబాపై ఇతడికున్న వినయము, ప్రేమ, భక్తి గురించి ఒకింతైనా వ్రాయటమన్నది చాలా కష్టం. '1917లో లక్షల రూపాయలు ఖర్చుపెట్టి అందమైన భవంతిని నిర్మించి సంస్థానానికి అందజేశాడు. తత్ఫలితంగా మీకు, నేను సౌకర్యవంతంగా 'బాబా సమాధిని దర్శించుకోగలుగుతున్నాం.' అని చెపితే బాగుంటుంది. నాగపూర్‌లో అతని వాడ వున్నట్లే షిరిడీలో బుట్టివాడ (ఫోటో 11.1) ఉంది.

ఇతని పేరును ప్రకటించే నామ ఫలకం గాని, సూచన బోర్డు గాని ఆ వాడపై లేదు. అయినా సంస్థానం వారు సమాధి మందిరం ప్రవేశ ద్వారంలో అతని నామ ఫలకాన్ని ఏర్పాటు చేశారు. భక్తులు ప్రవేశించేందుకు చెక్క తలుపులు తెరచి వుంటాయి. (ఫోటో 112) ఈ తలుపుల వెనుక నామ ఫలకం కన్పించకుండా ఉంటుంది. ఈ భక్తుని శీలము, వినయాన్ని గురించి చెప్పటానికి ఇది సరిపోతుంది. వేరే సాక్ష్యం అవసరం లేదు. కొంతమంది భక్తులు అప్పుడప్పుడు బాబాతో వాదించేవారు. కాని బుట్టి బాబా ముందు ఏమి మాట్లాడలేదు. అతడు బాబాను ఏదైనా అడగాలనుకుంటే శ్యామాకు చెప్పి చేయమనేవాడు. బుట్టి పాత పాఠశాలకు చెందినవాడు. బాబాపై అమిత గౌరవం. బాబాను ఎప్పుడూ నేరుగా చూడలేదు.



బాబామాట అతనికి వేదవాక్కు. ఒకసారి ఒక జ్యోతిష్కుడు షిరిడీకొచ్చి జ్యోతిష్య శాస్త్ర పుస్తకాన్ని అతనికిచ్చాడు. బాబా ఆ పుస్తకాన్ని దీవించి తిరిగి ఇస్తాడు అని దానివల్ల లబ్ధి పొందవచ్చునని అనుకున్నాడు. బాబా ఆ పుస్తకాన్ని బుట్టికి ఇచ్చాడు. ఎందుకంటే బాబా ఆ పుస్తకాన్ని అతనికిస్తే, అతడు చదివి, మంచి జ్యోతిష్కుడయ్యాడు.

'బాబా ఋణానుబంధ' అను పుస్తకంలో ఈ భక్తుని జీవిత చరిత్ర వివరంగా ఇవ్వబడింది.

### సమాధి మందిర్

వాడను మందిరంగా మార్చినందున వివిధ మార్పులు చోటు చేసుకున్నాయి. (ఫోటో 11.3, 11.32) i.e, సువర్ణ కలశ స్థాపన, బాబా మూర్తిని చెక్కటం, దాని స్థాపన మొదలగునవి. అందువల్ల తారీఖు ప్రకారం ఇచట పొందుపరుస్తున్నాను.

50వ దశకంలో సమాధి మందిరం ప్రవేశం ఒక చలువరాతి వంపు (arch) ద్వారా ఉండేది. అది మూడు మెట్లకు దారి తీసేది. ఈ మెట్లను ఎక్కగానే కుడి ప్రక్క రెండు పెద్ద చెక్క తలుపులు, ఎడమ ప్రక్క రెండు భవంతులను చూడగలం. 3' అడుగుల ఎత్తున్న చలువరాతి వేదికపై కూర్చున్న నంది విగ్రహం వైపు చెక్క తలుపులు తెరచి వుంటాయి. నంది పడమటి ముఖమై బాబా సమాధిని చూస్తున్నట్లుంది.

భవంతులు సిమెంటు నడక దారిచే వేరు పడ్డాయి. కుడివైపు వున్న భవంతి రెండంతస్తుల ఎత్తు ఉంది. ఎడమవైపు వున్న భవంతి మూడంతస్తుల ఎత్తు వుంది. గదులను కార్యాలయాలుగా వాడుతున్నారు. రెండంతస్తుల భవంతికున్న చిన్న వరండాను గ్రామస్థులు వాడుతుంటారు. వారు సన్నాయి, బౌగద, తుతారి, నగారాలాంటి సంగీత వాయిద్యాలను తెచ్చి హారతి సమయంలో వాయిస్తూ వుంటారు. అద్భుతమైన గ్రామీణ ప్రభావం కనబడేది. అయితే దీన్ని నిలుపుదల చేశారు. ఇప్పుడు సంస్థాన్‌వారు సంగీతాన్ని సమకూరుస్తున్నారు.

ఈ రెండు భవంతుల మధ్య గోపాలకాల పుట్టిని కట్టేవారు. ఇంతక్రితం వేదిక దగ్గరున్న తలుపుల నుండి ద్వారకామాయిలోకి ప్రవేశముండేదికాదు. ఎందుకంటే ఆ వేదిక జగన్నాధుని లూట్‌కు గృహంగా వుండేది. వాస్తవానికి టాట్ ముందున్న ద్వారం నుండి బాబా మూర్తిని చూడగలిగేది. తరువాత సంస్థానం వారు అతడి ఆస్థిని కొని అతనికి నష్టపరిహారం చెల్లించారు.

**అందమైన కొయ్య తలుపులు, వాటి వెనుక నామ ఫలకాలు**

తలుపు వెనుక ఎడమవైపు శాసనం ఇలా తెలియజేస్తుంది. శ్రీ సాయిబాబా ఆజ్ఞ ప్రకారం 1917-18 మధ్య నాగపూర్‌లో నివసించే స్వర్గీయ శ్రీమాన్ గోపాల్‌రావ్ ముకుందరావ్ బుట్టి తన స్వంత డబ్బుతో ఈ వాడను హిందూ పంచాంగం ప్రకారం అక్టోబర్ 15వ తారీఖున ఏకాదశి మంగళవారం రోజున నిర్మించాడు. ముస్లిమ్ పంచాంగం ప్రకారం ఆరోజు 1825 హెగ్రి సూర్య 9న మొహరం. మధ్యాహ్నం 3 గంటలకు ద్వారకామాయిలో శ్రీసాయిబాబా తన శరీరాన్ని వదిలాడు. అప్పటి నుండి అతని కోరిక ప్రకారం అతని శరీరాన్ని ఈ వాడలో ఉంచి సంస్కారం లొనరించారు.

1. దామోదర్ సవలామ్ రస్నే అహ్మద్‌నగర్, 2. అన్నా సాహెబ్ చింబనీకర్, ట్రస్టు చించిని, 3. రావు సాహెబ్ యశ్వంతరావ్ గల్వాంకర్ బంద్రా, ముంబాయి అను ముప్వురు, భక్తులు సభా మంటపానికి భూమిని దానమిచ్చారు., 2. అన్నా సాహెబ్ బింబినీకర్, ట్రస్టు బింబిని, 3. రావు సాహెబ్ యశ్వంతరావ్ గల్వాంకర్ బంద్రా, ముంబాయి అను ముప్వురు భక్తులు సభా మంటపానికి భూమిని దానమిచ్చారు.



స్వర్గీయ శ్రీ దామోదర్ సవలామ్ రస్నే, అహ్మద్‌నగర్ స్వర్గీయ శ్రీ అన్నా సాహెబ్ బింబినీకర్ ట్రస్టు, బింబిని, స్వర్గీయ శ్రీరావు సాహెబ్ యశ్వంతరావు గల్వాంకర్, బంద్రా, ముంబాయి అను వువ్వురు భక్తులు సభా మంటప నిర్మాణాన్ని 1871షేక్ (1949 ఎడి) విజయదశమి రోజున ప్రారంభించి 1873, షేక్, (1951 ఎడి) శ్రీరామ నవమి రోజున పూర్తి చేసారు. దీనికైన ఖర్చు రూ. 65,000/–లు, సభా మండప యోజన సంస్థా సమితిని నిర్మాణపు పనిని డి.సి. నగార్కర్ అండ్ కంపెనీ పూనె వారు చేపట్టారు. నామ ఫలకం ఇలా తెలియజేస్తుంది. 1952లో శ్రీసాయి బాబా 34వ పుణ్యతిధి నాడు మేనేజింగ్ సమితి ట్రస్టు వారు మందిరంపై స్వర్ణ కలశ స్థాపన చేయమని శ్రీపంత్ పర్నేకర్ మహారాజు గారిని అడిగారు.

1954లో 36వ పుణ్య తిధినాడు శ్రీసాయిబాబా పూర్ణ విగ్రహాన్ని అన్ని విధి విధానాలతో "స్థాపన సంస్థ వస్థపక్ సమాత్" వారు ప్రతిష్టించారు.

ఈ ద్వారాలకు ఆనుకొని ఒక హాలు వుంది. అందు మొదట అంతస్తులో పెక్కు గదులున్నాయి. ఈ అంతస్తులో గల రైలింగ్స్ (ఇనుప కమ్మీలు) వెంబడి బాబా కోసం సర్వ స ంపదలు వదివేసిన ప్రియ భక్తులు ఫోటోలు వ్రేలాడదీయబడినవి. ఈ గదులను కార్యాలయాలుగా వాడుతున్నారు.

**బాబా గారి ప్రదర్శనశాల**

పండుగల కోసం ఊరేగింపుగా తెచ్చిన బాబా చిత్తరువును (ఫోటో 11.4) ఈ ప్రదర్శనశాలలో ఉంచారు. దీని ముందు ఒక ప్లాస్టిక్ డబ్బా బాబా పాదుకలతో వుంది. దీని మూతపై బాబా 'సటకా'కు ప్లాస్టిక్ చుట్టి పెట్టారు. ఈ పాదుకలను 1980 వరకు చావడిలోని ఒక గాజు పెట్టెపై పెట్టేవారు.

1990 వరకు పెట్టె పైభాగాన 'సటకా'ను బాహాటంగా పెట్టేవారు. చాలామంది భక్తులు శ్రీ గంథపు నూనెనో లేక మరొకటో పట్టించేవారు. ఇప్పుడు దీన్ని ఒక ప్లాస్టిక్ కవరులో పెట్టారు. పవిత్ర ద్రవ్యాలన్నిటిని సురక్షితంగా భద్రపరిచేందుకు సంస్థానం వారు ముందస్తు జాగ్రత్త తీసుకున్నారు. పాదుకలు, సటకా వెనుక ధునిమాయి ముందు కూర్చున్న బాబా చిత్తరువు ఉంది. ఈ చిత్తరువును పవిత్ర దినాలలో, ఉత్సవాలలో ఊరేగింపుగా ద్వారకామాయికి తెచ్చేవారు. శ్రీసాయి సచ్చరిత్ర పారాయణం చేసేటప్పుడు వీటిని పూజించేవారు.

ఇందులోని రెండుగా విభజిస్తూ ఇరువైపులా శిధిలావస్థలో వున్న ఇనుప తలుపులున్నాయి. రెండు హాలులలో మధ్య ప్రదేశం ఖాళీగా వుంది. హారతి సమయాలలో ఈ మధ్య ప్రదేశాన్ని పూజారులు, సంగీతకారులు ఉపయోగిస్తారు. పండుగల వేళ గోపాల్ కాలం వుంటుంది. శ్రీరామనవమికి ఊయలను వ్రేలాడదీస్తారు. ఆడవారి ప్రక్క ఒక కాయ తలుపు నేలపై వుంటుంది. అది తళ వరసకు దారితీస్తుంది. ఈ నేలమాళిగలో బాబాగారి ఎన్నో బంగారు కిరీటాలు, విలువైన వస్తువులుండేవి.

ఇంత క్రితం నిష్క్రమణ మార్గం నందికి కుడి ప్రక్క మరొక చలువరాతి వంపు మార్గం ద్వారా ఉండేది. ఇప్పుడు ప్రముఖ ఆలయం ప్రక్క కార్యాలయం దగ్గర వుంది. దీని ప్రక్క రెండు గదులున్నాయి.

**పుస్తకం/ పోతి:** పాత ప్రసాద్ గేట్ ద్వారా ప్రవేశిస్తే, బాబా వస్తువులున్న గది కనిపిస్తుంది. ఈ వస్తువులు హారతి ఇచ్చేటప్పుడు వాడేవి. పోతి ఈ గదిలోనే వుంది. సాయంకాలం 4గంటలకు పూజారి ఒక అధ్యాయాన్ని పఠిస్తాడు. ఈ పఠనం ఎప్పుడు ప్రారంభమైనందో తెలియదు. 1910లో ఈ గ్రంథం వ్రాయటానికి దంభోల్కర్‌కు అనుమతి వచ్చింది. నిజం చెప్పాలంటే ఈ గ్రంథం వ్రాయటం 1922లో ఆరంభమైంది. 1923 నుండి సాయిలీల మ్యాగజైన్‌లో సీరియల్‌గా వచ్చింది. 1929లో ఈ



గ్రంథం ప్రచురితమైంది. 50వ దశకంలో ఈ పుస్తకానికి బైడింగ్ లేదు. పుటల కట్టలు రెండు కవర్ల మధ్యన పెట్టేవారు. పూజారి విఠల్‌రావ్ మరాఠే ఆ రోజు అధ్యాయాన్ని చదివి గేరు బట్టలో చుట్ట ప్రక్కన పెట్టేవాడు. కాలగతిలో ఎలా పుట్టకట్టలు పోయాయో తెలియదు. ఇప్పుడు బౌండు పుస్తకాన్ని చదువుతున్నారు.

### సువర్ణ కలశం

బాబా పుణ్యతిథి 1874 శాలి వాహనశకం ఆశ్వీయుజ శుద్ధ నవమి తిథి అనగా 1952 సెప్టెంబర్ 29వ తారీఖున వచ్చింది. అప్పుడు స్వర్ణ కలశాన్ని స్థాపించారు. దీనిని సెప్టెంబరు 28వ తారీఖు నుండి 30వ తారీఖు వరకు జరుపుతారు. మొత్తం ఆలయాన్ని/ ఆలయ సముదాయాన్ని విద్యుద్దీపాలతో ప్రకాశమానమై భువిలో వెలసిన స్వర్గమా అన్నట్లు కనిపించేది.

స్థాపన (ఫోటో 11.5) 29వ తారీఖున జరిగింది. ఆ దినాన్ని సువర్ణాక్షరాలతో లిఖించవలసిందే. 1918లో బాబా మహా సమాధి చెందినప్పుడు దశమి పోయి ఏకాదశి రెండు గంటలు ముందే వచ్చింది. 34 సంవత్సరాల తర్వాత అదే నక్షత్ర కూటమి ఏర్పడింది.

కలశ స్థాపన విధిని నిర్వహించుటకు పూనె, ఆలండి. నాసిక్‌ల నుండి చాలామంది పండితులను, విద్వాంసులను ఆహ్వానించారు. ఉదయం 6:30గంటలకు యజ్ఞం ఆరంభమయింది. ఆ తరువాత వివిధ కర్మకాండలు, పూజలు నిర్వహించ బడ్డాయి. ఉదయం 8గంటల వేళ 3 అడుగుల పొడవున్న స్వర్ణ కలశాన్ని ఊరేగింపుగా గ్రామ వీధులగుండా తీసుకొచ్చారు. పెక్కుమంది భక్తులకు స్వర్ణ కలశానికి నమస్కరించుటకు, స్మృశించుటకు, ప్రార్థించుటకు అవకాశం దొరికింది. ఊరేగింపులో వివాహిత/ సువాసిని స్త్రీలు వివిధ ప్రదేశాలలో పంచరథి జరిపారు. భక్తులు బాబా నామాన్ని జపం చేస్తూ "సాయినాథ్ మహరాజ్‌కి జై" అని బిగ్గరగా నినాదాలు చేశారు.

ఒకేసారి వేదమంత్రాలు పఠించేవాడు. మతపరమైన కర్మకాండలను ఒనరించేవారు. ఉదయం 10.45గంటలకు కలశాన్ని సమాధి మందిర గోపురానికి తీసికెళ్ళేవారు. ఒక క్రేన్ కూడా వుండేది. దానిపై ఒక ప్రత్యేక వ్యాస పీఠాన్ని, వేదికను నిర్మించేవారు. ఈ వేదికపై డాక్టర్ రామచంద్ర ప్రహ్లాద్ పర్నేకర్, సంస్థాన్ సభ్యులు గోపుర శిఖరానికి చేరుకొని ఉదయం 11గంటలకు డాక్టర్ పర్నేకర్ గోపురంపై స్వర్ణ కలశాన్ని నిలిపేవారు.

క్రింద నిల్చున్న భక్తులు సంతోషంతో నమస్కారాలు చేసి సాయినాథ్ మహరాజ్‌కు జయ ధ్యానాలు చేసేవారు. సంస్థానం వారి దగ్గర 25 తుపాకీ వందనాలందించే ప్రత్యేక సాధనముండేది. ఎన్.వి. సవంత్‌గారు కాషాయ రంగు జెండాను తెచ్చి కలశానికి తగిలించేవారు. ఇలా స్వర్ణ కలశస్థాపనోత్సవము ముగిసేది.

1954లో సమాధిపైన బాబా ఫోటోగ్రాఫ్ మాత్రమే ఉండేది. (ఫోటో 11.6) భక్తులు షిరిడీకి వస్తున్నారని, వారి సమూహాలు విపరీతంగా పెరుగుతున్నాయని సంస్థానం వారు గ్రహించారు. అందువల్ల బాబా మూర్తిని రూపొందించాలని నిశ్చయించారు. తరువాత పని మంచి పేరున్న శిల్పిని ఎంచుకోవటం జీవం ఉట్టిపడునట్లు మూర్తిని చెక్కగల శిల్పియై వుండాలని తలచి మహారాష్ట్ర నుండి ఐదుమంది ప్రఖ్యాత శిల్పులను ఎంపిక చేశారు. వారిలో తాలిమ్ ఒకరు. ప్రతి శిల్పికి నలుపు, తెలుపున్న బాబా ఫోటో గ్రాఫ్‌నిచ్చారు. 1954లో 36వ పుణ్య తిథినాడు శ్రీసాయిబాబా పూర్ణ విగ్రహాన్ని అన్ని విధివిధానాలతో "స్థాపన సంస్థ వస్థపక్ సమాత్" వారు ప్రతిష్టించారు.

ఈ ద్వారాలకు ఆనుకొని ఒక హాలు వుంది. అందులో మొదట అంతస్తులో పెక్కు గదులున్నాయి. ఈ అంతస్తులో గల రైలింగ్స్ (ఇనుప కమ్మీలు) వెంబడి బాబా కోసం సర్వ సంపదలు వదిలివేసిన ప్రియ భక్తుల ఫోటోలు వ్రేలాడదీయబడినవి. ఈ గదులను కార్యాలయాలుగా వాడుతున్నారు.



## బాబాగారి ప్రదర్శనశాల

పండుగల కోసం ఊరేగింపుగా తెచ్చిన బాబా చిత్తరువును (ఫోటో 11.4). ఈ ప్రదర్శనశాలలో ఉంచారు. దీనిముందు ఒక ప్లాస్టిక్ డబ్బా బాబా పాదుకలతో వుంది. దీనిమూతపై బాబా 'సటకా'కు ప్లాస్టిక్ చుట్టి పెట్టారు. ఈ పాదుకలను 1980 వరకు చావడిలోని ఒక గాజు పెట్టెపై పెట్టేవారు.

1990 వరకు పెట్టె పైభాగాన 'సటకా'ను బాహాటంగా పెట్టేవారు. చాలామంది భక్తులు శ్రీగంధపు నూనెనో లేక మరొకటో పట్టం చేశారు. ఇప్పుడు దీన్ని ఒక ప్లాస్టిక్ కవరులో పెట్టారు. పవిత్ర ద్రవ్యాలన్నీటిని సురక్షితంగా భద్రపరిచేందుకు సంస్థానం వారు ముందస్తు జాగ్రత్త తీసుకున్నారు. పాదుకలు, సటకా వేనుక ధునిమాయి ముందు కూర్చున్న బాబా చిత్తరువు ఉంది. ఈ చిత్తరువును పవిత్ర దినాలలో, ఉత్సవాలలో ఊరేగింపుగా ద్వారకామాయికి తెచ్చేవారు. శ్రీసాయి సచ్చరిత్ర పారాయణం చేసేటప్పుడు వీటిని పూజించేవారు.

ఇందులోని హాలును రెండుగా విభజిస్తూ ఇరువైపులా శిధిలావస్థలోవున్న ఇనుప తలుపులున్నాయి. రెండు హాలులలో మధ్యప్రదేశం ఖాళీగా వుంది. హారతి సమయాలలో ఈ మధ్యప్రదేశాన్ని పూజారులు, సంగీతకారులు ఉపయోగిస్తారు. పండుగల వేళ గోపాల్ కాలా వుంటుంది. శ్రీరామనవమికి ఊయలను వ్రేలాడదీస్తారు. ఆడవారి ప్రక్క ఒక కాయ తలుపు నేలపై వుంటుంది. అది తళవరసకు దారి తీస్తుంది. ఈ నేల మాళిగలో బాబాగారికి ఎన్నో బంగారు కిరీటాలు, విలువైన వస్తువులుండేవి.

ఇంతక్రితం నిష్క్రమణ మార్గం. నందికి కుడిప్రక్క మరొక చలువరాతి వంపు మార్గం ద్వారా ఉండేది. ఇప్పుడు ప్రముఖ్ ఆలయం ప్రక్క కార్యాలం దగ్గర వుంది. దీని ప్రక్క రెండు గదులున్నాయి.

**పుస్తకం/పోతి:** పాత ప్రసాద్ గేట్ ద్వారా ప్రవేశిస్తే, బాబా వస్తువులున్న గది

కనిపిస్తుంది. ఈ వస్తువులు హారతి ఇచ్చేటప్పుడు వాడేవి. పోతి ఈ గదిలోనే వుంది. సాయంకాలం 4గంటలకు పూజారి ఒక అధ్యాయాన్ని పఠిస్తాడు. ఈ పఠనం ఎప్పుడు ప్రారంభమైందో తెలియదు. 1910లో ఈ గ్రంథం వ్రాయటానికి దంభోల్కర్‌కు అనుమతి వచ్చింది. నిజం చెప్పాలంటే ఈ గ్రంథం వ్రాయటం 1922లో ఆరంభమయింది. 1923 నుండి సాయిలీల మ్యాగజైన్‌లో సీరియల్‌గా వచ్చింది. 1929లో ఈ గ్రంథం ప్రచురితమయింది. 50వ దశకంలో ఈ పుస్తకానికి బైండింగ్‌లేదు. పుట్టల కట్టలు రెండు కవర్ల మధ్యన పెట్టేవారు. పూజారి విఠల్‌రావ్ మరాఠే ఆ రోజు అధ్యాయాన్ని చదివి గెరు బట్టలో చుట్టి ప్రక్కన పెట్టేవారు. కాలగతిలో ఎలా పుట్టకట్టలు పోయాయో తెలియదు. ఇప్పుడు బౌండు పుస్తకాన్ని చదువుతున్నారు. తాలిమ్ సంస్థాన్ వారిని కలిసి, తిరస్కరింపబడిన శిల్పం నష్టపరిహారం ప్రశ్నను లేవనెత్తాడు. "ఎవరిని ఎంపిక చేశారన్నది ముఖ్యంకాదు. ఇతర శిల్పులను నిరుత్సాహపరచకూడదు. ఎందుకంటే వారు ఎంతో సమయాన్ని వెచ్చించారు. శక్తిని ధారపోశారు. నమ్మకం పెట్టుకున్నారు. కావున ఒక్కొక్కరికి రూ.5000/–లు కనీసం ఇవ్వాలనుకున్నాడు."

సంస్థాన్‌వారు అతడి అభ్యర్ధనను విని " మా సంస్థాన్ ధనవంతమైనదికాదు. మొత్తం ఎక్కువ అయినా ఆ మొత్తాన్ని తెచ్చి శిల్పులకిస్తాము" అన్నారు.

శిల్పులు చాలా అదృష్టవంతులనుకున్నారు. కాని పని కఠినమైనది. మూర్తిని రూపొందించేందుకు శిల్పి ముందు ఒక వ్యక్తి కూర్చోవాలి. శిల్పులెవరు బాబాను చూడలేదు. మరొక ఇబ్బంది ఏమంటే ఒక్కొక్క శిల్పికి ఒక చిన్న ఫోటో గ్రాఫ్‌ను ఇచ్చారు. కూర్చునే దానిక వ్యక్తి లభ్యంకానందున వివిధ కోణాల్లో తీసిన ఫోటో లెన్నిటినో వారికిచ్చారు.



నమూనాను తయారుచేసే పద్ధతి సుదీర్ఘమైనది. క్లిష్టమైనది (ఫోటో 11.7) నమూనాను 'తడిస్థితి'లో రెండు నెలలుంచారు. దానివల్ల ముఖ కవలికలు చక్కగా వస్తాయి. నమూనాను పారదర్శకమైన ఫిల్మ్‌తో కప్పేశారు. తాలిమ్ అవసరమైన చర్యలు తీసుకున్నాడు. ప్రతి ఉదయాన బ్రహ్మ ముహూర్తంలో వెళ్ళి నమూనాలో వుండే బాబాకు నమస్కరించేవాడు. అత్యంత ఆదరంగా ప్రార్థిస్తూ 'బాబా ఒక్కసారి దర్శనమివ్వు. నా తృప్తిదీరా నిన్ను చూసుకనీ, ఈ మూర్తిని నీవలె తీర్చిదిద్దుటకు నాకు శక్తిని, ధైర్యాన్ని ఇవ్వు" అనేవాడు. నిజం చెప్పాలంటే ప్రతిక్షణం మనసులో ప్రార్థించుకునేవాడు. బాబా నామం అతని పెదాలపై తొణికిసలాడేది. దినాలు గడుస్తున్నాయి. కాని తాలిమ్‌కు బాబా దర్శనంకాలేదు. బాబా ముఖాన్ని చెక్కలేదు. మూర్తిని పూర్తి చేయుటకు గడువు 10 రోజులే వుంది. నమూనా పూర్తి అయిందా అని అడుగుతూ సంస్థానం వారి నుండి పిలుపు వచ్చింది. నమూనాను చూసే దానికి వస్తున్నామని చెప్పారు.

బాబా దర్శనం కోసం తాలిమ్ రేయింబవళ్ళు ప్రార్థించనారంభించాడు. ఇతడు భక్తి పరాయణుడు. క్రమశిక్షణ గలవాడు. ఉదయాన్నే నిద్రలేచి, స్నానం చేసి ఇష్ట దైవమైన విఠల్‌కు పూజ చేసేవాడు. ఆ తరువాత క్రిందనున్న స్టూడియోకి వెళ్ళి అక్కడున్న దేవతలకు పూజ చేసి పని ఆరంభించేవాడు.

ఒకరోజు ఉదయాన్నే స్టూడియోకెళ్ళాడు. స్టూడియోలో రెండు గదులున్నాయి. నమూనా వెనుక గదిలో వుంది. రెండు గదులలో లైట్లు వేయడానికి స్విచ్‌బోర్డు అక్కడే వుంది. చీకట్లోనే ఆ గదికెళ్ళాడు. ఆ గది అంతా చీకటిమయంగా వుంది. గదిలోకి అడుగుపెట్టగానే, బాబా నమూనా వేల సూర్యలకాంతితో కన్పడింది. ఆ వెలుగును చూడలేక కళ్ళు మూసుకున్నాడు. "చూడు.. నన్ను చూడు" అనే మాటలు విన్నాడు. అతని ముందు బాబా ప్రత్యక్షమయ్యాడు. ఒకరునొకరు చూసుకున్నారు. అతనికి

బాబా కళ్ళు తప్ప ఏమీ కనిపించలేదు. ఆమైకంలో తాలిమ్ రేయింబవళు ్ళ పని చేసి నమూనాను పూర్తి చేశాడు. సంస్థాన్ కమిటీవారు ఇతర నమూనాలను చూశాము. అతని నమూనాను చూసే దానికి వస్తున్నామని తాలిమ్‌కు తెలియజేశారు. తాలిమ్ వారిని వెనుకగదికి తీసికెళ్ళాడు. వారు నమూనా ముందు నిలబడ్డారు. తాలిమ్ తెరను తొలగించాడు. అలా తొలగిస్తూనే కమిటీవారు నిశ్శబ్ధంగా నమూనాను చూశారు. వెంటనే వారు ఆనందంతో కన్నీటి పర్యంతమయ్యారు. వారు తాలిమ్ దగ్గరికొచ్చి, చేయిపట్టుకొని "నీవు, నీవు మాత్రమే బాబా మూర్తిని చెక్కగలవు" అన్నారు.

As narrated by Harish B.Talim in Sai Anubhav.

1954 అక్టోబర్ 7వ తారీఖున బాబా సమాధి వెనుక పడమటి గోడ వేదిక ప్రక్కన జీవమున్నట్లున్న బాబా చలువరాతి విగ్రహాన్ని ప్రతిష్టించారు.

**శిల్ప మహర్షి బాలాజి వసంతరావ్ తాలిమ్ అలియాస్ భావూసాహెబ్**

బాలాజి 188లో హైదరాబాద్‌లో జన్మించాడు. అతని తండ్రి భార్య అయిన సరస్వతిని, ముప్వురు పిల్లలను వదలి తొందరగా చనిపోయాడు. వారు బొంబాయికి వచ్చారు. అచట బాలాజి తన విద్యనార్జించాడు.

బాలాజి పాఠశాల విద్య అయిన తర్వాత జె.జె. ఆర్ట్స్ పాఠశాలలో చేరాడు. "డావీకుర్షీత్ జీ" ఉపకార వేతనం పొంది విద్యను పూర్తి చేశాడు. బాలాజి మంచి శిల్పి, చిత్రకారుడు. చిత్తరువులు గీయటం అతని ప్రత్యేకత. 1918లో 'తాలిమ్ ఆర్ట్స్ స్టూడియో' ఏర్పాటు చేశారు. అతడు ఎన్నో అవార్డులు, స్వర్ణ పతకాలు, ప్రశంసలు పొందాడు. విగ్రహాలలో ముంబాయి, పూనెలందునట్లు చెక్కించటానికి, 'ముంబాయి సుందరీకరణకు' తాలిమ్‌నే ఎంపిక చేసుకున్నారు. బ్రిటీషువారు అతని పనితీరును ప్రశంసించి ఎన్నో పనులను అప్పగించారు. ఇది ఈ గొప్ప శిల్పి జీవిత చరిత్ర.



## బాబామూర్తిని చెక్కుట

షిరిడి సాయిబాబా సంస్థానం వారు బాబా మూర్తిని చెక్కమని తాలిమ్‌కు పని అప్పగించారు. కర్మార గనుల నుండి ఇటాలియన్ ఏ గ్రేడ్ చలువరాతిని అతని స్టూడియోకు పంపారు. రాతిపై కూర్చున్న భంగిమలో $5\frac{1}{2}$ అడుగుల బాబా విగ్రహాన్ని చెక్కమని ఒప్పందమైంది. నిలువెత్తు విగ్రహం కంటే పెద్దదైన విగ్రహము చెక్కాలని దానర్థం. చలువరాతి విగ్రహం చెక్కాలన్నప్పుడు విగ్రహం పరిమాణంకంటే చలువరాతి పరిమాణం పెద్దదై వుండాలి. దానిని నిదానంగా, శ్రమకోర్చి చెక్కవలసి వుంటుంది.

చలువరాతి బండ నుండి బాబామూర్తిని చెక్కాలి కాబట్టి తాలిమ్ ఆ రాతి నాణ్యతను పట్టించుకోలేదు. మంచి చలువరాయిని మాత్రమే వాడుతారనే నమ్మకం వుండేది. విగ్రహం చెక్కటానికి అన్నీ అనుమానాలే, నష్టాలే, రాతిలోపల వున్న లోపం బయటికి కనిపించదు. లోపాలను చూడటానికి ఏ సాధనం లేదు. లోపాలు వెంట్రుకవాసి చీలిక నుండి పెద్ద పగుళ్ళ వరకు ఉండవచ్చు. అప్పుడప్పుడు రాతి లోపల గాని తొర్రలుండవచ్చు. ఆ తొర్రలను ఏ పదార్థం పూరింపలేదు. ఇతర సందర్భాలలో రాతిని పాలిష్ చేసి నీటితో కడిగితే రంగు మరకలుండవచ్చు. విగ్రహానికి ఏ లోపం వున్నా, చీలిక, పగుళ్ళు వున్నా దానిని పూజింపకూడదు. శిల్పి చెక్కడం ఆపేయాలి. మరొక విగ్రహాన్ని చెక్కాలి.

ఒకానొక శుభ సందర్భంలో చెక్కటం ఆరంభమైంది. రాతిని పై నుండి క్రిందకి చెక్కాడు. తాలిమ్ చెక్కేటప్పుడు నమూనాను ముందుంచుకున్నాడు. పని మెల్లిగా సాగుతోంది. అతడి దైనందిన కార్యక్రమం స్టూడియో తెరుస్తూనే సహాయ శిల్పులు వచ్చి పని మొదలుపెడతారు. కఱకుగా వున్న కొనలను నునుపు చేసి మిట్ట పల్లములు, హెచ్చు తగ్గులను నగిషీ చేస్తారు. తాలిమ్ స్టూడియోకు 11గంటలకు వచ్చి తన పనిని కొనసాగిస్తాడు. (ఫోటో 11.8)

తాలిమ్ బాబా కుడి మోకాలి వరకు విగ్రహాన్ని చెక్కాడు. ఒకరోజు అతను స్టూడియోకు వచ్చేటప్పటికి సహాయ శిల్పులంతా బిక్క ముఖం వేసుకొని సోమరిగా కూర్చొని వున్నారు. ఏమి జరిగిందో తెలుసుకోవాలనుకున్నాడు. వారు తాలిమ్‌తో "మేము నగిషీ చేయడం ప్రారంభిస్తే వింత శబ్దాలను విన్నాము. మేము భయపడి పని ఆపేశాం" అన్నారు. తాలిమ్ తన ఉలిని తీసుకొని బాబా కుడికాలు పైన కొట్టాడు. భయంకర శబ్దం విన్నాడు. అతని తల తిరిగింది. ఆ శబ్దం విపత్తును, ప్రమాదాన్ని తెలియజేస్తోంది. అతడు "బాబా నాకు దర్శనమిచ్చి దీవించాడు. కాబట్టి అలా జరగదు" అనుకున్నాడు. తన సహాయకులను రెండు రోజులు ఆగమన్నాడు. తరువాత రెండు రోజులు తన ఉలితో వివిధ చోట్ల వివిధ వేళల్లో కొట్టాడు. అదే శబ్దం వచ్చింది. రాతి లోపల వున్న గాలి తీవ్ర శబ్దం అని నిర్ధారించుకున్నాడు.

చివరకు తాలిమ్ ఒక పూలదండ తెచ్చి అసంపూర్ణ మూర్తి మెడలో వేశాడు. కొబ్బరికాయ కొట్టి మూర్తి ముందు సాష్టాంగ నమస్కారం చేశాడు. అతని సహాయకులు అలాగే చేశారు. వారు దీనంగా బాబాను ప్రార్థించారు. దీవెనలనిమ్మని కోరారు. తాలిమ్ అప్పుడు కుడి మోకాలి క్రింద తన ఉలితో కొట్టాడు. 2' అడుగులు వెడల్పు గల పెద్ద రాతి ముక్క నేలపై పడింది. 'ధడ్' అని.

తాలిమ్ తన కళ్ళను తానే నమ్మలేకపోయాడు. ఆ ముక్కనే తొలగించాల్సి వుండేది. బాబా దయతో 2' అంగుళాల రాతిని వదలివేశాడు. అందువల్ల విగ్రహం నునుపుగా నగిషీ చేయబడింది. బాబా కుడిమోకాలు క్రింద ఎడమకాలి పాదం దగ్గర పడ్డ ముక్క అది.

అలా అందమైన బాబా విగ్రహం చెక్కబడి షిరిడీకి పంపించటం జరిగింది. 1952లో ఆరంభమైన పని 1954లో ప్రాణప్రతిష్ఠతో ముగిసింది. తాలిమ్ తన 82వ ఏట అనగా 1970 డిశంబర్ 25వ తారీఖున తన తుది శ్వాస విడిచాడు.



## బాబా విగ్రహ ప్రాణప్రతిష్ఠ

1954 అక్టోబరు 2వ తారీఖున విగ్రహము ఒక ప్రత్యేక భారీ వాహనంలో షిరిడీకి తేబడింది. విగ్రహాన్ని తెచ్చే వ్యాను ఖండోబా ఆలయం వద్ద నిలబడింది. అక్కడ నుండి గ్రామం గుండా ఊరేగింపుగా తెచ్చి బాబా సమాధి ప్రక్కన పెట్టారు.

**విష్ణు యజ్ఞం:** సమితివారు విష్ణు యజ్ఞం, పవమాన్ పంచ్ సూక్త యజ్ఞం, తిలయజ్ఞం చేయాలని నిశ్చయించారు. 48 పవమాన్ పంచసూక్త యజ్ఞాలు రెండు లఘు విష్ణు యజ్ఞాలకు సమానం. ఇది మూడు రోజుల వేడుక. యజ్ఞం చేయటానికి వేద శాస్త్ర పండితులిరువురిని ఆహ్వానించారు. వారు ముంబాయి వాస్తవ్యులైన పండిట్ మాధవరావ్ జోషి, బాలచంద్ర శ్రీపాద కనీత్కర్లు, వీరికి సహాయం చేయటానికి తాత్యా జోషి, వినాయక్ అధవాలె నారాయణరావ్ జోగేల్కర్, గంగారావ్ కేల్కర్లు వచ్చారు. వీరితో పాటు ముంబాయి నుండి మరో ఆరుమంది పండితులు యజ్ఞం ఆచరించటానికి వచ్చారు.

మంగళవారం రోజున యజ్ఞప్రాంతాన్ని ఒక తాడుతో విభజించారు. యజ్ఞ ప్రాంతం బాబా ఆసీనుడయ్యే చోటు. శాస్త్రం ప్రకారం ఒక హోమ గుండం ఏర్పాటు చేశారు. సమితి సభ్యులు ద్వారకామాయిలోని చిత్తరువుకు, గురుస్థాన్‌లోని చిత్తరువుకు, సమాధి మందిరంలోని పాదుకలకు, గ్రామదేవతలకు తాంబూలం (పాన్ బీడ) సుపారి (వక్క), కొబ్బరికాయ అర్పించారు. ఉత్సవం జయప్రదం కావాలని, దీవెనలనివ్వాలని వారు ప్రార్థించారు.

శ్రీ విష్ణు భగవానుని స్వర్ణ ప్రతిమనుకొన్నారు. దీని బరువు మూడు అణాలు. గరుడుని ప్రతిమ వెండితో చేయబడింది. ఒక చిన్న వేదికపై మహా విష్ణు ప్రతిమ, గరుడ ప్రతిమ స్థాపనలు జరిగాయి. మరొక వేదికపై నవగ్రహ స్థాపన జరిగింది. తులసి దళాలతో విష్ణు పూజగావించారు.

సహస్ర నామ పూజ జరిపేటప్పుడు తులసి, అందమైన పూలమాలలతో అలంకరించారు. పూజ తర్వాత అర్పించిన తులసి, పూలమాలలు విష్ణు స్వరూపాన్ని పొందాయి. ఈ అద్భుతాన్ని చూసిన ప్రతి భక్తుడు అమితానంద భరితులయ్యారు. రాత్రి 8గంటల వేళ పూర్ణాహుతితో యజ్ఞం ముగిసింది. కమిటీ వారు చాలా మంది భక్తులు ఇందులో పాల్గొన్నారు. తరువాత బలిదానం నిర్వహించబడింది. ఈ పూజలను ఆశ్వీయుజ శుద్ధ నవమి బుధవారం ఒనరించారు.

మూర్తి ముసుగు తొలగించుట

కాకడ హారతి తర్వాత బాబా సమాధికి మంగళస్నానం విజయదశమి శుద్ధ దశమి గురువారం రోజున చేయించారు. ఉత్సవాలన్ని ప్రాణ ప్రతిష్ఠ, పుణ్యావచన విధితో ఆరంభమయ్యాయి. అడ్డంకులు తొలగటానికి గణపతి పూజతో ఆరంభమయింది. దీని తర్వాత పుణ్యావచన పూజ జరిగింది. పుణ్యావచన అర్థం ఇది. 'పుణ్య' అనగా సత్కార్యము 'అహ' ఆరోజు 'వచన' అనగా మంత్రోచ్ఛరణ. స్థల, వస్తు, ప్రజ మూర్తి అశుద్ధులను తొలగించటం ఈ పూజలో కలశ స్థాపన వుంటుంది. కలశాన్ని పవిత్ర ద్రవ్యాలతో నింపుతారు. తరువాత వరుణ స్థాపన చేస్తారు. కలశానికి నాలుగువైపులా వేదస్థాపన జరుగుతుంది. వరుణునికి పూజ చేస్తారు. అతని దీవెనలను 'పుణ్య, కళ్యాణ, వృద్ధి, శ్రీ రూపంలో పొందుతారు. ఈ పూజను దేవ్ అతని భార్య నళినీ బాయి చేస్తారు. అప్పుడు విగ్రహానికుండే ముసుగును తొలగిస్తారు. భక్తులు గంగా నది నుండి నీరు తెచ్చి మూర్తికి మంగళస్నానం చేయిస్తారు. దీని తరాప్త లఘు రుద్రాభిషేకం వుంటుంది. ముసుగు / తెరను తొలగించటం స్వామి శర్ణానంద చేశాడు. అతడు బాబాకు అత్యంత ప్రియభక్తుడు. బాబాతో చాలా సంవత్సరాలున్నవాడు. ఈ ఆనందదాయకమైన పూజను నందదీప్ ఫిల్మ్ ప్రొడక్షన్స్ వారు ఫిల్మ్ రూపంలో తీశారు.



ఉదయం 11గంటలకు ప్రముఖ అతిథులకు బాబా సమాధి నుండి తీసి శాలువలను బహూకరించారు. తారువాత కీర్తన కార్యక్రమమును దాసగణు మహరాజ్ శిష్యుడైన అనంతరావ్ అథవాలే జరిపించాడున. కీర్తనల సారం ఏకనాథ్ మహరాజ్ గురువైన శ్రీ జనార్ధన్ స్వామిని గురించిన కీర్తనలవి. శ్రీ జనార్ధన్ స్వామి దత్తాత్రేయ ప్రభువును దర్శనం చేసుకున్న భాగ్యశీలి. కీర్తన విజయవంతమైంది. ప్రతి ఒకరు ఆనందించారు. కొన్ని అనివార్య కారణాల వల్ల దాసగణు మహరాజ్ హాజరుకానందున వారి తరుపున అనంతరావ్ క్షమాపణ చెప్పాడు. మధ్యాహ్నం 1.30 గంటలకు కీర్తన ముగిసింది.

ఆ తరువాత 'ఆరాధన విధి' భోజన గృహంలో ఆరంభమైంది. ఈ విధికి 116 మంది బ్రాహ్మణులుండాలని 1953లో నిశ్చయించారు. 9మంది బ్రాహ్మణులు షిరిడి నుండి ఏడు మంది ముంబాయి నుండి వచ్చారు. వారు బాబా సమాధి ముందు మంత్రాలను పఠించారు. ఆ తరువాత ధూప హారతి జరిగింది.

మరుసటి రోజు ఏకాదశి. సంస్థానంలోని ప్రతి ఉద్యోగికి వస్త్రాలను పంచిపెట్టారు. రేయింబవళ్ళు ప్రఖ్యాత కీర్తాంకరులచే కీర్తన చేయించారు. ఆధ్యాత్మిక శక్తితో వాతావరణం నిండిపోయింది.

మరుసటిరోజు శనివారం తొమ్మిదవ రోజు వేడుకల చివరి రోజు. పెద్ద పండుగ ముగింపు వలె షిరిడీలో కూడా గోపాల్కాలా జరిగేది. కాలకీర్తనను ప్రముఖ కీర్తాంకరుడైన సదాశివ బువా పురాణిక్ అలందీకర్ ఒనరించారు. అలా బాబా మూర్తికి ప్రాణ ప్రతిష్ఠ భక్తి, ప్రేమానందాలతో వైభవంగా జరిగింది.

Shri Sai Leela Magazine Vasrsh 31 Ank10 1954 Written by Shri Padanth Baba Chrya Balachi Baba

2004లో విగ్రహ 50వ సాంవత్సరికం రోజున లెండీబాగ్‌లో మూడు రోజుల యజ్ఞాన్ని ఆచరించారు. సమాధి 6 అడుగుల పొడవు 2 అడుగుల వెడల్పు వుంది. దీనిచుట్టూ 9'×9' పొడవు వెడల్పులతో 3' అడుగుల ఎత్తుతో ఒక పీఠం వుంది. ఈ పీఠం చేరేందుకు మూడు మెట్లున్నాయి. మూడవ మెట్టుపై ఈ పదాలను చెక్కారు.

"1918 అక్టోబర్ 15వ తారీఖు మంగళవారం అశ్విని శుద్ధ దశమి 10వ రోజున శ్రీసాయి బాబా సమాధి చెందాడు. మెట్ల మధ్య భాగంలో మరాఠీ భాషలో చెక్కారు. రెండువైపులా ఉర్దు శాసనాలున్నవి. ఎడమవైపున ఇస్లామిక్ తారీఖ్ వుంది. ఆ శాసనం ఇలా "తారీఖ్ వఫత్ సాయిబాబా 9 మొహరం 1939 సన్ హగంనాసిక్" చెపుతుంది. కుడిప్రక్క శాసనం ఇలా" లిఖే ఏక్‌జానే మజ్‌మన్ ఖలీఔర్‌సికందర్ మొహిబ్ దర్ దునియా దోనో హా ఖ్ ఖల్ " చెపుతుంది.

పై ఉర్దూ పదాలకు అనువాదం ఇది. తత్త్వవేత్త, సికిందర్ ఈ ప్రపంచంలోకి ఖాళీ చేతితో వచ్చారు. ప్రపంచాన్ని వీడేటప్పుడు రెండు చేతులు ఖాళీ అని పేరొందిన వ్యాసంలో వ్రాయబడింది.

ఈ శాసనం నుండి ఎన్నో ప్రశ్నలు ఉత్పన్నమయ్యాయి. ఎప్పుడు దీన్ని చేర్చారు? పాత సాయి సచ్చరిత్రోని ఫోటోలు ఈ విషయాన్ని చూపించవు. మధ్య శాసనం మాత్రమే ఉంది. బాబా సమాధి మెట్టుపై ఎందుకు వ్రాయబడింది. ఇది చరమ శ్లోకం వంటిదైతే బాబా ప్రతి ఒకరి కోరికలు తీరుస్తున్నట్లు ఎవరు వట్టి చేతులతో తిరిగి వెళ్ళేవారు కాదని అర్థం. బాబాను వేల కోరికలనడిగి వాటిని పొందినా ఈ ప్రపంచాన్ని వట్టి చేతులతోనే  వీడుతున్నామని గుర్తుంచుకోమని బాబా హెచ్చరిక చేస్తున్నాడనుకోవాలా?



ప్రతిరోజు బాబా మూర్తికి, సమాధికి మంగళస్నానం చేయించి అష్టగంధంతో అలంకరిస్తారు. సమాధిని అందమైన శాలువతో కప్పుతారు. చలికాలంలో వేడిగా వుండే శాలువను, వేసవి కాలంలో కాటన్ శాలువను కప్పుతారు. చలికాలమంతటా దీపావళి పండుగ నుండి బాబాకు ఉన్ని శాలువను కప్పేందుకు తగు జాగ్రత్తలు తీసుకుంటారు. ఫాల్గుణ మాసంలో హోలీ రోజున ఉన్ని శాలువను వాడటం ఆపేశారు.

1936 మార్చి 8వ తారీఖు సోమవారం కాకడ హారతి తర్వాత సమాధి మీద వుండే ఉన్ని శాలువ దానంత అదే ప్రక్కకు కదిలినట్లు శ్యామా, ఎంతోమంది భక్తులు గమనించారు. బాబాకు వేడిగా ఉన్నందున ఉన్ని శాలువను తొలగించాడని దానర్ధమని వారు గ్రహించారు. ఈ కారణం వల్ల ఆ రోజుల్లో శాలువను మార్చటంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకునేవారు.

Shri Sai Leela Magazine Ank 1,2,3year B. Shake 1858(1936)

ఈ దైనందిన కార్యక్రమాన్ని ద్వారకామాయిలో కూడా పాటిస్తారు. బాబా మూర్తి ప్రక్కన రాత్రంతా కిరోసిను లాంతరు పెట్టే ఆచారముండేది. లాంతరు ప్రక్కన నీరు నింపిన రాగి పాత్ర పెట్టేవారు. బాబా షిరిడీలో వున్నంతవరకు రాధాకృష్ణమాయి ఇదంతా చేసేది. సేజ్ హారతి (పవళింపు సేవ) తర్వాత మూర్తికి, సమాధికి దోమతెర కప్పుతారు. మరుసటి రోజు ఉదయం కాకడ హారతికి ముందు దీనిని తొలగిస్తారు. కాకడ హారతి వేళలో బాబా మూర్తికి చక్కెర కలిపిన వెన్నను నైవేద్యంగా అర్పిస్తారు. వెన్న పాలలో అదృశ్య రూపంలో వుంటుందని కొన్ని ప్రక్రియల ద్వారా దృశ్యమవుతుందని అది పాలలో గాని, నీటిలో గాని కరగకపోవటం దీని విశిష్టత. అలాగే మనం కూడా సంపూర్ణ శరణాగతిని పొందాలని బాబా కోరుతన్నాడు.

భువిలో ప్రతి జీవి పుట్టుకతో పాలంత స్వచ్ఛమైన జీవి. పెరిగే కొద్దీ కుటుంబం, సమాజం ప్రభావం దానిపైపడి మాయాభ్రమలతో కలుషితమవుతుంది పెరుగువలె. ఈ సమయంలోనే సద్గురువు కృప అవసరం. ఆ సద్గురువు మన పెరుగును చిలికి 'ఆత్మ సాక్షాత్కారమనే వెన్నను తీస్తాడు. ఒకసారి వెన్న ఏర్పడిన తర్వాత భవసాగరంలో మునగకుండా తేలుతుంది.'

లఘు హారతి ముందు అల్పాహారం ఇవ్వబడుతుంది. "షిర్డి మజ్ హే పుండరీపుర్" మధ్యాహ్న హారతి ముందు భోజనం ఇవ్వబడుతుంది. ధూప్ హారతి తర్వాత రాత్రి భోజనం వుంటుంది. ఇది సాదారణంగా పచ్చి ఉల్లిపాయలతో "ఝూంకాభకర్" వుంటుంది. ఏకాదశి రోజున ఉపవాస ఆహారముంటుంది. ఏకాదశి అనగా ఉపవాసం రోజు.

ఉపవాసం అనగా భగవంతునికి సామీప్యంలో ఉండటం. అతడిపై ఏకాగ్ర దృష్టి పెట్టటం. ఇంద్రియాలు బాహ్యంగా పనిచేయనప్పుడు వ్యక్తికి ఏకాగ్రత కుదురుతుంది. దీనికి మొదటిసోపానము 'సాత్విక ఆహారం' గైకొనటం. పూజ, నామస్మరణలతో మనసుకు సాత్వికాహారాన్ని ఇవ్వాలి.

బాబా ఆహారాన్ని సమాధి మందిరానికి వెనుక వున్న 'నైవేద్యపు' గదిలో వుండేవారు. నైవేద్య కోటీని ఇప్పుడు పై అంతస్తుకు మార్చారు.

**బాబామూర్తి (విగ్రహము)**

బాబా మూర్తిని ఒకే చలువరాతి బండ నుండి మలచారు. దాని ఖరీదు రూ22,000/-లు మూర్తి తూర్పు ముఖమై, ముఖం ఈశాన్య దిశకు వంగింది. ఇది మహా విష్ణు నివాసము. సమాధి మందిరానికి వెళ్ళేప్రతి భక్తుడు బాబా తననే చూస్తున్నాడనే అనుభూతిని పొందగలడు. భక్తులు ఎక్కడ నిలబడ్డా అదే అనుభూతిని పొందగలరు. బాబా వారిని చూడటమే కాదు. దయార్థ్ర దృష్టితో వారిని అన్వేషిస్తున్నాడనే అనుభూతిని పొందగలరు. 1954 అక్టోబర్ 7వ తారీఖున విగ్రహము బాబా సమాధి వెనుక వున్న వేదికపై పడమటి గోడప్రక్కన స్థాపింపబడింది.



**ఇటుక:** ఈ ఇటుక బాబా చిరకాలమిత్రుడు. బాబా సంగని, మహల్సాపతి, కాశీరామ్ షింపీ, మధుఫాల్సే ప్రతిరోజు మంగళస్నానం చేయించి పూజించేవారు. ఒకరోజు అకస్మాత్తుగా ఇటుక పగిలిపోయింది. ఇటుక పగలటం మరణానికి ప్రతీక. 'బాబా ఋణానుబంధం' అన్న గ్రంథంలో ఇటుకను గురించి పూర్తి వివరములు ఇవ్వబడినవి.

ఇటుక పగలటంతో బాబా కలవరపడి "ఇది ఇటుక కాదు. నా బ్రతుకే (అదృష్టం)ఛిద్రమైంది. ఈ ఇటుక నా చిరకాల మిత్రుడు. ఇప్పుడు ఆ మిత్రుడుపోయాడు. కావును నేను కూడా పోవాలి" అన్నాడు. ఆ తరువాత బాబా ఆరోగ్యం క్షీణించినారంభించింది. ఐదవ రోజున బాబా మహాసమాధి చెందాడు. ఈ సంఘటన గురించి శ్రీ సాయి సచ్చరిత్ర 44వ అధ్యాయంలో పేర్కొన్నారు.

బాబా దక్షిణాయనంలో ఎందుకు మహా సమాధి చెందాడు?

యుగాల తరబడి మానవజాతిని మోహింపజేయునవి మృత్యువు. పునర్జన్మలు. దానివల్ల వారిలో దృఢమైన నమ్మకాలు ఏర్పడ్డాయి. ఒకరు శుభదినాన, శుభ ముహుర్తాన, శుభకాలంలో మరణిస్తే పునర్జన్మ వుండదని నమ్ముతారు.

మరణించిన వ్యక్తి పయనించేందుకు ఒక మార్గం ఉంటుంది. శుక్లమార్గం వెలుగుతో కూడిన్నది. ఈ మార్గంలో పయనించిన వారు బ్రహ్మను చేరి పునర్జన్మ వుంటుంది. ఏమైనా మనం చేసిన సత్కర్మలు మన పునర్జన్మను నిర్ధారిస్తాయి. ఈ రెండు మార్గాలు మనలాంటి సాధారణ వ్యక్తులకు సంబంధించినవి.

యోగులు, సన్యాసులు, జ్ఞానులు ఈ మార్గంలో పయనించరని జ్ఞానేశ్వరిలో 9వ అధ్యాయం 23వ ఓవీలో స్పష్టంగా చెప్పబడింది. జ్ఞానేశ్వర్ కృష్ణ పక్షం కార్తీక మాసంలో ఈ భువిని వీడటానికి ఎంచుకున్నాడనేది సరైన ఉదాహరణ. అతని గురువు నివృతినాధ్ కృష్ణ పక్షంలో జ్యేష్ఠతో సమాధినొందాడు. ఇరువురు అత్యున్నత శ్రేణికి చెందిన యోగులు, జ్ఞానులు, సిద్ధులు.

"భిక్షను స్వీకరిస్తూ చెట్టు క్రింద నివసిస్తూ, కుటీరంగాని, ఇల్లుకాని కట్ట నటువంటి వారు ముక్త యోగి. అతడు చినిగిన దుస్తులు ధరిస్తాడు. ఎవరిపైనా ఆధారపడడు. ఇతరుల నుండి సహాయం అర్థించడు. సురక్షితంగా వుంటాడు. ప్రతి జీవిని సమాన దృష్టితో చూస్తాడు. సచ్చిదానంద స్థితిలో వుంటూ అందరిని క్షమిస్తూ వుంటాడు. ప్రేమిస్తూ వుంటాడు. ఇవి ఆత్మజ్ఞానం పొందిన వ్యక్తి లక్షణాలు" అని మనుస్మృతి 10వ అధ్యాయంలో వ్రాయబడింది. అతడు దక్షిణాయానంలో నిర్యాణం చెందితే అతని దివ్యత్వము, ఆధ్యాత్మికత ఏమైనా తగ్గుతుందా? ఒక వీశమైనా తగ్గదు. అతడు పూర్ణ పరబ్రహ్మ స్వరూపుడు. వారు కావాలనుకున్నప్పుడు ఈ భువికి వస్తాడు. కావాలనుకున్నప్పుడు వీడిపోతాడు.

**కొయ్య మంచం:** బాబా మహాసమాధి చెందిన తర్వాత భక్తులందరు దుఃఖంతో కుమిలిపోయారు. పార్థివ శరీరానికి ఎలా వీడ్కోలు పలకాలి అన్న ప్రశ్న ఉత్పన్నమయింది. దురదృష్టవశాత్తు వారిలో వారికి బేధాభిప్రాయాలు వచ్చాయి. వారి అభిప్రాయాలు ఒక కొలిక్కి వచేంతవరకు శరీరాన్ని మంచంపై రెండు రోజులుంచారు. లక్ష్మణ్ మామ స్వప్న దర్శనం వివరణ 'శ్రీసాయినాథ్ నిర్యాణ' శీర్షికన శ్రీసాయి సచ్చరిత్ర 42వ అధ్యాయంలో ఇవ్వబడింది. కాకడ హారతి ఒనరించేటప్పుడు బాబా ఈ మంచంపైనే వుండేవాడు. అందువల్ల అతడు ముస్లిముల, మౌల్వీల ఆక్షేపణలు లెక్కచేయకుండా బాబాపిడికి ఎలా దక్షిణ తాంబూలాలను ఉంచాడు.

శ్రీసాయి సచ్చరిత్ర అధ్యాయం 42

బుట్టివాడ గర్భగుడిలో బాబా సమాధి వుండాలని చివరకు అందరూ నిశ్చయించారు. ఈ మంచంపైన బాబా పార్థివ శరీరాన్ని ఉంచి గ్రామం చుట్టూ ఊరేగింపుగా తీసికెళ్ళారు భక్తులు.



ఈ మంచాన్ని 50వ దశకంలో ద్వారకామాయిలో పెట్టారు. తర్వాత చావడిలో పెట్టారు. మ్యూజియమ్ నిర్మించిన తర్వాత, మ్యూజియమ్‌లో పెట్టారు. మంచం చావడిలో వీల్‌ఛైర్ ప్రక్కన పడమటి గోడకు ఆనించిపెట్టారు. గురు వారం, ఇతర పవిత్ర దినాలలో ఈ మంచాన్ని అలంకరించి బాబా రాజ్ ఉపచార్ ఫోటోగ్రాఫ్‌ను దానిపై పెట్టేవారు. స్త్రీ భక్తులు దానిని పూజించే అవకాశం పొందేవారు. మంచాన్ని బయటకు తెచ్చి, అచట బాబా పల్లకిని వుంచారు.

## బాబా మ్యూజియమ్

మ్యూజియమ్ సరిగ్గా దీక్షిత్ వాడ వెనకల వుంది. ఈ హాలును ప్రసాదాల యంగా ఉపయోగించేవారు. ఆ తరువాత టీ క్యాంటీన్‌గా ఉపయోగించారు. ఈ మ్యూజియమ్‌ను 2001 అక్టోబరు 23వ తారీఖు శుక్రవారం విజయదశమి రోజున తెరిచారు. ఈ మ్యూజియమ్ ఆధ్యాత్మిక శక్తితో నిండిపోయింది. షిరిడీలోని కాదు ప్రపంచంలోని శక్తివంతమైన ప్రదేశాలలో ఇది ఒకటి. బాబా వాడిన స్పృశించిన వస్తువులన్నీ ఇక్కడ వుంచారు.

సంపాదకీయ అవరోధాల వల్ల ప్రతి వ్యాసాన్ని వివరంగా చెప్పటం కుదరదు. ఏదైనా ఒక కథగాని, అర్థంకాని వుంటే వివరించవచ్చు. అన్ని వ్యాసాల ఫోటోగ్రాఫ్‌లు ఇచ్చాను. అవన్ని స్వయంగా వివరణాత్మకమైనవే. సందర్శకుల తర్వాత సంస్థానం వారు సమాచారాన్ని నాకు అందజేశారు.

మ్యూజియమ్‌లో ప్రవేశిస్తూనే ఎడమవైపు బాబాగారి ఒరిజనల్ ఫోటోగ్రాఫ్ వుంది. వెండి సింహాసనంపై వెండి చట్రంలో వున్న ఫోటోగ్రాఫ్‌ను పెట్టారు. ఆ ఫోటోగ్రాఫ్‌లో బాబా రాతిపై ఆసీనుడైన భంగిమలో వున్నాడు. ఆ వెండి సింహాసనానికి ఇరువైపులా నెమళ్ళు, అప్సరసల ప్రతిమలు పెట్టారు. ఫోటోగ్రాఫ్ పైన వెండి ఛత్రం వుంది. వెండి హస్తమున్న చామరము ముందుంది.

ఈ ఫోటోగ్రాఫ్, వెండి సింహాసనం సమాధిపై 1954 వరకు పెట్టారు. గోడకు ఎడమప్రక్క సమాధి ఫోటోగ్రాఫ్ వుంది. రెండువైపులా నెమలి ఈకల గుత్తి/ ఫించం వుంది. ఈ ప్రదర్శన చలువరాతి పందిరితో సమాధి నకలులా వుంది.

నెమలి ఈకల అర్థం ఇచట ఇవ్వవలసి వుంది. వీటి సారాంశం బాబా వెండికిరీటాలపైన చిన్న గురుస్థాన్ ఆలయంలో కన్పట్టుతుంది. నెమలి ఫించం వేయికళ్ళతో ఎలా ఆకర్షిస్తుందో ఈ భౌతిక ప్రపంచం అందంగా, రంగులమయంగా కనిపిస్తుంది. ఒకసారి వాటి మాయలో పడ్డామంటే దానిని విషచక్రంచే చిలక బడతాము. మనం సద్గురువు సంపూర్ణ శరణాగతి పొందితే సద్గురువు వేయికళ్ళ పర్యవేక్షణలో జరుగుతుంది. అలా నెమలి ఫించం సద్గురువు వేల నేత్రాలను తెలియజేస్తుంది.

ఎడమవైపున్న మిద్దెమెట్లు మొదటి అంతస్తుకు దారితీస్తాయి. లోపలికి ప్రవేశిస్తూనే అందంగా అల్లిన ఎరుపు తాజ్‌ను చూడగలం. దీనిని చావడి ఊరేగింపుకు తీసుకెళుతుంటారు. దీని ప్రక్క బాబా నిలుచున్న చిత్ర పటముంది. దీనిముందు మూడు కాటన్ దుస్తుల మూటలున్నాయి. రామచంద్ర ఆత్మారామ్ తర్కాడ్ భటావో గ్రూప్ ఆఫ్ మిల్లు కార్యదర్శి అతను బాబా కోసం ముతక కాటన్ మూటలు తెచ్చేవాడు. బాబా ఒక క్రొత్త కఫ్నీ కుట్టించుకుంటాడని ఆశపడేవాడు. బాబా చినిగిన కఫ్నీతోనే తృప్తిగా ఉండేవాడు.

'కఫ్నీ' అనే పదం 'కఫాన్' అనే పదం నుండి వచ్చింది. కఫాన్ అంటే ప్రేతానికి కప్పే ప్రేత వస్త్రము. కఫ్నీని ధరించేవాడు. నడచే ప్రేత మనిషి, బ్రతికున్న ప్రేత మనిషి ఈ ప్రపంచంలోని ఆకర్షణలకు, వికర్షణలకు అతీతుడని అర్థం. కఫ్నీ మాయకు ప్రతీక. 'ఆవరణ' 'విక్షేపం' అనే రెండు శక్తులు ద్వారా మాయ పనిచేస్తుంది. 'కష్య' లేక తెలుపు కోరికలను భస్మీ పటలస్థితిని తెలియజేస్తుంది. తెలుపు స్వచ్ఛతకు, దోషరహితకు ప్రతీక. మాయలో కూరుకుపోయినప్పటికి దాని దృష్టిలో మనం చచ్చిన వారితో సమానమని తెలుసుకోవాలి.



కఫ్నీ ఆకార/రూప రహితం కాబట్టి స్త్రీ పురుషులిరువురు ధరించవచ్చని మరొక వివరణ. వీరిలో ముఖ కవలికలు భిన్నంగా వున్నప్పటికి స్త్రీ పురుషులు దీన్ని ధరించవచ్చు. అందువల్ల ఇది ఆత్మను తెలియజేస్తుంది. ఆత్మ లింగ, రూప రహితమైనది. దేనితోను ప్రభావితం కాదు. కఫ్నీని ధరించిన బాబా మనకిలా చెపుతున్నాడు. ఆత్మ దేనితోను ఎలా ప్రభావితం కాదో అలాగే ఈ మాయా ప్రపంచంలో నివసిస్తున్న మనం అంటీ ముట్టనట్లుండాలి.

తరువాత బాబా చిత్తరువు. ఇది ఛాయాచిత్రం కాబట్టి అసాధారణమైనది. ఒరిజనల్ చిత్తరువు మహల్సాపతి ఇంట్లో వుంది. ఈ చిత్తరువు ప్రక్క విసనకర్ర వుంది. తరువాత కఫ్నీ ప్రదర్శన సిల్కుతో చేసినది. దీని ప్రక్క ఒక జతపాదుకలు వేదికపై వున్నాయి.

## పాదుకల విశిష్టత

బాబా వట్టి కాళ్ళతో నడచి షిరిడీ నేలను పావనం చేశాడు. అయినా కొంతమంది భక్తులకు పాదుకలనిచ్చాడు. బాబా వాటిని ధరించో, స్పృశించో పాదుకలను భక్తునికిచ్చి పూజించుకొమ్మని చెప్పేవాడు.

మట్టి/మురికి నుండి సంరక్షించుకునేందుకు మనం పాద రక్షలు ధరిస్తాం. పాదరక్ష కామిని, కాచంనం, కశ్యపల నుండి కాపాడే సాధనంగా పనిచేస్తుంది. గర్వము, అసూయ, కావలసిన వారితో వివాదాలు ఈ మూడే మూలకారణాలు. వాసనలన్నీ భువి నుండే జనిస్తాయి. మురికి నుండి ఎలా కాపాడుకుంటామో పాదరక్షలు ధరించటం వల్ల వాసనల నుండి కూడా కాపాడుకుంటూ బాబా పరబ్రహ్మ స్వరూపుడు కాబట్టి ఈ కృత్రిమ రక్షణలు అతనికి అవసరం లేదు. వాసనలను అధిగమించమని భక్తులకు బోధిస్తుంటాడు. ఆకర్షణీయ ప్రపంచంలో జీవిస్తూనే సంయమన జీవితాన్ని గడపాలి. పాదుకలు మురికి నుండి కాపాడినట్లే పాదుకల వలె పనిచేసే అంతఃకరణ చతుష్టయం ద్వారా దీన్ని సాధించవచ్చు.

మీకు ఎడమవైపు గోడపై బాబా ఫోటోగ్రాఫ్‌లున్నాయి. గోడ క్రింద బాబా ఉపయోగించిన వస్తువులున్నాయి. మొదట ఫోటోగ్రాఫ్ నలుపు, తెలుపులో రాతిపై బాబా ఆసీనుడయిన భంగిమలో వుంది. తరువాత బాబా ఊరేగింపుగా చావడికి పోయే చిత్తరువుంది. ఈ చిత్ర పటం గుర్తుంచుకో తగ్గది. ఎందుకంటే బాబాకు ప్రియమైన భక్తుల చిత్రాలు ఇందులో ఉన్నాయి. మధ్య నుండే వారు ఎప్పుడూ బాబానే, బాబాకు కుడి ప్రక్క నానా సాహెబ్ నిమ్నోంకర్, ఎడమ ప్రక్క గోపాల్‌రావ్. ఎమ్‌బుట్టి వుండేవాడు. మోరేశ్వర్ ప్రధాన్ చేతిలో పూలమాల ఉండేది. అతని కుమారుడు బాపు పూజాద్రవ్యాలున్న పళ్ళెం కలిగి వుండేవాడు. వెండి గదను ధరించిన చిన్న బాలుడు శ్యామారావ్ జయకర్ కుమారుడైన ఛోటాసాయినాథ్. రెండవ వరుసలో దాసగణు వట్టి ఛాతీతో వుండేవాడు. అతని ప్రక్కన కాకాసాహెబ్ దీక్షిత్ వుండేవాడు. భాగోజిషిండే ఎల్లప్పుడు గొడుగు పట్టుకొని వుండేవాడు. అతని ప్రక్కన బలరామ్ మంకర్. భాగోజి వెనుక లక్ష్మీబాయి షిండే, వెనుక చివరి వరుసలో షేటాతో చాలా షింపి ఉండేవాడు.

దాని ముందు ఒక పీఠము. దానిపై నాలుగు చిలుములు, ఒక పగిలిన చెకుముకిరాయి వున్నాయి. అదే పీఠంపై రెండు చెంబులున్నాయి. వీటి ప్రక్క శ్యామారావ్ జయకర్ చిత్రించిన ప్రఖ్యాత చిత్తరువుంది. ఈ కళాఖండాన్ని ద్వారకామాయి భంగిమ అంటారు.

దానిముందు ఒక గ్రామ్‌ఫోన్ ద్వానిపై ఒక రికార్డు. వీటి ప్రక్క రికార్డులున్నాయి. 'His Master's Voice' అని పిలిచే కంపెనీ రికార్డుపై రూపొందించిన 'లోగో' సరైన సందేశం. దీన్ని మన దైనందిన జీవితాలలో ఉపయోగించవచ్చు. రికార్డుపై ఫోటోగ్రాఫ్ ముందు ఒక కుక్క కూర్చుని శ్రద్ధగా వింటున్నట్లు వుంటుంది. దీన్ని పెద్దలు గుర్తుపెట్టుకునే వుంటారు.



శాంతారామ్ బి. నాచ్నే ప్రియకుమారుడు కలురామ్. ఇతడికి లోగో అంటే చాలా ఇష్టం. ఒకసారి తండ్రితో ఇలా చెప్పాడు. 'ఈ లోగో ప్రత్యేకమైనది. ఎందుకంటే దీనికి గూడార్థముంది.' తండ్రి దాన్ని గురించి ఇంకా ఆరా తీశాడు. కలురామ్ తండ్రితో "ఆ కుక్కను చూడు, ఆపాదమస్తకం ఎంత శ్రద్ధగా వింటుందో చూడండి. మనం కూడా దీనిలాగ దృఢంగా, జాగరూకతతో వుండాలి. దాని మాదిరే కూర్చోవాలి. శ్రద్ధగా వినాలి. అప్పుడు బాబా నీతో మాట్లాడుతున్నది వింటావు" అన్నాడు. గోడపై వున్న ఫోటోగ్రాఫ్ బాబా ధునిమాయి ముందు కూర్చున్న ఫోటోగ్రాఫ్. "బాబా ఆలోచనా బుధిలో వున్నాడు. అని పేరుగల ఫోటోగ్రాఫ్ ఇది. ఒరిజినల్ ఫోటోగ్రాఫ్ అహ్మద్‌నగర్‌లో దాముఅన్నా ఇంట్లో వుంది. భంగిమార్థంతో ద్వారకామాయి విభాగంలోని ఈ ఫోటోగ్రాఫ్‌ను గురించి వివరించారు.

ఈ ఫోటోగ్రాఫ్ ముందు పాచికలాట ఆడే బట్ట వుంది. రాత్రివేళల్లో బాబా చావడిలో నిద్రించేవారు. అచట తాత్యాతోను, ఇతర భక్తులతోను పాచికలాట ఆడేవారు. రాత్రికి చాచాకు కావలసిన వస్తువులతో పాటు 'ఈ పాచిక బోర్డును' కూడా రాధాకృష్ణమాయి పంపించేది. వారు రాత్రి పొద్దుపోయేంత వరకు ఆడుకునేవారు. తరుచుగా కేకవేయడం, పోట్లాడుకోవడం వినేవారు.

తరువాత మూడు ఫోటోగ్రాఫ్‌లు బాబాగారి అరుదైన ఫోటోగ్రాఫ్‌లు.

ద్వారకామాయిలో బాబా కూర్చున్న అసాధారణ ఫోటోగ్రాఫ్ బాబా అంగీకారంతో తీయబడింది. వాసుదేవ్ సదాశివ జోషి అనే షోలాపూర్ వాస్తవ్యుడు షిరిడీని సందర్శించాడు. తిరిగి వచ్చేటప్పుడు అతడు బాబా భక్తుడు వి.ఎన్. ఫోటో గ్రాఫర్స్ యజమానిని కలిశాడు. (ఫోటో 11.10)

జోషి అతన్ని షిరిడీకి వెళ్ళి తనకోసం బాబా ఫోటోగ్రాఫ్‌ను తీసుకోమని అర్థించాడు. అతడు షిరిడీలో వుండటానికి అన్ని సదుపాయాలు చేసి రానుపోను ఖర్చులు కూడా చెల్లించాడు. ఫోటోగ్రాఫర్ షిరిడి వెళ్ళి బాబా దర్శనం చేసుకున్నాడు. కొద్దిసేపైన తర్వాత బాబా అతనితో 'అరె,

ఫోటో తీసుకురమ్మని సత్ నారాయణ కంపెనీదారుడు జోషిబువా పంపించాడా?' ఎందుకు అక్కడే కూర్చున్నావు? నీకిష్టమైన భంగిమలో ఫోటో తీసుకునే దానికి బాబా అనుమతించాడు. అప్పుడు బాబా నిలబడి మరొక ఫోటోను తీసుకునేందుకు అనుమతించాడు. షోలాపూర్‌లో "భిక్ష సంస్థ" అన్న పేరుతో ఫోటో(గ్రాఫ్‌లను నమోదు చేశారు. దురదృష్టవశాత్తు నిలబడిన భంగిమలో తీసిన ఫోటో(గ్రాఫ్ దొరకలేదు. ఒరిజినల్ ఫోటో(గ్రాఫ్ దాభోల్కర్ ఇంట్లో వుంది.

మరొక అరుదైన ఫోటో(గ్రాఫ్ బాబా చేతిలో పుస్తకం పట్టుకున్న ఫోటో(గ్రాఫ్. గురుపూర్ణిమ రోజున ఎంతోమంది భక్తులు బాబా దర్శనం కోసం వచ్చేవారు. వారు ఒక పుస్తకం తెచ్చి బాబా చేతిలో పెట్టేవారు. బాబా ఆ పుస్తకాన్ని దీవించి తమకు తిరిగి ఇస్తాడని ఆశించేవారు. అప్పుడు ఆ పుస్తకాన్ని చదివి లబ్ధి పొందాలనుకునే వారు. బాబా ఒక భక్తుని దగ్గర పుస్తకం తీసుకొని మరొక భక్తునికిచ్చాడు. ఈ ఫోటో(గ్రాఫ్ శ్రీసాయి సచ్చరిత్ర మొదటి ముద్రణలోనిది. ఒరిజనల్ ఫోటో(గ్రాఫ్ దాభోల్కర్ ఇంట్లో ఉంది. దానిపేరు 'బాబా చేతిలో తుకారాంగాథ' (ఫోటో 11.11)

కాళ్ళుచాచి కూర్చున్న బాబా ఫోటో(గ్రాఫ్ ఈ క్రింద వుంది. బాబాకు ఎడమ ప్రక్క మహల్సాపతి, కుడిప్రక్క శ్యామా ఉన్నారు. బాబా ఒడిలో తలపెట్టి విశ్రమిస్తున్న ముస్లిమ్ బాలుడు ఎవరో తెలియదు (ఫోటో 11.12)

పీఠంపై మరొక జత పాదుకలున్నవి. పాదుకల ప్రక్క ఒక అందమైన రెడ్ వెల్వెట్ కోట్/ఎరుపు మొహమర్ కోటు వుంది.

క్రింద ఒక పెద్ద హాలు వుంది. హాలులో ప్రవేశిస్తూనే ఎడమవైపు ఒక చిన్ని తరగలి వుంది. అన్నదానం చేయాలనుకున్నప్పుడు బాబా దీనిని ఉపయోగించేవాడు. దాని ప్రక్క పీఠంపై ఒక రాతి నూనె పాత్ర వెండి మూతి (గొట్టం). ఆపుదల సాధనంతో వుంది. దీని ప్రక్క బాబా నీటికుండలు ఒక చిన్న పీఠంపై వున్నాయి. ఒకటి పెద్దది. మిగతా రెండు చిన్నవి. వీటి ప్రక్క నాలుగు చిలుములన్నాయి. దీనినానుకొని ఆరు చిలుములను స్టాండుపై పెట్టారు.



గోడకు ఇరువైపులా హనుమాన్ చిహ్నాలు షోకేస్ (ప్రదర్శన గూడు)లో వున్నాయి. అచట భాజ్‌గినాలా, శ్యామకరణ్‌ల ఫోటో(గ్రాఫ్‌లున్నాయి. ఈ షోకేస్‌లో గుర్రాన్ని అలంకరించే అందమైన దుస్తులున్నాయి. అచట గుర్రం విగ్రహము/ ప్రతిమ కూడా వుంది.

మరొక షోకేస్‌లో హనుమాన్, రామ, లక్ష్మణ, సీత, కృష్ణుని విగ్రహాలున్నాయి. గొడపైన గడచిపోయిన షిరిడీ ఫోటో(గ్రాఫ్‌లున్నాయి. 1952కు ముందు సమాధి మందిరపు ఫోటో(గ్రాఫ్ వుండేది. దీని ప్రక్క సమాధి 1920లో వున్నట్లే వుంది.

మరొక షోకేస్‌లో గోడపై చామరముంది. దీని ప్రక్క అందమైన ఎరుపు శాలువ వుంది. ముందు నీటికుండను నిలబెట్టేందుకు ఒక బట్ట చుట్టివుంది. తరువాత రాతి లోపల పొదిగిని దత్తాత్రేయ విగ్రహముంది. తరువాత ప్రదర్శన వస్తువు కొయ్య హస్తమున్న ఎర్రటి గొడుగు.

ఎడమవైపు తిరిగితే కాషాయ రంగు శాలువ ఆకుపచ్చ అంచుతో వుంది. దీనిపై జరీని అల్లారు. దీనిని చావడి ఊరేగింపులో బాబాపై వేశేవారు.

హాలు మధ్యలో దారి వుంది. అచట వస్తువులను బాహాటంగా ప్రదర్శించారు. స్నానం చేసే రాయి ప్రథమ వస్తువు. ఈ రాతిని బాబాకు నాసిక్ నివాసి రాంబాజి బహూకరించాడు. అతడు బాబా లీలలను, ఎన్నో వ్యాధులను నయం చేశాడని విన్నాడు. అతడు మానసిక అస్తవ్యస్థ స్థితిలో షిరిడీకి వచ్చాడు. బాబా స్నానం చేసిన నీటిని తీర్థంగా పుచ్చుకునేవాడు. మరికొంత తీర్థాన్ని శరీరానికి పట్టించుకునేవాడు. అలాచేసి తన మానసిక అపసవ్యతను పోగొట్టుకున్నాడు. కృతజ్ఞతాపూర్వకంగా ఆ రాతిని స్నానం కోసం బాబాకు బహూకరించాడు. బాబా అభిషేక తీర్థాన్ని శారీరక, మానసిక రుగ్మతలను నయం చేసుకునేందుకు వాడటం ఆచారంగా నేటికి కొనసాగుతోంది. భక్తులు ఆ తీర్థాన్ని తమ ఇండ్లకు తీసుకెళ్ళేవారు. భారతదేశవాసులే గాక, పరదేశవాసులు కూడా తీసుకెళ్ళేవారు.

ఈ స్నానపురాయి ద్వారకామాయి వరండాలో వుండేది. ఇప్పుడు మ్యూజియమ్‌లో ఉంచారు. స్నానం చేయటానికి ఒక నిర్దేశితమైన పద్ధతి ఉంది. గ్రామంలో ప్రవేశించే నదిలో స్నానం చేయాలి. ప్రవహించే నది లేకున్న సరస్సులో చేయాలి. సరస్సు కూడా లేకున్నట్లైతే బావి నుండి నీరుతోడుకొని స్నానం చేయాలి.

స్నానాన్ని నగ్నంగా లేక నిలబడి చేయకూడదు. నదుల దగ్గర స్నానాల ఘట్టాలను నిర్మించటం ఈ కారణమై ఉండవచ్చు. ఇలాచేస్తే నదిలో జారిపడరు. రాతిపై కాని, ఘట్టాలపై కాని స్నానం చేయటం సురక్షితం.

స్నానం శరీరాన్ని శుభ్రం చేస్తుంది. గంగానదిలాంటి నదిలో గ్రంథాలు నిర్ధేశించిన ప్రకారం స్నానం చేస్తే మనసు కూడా పరిశుద్ధమవుతుంది. ప్రతి రోజు స్నానానికి ఉపయోగించే నీటిలో గంగా మాతను ఆహ్వానించాలి.

డాక్టర్ కేశవ్ గవాంకర్, బాబాల మధ్య గాఢమైన ఋణానుబంధాలున్నాయి. కలలలోను, స్వప్న దర్శనాలలోను బాబా అతనికి తగిన సూచనలిచ్చేవారు. ఒకసారి బాబా అతనితో "నాలుగు రకాల స్నానాలున్నాయి. అవి 1. అగ్ని స్నాన్, 2. భస్మస్నాన్, 3. వాయుస్నాన్, 4. భగీరథి స్నాన్. నేను అచటచట తిరుగుతంటాను. అందువల్ల నేను వాయు స్నానం చేస్తాను. నీవు భగీరథి స్నానం చేయి" అన్నాడు.

మండే మధ్యాహ్నే సూర్యుని క్రింద కూర్చొని నాలుగువైపులా అగ్నిని వెలిగించుకోవటాన్ని అగ్ని స్నానం అంటారు. ఇలా చేయటంవల్ల అతడు పరి శుద్ధుడవుతాడు. శారదామా ఈ రకపు స్నానం చేసేది.



ఉజ్జయినిలో మహాకాళి ఆలయంలో ఒనరించే స్నానాన్ని భస్మ స్నానం అంటారు. శవ దహనశాలను నుండి తెచ్చిన భస్మంతో శివలింగానికి మంగళస్నానం చేయిస్తారు. కొందరు సాధువులు, అఘోరి తెగ అనుచరులు తమ శరీరాలను భస్మంతో కప్పుకుంటారు. ధునిమాయిలో నుండి ధునిమాయిని శుభ్రం చేసే సేవాంకరులపై ఊదీ, దుమ్ము పడుతుంది. కావున వారిది భస్మ స్నానం.

కొందరు సత్పురుషులు, సాధువులు స్నానం చేయరు. అయినా వారు శుభ్రంగా, వాసన లేకుండా తాజాగా కనిపిస్తారు. వారు చేసే స్నానం వాయు స్నానం. ప్రాణా మాయం ప్రతిరోజు చేసే భక్తులు వాయుస్నానం చేస్తారు.

పైన పేర్కొన్నట్లు నీటితో చేసే స్నానం భగీరథీ స్నానమంటారు. బాబా అరుదుగా నీటితో స్నానం చేస్తాడు. షిరిడీ వీధులలో వట్టికాళ్ళతో నడచినప్పటికీ అతడి పాదాలు శుభ్రంగా, మెత్తగా, 12 రోజుల పసిపాప పాదాల్లా ఉంటాయి. అతని పాదాలు పింకురంగులో వుండి శ్రీగంథం, కస్తూరి వాసనలను వెదజల్లు తుంటాయి. ఆ రోజుల్లో షిరిడి పరిశుభ్రమైన గ్రామంకాదు. బాబా తిరుగాడే వీధులన్ని రాధాకృష్ణమాయి వల్ల శుభ్రంగా వుండేవి. ఆమె ఉదయాన్నే లేచి శుభ్రం చేసేది. ఆమె సేవ అసాధారణం. చిమ్మిన ప్రదేశంపై పాదం పెట్టకుండునట్లు వెనుకకు చిమ్ముకుంటూ పోయేది. ఆమె తర్వాత బాలానేవాస్కర్, అబ్దుల్ బాబాలు చేసేవారు.

## స్నానపు బండ విశిష్టత

ఎవరైతే తమ ఇంద్రియాలను రాతివలె పటిష్ఠమొనర్చుకుంటారో వారు ఆధ్యాత్మికంగా పతనమవరు. ఆ ఇంద్రియాలపై కూర్చొని నిరంతరం ప్రవహించే గంగలో స్నానం చేయాలి. ఈ నీరంతా స్వచ్ఛమైనది, శక్తివంతమైనది ఏదీ లేదు. అందువల్ల ఎవరైనా ఇలా శుభ్రం చేసుకోవచ్చు.

పరబ్రహ్మ స్వరూపమైన బాబాగారికి అవసరము లేదు. కాని మనకు వీరు దీని ద్వారా మార్గము చూపుతున్నారు. మనము ఏ మార్గమైనా ఎన్నుకోవచ్చును. కానీ మన మనస్సు పరిశుభ్రంగా మలినముగా ఉన్నంతవరకు వారిని చేరుకోలేము. పరిశుద్ధ మనస్సుతో వారిని చేరుకోవచ్చును. అదే ఈ స్నానము యొక్క విశిష్టత.

ఇండోర్‌కి చెందిన బాలాసాహెబ్ రేగే మరియు దాజి సాహెబ్ అవస్థి ఇతర భక్తులు రథాన్ని బహుకరించారు. కాని బాబా ఎప్పుడూ అందులో కూర్చోలేదు. కాని దానికి అయిష్టంగానే అనుమతినిచ్చారు. అందువలన 1918లో జరిగిన గురు పూర్ణిమ నాడు దాని యొక్క ఫోటో తీయడం జరిగింది. కొన్ని రోజులు సమాధి మందిరంలోని సభా మండపములో రథము ఉంచి దానిని తరువాత మ్యూజియమ్‌కి తరలించారు. నవికులానికి చెందిన రామ్‌నాథ్‌వార్సె, రాహుల్‌వేది, లహను ఐహర్ మరియు దత్తు షేల్కెకి ఈ రథము లాగే భాగ్యము ఇవ్వబడింది. ఇప్పుడు ఇంకొక కొత్త రథాన్ని అన్ని రకాల పండుగలకు ఉపయోగిస్తున్నారు.



బాబాగారికి ఆస్తమా వుండి తరచూ దగ్గేవారు. భక్తులు బాబాగారు తన ముసలితనానికి సంకేతంగా ఇది చేస్తున్నారని భావించేవారు. ఎవరి వ్యాధినైనా బాబాగారు స్వీకరించినప్పుడు నీరసంగా వుండేటప్పుడు, బిక్షాటనకు, బాబాగారిని, ఎవరైనా భక్తులు వెంటవుండి తీసుకు వెళ్ళేవారు. వారు మహాసమాధి చెందిన రెండు రోజుల ముందు వరకు బాబాగారు భిక్షాటనకు వెళ్ళేవారు. చక్రాల కుర్చీ ప్రక్కన పల్లకి వుంది. ఇది హార్దాకి చెందిన సద్దుభయ్యా, చోటుభయ్యా, రాజుభయ్యా, మరియు నారాయణ భయ్యాలు ఇచ్చారు. కాని బాబాగారు ఎప్పుడు పల్లకీలో కూర్చోలేదు. అయిష్టంగానే పల్లకీ ఊరేగింపుకు అనుమతిని ఇచ్చారు. బాబాగారి ఫోటో అందులో పెట్టి, భక్తులు ఆనందంగా ఊరేగించేవారు.

దాని కుడి ప్రక్కన ఉన్న కర్ర మంచముపై బాబాగారి పార్థివ శరీరాన్ని, గొడవలు తగ్గి సమాధి చేసేంత వరకు వుంచారు.

గోడమీద బాబాగారు లెండీబాగ్ వెళుతున్నప్పుడు తీసిన ఫోటో వుంది (ఫోటో 11.13) పిలాజిబాలాజీకి చెందిన ఇంటికి ఆనుకొని నుంచుని ఉన్నారు. వారి వంశస్థులు అక్కడ బాబాగారి పాదుకలు స్థాపించారు. ఎడమ ప్రక్కన గోపాలరావు యమ్ బుట్టీ, కుడి ప్రక్కన నానాసాహెబ్ నిమోంకర్ వున్నారు. గోపాలరావు నిమోంకర్ యొక్క మనుమడు, ఎదురుగా నిల్చొని వున్న బాలుడు. ఈ యొక్క ఫోటో ఈ పుస్తకము యొక్క ముఖ చిత్రముపై ఇవ్వబడింది.

ఈ ఫోటో ప్రక్కన సంస్థాన్‌వారు వ్రాసిన ఓ.వి వుంది. మధ్యలో బాబాగారి సమాధి ఫోటో యొక్క చిత్రము వుంది దాని క్రింద ఈ విధంగా వ్రాయబడి వుంది.

గత రెండు మూడు రోజులుగా, బాబాగారు ఎక్కడికి కదలకుండా, ద్వారకామాయిలో కూర్చున్నారు. అక్టోబరు 15, 1918 సంవత్సరమునాడు. బయ్యాజి పాటిల్ ఒడిలో బాబాగారు చివరి శ్వాస వదిలారు. ఆ రోజు రాత్రి లక్ష్మణ్ మామ కలలో కనపడి కాకడ ఆరతి ఇవ్వమని చెప్పారు. అది వారు చేసారు. ఈ మంచము మీద ఆఖరి కర్మ సంస్కారాలు నిర్వహించబడ్డాయి. ఈ చిత్రము మీద మరాఠి మరియు ఇంగ్లీషులో ఈ విధంగా వ్రాయబడి వుంది. బాబా నిర్యాణము చెందడానికి 4 నెలల ముందు షంసుద్దీన్ బాబాకి 250/- పంపించి అల్లాకి పూజలు జరిపించమని మరియు అన్నదానము చెయ్యమని కోరారు. వజే అనే భక్తుణ్ణి రామ విజయము 14 రోజులు నిరంతరము చదవమని చెప్పారు.

ఇంకొక చిత్రంలో బాబాగారు భక్తులతో వున్నట్లు వుంది. ఇది ఇంగ్లీషు మరియు మరాఠీలో ఈ విధంగా వ్రాయబడి వుంది. బాబాగారు ఔరంగాబాద్‌కి చెందిన బన్నిమియా అనే సూఫీ మత పెద్దకి, ఒకరి ద్వార ఒక వర్తమానము పంపారు. అది నవదిన్: నవతారీఖ్ : అల్లా మియాన్ అప్నా దుని ఇయా లే జాయోగ్. అల్లా మియాన్ ఈ యొక్క సేవకుడిని, 9వ రోజున, అదే తారీఖున తన వద్దకు తీసుకుని వెళ్ళిపోతున్నారు. ఇది విని బన్నేమియా కళ్ళలో నీళ్ళతో చేతులు పైకి ఎత్తారు.



తరువాత షోకేసులో పేద్ద రాగి హండిలు వున్నాయి. గోడమీద పటంలో బాబాగారు చెయ్యి ఈ హండీలో వున్నట్లు వుంది. అన్నదానానికి చేతితో అన్ని వస్తువులు కలుపుతున్నట్లు వుంది. బాబాగారు రెండు రకాలైన హండీలు వుపయోగించేవారు. చిన్నది 50మందికి అన్నదానానికి, దీనికన్నా పెద్ద హండి 150పైగా వచ్చే భక్తులకు అన్నదానానికి వినియోగించేవారు.

మ్యూజియము నుంచి బయటకు వస్తుండగా చాలా ఫోటోలు ఉన్నాయి. దానిలో బాబాగారి సమకాలీన ఋషులు అని వ్రాసి వుంది. అవి బాలకుంద్రి మహరాజ్, మాణిక్‌ప్రభు, స్వామి సమర్థ, గంగాఘీర్ మహరాజ్, వాసుదేవ్ ఆనంద్ మరియు తాజ్‌ద్దీన్‌బాబా, బాబాగారు భక్తులతో లెండీబాగ్ వెళుతున్న తెలుపు నలుపు ఫోటో వుంది. (1914)

మిగతావి, పాత దీక్షిత్‌వాడ, సమాధిమందిర్ లేక బూటీవాడ గోపురము కళశము లేకుండా వున్నవి. ద్వారకామాయి చిత్రము కూడా వుంది. దీని ప్రక్కన సమాధి మందిరంలోని బాబాగారి ఫోటో వున్న చిత్రము వుంది. దీని తరువాత డా॥పాల్నేకర్ సువర్ణ కళశాన్ని ప్రతిష్ఠించిన ఫోటో వుంది. దీని తరువాత ఆఖరిగా బాబా తాలిమ్ బాలాజి వసంతరావు తాలిమ్ మరియు వారి కుమారుడు హరిఫ్ తాలిమ్ బాబా గారి విగ్రహాన్ని చెక్కుతున్న ఫోటో వుంది.

## అధ్యాయం-12

**బాబాగారు భిక్షకు వెళ్ళుట :**

ఈ యొక్క అసలైన చిత్రము (ఫోటో 12)లో బాబాగారు భిక్షకు వెళ్ళుతున్నట్లుగా వుంది. ఆ గ్రామస్థులు తమ యొక్క వస్తువులు తెచ్చి, తాత్కాలికంగా షాపులను తెరిచేవారు. బాబాగారు వామనరావు గోండ్కర్ మరియు శఖరామ్ షేల్కే యొక్క ఇళ్ళ మధ్య ఖాళీ స్థలంలో చావడి వద్ద నుంచుని వుండేవారు. వారి చేతిలో రేకు డబ్బా మరియు తలకు గుడ్డ ఉండేది.

## అధ్యాయం-13

### అదృశ్య రూపంలో వున్న సాయిబాబా

ఈ ఫోటోను (ఫోటో 13) గోపాల్దినకర్ జోషీ అనే అతను 1912లో తీసారు. ఉదయపు అల్పాహారం తరువాత బాబా లెండిబాగ్ వెళ్ళేవారు. సాఠెవాడలో వుండే భక్తులు బాబాగారి రాక గురించి చూస్తూ, ఒక బృందములాగ వాడ ముందు ఒక మూల నుంచుని, వారిని దర్శించేవారు. బాబాగారి వారి కోరిక మేరకు ఒక నిమిషము అక్కడ నుంచుని వెళ్ళేవారు.

బాబాగారి ఫోటో తీసుకోవాలని జోషి అనుకునేవాడు. బాబాగారు లెండిబాగ్ నుంచి తిరిగి వచ్చేటప్పుడు కెమెరా సిద్ధము చేసుకుని వుండేవాడు. ఇది తీసే ముందు బాబాగారి అనుమతిని అడిగేవాడు. నాకు ఫోటో అవసరము లేదు. కాని నన్ను అనుసరించి వస్తున్న భక్తుల ఫోటో తియ్యి అని అనేవారు.



బాబాగారు లెండీబాగ్ నుంచి తిరిగి వస్తున్నప్పుడు సాఠెవాడ వద్ద నుంచుని వుండేవారు. అప్పుడు జోషీకి బాబాగారి ఫోటో తీసే అవకాశము దొరికేది. శ్యామా ఇది చూసి బాబాగారితో జోషీ ఫోటో తీస్తున్న విషయము చెప్పాడు. మరలా బాబాగారు పూర్వములాగానే, నా ఫోటో వద్దు. నేనేమీ చెయ్యను అని అనేవారు.

జోషీ ఫోటో ప్రింట్ తియ్యగా ఆశ్చర్యంగా అందులో బాబాగారి కాళ్ళు మాత్రమే పడ్డాయి. గొడుగు, భాగోజి షిండే మరియు ఇతర భక్తులను మరియు స్పష్టంగా చూడబచ్చును. బాబాగారి స్థానంలో ఒక వెలుతురు మరియు వారి పాదాలు మాత్రమే కనబడతాయి.

సాయిలీల పత్రిక సంవత్సరము 4. అంకము 4.5 జ్యేష్ఠ మరియు

ఆషాడ శాక 1848 (1826)

## అధ్యాయం-14

### సభామండపములోని అరుగు మీద (ఓటా) బాబాగారు కూర్చోవడము.

ఇది చాలా అరుదైన ఫోటో (ఫోటో 14). ఇందులో బాబాగారు అరుగు మీద మరియు అబ్దుల్ బాబా, ద్వారకామాయికి చెందిన మొదటి మెట్టు మీద కూర్చున్నారు. తాత్యాకోతె పాటిల్ మూడవ మెట్టు మీద చేతిలో పుస్తకంతో వున్నారని వారి యొక్క వంశస్థులు చెప్పారు. నానావళి దక్షిణ భాగము వైపువున్న మెట్ల మీద వారి ప్రక్కన కూర్చున్నారు.

–×–

## ముక్తాయింపు

నేను ఈ పుస్తకంలో, షిర్డి 1920, 1970, 1980లో ఎలా వున్నది అని చెప్పడానికి ప్రయత్నించాము. దీనివలన భక్తులకు ఇప్పటి షిర్డితో పోల్చుకోవడానికి అవకాశము వుంది. షిర్డి నాకు తల్లి గర్భము వలె వెచ్చగా, సురక్షితంగా, మరియు రక్షణగా వుంది. నాకు తెలిసి ఇక్కడ ఏ తప్పు జరగదు. ఒకవేళ జరిగినా అది తల్లివలె నా తప్పులను క్షమిస్తుంది.

నా సన్నిహితులు నాతో అంటూ వుంటారు తల్లులు వారి బిడ్డల గురించి చెబుతూ వుంటారు. నాకు ఇష్టమైన ఈ ప్రదేశము గురించి నాకు చాలా చెప్పాలని వుంది. నేను చాలా చిన్నతనము నుంచి షిర్డి వస్తు, ఇక్కడ ఉన్న మార్పులను గమనిస్తున్నాను. ఎంత మారినా, బాబా కదలాడిన ఈ ప్రదేశము నాకు చాలా పవిత్రమైనది. బాబా గారు ఇక్కడ వున్నప్పుడు భక్తులను రక్షించేవారు మరియు వారు అనుభవము కూడా చెందారు. వారు మహాసమాధి చెందిన తరువాత కూడా అనుభవము చెందుతున్నారు. ఇది ఒక నిరంతరమైన ప్రక్రియ

అందరికీ షిర్డి గురించి తెలియచెప్పాలనే తపనతో ఈ పుస్తకము వ్రాయడం జరిగింది. బాబాగారు వాడిన వస్తువులు ఇప్పటికీ మనతోనే వున్నాయి. అందువలన భక్తులు వాటిని దర్శించి వాటి గొప్పతనాన్ని తెలుసుకోవచ్చును.

బాబాగారి గురుకులము:

పరిచయములో షిర్డికి కావల్సిన అర్హతలు గురించి చెప్పడము జరిగింది. దీనివలన మన మనస్సు పరిశుద్ధమై, ఆత్మ వికాసము చెంది, మనల్ని మనము తెలుసుకోగలుగుతాము. ఈ యొక్క విద్యావిధానము మనిషి యొక్క ఆత్మ వికాసానికి దోహదము చేకూరుస్తుంది. ఈ విధంగా వున్నత స్థితి పొందిన భక్తులు నిస్సందేహంగా ఈ గురుకులానికి అధిపతియైన బాబాగారిని చేరుకుంటారు. వారిని మాటలతో వర్ణించలేము. అనుభూతి చెందవలసినదే.



## చివరిగా

ఈ పుస్తకము సాయిబాబా సూక్తులు మరియు బోధనల కూర్పు. భక్తులు బాబాతో ప్రతిస్పందించునపుడు, వారికి కలిగిన అనుభవములు, ప్రధానాంశములుగా యిందు పేర్కొనబడియున్నవి. సాయిబాబా తన భక్తుల జీవితములలో నేరుగా జోక్యం కలుగజేసుకొని, చిన్న చిన్న పిట్ట కథలు, నీతి బోధల ద్వారా, వారు ఆధ్యాత్మికముగ యెదుగుటకు సహాయపడిరి. భక్తులు శాస్త్రీయమైన మరియు ఆధ్యాత్మిక భావములు/బోధలు, అర్థము చేసుకొనుటకు, సాయిబాబా ప్రేమను మరియు హాస్యమును ఉపయోగించెడివారు. సాయిబాబా యొక్క భావములు/ బోధలు, భక్తులు వారి నిత్య జీవితములలో గడించెడి అనుభవములలో తెలియవచ్చెడివి. భక్తులు, బోధ పద్ధతిలో తాము నేర్చుకొనుచున్నామను భావన చెందలేదు. బోధయనగా ఉపదేశము లేక అనుభూతి మరియు పద్ధతి యనగా గ్రంథములలో సూచించిన వాటిని అనుసరించుట లేక ఆచార సంబంధిత విధులు. విన్ని చిట్లూరి అరవంగాడు, (నీలగిరి)లో జన్మించిరి. మధ్యప్రదేశ్‌లోని జబ్బల్‌పూర్‌లో విద్య గడించిరి. ఢిల్లీలో వున్న సరెన్ హాస్పిటలులో శిశు వైద్యమును గూర్చిపై చదువులు చదివిరి. తరువాత ఆమె అమెరికాకు పయనించిరి. అచ్చట వైద్య శాస్త్ర పరీక్షలో ఉత్తీర్ణులైరి అమెరికన్ అకాడమి శిశు చికిత్సలో నిపుణురాలు యను బిరుదును గడించిరి.

అమెరికాలో నివసించునపుడు, తన కుటుంబములో గల కర్మ బంధములను గురించి చింతింపనారంభించెను. ఈమె తండ్రి సాయిబాబాను పూజించుచుండెను. కావున ఈమె కూడా చిన్న ప్రాయము నుండి సాయిబాబాను సేవించుచుండెను. సాయిబాబాను 60 సం॥లు సేవించెను. ఈమె సాయిబాబాను మంచి స్నేహితుడు యను భావనతో పరిగణించుచుండెను. ఎందులకనగ, ఈమె ఏ కార్యమును చేసినను, సాయిబాబా ఈమె యెడ అనురాగము చూపుచుండెను.

ఈమె వైద్య వృత్తి నుంచి 50వ సం॥న విరమించి, 1994 సం॥న శిరిడీకి వచ్చి స్థిరపడెను. సాయిబాబాను గురించి ఎక్కువగ తెలుసుకొనుటకు ప్రయత్నించు చుండెను. సాయిబాబాను గూర్చి ఎంత తెలిసికొన్నను, యింకను తాను అజ్ఞానిగానే వుండుటకు గ్రహించెను. ఆహా, అతి గూఢమైన భగవంతుడగు, సాయిబాబాను గురించి కొంచెము తెలుసుకొనవలెనన్నను, ఆమె పెక్కు జన్మలు పొందవలెను. కాని ఆమె అన్వేషణము యింకను కొనసాగుచునే యున్నది.